
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



తూర్పుగోదావరి

బుధవారం 16 ఆగస్టు 2017 • 16

ఇక ఏలేరు సస్యశ్యామలం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-కాకినాడ /రాజమహేంద్రవరం /జగ్గంపేట/ సీతానగరం)



జగ్గంపేట బహిరంగ సభలో సీఎం ప్రసంగం

జిల్లాలో ప్రతి ఎకరాకు నీళ్లివ్వడమే లక్ష్యం.. విశాఖకూ పురుషోత్తపట్నం ద్వారా నీళ్లు

జగ్గంపేట రైతు సభలో సీఎం చంద్రబాబు.. పురుషోత్తపట్నం ప్రాజెక్టుకు సీఎం స్విచ్ఛాన్

పనులు పూర్తవ్వక నీటి విడుదల వాయిదా.. రేపు విడుదల చేసే అవకాశం

గోదావరి నుంచి పురుషోత్తపట్నం ఎత్తిపోతల ద్వారా ఏలేరుకు, అక్కడ నుంచి విశాఖ ప్రజలకు తాగునీరు అందిస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవం నాడు ప్రతిష్టాత్మకమైన పురుషోత్త పట్నం ఎత్తిపోతల పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. ముందుగా పైలాన్‌ను ఆవిష్కరించి గోదావరి మాతకు **- మిగతా 15లో**



పురుషోత్తపట్నం పైలాన్‌ను ప్రారంభిస్తున్న సీఎం



కాకినాడ ఏపీఎస్పీలో గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి కళావెంకట్రావు, కలెక్టర్ కార్తికేయమిశ్రా, ఎస్పీ విశాల్‌గున్ని తదితరులు





కళా.. ప్రసంగం

అసమానతల్లేని నవ్యాంధ్రలో భాగస్వామ్యమవుదాం!

సమష్టి కృషితో ముందడుగు వేద్దాం

జిల్లా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

స్వాతంత్ర్య వేడుకల్లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి కిమిడి కళావెంకట్రావు

వార్తలు 2,7, 15లో...
(స్వాతంత్ర్య వేడుకల చిత్రాలు 16, మధ్య పేజీల్లో...



పాపను అనాథగా మిగిల్చారు!

తల్లి మృతదేహంతోపాటు తండ్రి మృతదేహం లభ్యం

- 3లో



జాతీయ జెండాతో పాదయాత్రకు దిగిన కాపు నేత ముద్రగడ, కార్యకర్తలు

ముద్రగడను మళ్లీ అడ్డుకున్న పోలీసులు - 7లో

మినీ లోకం



ఇదేదో ముందే చెప్పింటే రాజీనామా చేసే వాణ్నే కాదు మేడమ్...!



అన్నవరం సమాచారం

అన్నవరం సత్యదేవుని సన్నిధిలో మంగళవారం 1487 వ్రతాలు జరిగాయి. వివిధ విభాగాల ద్వారా రూ.15లక్షలు ఆదాయం లభించగా అన్నదాన పథకానికి రూ.35వేలు విరాళంగా సమకూరింది. దేవస్థానం విచారణ కార్యాలయం నెంబరు 08868-238163.
- అన్నవరం

సత్రం వివరం	గదులు	ఖాళీలు
సీతారామ సత్రం	93	22
ఓల్డ్‌సీసీ	47	16
న్యూసీసీ	47	19
ప్రకాశ్‌సదన్	86	11
ఎస్‌జీహెచ్	59	18
హరిహరసదన్	140	65
సత్యనికేతన్	60	25
వనదుర్గ	12	4



అంతర్వేది సమాచారం

అంతర్వేది: శ్రీ లక్ష్మీనరసింహ స్వామి నిత్యాన్నదానానికి మంగళవారం 1472మంది భక్తులు విచ్చేయగా విరాళంగా రూ.192221 ప్రత్యేక టిక్కెట్ల ద్వారా రూ.42498 వచ్చినట్టు ఇన్‌చార్జి ఆలయసహాయ కమిషనర్ ఎం.లక్ష్మీనారాయణ తెలిపారు.

చికెన్ ధరలు

వెన్‌కాబ్	(రూ.)
ఫారం	63
రిటైల్	77
విత్‌స్కిన్	108
స్కిన్‌లెస్	127

నెక్.. కోడి గుడ్డు

గోదావరి జోన్
రైతు ధర రూ.3.57
తూ.గో.జోన్
రైతు ధర రూ.3.57

62శాఖల సిబ్బందికి..

ఉత్తమ సేవా అవార్డులు

286మందిలో రెవెన్యూ, పోలీస్ శాఖల నుంచి 13మందికి పురస్కారాలు


కాకినాడ(ఆంధ్రజ్యోతి): ప్రతిఏటా ఆగస్టు 15 పర్వదినాన జిల్లాలో వివిధ శాఖల్లో పనితీరు మెరుగుపరిచిన అధికారులను, క్షేత్రస్థాయి సిబ్బందిని గుర్తించి జిల్లా యంత్రాంగం ఉత్తమసేవా అవార్డులు ఇస్తుంది. గతేడాది 231మందికి అవార్డులిస్తే అందులో ముగ్గురు మాత్రమే డివిజన్‌స్థాయి హోదాగల అధికారులు అవార్డులు దక్కించుకున్నారు. మిగిలిన వారంతా క్షేత్రస్థాయి సిబ్బందే. ఈసారి ఉత్తమ సేవా అవార్డులను 286మందికి ప్రకటించారు. వీరిలో జిల్లాస్థాయి అధికారులు 13మంది ఉన్నారు. మొత్తం 62శాఖల నుంచి ఎంపిక చేసిన ఉన్నత, డివిజన్, మండలస్థాయి అధికారులతోపాటు, క్షేత్రస్థాయి సిబ్బంది అవార్డులు తీసుకున్నారు.

జిల్లా అధికారులు

అమలాపురం ఆర్డీవో జి.గణేష్‌కుమార్, పెద్దాపురం ఆర్డీవో వి.విశ్వేశ్వరరావు, రాజమహేంద్రవరం అర్బన్ ఏఎస్పీ రెడ్డి గంగాధరరావు, డీఎస్పీ బి.రామకృష్ణ, కలెక్టరేట్ సూపరింటెండెంట్ ఎం.లక్ష్మినారాయణ, రైతులపూడి తహసీల్దార్ ఎం.సావిత్రి, అమలాపురం తహసీల్దార్ బీబీ జ్ఞానాంబ, మండపేట తహసీల్దార్ మేకా వెంకటేశ్వరరావు, సామర్లకోట తహసీల్దార్ ఎల్.శికుమార్, ఎ.గంగవరం తహసీల్దార్ జి.మంచిన్నారావు, ఏపీఎస్పీ ఆర్ఐలు డి.వెంకటేశ్వరరావు, కె.బాలకృష్ణ, సూపరింటెండెంట్ కేఎమ్‌వీ మోహన్‌రావు ఉన్నారు.

డివిజన్, మండల స్థాయి అధికారులు

అనపర్తి మండల వ్యవసాయ ఏడీ కె.నాగేశ్వరరావు, అమలాపురం రూరల్ విద్యుత్‌శాఖ ఏఈ ఆర్.సూర్యనారాయణ, కాకినాడ డైరీ ఫార్మ్ సెంటర్ బీసీ వసతి గృహాధికారి డి.సుబ్బరాజు, పిఠాపురం ఎంపీడీవో కేఎస్ఎస్ సుబ్బారావు, కిర్లంపూడి ఎంపీడీవో ఎ.వెంకటలక్ష్మి, కొత్తపేట ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ పి.లక్ష్మణరావు, మండపేట ఏసీటీవో వి.కృష్ణమూర్తి, రాజమహేంద్రవరం రూరల్ డీఎల్‌పీవో ఎం.వరప్రసాద్, రంపచోడవరం ఈవోపీఆర్డీ వీవీఎస్ఎన్ మూర్తి, పెద్దాపురం ఈవోపీఆర్డీ కె.హిమమహేశ్వరి, రాజమహేంద్రవరం కళాశాల విద్య ఆర్జేడీ కార్యాలయా ఏవో వి.రాజు, కడియం మత్స్యశాఖ అభివృద్ధి అధికారి కె.ప్రభాకరరావు, దివాన్ చెరువు సెక్షన్ అటవీశాఖ డిప్యూటీ రేంజర్ ఎస్ఎస్ఆర్ వరప్రసాద్, మామిడికుదురు గృహనిర్మాణశాఖ ఏఈ పి.శ్రీనివాసరావు, సమాచారశాఖ కాకినాడ ఏపీఆర్‌వో పి.రవి, వై.రామవరం ఎంపీడీవో కె.బాపన్నదొర, కాకినాడ నగరపాలక సంస్థ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జి.శ్రీధరరావు, అమలాపురం మునిసిపాల్టీ డీఈ కె.అప్పలరాజు, మండపేట మునిసిపాల్టీ ఏఈ డి.దుర్గాప్రసాదరావు, రామచంద్రపురం పంచాయతీరాజ్ సర్కిల్ డీఈ కె.అచ్చుతారామరెడ్డి, చింతూరు ఐసీడీఎస్ సీడీపీవో ఎస్.గీత, కాకినాడ జీజీహెచ్ ఎనస్తీషియా ప్రొఫెసర్ డాక్టర్ ఎ.విష్ణువర్ధన్, కాకినాడ జీజీహెచ్ పిడియాట్రిక్స్ హెచ్‌వోడీ డాక్టర్ డి.మాణిక్యాంబ, ఎల్లవరం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.ఉదయశ్రీ, కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ జి.శ్రీనివాసరావు, కాకినాడ నగరపాలక సంస్థ ఈఈ పి.సత్యకుమారి, ఏఈ టి.అరుణ్‌దేవ్‌కుమార్, సిటీ ప్లానర్ వి.రామ్‌కుమార్, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ వి.చంద్రశేఖర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆవాల సత్యనారాయణ, పిఠాపురం ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ డి.రామ్‌సురేష్, రాజమహేంద్రవరం(నార్త్) ప్రొహిబిషన్ ఎక్సైజ్ సబ్‌ఇన్‌స్పెక్టర్ కేవీ రమణ, రంపచోడవరం ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ టీవీఎస్ రామ్‌ప్రసాద్, తుని సాంఘిక సంక్షేమశాఖ ఏఎస్‌డబ్ల్యువో కేవీవీ సత్యనారాయణ, కత్తిపూడి సాంఘిక సంక్షేమ వసతిగృహాధికారి కె.సత్యనారాయణ, సామర్లకోట సబ్ రిజిస్ట్రార్ కె.సుందరరావు, పెద్దాపురం సబ్‌రిజిస్ట్రార్ ఎస్.శేఖర్‌బాబు, ఆత్రేయపురం డిప్యూటీ తహసీల్దార్ పి.రాజు, రామచంద్రాపురం డిప్యూటీ తహసీల్దార్ టీవీఎస్ శర్మ, కాకినాడ అర్బన్ డిప్యూటీ తహసీల్దార్ పి.శ్రీనివాసరావు, ఎన్నికల విభాగ డిప్యూటీ తహసీల్దార్ జేవీఆర్ రమేష్, రాజవొమ్మంగి మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కేవీ రమణ, రాజమహేంద్రవరం రూరల్ డిప్యూటీ తహసీల్దార్ ఎన్‌వీజీ శేఖర్, గోకవరం డిప్యూటీ తహసీల్దార్ జీఎస్ఎస్‌జే బాబ్జీ, ఆలమూరు డిప్యూటీ తహసీల్దార్ పీవీఎస్ఆర్ కృష్ణమూర్తి అవార్డులు తీసుకున్నారు.



కాకినాడ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి కళావెంకట్రావు నుంచి ఉత్తమ సేవా అవార్డులు తీసుకుంటున్న వివిధ శాఖల అధికారులు

జగ్గంపేట సభ సక్సెస్

మెట్టలో టీడీపీకి జోష్... భారీగా హాజరైన రైతులు, కార్యకర్తలు..
నెహ్రూకి పొలిటికల్ మైలేజ్

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-కాకినాడ/జగ్గంపేట)

చాలాకాలం తర్వాత మెట్ట ప్రాంతమైన జగ్గంపేటలో తెలుగుదేశం పార్టీకి మంచి ఊపొచ్చింది. ఏలేరు ఆయకట్టు రైతులు, టీడీపీ కార్యకర్తలు భారీగా తరలివచ్చిన ఈ సభ అనుకున్నదానికంటే సక్సెస్ అయ్యింది. ఇటీవల కాలంలో మెట్టలో టీడీపీకి బలమైన నాయకులు లేక కేడర్‌లో నైరాశ్యం నెలకొంది. 2014 ఎన్నికలలో జగ్గంపేట, ప్రత్తిపాడు, తుని.. మెట్ట ప్రాంతంలో కీలకమైన మూడు చోట్ల టీడీపీ ఓటమిపాలైంది. 2004, 2009, 2014 అసెంబ్లీ ఎన్నికలలో జగ్గంపేటలో ఓటమిని చూసింది. దీంతో టీడీపీ కార్యకర్తలు డీలా పడ్డారు. ఈ తరుణంలో ఏడాదిన్నర కిందట జ్యోతుల నెహ్రూ వైసీపీకి గుడ్‌బై చెప్పి టీడీపీలో చేరడంతో పార్టీకి మళ్లీ ఊపొచ్చినట్టయ్యింది. జగ్గంపేట సభ సక్సెస్‌తో ఇప్పుడు నెహ్రూకి రాజకీయంగా మంచి మైలేజ్ వచ్చినట్టయ్యింది. ఈ సభ ద్వారా జగ్గంపేట అభివృద్ధి కోసం నెహ్రూ.. చంద్రబాబును ఒప్పించి రూ. 5 కోట్ల నిధులు మంజూరు చేయించుకున్నారు. ఇప్పటికే కాపు కళ్యాణ మండపానికి రూ.2 కోట్లు, అల్లూరి సీతారామరాజు కల్యాణ మండపానికి రూ. కోటి నిధులు మంజూరు చేయించుకున్నారు. నెహ్రూ టీడీపీలో చేరినా.. ఇంతకుముందు చంటిబాబుతో ఉన్న కేడర్‌లో కొంతమంది కొన్నాళ్లపాటు తటపటాయించారు. ఇలాంటి రాజకీయ పరిస్థితులను చక్కబెట్టుకుని వారందరినీ సమన్వయం చేసుకోవడంతో నెహ్రూ మళ్లీ బలమైన నాయకుడిగా తెరపైకి వచ్చారు.

నర్సరీ రైతులకు ఉచిత విద్యుత్ సదుపాయం

విద్యుత్ శాఖ మంత్రి కళావెంకట్రావు హామీ

కడియం: నర్సరీ రైతులకు ఉచిత విద్యుత్ వచ్చేలా కృషి చేస్తామని విద్యుత్‌శాఖ మంత్రి కిమిడి కళావెంకట్రావు హామీ ఇచ్చారు. రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆధ్వర్యంలో నర్సరీల సంఘం నర్సరీ రైతులు మంగళవారం కాకినాడ ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో మంత్రి కళా వెంకట్రావును కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి నర్సరీ రైతుల విద్యుత్ సమస్యను వివరించారు. దీంతో మంత్రి సీఎండీతో ఫోనులో మాట్లాడారు. నర్సరీల ఉచిత విద్యుత్ విషయాన్ని సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి, శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామని అప్పటి వరకు నర్సరీ రైతులను ఇబ్బంది పెట్టొద్దని తెలిపారు. అనంతరం మంత్రి కళా వెంకట్రావుకు వినతిపత్రాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మార్గాని సత్యనారాయణ, నర్సరీ సంఘం అధ్యక్షుడు పుల్లా చంటియ్య, బోడపాటి గోపి, గెడ్డం శివ, రంపం గోపాలకృష్ణ, ముద్రగడ జమీ, బొర్సు సుబ్బారాయుడు, సింగంశెట్టి శ్రీను, దర్శానం శివ, చెక్కపల్లి పోలరాజు, ఉండ మట్ల నాగేశ్వరరావు, పుల్లా రామ న్న, బొర్సు వెంకటేశ్వరరావు(వాజ్‌పాయ్), ఆకుల చంటిబాబు, పాటంశెట్టి బుజ్జిబాబు తదితరులు ఉన్నారు.



మంత్రి కళా వెంకట్రావుకు వినతిపత్రాన్ని అందచేస్తున్న నర్సరీరైతులు

క్షణికావేశంలో కుమార్తెను అనాథగా మిగిల్చారు!

కొత్తపేట క్షణికావేశంలో ఆ తల్లిదండ్రులు చేసిన అఘాయిత్యానికి అభం శుభం తెలియని కుమార్తె తేజస్వినిని అనాథగా మిగిల్చారు. కొత్తపేట మండలం కండ్రిగ గ్రామశివారు గుబ్బలవారిపాలెంకు చెందిన కముజు శ్రీనివాస్, భవానీ దంపతులు ఆత్మహత్యకు పాల్పడి తనువు చాలించగా అనాథగా మిగిలిన తేజస్వినిని చూసి సంఘటన తెలిసినవారు, విన్నవారు సైతం కంటతడి పెడుతున్నారు. ఎందుకు ఇలాంటి కఠిన నిర్ణయం తీసుకున్నారో అర్థంకాక గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. శ్రీనివాస్, భవానీలు ప్రేమించుకున్నారు. వారి ప్రేమకు కులాలు అడ్డుకాదని నిరూపించారు. పెళ్లిచేసుకున్నారు. అదీకాకుండా వారిది కులాంతర వివాహమైనా ఇరువురు పెద్దలు అడ్డుచెప్పలేదు సరికదా శ్రీనివాస్ కన్నవారిచెంతనే ఉండి కలిసి కాపురం చేసుకుంటున్నారు. ఆ దంపతులిద్దరూ అందరితో కలిసిపోయారు. ఆరు సంవత్సరాలు కాపురం చేశారు. వారి ప్రేమకు ప్రతిరూపంగా జన్మించిన కుమార్తె తేజస్విని దివ్యాంగురాలైనప్పటికీ అపురూపంగా చూసుకుంటున్నారు. ఇంతలో ఏమైందో తెలియదుకాని, ఈ కఠిన నిర్ణయంతో ఆ కుటుంబం కకలావికలమైంది. దివ్యాంగురాలైన తేజస్విని పరిస్థితిపై అందరిలో ఆందోళన మొదలైంది. పుట్టుకతోనే చెవుడు, మూగతోపాటు అనారోగ్యం బారినపడిన తేజస్వినిని ఇప్పుడు ఎవరు చేరదీసి ఆదరిస్తారనేదే ప్రశ్నార్థకమైంది. ఇటు శ్రీనివాస్ తల్లిదండ్రులు కూడా దిగువ మధ్యతరగతికి చెందినవారు కావడంతో తేజస్విని పరిస్థితి ఏమిటనేదీ అంతు చిక్కడం లేదు. వారి చావుకు కారణమేదైనప్పటికీ దివ్యాంగురాలైన తేజస్వినిని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



అనాథగా మిగిలిన చిన్నారి తేజస్విని

శ్రీనివాస్ మృతదేహం లభ్యం

కొత్తపేట మండలం కండ్రిగ శివారు గుబ్బలవారిపాలెంకు చెందిన కముజు శ్రీనివాస్, భవానీలు బిళ్లకుర్రు శివారు దేగలవారి వంతెనవద్ద కాల్వలోకి దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన విదితమే. సోమవారం భార్య భవానీ మృతదేహం రాకుర్తిరిపాలెం వద్ద పంటకాల్వలో లభ్యంకాగా, మంగళవారం ఉదయం నడిపూడి లాకులవద్ద భర్త శ్రీనివాస్ మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం కొత్తపేట ప్రభుత్వాసుపత్రికి తరలించినట్టు ఎస్ఐ డి.విజయకుమార్ తెలిపారు. కేసు దర్యాప్తులో ఉందని, ఆత్మహత్యకు కారణాలను విచారణలో తెలుస్తుందని ఎస్ఐ తెలిపారు. కాగా భవానీ, శ్రీనివాస్ మృతదేహాలను పోస్టుమార్టమ్ అనంతరం వారి బంధువులకు అప్పజెప్పనున్నట్టు ఎస్ఐ విజయకుమార్ తెలిపారు.



శ్రీనివాస్ మృతదేహం



గుంజే ఉపేంద్ర(25)

బొబ్బర్లంక బ్యారేజీ వద్ద

యువకుడి గల్లంతు

ఆత్రేయపురం బొబ్బర్లంక బ్యారేజీ వద్ద స్నానానికి వెళ్లిన ఒక యువకుడు గల్లంతయ్యాడు. తాడేపల్లిగూడెంకు చెందిన గుంజే ఉపేంద్ర(25) ప్రమాదవశాత్తు గల్లంతయ్యాడు. ఉపేంద్ర హైదరాబాద్‌లోని ఒక విద్యా సంస్థలో పనిచేస్తున్నాడు. సెలవులు కావడంతో స్వగ్రామం చేరుకున్నాడు. తన మిత్రుడు అచ్యుతకుమార్‌తో కలిసి రాజమహేంద్రవరం పరిసరాలను వీక్షించేందుకు మంగళవారం పయనమయ్యారు. సాయంత్రం 6గంటల సమయంలో కాటన్‌బ్యారేజీ 70వ గేటువద్ద అన్నపూర్ణమ్మ ఆలయం సమీపంలో బ్యారేజీ దిగువన స్నానమాచరించేందుకు ఉపేంద్ర, అచ్యుత కుమార్ గోదావరిలోకి దిగారు. గోదావరి ఉధృతంగా ఉండడంతో ఉపేంద్ర గల్లంతయ్యాడు. అచ్యుత కుమార్ తప్పించుకుని బయటపడ్డాడు. వెంటనే స్థానిక జాలర్లతో గాలింపు చర్యలు చేపట్టారు. ఉపేంద్ర గల్లంతుపై పోలీసులకు సమాచారం అందించారు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పిచ్చుకలంక గోదావరి వద్దకు చేరుకుని విలపించారు. కాగా ఇదే ప్రాంతంలో స్నానానికి దిగిన పలువురు పర్యాటకులు గతంలో గల్లంతై మృత్యువాత పడ్డారు. సంఘటనా స్థలాన్ని ఎస్ఐ జేమ్స్ రత్నప్రసాద్ పరిశీలించారు. ఉపేంద్ర కోసం మత్స్యకారుల సహాయంతో గాలింపు చర్యలు చేపడుతున్నారు.

తల్లిని బయటకు గెంటిన కొడుకులు

కాకినాడ క్రైం: వృద్ధాప్యంలో ఉన్న కన్నతల్లిని నిర్దాక్షిణ్యంగా బయటకు గెంటేసిన కొడుకుల ఉదంతం మంగళవారం కాకి నాడలో వెలుగు చూసింది. బాధితురాలి వివరాలు ఇలా ఉన్నాయి. కాకినాడ గొడారిగుంట సీతారామ్ నగర్‌కు చెందిన 60 ఏళ్ల అయి నాల సూర్యాకాంతంకు భర్త వీర రాఘవులు, ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. అయితే కుమారులు ఇద్దరు వృద్ధాప్యంలో ఉన్న తల్లి దండ్రులను పట్టించుకోకపోవడంతో గత ఏడాది ఇద్దరు కుమారులపై మెయింటెనెన్స్ కేసు వేశారు. దాంతో కాకినాడ స్పెషల్ జేఎఫ్ సీఎం కోర్టు ఎంసీ నెంబరు 24/2016 ప్రకారం తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత కొడుకులదేనని వృద్ధాప్యంలో ఉన్న వారిని కంటికిరెప్పలా చూసుకోవాలని కోర్టు తీర్పు చెప్పినట్టు సూర్యాకాంతం తెలిపింది. తమను కోర్టులో కేసు వేసినందుకు కక్ష పెంచుకున్న కుమారులు ఆమెను మానసికంగా, శారీరకంగా హింసించడంతో సర్పవరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అయితే వీరరాఘవులు మరణానంతరం ఆస్తి కోసం కొడుకుల ఆగడాలు మరింత ఎక్కువయ్యాయని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. ఈ క్రమంలో సోమవారం అర్ధరాత్రి తనను ఇంటి నుంచి బయటకు గెంటేసి తాళం వేసినట్టు ఆమె వాపోయింది. తన కుమారుడిపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని ఆమె కోరుతోంది.



ఇంటి బయట దిక్కుతోచని స్థితిలో సూర్యకాంతం

నేటి నుంచి పీఠం వార్షికోత్సవం

రాయవరం: మండలంలోని వెదురుపాక విజయదుర్గా పీఠంలో 45వ వార్షికోత్సవం బుధవారంనుంచి ప్రారంభం కానున్నట్టు పీఠం అడ్మినిస్ట్రేటర్ వి.వి.బాపిరాజు, పీఆర్వో వాడ్రేవు వేణుగోపాల్ మంగళవారం విలేకరులకు తెలిపారు. వెదురుపాకలో వారు మాట్లాడుతూ ఉదయం 9:15నిమిషాలకు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయని తెలిపారు. అనంతరం భద్రాచలం అర్చక బృందం ఆధ్వర్యంలో శ్రీ సీతారామస్వామి దివ్యకల్యాణం జరుగుతుందన్నారు.

అనాధ వృద్ధాశ్రమంలో దుస్తుల పంపిణీ

ఎటపాక: స్థానిక మానవసేవా అనాధ వృద్ధాశ్రమంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని పోలీస్‌శాఖ తరుపున అనాధ వృద్ధులకు చీరలు, పంచలు, కండువాలు పంపిణీ చేశారు. వృద్ధాశ్రమంలోని 32మంది వృద్ధులకు చీరలు, పంచలు చింతూరు డీఎస్పీ దిలీప్‌కిరణ్ అందజేశారు. వృద్ధులకు పాలు పండ్లు అందజేశారు. కార్యక్రమంలో సీఐ రవికుమార్, ఎస్.నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.



చీరలు పంపిణీ చేస్తున్న డీఎస్పీ దిలీప్‌కిరణ్

ప్రజలకు చేరువ కావడమే ఐటీడీఏ లక్ష్యం: పీవో



చింతూరు ఐటీడీఏ ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న పీవో

చింతూరు: ప్రజలకు మరింత చేరువకావడమే ఐటీడీఏ లక్ష్యమని చింతూరు ఐటీడీఏ పీవో చిన్నబాబు పేర్కొన్నారు. మంగళవారం చింతూరు ఐటీడీఏ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవంలో జాతీయ జెండాను పీవో ఎగురవేశారు. ఈసందర్భంగా ఆయన పీవో మాట్లాడుతూ చింతూరులో ఐటీడీఏ ఏర్పాటు నుంచి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. మున్ముందు ఈప్రాంతాన్నిమరింత అభివృద్ధి పథంలో నడిపించడానికి మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్న లక్ష్యంతో పలు ప్రతిపాదనలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధుల సహకారం అవసరమన్నారు. ప్రతిసారి పల్లెకు రహదారి సౌకర్యం ఏర్పాటుకు ఐటీడీఏ ద్వారా ప్రణాళికలతో పాటుప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. ప్రతిపల్లెలో పర్యటించి ప్రజాసమస్యలు పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. చింతూరు ఐటీడీఏ పరిధిలో వివిధశాఖల్లో సేవలందించిన 65మంది అధికారులు, సిబ్బందికి పీవో ప్రశంసాపత్రాలు అందజేశారు. చింతూరు డివిజన్ డిఎఫ్‌వో ప్రసాదరావు, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డా. పుల్లయ్య, చింతూరు సీఐ దుర్గాప్రసాద్, ఎంపీడీవో వెంకటరత్నం ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

వాడవాడలా రెప, రెప లాడిన మువ్వెన్నల జెండా

చింతూరు మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ తేజేశ్వరరావు, ఎంపీపీ చిచ్చడిమురళి, ఎంఈవో ఎంటీఎస్ రస్కిన్ ఆయా కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు.ఎంపీడీవో వెంకటరత్నం, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కూనవరం: మండలంలో పలు ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ సంస్థల్లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవంలో మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఈ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కట్టం సునీత, అటవీశాఖ కార్యాలయంలో రేంజర్ ముత్యాలయ్య, ప్రభుత్వ ఆసుపత్రిలో జడ్పీటీసీ సభ్యురాలు యడవల్లి కన్యకాపరమేశ్వరి, ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో ఎంపీపీ కొమరం పెంటయ్య, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో ఎస్.వెంకటరావు, శ్రీసాయిప్రశాంతి డిగ్రీ కళాశాలలో కళాశాల చైర్మన్ కెఎస్ఎస్ ప్రసాద్, మాంటిస్సోరీ పాఠశాలలో విక్కీసింగ్, విజయసాధన పబ్లిక్ పాఠశాలలో ప్రిన్సిపాల్ రజనీ, కూటూరు పీహెచ్‌సీల్లో వైద్యాధికారి డాక్టర్ రాహుల్, ఏపీఆర్ఎస్ పాఠశాలలో ప్రిన్సిపాల్ బీవీ శ్రీనివాస్ తదితరులు జెండా ఎగురవేశారు. స్థానిక సెంటర్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు యడవల్లి కన్యకా పరమేశ్వరి, ఎంపీడీవో కె.సత్యనారాయణమూర్తి, ఎంపీటీసీ సభ్యుడు మేకల నాగేశ్వరరావు, వైఎస్ ఎంపీపీ గుజ్జాబాబు, తహసీల్దార్ రవీంద్రకుమార్, ఎంఈవో వెంకటరావు, సర్పంచ్ కట్టం సునీత తదితరులు పాల్గొన్నారు. కూనవరం జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ చంద్రావతి జెండా ఎగురవేశారు.

కూనవరంలోని మాంటిస్సోరీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 250 మీటర్ల జాతీయ పతాకాన్ని ప్రదర్శించారు. ఈసందర్భంగా ప్రత్యేక విన్యాసాలతో మాంటిస్సోరీ విద్యార్థులు టేకులబోరు నుంచి కూనవరం వరకు జాతీయ పతాకంతో ర్యాలీ నిర్వహించారు. విజయసాధన పబ్లిక్ స్కూల్, మాంటిస్సోరీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు దేశ నాయకుల వేషధారణలు పలువుర్ని ఆకట్టుకున్నారు.

రెపరెపలాడిన మువ్వన్నల జెండా

వై.రామవరం: మండలంలో మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వై.రామవరం ఎమ్మార్సీ ఎదుట ఎంఈవో ప్రసాద్ బాబు, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఎండీ యూసఫ్‌జిలానీ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కర్రా వెంకటలక్ష్మి జాతీయ జెండాను ఎగురవేశారు. స్థానిక పోలీస్‌స్టేషన్, పంచాయతీ కార్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎంపీపీ పాఠశాల, ఆశ్రమ పాఠశాల, సామాజిక ఆసుపత్రి, జూనియర్ కళాశాల, యార్లగడ్డ, దాలిపాడు, పనసలపాలెం, కోట, బండిగడ్డ ఆశ్రమ పాఠశాలలు, పి.యర్రగొండ గురుకుల విద్యాలయం తదితర పలు చోట్ల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పలువురికి స్వీట్లు పంచారు.

మన్యంలో మువ్వన్నెల జెండా రెపరెపలు

అడ్డతీగల: అడ్డతీగలలో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అడ్డతీగల పంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ పప్పుల చిట్టమ్మ జెండా ఎగురవేశారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలో జెండా పండుగ నిర్వహించారు. స్థానిక సెంటిమేరిస్ కాన్వెంట్ ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోథుల వేషధారణలో అలంకరించారు. పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి స్వాతంత్ర్య దినోత్సవ విశిష్టత వివరించారు.

గంగవరం: 71వ స్వాతంత్ర్య దినోత్సవం మండలంలో ఘనంగా నిర్వహించారు. గంగవరం ఆశ్రమ బాలికోన్నత పాఠశాల, ఆశ్రమ బాలుర పాఠశాల, జూనియర్ కాలేజీ, హనుమాన్ ఆటో యూనియన్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ తీగల ప్రభ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ సభ్యురాలు పాము సూర్యకాంతం, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ చిన్నారావు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రామలింగేశ్వరరావు, పీహెచ్‌సీలో అభివృద్ధి కమిటీ చైర్మన్ బుల్లికొండలు, పిడతమామిడి మండల పరిషత్ పాఠశాల వద్ద సర్పంచ్ పండమ్మ, డీసీసీబీ డైరెక్టర్ యెజ్జు వెంకటేశ్వరరావు, ఐసీడీఎస్ కార్యాలయం వద్ద సీడీపీవో ఉష, విద్యుత్ సబ్‌స్టేషన్‌లో లైన్‌మెన్ సత్తిబాబు, వేములోవ ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో హెచ్ఎం జాన్సీహేన్సన్, మొహనాపురం ఆశ్రమ పాఠశాలలో హెచ్ఎం లక్ష్మీనర్సయ్యమ్మ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈసందర్భంగా స్వాతంత్ర్య దినోత్సవ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. అనంతరం గంగవరం ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థినులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో దింసా నృత్యం, పిరమిడ్, మార్చ్‌ఫాస్ట్ పలువుర్ని ఆకర్షిం చాయి. కార్యక్రమాల్లో ఎంపీ డీవో సుభాషిణి, ఎంఈవో మల్లేశ్వరరావు, వైద్యాధికారులు డాక్టర్ లిడియా, డాక్టర్ భవానీ శంకర్, ప్రధానోపాధ్యాయులు నర్సయ్యమ్మ, శ్రీరాములుదొర, అప్పారావు, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ కృష్ణ, హనుమాన్ ఆటో యూనియన్ నాయకులు బాబూరావు, రాంబాబు, డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, ఆర్ఐ చిరం జీవిబాబు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ విగ్రహం ఆవిష్కరణ

ఎటపాక: మండలంలోని తోటపల్లి గ్రామంలో మంగళ వారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక యువ భారత యూత్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. రూ.50 వేల ఖర్చుతో 5 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్ఐ నాగరాజు విగ్రహాన్ని ఆవిష్కరిం చారు. ఈసందర్భంగా ఎస్ఐ నాగరాజు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకు రావడంలో జాతిపిత చేసిన సేవలను గుర్తుచేస్తూ మహాత్మాగాంధీ విగ్రహాన్ని యువత ఏర్పాటు చేయడంపై వారిని ప్రత్యేకంగా అభినందించారు. యువభారత యూత్ సభ్యులు స్వామి, కె.సతీష్, ఎం.వంశీ, వెంకట్, పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

వరరామచంద్రాపురం: మండలంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు కార్యాలయాల్లో మంగళవారం 71వ స్వాతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. రేఖపల్లిలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కారం శిరమయ్య, విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈవో లక్ష్మి నారాయణ, సొసైటీ కార్యాలయంలో చైర్మన్ ముత్యాల చంద్రశేఖర్, వెలుగు కార్యాలయంలో కనుగుల హేమలత, తహసీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జీవిఎస్ ప్రసాద్, అటవీశాఖ కార్యాలయంలో సబ్‌డిఎఫ్‌వో శ్రీనివాసరావు, ఏఎస్‌డీఎస్ స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో సంస్థ సిబ్బంది భద్రం, అంగన్ వాడీ కార్యాలయంలో జడ్పీటీసీ సభ్యురాలు ముత్యాల కుసుమాంబ, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యాలయాల్లో ఆయా సర్పంచ్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల మండల నాయకులు పాల్గొన్నారు.



అడ్డతీగలలో జెండా ఎగరవేత



దేవీపట్నంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కుంజం రాజామణి

ఘనంగా స్వాత్రంత్యదినోత్సవ వేడుకలు

దేవీపట్నం: మండలంలోని అన్ని గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. దేవీపట్నంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు రంగు రంగుల జెండాలతో అలంకరించి జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కుంజం రాజామణి జాతీయ జెండాను ఎగురవేశారు. పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కర్రం సుభద్రమ్మ జెండాను ఆవిష్కరించారు. దేవీపట్నం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలో సొసైటీ అధ్యక్షుడు నండూరి గంగాధరరావు, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల చైర్మెన్ సిద్దా సత్యనారాయణ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పండా జయలక్ష్మి, కొత్తవీధి ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల, మునినిగుంట బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో, ఇందుకూరుపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయపతాకాన్ని ఎగురవేశారు. పాఠశాలలో జరిగిన కార్యక్రమాల్లో స్వాతంత్ర్య ఉద్యమాల్లో త్యాగధనులైన నాయకుల గురించి విద్యార్థులకు ఉపాధ్యాయులు వక్తలు వివరించారు. పాఠశాలల్లో విద్యార్థులకు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గెలుపొందిన చిన్నారులకు బహుమతి ప్రదానం చేశారు.

తహసీల్దార్‌కు ఉత్తమ సేవా పురస్కారం

గంగవరం: రెవెన్యూ విభాగంలో ఉత్తమ విశిష్ట సేవా పురస్కారాన్ని తహసీల్దార్ కె.చిన్నారావు అందుకున్నారు. కాకినాడలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవంలో విద్యుత్ శాఖామంత్రి కళావెంకట్రావు చేతుల మీదుగా తహసీల్దార్ పురస్కారం అందుకున్నారు. ఈసందర్భంగా ఎంపీపీ తీగల ప్రభ, జడ్పీటీసీ సభ్యురాలు పాము సూర్యకాంతం, ఎంపీడీవో సుభాషిణి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు హర్షం వ్యక్తం చేశారు. డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, ఆర్ఐ చిరంజీవిబాబు, రెవెన్యూ సిబ్బంది తహసీల్దార్‌ను అభినందించారు.

మన్యంలో రెపరెపలాడిన మెవ్వన్నెల జెండా

రాజవొమ్మంగి: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తూర్పు మన్యంలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మండంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు రంగురంగుల జెండాలతో అలకరించారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయం, జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవంలో ఎంపీపీ కలింకోట నూకరత్నం జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. జడ్పీ పాఠశాలలో ఎన్‌సీసీ విద్యార్థులు కవాతు చేస్తూ ప్రజా ప్రతినిధులు, అధికారులకు చేసిన వందన సమర్పణ పలువుర్ని ఆకట్టుకుంది. తహసీల్దారు కార్యాలయం వద్ద ఆర్ఐ రమణ, గిరిజన సహకార సంస్థ కార్యాలయం వద్ద మేనేజరు జె.వెంకట్రావు, బీసీ బాలురు, బాలికల వసతి గృహం, బీసీ కళశాల వద్ద వార్డెన్ సాయి సూర్యలక్ష్మి మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. పోలీస్‌స్టేషన్, గురుకుల పాఠశాల, గురుకుల కళాశాల, అటవీ శాఖ కార్యాలయం, విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద ఆయా శాఖల అధికారులు త్రివర్ణ పతకాన్ని ఎగురవేశారు. ఎంపీడీవో కేఆర్ విజయ, ఎంఈవో తాతాబ్బాయి దొర, సర్పంచ్ చీడిపల్లి సుభద్రమ్మ, గ్రామ పెద్దలు జెట్టి అప్పారావు, నాగులాపల్లి కుశరాజు, ముప్పన చంటిబాబు పాల్గొన్నారు.

జడ్డంగిలో: స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జడ్పీటీసీ సభ్యుడు కోసూరి బుజ్జి చిన్నాలమ్మ అన్నారు. జడ్డంగి జడ్పీ పాఠశాలలో చిన్నాలమ్మ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. చిన్నయ్య పాలెంలో కోఆప్షన్ సభ్యుడు గురుజు ప్రతాప్ జెండాను ఎగురవేశారు. సొసైటీ అధ్యక్షుడు గణజాల తాతారావు, పీహెచ్‌సీ చైర్మన్ వాసంశెట్టి గంగాధర్, షేక్ వలీ, యూత్ సభ్యులు మణికంఠ రవితేజ, పండు, గిరిష్, టి.వీరబాబు, నాని, చైర్మన్ వీరబాబు, ధనుంజయ్ పాల్గొన్నారు.



జెండా ఎగురవేస్తున్న రాజవొమ్మంగిలో ఎంపీపీ నూకరత్నం



కూనవరంలో ఎంపీపీ కొమరం పెంటయ్య



గంగవరంలో ఎంపీపీ తీగల ప్రభ



వి.ఆర్.పురంలో ఎంపీపీ



మన్యం వీరుడు అల్లూరి స్ఫూర్తితో గిరిజనాభివృద్ధి

రంపచోడవరం ఐటీడీఏ పీవో దినేష్‌కుమార్

వాడవాడలా స్వాతంత్ర్య దినోత్సవం



రంపచోడవరంలో గౌరవ వందనం స్వీకరిస్తున్న ఐటీడీఏ పీవో

రంపచోడవరం: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఐటీడీఏ పీవో ఏఎస్ దినేష్‌కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యాశాఖ ద్వారా 2017-18 విద్యా సంవత్సరంలో 19,875 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, 2016-17 సంవత్సరంలో 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో 90.17శాతం ఉత్తీర్ణత సాధించామన్నారు. పట్టు పరిశ్రమ శాఖ ద్వారా గిరిజన ఉపప్రణాళిక క్రింద 90శాతం సబ్సిడీగా పట్టుపురుగుల పెంపక గృహ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా 568 మారుమూల గ్రామాలకు మూడు(104) చంద్రన్న సంచార వాహనాలతో వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. 108 అత్యవసర వైద్య సేవల ద్వారా 2,608 గర్భిణులకు 8,325 మంది ఇతర కేసులను వాహనాల ద్వారా సేవలందించామన్నారు. గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ విభాగంలో వివిధ పథకాల ద్వారా రూ.144.51 కోట్లతో 823 పనులు చేపట్టామన్నారు. 48 ఆశ్రమ పాఠశాలలు, 12 గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలలకు వార్షిక మరమ్మతులు చేపట్టి పూర్తి చేశామన్నారు. ట్రైకార్ ద్వారా వ్యవసాయ సెక్టార్ క్రింద ట్రాక్టర్, ట్రైలర్, పవర్ టిల్లర్లు, ఫుడ్ ప్రోసెసింగ్, ఇతర వ్యవసాయ పరికరాలు, దుక్కిటెడ్ల యూనిట్లను మంజూరు చేస్తున్నామన్నారు. 2016-17లో 230 లబ్ధిదారులకు గాను రూ.183.71 లక్షల సబ్సిడీ, రూ.110.79 లక్షల బ్యాంకు రుణాలతో మొత్తం రూ.294.50 లక్షలు మంజూరు చేశామన్నారు. సీసీడీపీ పథకం ద్వారా 2016-17లో లోతట్టు గ్రామాల్లో నివశించే కొండరెడ్లు 216మంది లబ్ధిపొందడానికి రూ.216 లక్షలతో వివిధ యూనిట్లు మంజూరు చేయడానికి ప్రగతిలో ఉందన్నారు. ఏపీ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ద్వారా 2016-17లో నియోజక వర్గానికి 1,615 గృహాలను రూ.32.30 కోట్ల ప్రాజెక్ట్ విలువతో కేటాయించామన్నారు 2017-18, 2018-19 సంవత్సరానికి ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం, ఉపాధి హామీ పథకం అనుసంధానంతో నియోజక వర్గానికి రూ.33 కోట్ల 2,200 గృహాలు కేటాయించారన్నారు. వెలుగు పథకం ద్వారా ఏడు మండలాల్లో 49,268 మంది మహిళలతో 4,839 స్వయం సహాయక సంఘాలు, 333 గ్రామ సంఘాలు, ఏడు మండలాల సమాఖ్యలు, ఒక ఏజెన్సీ గిరిజన మహిళా సమాఖ్య ఏర్పాటు చేశామన్నారు. పెట్టుబడి నిధి ద్వారా 4,662 సంఘాలకు, 46,290 సభ్యులకు రూ.27.78 కోట్లు రెండు విడతలుగా ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలకు చేయూత ఇచ్చామన్నారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ద్వారా డివిజన్ పరిధిలో 2,456 గర్భిణులు, 2,010 బాలింతలు, ఏడు నెలల నుంచి ఆరు సంవత్సరాలలోపు పిల్లలు 18,583 మంది అంగన్‌వాడీ సేవలు పొందుతున్నారన్నారు. గిరిగోరుముద్దలు పథకం ద్వారా ఏజెన్సీలో 18వేల మంది బాలబాలికలు లబ్ధి పొందుతున్నారన్నారు. స్కిల్ డెవలప్‌మెండ్(వైటీసీ) ద్వారా 2016-17లో సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ, ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 2,341 మందికి నైపుణ్యాభివృద్ధి, ఈజిఎంఎం ద్వారా 102 మందికి వివిధ రకాల శిక్షణనిచ్చి ప్లేస్‌మెంట్ విభాగం ద్వారా 1,077 మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు. ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి, ఎమ్మెల్సీ టి.రత్నాబాయి, మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు, టూరిజం శాఖ డైరెక్టరు చిన్నం బాబూరమేష్, ఏఎస్పీ అడ్నాన్ నయీంఅస్మి, ఆర్డీవో రామ్మోహన్‌రావు, ఎంపీటీసీ కారుకోడి పూజ, సర్పంచ్ వై.నిరంజనీదేవి, అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

రంపచోడవరం: 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని రంపచోడవరంలో ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే వంత రాజేశ్వరి జెండా ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ సందేశాన్ని అందించారు. తహశీల్దార్ పి.రామోజీ, ఆదివాసీ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బోండ్ల వరప్రసాదరావు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వై.నిరంజనీదేవి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాత్మాగాంధీ వంటి ఎందరో మహానుభావుల త్యాగ ఫలితంగా భారత రాజ్యాంగంలో ప్రజాస్వామిక విధానంలో గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర, దేశంలో సుపరి పాలన సాగుతుందన్నారు. జి.వీరమణి, ఎస్.పెంటమ్మ, ఎం.బేబి, పడాల కుమారి, గెచ్చా ఆనంద్, పి.ఆదిలక్ష్మి, ఎం.దేవదానం, ఎస్.సత్యవతి, ఇన్‌చార్జి కార్యదర్శి వల్లి, పారిశుధ్య, నీటిపరఫరా, వీధిలైట్ల నిర్వహణ సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో టీడీపీ మండల అధ్యక్షుడు అడబాల బాపిరాజు ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో పాటోజి సురేష్, సలాది బాపిరాజు, అమోధ్య వీరభద్రరావు, సముద్రాల రమణకుమార్, వైఎస్ బోస్, షేక్ ఇబ్రహిం, మిర్తివాడ అచ్యుతరావు, ఆత్మచైర్మన్ కడబాల రామాయమ్మ, తెతలి సత్యనారాయణరెడ్డి, పండా చెల్లన్నదొర, సాదల సత్య, సంకురు పెంటమ్మ, మెకా లలితకుమారి, అన్నిక అప్పారావు తదితరులు పాల్గొన్నారు. తపాలా కార్యాలయంలో బ్రాంచ్ పోస్టుమాస్టర్ ఎం.రమణారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. 24 బ్రాంచ్ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.



మారేడుమిల్లిలో ప్రతిభా పురస్కారాలు ప్రదానం

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

రంపచోడవరం: 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో ఎమ్మెల్సీ టి.రత్నాబాయి జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ సందేశాన్ని అందించారు. ఈసందర్భంగా విద్యార్థులకు స్వీట్స్ పంచిపెట్టారు. సీహెచ్.నాగేశ్వరారవు, మంగా బొజ్జయ్య, సంకురు సితుకుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవకు గుర్తింపు

వై.రామవరం: మండలంలో ఉత్తమ సేవలందించిన పంచాయతీ రాజ్ శాఖకు చెందిన ముగ్గురికి గుర్తింపు లభించింది. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.బాపన్నదొర, ఆర్.డబ్ల్యూఎస్ ఏఈ వల్లభనేని సతీష్‌కు మంగళవారం కాకినాడలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో విద్యుత్ శాఖా మంత్రి కళా వెంకట్రావు ఉత్తమ అవార్డులు అందజేశారు. పాతకోట పంచాయతీ కార్యదర్శి కె.ఉషారాణికి ఐటీడీఏ పీవో దినేష్‌కుమార్ ఉత్తమ సేవా పురస్కారం అందజేశారు. పలు శాఖల సిబ్బంది వారికి అభినందనలు తెలియజేశారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మోతుగూడెం: చింతూరు మండలం మోతుగూడెంలో మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఆకేటి సీత, డీఏవీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు స్వామినాయుడు, ఎంపీయూపీఎస్ పాఠశాలలో హెచ్ఎం మీనా కబ్బారావు, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ వాడపల్లి కిశోర్‌బాబు, ఏపీ జెన్‌కో కార్యాలయంలో ఏపీ జెన్‌కో ముఖ్య ఇంజనీర్ ఎల్.మోహనరావు, జడ్పీ పాఠశాలలో హెచ్ఎంలు జెండా ఎగురవేశారు. ఈసందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువుర్ని ఆకట్టుకున్నాయి.

ప్రతిభా అవార్డు విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందజేత

2015-2016లో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ఐదుగురు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిభా అవార్డులకు ఎంపిక చేసింది. మోతుగూడెంలోని డీఏవీ పాఠశాలకు చెందిన ఎస్.జయశ్రీ, డి.రాజేష్, కె.మనోహర్, కె.రమ్య, కె.రేవతి, చింతూరు ఏపీఆర్ నుంచి జి.మహేంద్రలకు ల్యాప్‌టాప్‌లు అందజేశారు. చింతూరుఎంఈవో ఎంటీఎస్ రస్కిన్, యూపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మీనా కబ్బారావు, ఏపీ జెన్‌కో సీఈ ఎల్.మోహనరావు, డీఈలు సుబ్రహ్మణ్యం, సత్యనారాయణ, డీఏవీ పాఠశాల హెచ్ఎం ఎంఎస్ నాయుడు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

వాడవాడలా జెండా వందనం

ఎటపాక: ఎటపాకలో మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎటపాకలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ పాఠశాల్లో, ప్రైవేట్ పాఠశాలల్లో, పోలీసు స్టేషన్‌లో, పంచాయతీ కార్యాలయాల్లో మూడు రంగుల తీవర్ణ పతాకాన్ని ఎగరువేశారు. ఎటపాక ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ఎల్లారమ్మ జాతీయ జెండాను ఎగురవేశారు. ఎటపాక పోలీసు స్టేషన్‌లో ఓఎస్డీ అంబురాజన్ జెండాను ఎగురవేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పొడియం శ్యామలత జాతీయ జెండాను ఎగరువేశారు. తోటపల్లిలోని శ్రీఆదిత్య స్కూల్‌ల్లో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు దేశ భక్తి గీతాలను ఆలపించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. స్కూల్ కరస్పాండెంట్ వెంకట్ జాతీయ పతాకాన్ని ఎగరు వేశారు. తోటపల్లిలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘ కార్యాలయంలో జెండాను ఎగరు వేశారు. గన్నవరం, తోటపల్లి, ఎటపాక తదితర పంచాయతీల్లో జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎంఎస్‌జే.చింతామణి, ఎంపీడీవో రఘురామారావు, ఎంఈవో నీలిబాలరాజు, సీఐ ఆర్.రవికుమార్ ,ఎస్ఐ హెచ్. నాగరాజు, ఉపాధిహామీ ఏపీవో రాఘవయ్య, ఆర్ఐ సత్యనారాయణమూర్తి, వీఆర్వోలు రామకృష్ణ, బ్రమ్మయ్య, రాజారావు, రాధయ్య పాల్గొన్నారు.



మారేడుమిల్లిలో ప్రతిభా పురస్కారాలు అందిస్తున్న ఎంపీడీవో

ఆనాధ పిల్లలకు దుస్తుల వితరణ

స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని ఎటపాకలోని కహల్ ట్రైబల్ సొసైటీ అనాధ ఆశ్రమానికి తన తండ్రి మేడవరపు వెంకట సుబ్ర హ్మణ్యం జ్ఞాపకార్థంగా తహసీల్దార్ ఎంఎస్‌జే. చింతామణి దుస్తులు అంద జేశారు. ఆర్డీవో ఎల్లారమ్మ వీటిని ఆశ్రమంలోని 20మంది అనాధ పిల్లలకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా అనాధ పిల్లల పట్ల ఔధార్యంపై చూపిన తహసీల్దార్‌ను ఆర్డీవో ఎల్లారమ్మ ప్రత్యేకంగా అభినందించారు. ఎంపీపీ పొడియం శ్యామలత. ఆర్ఐ సత్యనారాయణ మూర్తి, వీర్వోలు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు


మారేడుమిల్లి: 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వాడవాడలా ఘనంగా నిర్వహించారు. పలు ప్రభుత్వకార్యాలయాలు, పాఠశాలలు, వివిధ రాజకీయ పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కోండ్ల సీతామహాలక్ష్మి జెండాను ఆవిష్కరణ జరిగించారు. ఈ సందర్భంగా 2016 విద్యా సంవత్సరంలో 10వ తరగతి ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. జెడ్‌పీహైస్కూల్, ఏపీ గురుకుల పాఠశాల తహశీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, వెలుగు కార్యాలయంలో ఈజెండా ఆవిష్కరణ కార్యాక్రమాన్ని అధికారులు ఘనంగా జరిగించారు. మండల తెదేపా కార్యాలయంలో కన్వీనర్ కాసగాన సూరిబాబుగౌడ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్‌డీసీ చైర్మన్ షేక్ బషీర్ జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి కె.సత్యనారాయణ రెడ్డి, ఏఎంసీ డైరక్టర్ షేక్ సుభానీ, సర్పంచ్ తేజస్వీకళ,ఎంపీటీసీ జి.అనిల్ ప్రసాద్, తెదేపా నాయకులు బీశెట్టి అప్పాజీ, అనుధీప్‌కుమార్, బసవ భుజంగరావు, లక్ష్మినారాయణ, సీఆర్‌పీ కమలాకర్‌బాబు, విద్యాశాఖ సిబ్బంది విల్సన్‌బాబు, క్రిష్ణంరాజు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు పురాస్కారాలు


71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన వారికి సేవా పురస్కారాలను ఐటీడీఏ పీవో దినేష్‌కుమార్ అందజేశారు. మంగళవారం రంపచోడవరం జూనియర్ కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో మారేడుమిల్లి 108 సిబ్బంది, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నిషియన్‌గా పనిచేస్తున్న ఉపేంద్రకు ఉత్తమ సేవా పురస్కారాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి, ఎమ్మెల్సీ టి.రత్నాభాయి, మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు, పర్యాటక శాఖ డైరెక్టరు చిన్నం బాబూరమేష్, ఏఎస్పీ నయీం అస్మీ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జెండా వందనం


71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక గంగాలమ్మ గుడి వద్ద పీసీపీ డాక్టర్ సెల్ కమిటీ సభ్యుడు పుడికోడ హరికృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్లమిల్లి రామారెడ్డి, కాంగ్రెస్ నాయకులు లొక్కొండ డేవిడ్, దూడ రమణారావు, లక్కొండ పాలబుజ్జి, వేగి వీరబాబు పాల్గొన్నారు.




జెండా ఎగురవేస్తున్న రంపచోడవరంలో ఎమ్మెల్యే రాజేశ్వరి



మోతుగూడెంలో సర్పంచ్ సీత



ఎటపాకలో ఆర్డీవో ఎల్లారమ్మ



రంపచోడవరంలో ఎమ్మెల్సీ రత్నాబాయి

గోవింద కృష్ణ జై ..గోపాల కృష్ణ జై..

వాడవాడలా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



రాయవరం: గోవింద కృష్ణ జై ..గోపాల కృష్ణ జై అంటూ భక్తుల శ్రీకృష్ణనామస్మరణల మధ్య శ్రీకృష్ణాష్టమి(జన్మాష్టమి) వేడుకలు మండలంలోని వాడవాడలా మంగళవారం ఘనంగా నిర్వహించారు. వెదురుపాక గీతమందిరంలో సత్తిరామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వేకుజామునుంచే మహిళలు, భక్తులు నగరసంకీర్తన నిర్వహించి స్వామికి పల్లకిసేవలను నిర్వహించారు. బిక్కవోలు మండలం కొంకుదురు గ్రామానికి చెందిన విశ్రాంతి హిందీ ఉపాధ్యాయుడు వెలగల సత్యనారాయణరెడ్డి శిష్య బృంద సభ్యులు గీత 18 అధ్యాయాల పారాయణలు, విష్ణుసహస్రనామపారాయణలు, ఏకాహ భజనలు నిర్వహించారు. తొలుత స్వామిని పూలదండలు, తులసిదళలతో ప్రత్యేకంగా అలంకరించి అష్టోత్తర, సహస్రనామ పూజలు, నీరాజన మంత్రపుష్పాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గీతహోమం జరిపారు. శ్రీ కృష్ణుడు విగ్రహాన్ని ఉయ్యాలసేవ జరిపారు. గీత మందిరంలో కృష్ణమాలధారులు ప్రత్యేకపూజలు జరిపారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

వెదురుపాక విజయ దుర్గాపీఠంలో

మండలంలోని వెదురుపాక విజయదుర్గాపీఠంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పీఠం అడ్మినిస్ట్రేటర్ వీవీబాపిరాజు, పీఆర్వో వాడ్రేవు వేణుగోపాల్(బాబి) ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గాది చిన్నకృష్ణంరాజు(కృష్ణ) ఆధ్వర్యంలో శ్రీ కృష్ణుడు విగ్రహానికి 11రకాల ద్రవ్యాలతో అభిషేకాలు జరిపారు. అనంతరం స్వామిని తులసిమాలలతో అలంకరించి శ్రీకృష్ణ అష్టోత్తరాలతో కుంకుమ పూజలు, నీరాజన మంత్రపుష్పాలు, వెన్న, పాలు, కాయం నివేదన చేశారు. పీఠాధిపతి గాడ్ మాట్లాడుతూ మనిషి జీవితంలో సుఖదుఃఖాలు ఒకేలా స్వీకరించాలని భగవద్గీతలో శ్రీకృష్ణుడు బోధించాడని, భగవద్గీత సారాంశంను ప్రతిఒక్కరు ఆచరించాడం ద్వారా ఉత్తమ మార్గంలో ప్రయాణించాలన్నారు. శ్రీ కృష్ణుడ్ని పూజించడం వల్ల సకలశుభాలు కలుగుతాయన్నారు. రాయవరంలో వాసుదేవ యాదవసంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు జరిపారు. వేకువజాము నుంచి నగర సంకీర్తనతోపాటు స్వామికి ప్రత్యేకపూజలు జరిపారు. శ్రీకృష్ణుడు వేషధారణలో చిన్నారి ఉట్టికొట్టి సంబరాలు జరిపారు. రాయవరం వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద స్వామిని కృష్ణావతారంలో అలంకరించి అర్చకులు అంగర బాబు అధ్వర్యంలో ప్రత్యేకపూజలు జరిపి ఉట్టికొట్టి అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలకు గ్రామోత్సవం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



గీతాపారాయణం చేస్తున్న మహిళలు




తెరిచి ఉంచిన మాంసం దుకాణం

యథేచ్ఛగా మాంసం, మద్యం విక్రయాలు

ముమ్మిడివరం: స్వాతంత్ర్య దినత్సోవం రోజున మద్యం, మాంసం విక్రయాలు జరపరాదన్న నిబంధన ఉన్నా ముమ్మిడివరంలో విక్రయాలు యథేచ్ఛగా సాగాయి. మార్కెట్‌లో మంగళవారం మాంసం విక్రయాలు జరిగినా నగర పంచాయతీ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. మార్కెట్‌లో కోడి, వేటమాంసం విక్రయాలు జోరుగా సాగాయి. పలుచోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. మద్యంషాపులకు తాళాలు వేసినా షాపుల వెనక నుంచి మద్యం అమ్మారు. సీహెచ్ గున్నేపల్లి సత్తెమ్మతల్లి ఆలయం వద్ద మోటార్‌సైకిళ్లపై మద్యం తరలించి యథేచ్ఛగా విక్రయాలు జరిపారు. కాట్రేనికోన మెయిన్ రోడ్డులో బెల్ట్‌షాపులో అనధికారికంగా మద్యం విక్రయాలు జరుపుతున్నట్టు సమాచారం అందడంతో అమలాపురం ఈఎస్ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది దాడి చేసి ఐదు కేసుల మద్యం స్వాధీనం చేసుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

గిరిజన విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు రూ.8కోట్లు: మూర్తి



సామర్లకోట: గిరిజన విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం రూ.8కోట్లు కేటాయించినందున యునిసెఫ్, ఎన్ ఐఎన్, వెలుగు ప్రతినిధుల సౌజన్యంతో కార్యాచరణ చేపడుతున్నట్లు రాష్ట్ర కో ఆర్డినేటర్ డి.ఎన్.మూర్తి వెల్లడించారు. సామర్లకోట గురుకుల ఆశ్రమ పాఠశాలలో మంగళవారం ఆయన సందర్శించారు. డి.ఎన్.మూర్తి మాట్లాడుతూ ఆరోగ్యంగా ఎదగాలి ఆనందంగా చదవాలి అనే నినాదంతో గిరిజన విద్యార్థులం దరికి ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ప్రధానంగా రక్తహీనతను పూర్తిగా నిరోధించేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. గర్భిణీ నుంచి 12వ తరగతి విద్యార్థిని వరకు ఆయా దశలలో ఆరోగ్య పరిరక్షణకు కృషి చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని తీర్చిదిద్దుతామన్నారు. గర్భిణులు సరైన పోషకాహారాన్ని తీసుకోకపోవడం వల్ల పుట్టుక లోపాలతో 27 శాతం పుడుతున్నారని, వీటికి మూలాన్ని శోధించి ఆ దిశలో కార్యాచరణ ప్రణాళిక చేపడతామన్నారు. రాష్ట్రంలో ఇందుకోసం ప్రాథమిక పరీక్షలు, మెళకువలు వివరించేందుకు 470 మంది మల్టీపర్పస్ హెల్త్ వర్కర్లను వలంటీర్లుగా ని యమించామన్నారు. వీరికి విశాఖకు చెందిన స్వర్ణ సాఫ్ట్‌వేర్ సంస్థతో శిక్షణ ఇప్పించి విద్యార్థులలో రక్తహీనత, తలసేమియా, చికెన్ మీమియా వ్యాధుల నివారణకు కృషి చేస్తామన్నారు. విద్యా, వైద్య ఆరోగ్యశాఖ, స్త్రీశిశు సమగ్ర అభివృద్ధి సంస్థ అధికారులు తరచూ గురుకుల పాఠశాలను సందర్శించేలా కృషి చేయడమే గాక ఆయా పీహెచ్‌సీ, సీహెచ్‌సీలతో ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఎంఈవో, సీఆర్పీలతో ప్రతీ వారం పర్యవేక్షించేలా చర్యలు తీసుకుంటామని మూర్తి వెల్లడించారు. ఎంఈవో రమణమ్మ, ప్రిన్సిపాల్ వనలత, సీఆర్పీలు సుబ్రహ్మణ్యం, తనూజ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయపతాకానికి అగౌరవం

గండేపల్లి: స్వాతంత్ర్య దినోత్సవం రోజున పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు తదితర చోట్ల ఉదయం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జెండా వందనం అనంతరం జెండాను తీసి భద్రపరుస్తారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున సాయంత్రం 5 దాటిన తరువాత జెండా ఎగుర వేయకూడదు. గండేపల్లి పీహెచ్‌సీలో జెండా వందనం చేసి తీయడం మానేశారు. రాత్రి 7గంటలకు కూడా చిమ్మ చీకట్లో జాతీయ జెండా రెపరెపలాడుతూనే ఉంది. దేశం మీద ఆసుపత్రి సిబ్బందికి ఏ మాత్రం గౌరవముందో తెలుస్తోందోనని స్థానికులు విమర్శిస్తున్నారు.

వ్యక్తిపై బ్లేడ్‌తో దాడి

రాజమహేంద్రవరం సిటీ: కోటగుమ్మం అండర్ గ్రౌండ్ సమీపంలో ఓ వ్యక్తిపై ఇద్దరు యువకులు బ్లేడ్‌తో దాడి చేసి గాయపరిచారు. మున్సిపల్ కాలనీకి చెందిన రతన్ ముగియ అనే వ్యక్తి కోల్‌కతా నుంచి రాజమహేంద్రవరం వచ్చి ఇక్కడ స్థిరపడ్డాడు. మెయిన్‌రోడ్‌లోని ఓ షాపులో పనిచేస్తున్నాడు. సోమవారం రాత్రి పని ముగించుకుని ఇంటికి వెళ్తుండగా అండర్ గ్రౌండ్ వద్ద దీపక్, అనిల్ అనే ఇద్దరు యువకులు బైక్‌పై వచ్చి బ్లేడ్‌తో దాడి చేసి పరారయ్యారు. బాధితుడు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రెండు బైక్‌ల ఢీ: నలుగురికి గాయాలు

రాజమహేంద్రవరం సిటీ: సెంట్రల్ జైల్ రోడ్డులోని ఎస్పీ బంగ్లా సమీపంలో మంగళవారం రెండు బైక్‌లు ఢీకొన్న సంఘటనలో నలుగురు గాయపడ్డారు. లాలాచెరువు హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన రావిపాటి రవితేజ జాంపేట ఏఆర్ గ్రౌండ్స్ నుంచి బైక్‌పై లాలాచెరువు వెళ్తున్నాడు. అదే సమయంలో కొవ్వూరుకు చెందిన గిరిజాల వాసు, అతడి భార్య విజయ, కుమార్తె స్పందన ముగ్గురు ఒకే బైక్‌పై సెంట్రల్ జైల్ రోడ్డులో వస్తున్నారు. ఎస్పీ బంగ్లా ఎదురుగా ఉన్న మలుపు వద్ద రెండు బైక్‌లు ఢీకొన్నాయి. ఈ ఘటనలో నలుగురు గాయపడ్డారు. వారిని ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

వ్యక్తిపై దాడి

రాజమహేంద్రవరం సిటీ: కంభం సత్రం వీధిలో శ్రీమాల్ రతన్ జైన్ షాపులో పనిచేస్తున్న యువకుడు ఆ షాపు యజమానిపై దాడి చేసి గాయపరిచినట్లు త్రీటౌన్ పోలీసులు తెలిపారు. నరేంద్రకుమార్ అనే యువకుడు షాపులో సామాన్లు దొంగిలిస్తుండగా యజమాని రతన్ జైన్ అడ్డుకున్నాడు. దీంతో ఆ యువకుడు అతడితో గొడవపడి దాడిచేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



70 ఏళ్లు పూర్తయిన సీనియర్ వాకర్స్‌ని సత్కరిస్తున్న దృశ్యం

కంబాలపార్కులో 70ఏళ్లు నిండిన వాకర్స్‌కి సన్మానం

గోదావరి సిటీ: కంబాలపార్కులో 70 ఏళ్లు పూర్తయిన సీనియర్ వాకర్స్‌ని సన్మానించారు. కంబాలవాకర్స్ కమిటీఆధ్వర్యంలో 70వ స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ ఎలక్ట్ గవర్నర్, కంబాలపార్కు వాకర్స్ కమిటీ వ్యవస్థాపకులు కొ వ్విడి సాయికుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. సీనియర్ వాకర్స్ కేఎస్ ప్రకాశరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా బళ్లా మల్లికార్జునరావు కేక్ కట్‌చేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ వాకర్స్ కె.ఎస్‌ప్రకాశరావు, నందివాడ నారాయణమూర్తి, సీహెచ్ వెంకటేశ్వరరావు, బీవీ మల్లిఖార్జునరావు, బీఎస్ ప్రకాశరావు, అచ్యు తం, ఎ.లక్ష్మీలను పూలమాలతో ఘనంగా సత్కరించారు. సెటిల్ టోర్నమెంట్‌లో సీనియర్స్ విభాగంలో విన్నర్స్ ఎస్.శివశంకర్, సింహాలను రన్నర్స్ కె.గణేష్‌బాబు, సీహెచ్ వీర్రాజులను రన్నర్స్ సీహెచ్ వెంకటేశ్వరరావు, పి.పూర్ణచంద్రరావులను అతిథులు సత్కరించారు. కంబాలపార్కు కమిటీ అధ్యక్షుడు ఆముదాన ఆనంద్ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సిద్ధివినాయక్ ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుడు బండారు మధుసూదనరావు, వాకర్స్ మాజీ అధ్యక్షుడు తోట గోవిందరాజు, యోగా సభ్యులు, మహిళావాకర్స్, రమేష్, సాంబమూర్తి, లింగయ్య, అప్పారావు, శ్రీను మూర్తి, సురేష్ పాల్గొన్నారు.

రైలు ఉంచి జారిపడి యువకుడి మృతి

ఏలూరుక్రైం: రైలులో ప్రయాణిస్తున్న ఓ యువకుడు ప్రమాదవశాత్తూ జారిపడి తీవ్ర గాయాలకు గురై పశ్చిమగోదారి జిల్లా ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. మృతుడు అపస్మారక స్థితి నుంచి కోలుకున్న తరువాత ఇచ్చిన సమాచారం ప్రకారం తూర్పుగోదావరి జిల్లా కోటనందూరుకు చెందిన దుర్గాప్రసాద్ (25)గా చెప్పాడు. ఈనెల 12 అర్ధరాత్రి రైలులో ప్రయాణిస్తూ ఏలూరు రైల్వేస్టేషన్ పరిధిలోని అలుగులగూడెం వద్ద రైలు నుంచి జారిపడ్డాడు. తీవ్రగాయాలకు గురై అపస్మారక స్థితిలో ఉన్న అతడిని ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. ఆసుపత్రి వైద్యులు ఎంఎల్‌సీగా నమోదు చేసి ఆసుపత్రి అవుట్ పోస్టు పోలీసులకు సమాచారం ఇచ్చారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి వివరాలు తెలిసిన వారు ఏలూరు రైల్వే ఎస్ఐ పి.సైమాన్, 99892 19559కు సమాచారం అందించాలని రైల్వే పోలీసులు కోరారు.



అముజూరులో కాలిపోతున్న ఇళ్లు


విద్యుదాఘాతానికి తాటాకిళ్లు దగ్ధం


కె.గంగవరం: అముజూరులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా తాటాకిళ్లు ఆహుతైనట్లు స్థానికులు తెలిపారు. అముజూరులోని మాచగిరి లక్ష్మయ్య, గొల్లయ్య, అర్జున్, శ్రీనివాసులు నాలుగు పోర్షన్ల తాటాకింట్లో ఉంటున్నారు. మంగళవారం సాయంత్రం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు వ్యాపించాయి. నాలుగు కుటుంబాల వారికి చెందిన వస్తువులు కాలిపోయాయి. కట్టుబట్టలతో మిగిలారు. స్థానికులు మంటలు అదుపు చేయడానికి ప్రయత్నించారు. రామచంద్రపురం అగ్నిమాపక శకటం మంటలు అదుపు చేసింది. సుమారుగా రూ.మూడు లక్షల ఆస్తినష్టం జరిగి ఉంటుందని అంచనాలు వేస్తున్నారు. సర్పంచ్ మేడిశెట్టి మాణిక్యాంబ ఆదినారాయణ, కూళ్ల డీసీ అధ్యక్షుడు యనమల గోపాలకృష్ణ(చిట్టిబాబు), మార్కెట్ కమిటీ మాజీ సభ్యుడు నానావరపు శ్రీనివాసు తదితరులు ప్రమాద స్థలాన్ని పరిశీలించారు.

విద్యుత్‌షాక్‌తో మహిళకు గాయాలు

రాజమహేంద్రవరంసిటీ: సాయిదుర్గా నగర్‌లో ఇంటి వరండాను శుభ్రం చేస్తున్న ఒక మహిళ విద్యుత్‌షాక్‌కు గురై తీవ్రంగా గాయపడింది. యాండ్ర వీర వెంకటసత్యవతి అనే మహిళ తన ఇంటి వరండాను నీళ్లతో శుభ్రం చేస్తుండగా విద్యుత్ వైర్లు తగిలి షాక్‌కు గురై గాయపడింది. దీంతో ఆమెను బంధువులు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నుంచి అవార్డులు, ప్రశంసా పత్రాలు అందుకుంటున్న అధికారులు







1. ఎస్ఎస్‌సీ పబ్లిక్ పరీక్షలో బెస్ట్ హైస్కూల్ అవార్డు అందుకుంటున్న ఉప్పలగుప్తం మండలంలోని చల్లపల్లి హైస్కూల్ ప్రతినిధి 2. పరాక్రమ పతకం అందుకుంటున్న ముద్రగడ నాగేంద్రరావు, అడిషనల్ కమాండెంట్, 3వ బెటాలియన్, ఏపీఎస్పీ(కాకినాడ) 3. పరాక్రమ పతకం అందుకుంటున్న మోటూరి సరోజ, ఎస్ఐ (రాజమహేంద్రవరం అర్బన్)



ప్రత్తిపాడు చేరుకున్న స్వామీజీ స్వాగతం పలుకుతున్న భక్తులు

పదివేల కిలోమీటర్ల నడక పూర్తి చేసుకున్న స్వామీజీ

ప్రత్తిపాడు: పదివేల కిలోమీటర్ల నడక పూర్తి చేసుకుని మంగళవారం ప్రత్తిపాడు చేరుకున్న స్వామీజీకి స్థానికులు స్వాగతం పలికారు. కర్ణాటకలోని ఉడిపికి చెందిన 73 సంవత్సరాల శ్రీలక్ష్మీపతిస్వామీజీ 10 నెలల క్రిందట కాలినడకన దేశ పర్యటనకు బయలుదేరారు. హిందూ పరిరక్షణ, శాంతి నిమిత్తం ఆయన ఈ పాదయాత్ర చేపట్టారు. ఇప్పటి వరకు కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పదివేల కిలోమీటర్ల పాదయాత్ర పూర్తి చేశారు. ఆయన మాట్లాడుతూ తన పాదయాత్ర నిరంతరం కొనసాగించడమే ధ్యేయమన్నారు. ప్రత్తిపాడు చేరుకున్న స్వామీజీకి బీజేపీ నాయకులు శింగిలిదేవి సత్తిరాజు, గున్నాబత్తుల రాజబాబు, సింగ్‌బాబు, అద్దేపల్లి రత్నకుమారి, అద్దేపల్లి రాజా స్వాగతం పలికారు.



కిర్లంపూడిలో జాతీయ జెండాతో నిరసన తెలుపుతున్న కాపు ఉద్యమనేత ముద్రగడ

ముద్రగడను మళ్లీ అడ్డుకున్న పోలీసులు

జాతీయ జెండాతో నిరసన తెలిపిన కాపు ఉద్యమనేత

కిర్లంపూడి: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం జాతీయ పతాకాన్ని చేతబూని చేపట్టిన పాదయాత్రను మంగళవారం పోలీసులు మళ్లీ అడ్డుకున్నారు. దీంతో ఆయన అక్కడున్న ఓఎస్‌డీ రవిశంకర్‌రెడ్డి, పోలీసు అధికారులతో మాట్లాడారు. దేశంలో కాపు జాతికి స్వాతంత్ర్యం లేదా...ఇంకా బ్రిటిషు పాలన కొనసాగుతుందా అని ప్రశ్నించారు. 2014 ఎన్నికల్లో కాపులను బీసీల్లో చేరుస్తానని టీడీపీ ఇచ్చిన హామీలు గుర్తు చేసేందుకు ఛలో అమరావతి పాదయాత్ర చేపడతామంటే జిల్లాలో 30, 144 సెక్షన్లు అమలులో ఉన్నాయని హౌస్ అరెస్టు చేస్తున్నారన్నారు. చంద్రబాబు మాత్రం జగ్గంపేటలో సభలు పెట్టుకోవడానికి సెక్షన్లు వర్తించవా అని ప్రశ్నించారు. రెండు రోజుల్లో పాదయాత్రకు అనుమతివ్వకపోతే ఆ మరుసటి రోజు నుంచి ప్రతీరోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకు గేటు ముందు బైఠాయించి ఆందోళన చేస్తామన్నారు. విజయవాడ సమావేశానికి తమ జాతిని పిలిచి మళ్లీ పాతపాట పాడి అవమానించారని మండిపడ్డారు. కార్యక్రమంలో కాపు జేఏసీ నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు, ఆకుల రామకృష్ణ, తుమ్మలపల్లి రమేష్, గౌతు స్వామి, మారేటి ప్రకాశ్, తోట రాజీవ్, గుండా వెంకటరమణ, చక్కపల్లి సత్తిబాబు తదితరులున్నారు. జగ్గంపేటలో జరిగిన సీఎం బహిరంగ సభకు వెళ్లడానికి సిద్ధమైన కాపు జేఏసీ నేత తుమ్మలపల్లి రమేష్‌ను ఎస్ఐ బాలాజీ గృహనిర్బంధం చేశారు. మరోపక్క ముద్రగడను కలిసేందుకు భారీ సంఖ్యలో కాపులు, మహిళలు చేరుకుని పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. పలు ప్రాంతాల్లో ఆందోళనలు కొనసాగించారు.

నిత్యాన్న దానానికి రూ.లక్ష విరాళం

అంతర్వేది: శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారి దర్శనానంతరం నరసాపురానికి చెందిన చెరుకూరి సత్యనారాయణ, అమ్మాజీ దంపతులు స్వామివారి నిత్యాన్నదానానికి రూ.1.,01,116 విరాళాన్ని ఆలయ ఎఫ్ఏసీ మాచిరాజు లక్ష్మీనారాయణకు అందించారు. అనంతరం వారికి స్వామివారి మెమెంటోను కానుకగా అందించారు.



స్వామివారి నిత్యాన్నదానానికి విరాళం అందించిన సత్యనారాయణ, అమ్మాజీ దంపతులు

రెండు ప్రమాదాలు...ముగ్గురి మృతి

కాకినాడలో ఇద్దరు...కొత్తపల్లిలో మరొకరు

కాకినాడ క్రైం: జిల్లాలో మంగళవారం వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. కాకినాడ రూరల్ మండలం తమ్మవరం పంచాయతీ పోలవరం గ్రామానికి చెందిన కర్రి ఈశ్వర్రావు(32) పాస్టర్‌గా సేవ చేస్తుంటాడు. తన సమీప బంధువు కర్రి దుర్గారావు(26)తో కలిసి మంగళవారం మోటార్ సైకిల్‌పై కాకినాడ బయలుదేరారు. పాముగుంట సెంటర్ వద్దకు వచ్చేసరికి ఎదురుగా వస్తున్న రైస్‌లోడు లారీ వారి వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో దుర్గారావు, ఈశ్వర్రావు అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే మృతుల బంధువులు చేరుకుని తీవ్రంగా విలపించారు. ఈ సంఘటనతో పోలవరం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. స్థానికుల సమాచారం మేరకు తిమ్మాపురం ఎస్ఐ తిరుపతి సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను జీజీహెచ్ మార్చురీకి తరలించారు. తిమ్మాపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కొత్తపల్లిలో: మోటార్ సైకిల్‌పై చేపలు కొనుగోలుకు వెళుతున్న ఇద్దరిని ఎదురుగా వస్తున్న మారుతీ కారు ఢీకొట్టిన సంఘటనలో ఒకరు మృతి చెందగా, మరొకరికి గాయాలవడంతో కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. ప్రత్యక్షసాక్షుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఉప్పాడకు చెందిన లంకాడ రాంబాబు(45), అతని స్నేహితుడు మాపాడ రమణ కలిసి చేపలను కొనుగోలు చేసేందుకు మోటార్ సైకిల్‌పై మంగళవారం తెల్లవారుజామున లైట్‌హౌస్ సమీపంలో హార్బర్‌కు బయలుదేరారు. వీరు బీచ్‌రోడ్డులో విద్యుత్ ప్లాంటు అవతలి గేటు దాటే సమయంలో కాకినాడ నుంచి వస్తున్న మారుతీ కారు ఢీకొట్టింది. ఈ సంఘటనలో రాంబాబు తలకు బలమైన గాయమవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మోటార్ సైకిల్ వెనుక ఉన్న రమణ తీవ్ర గాయాలవడంతో కాకినాడ జీజీహెచ్‌కు తరలించినట్టు ప్రత్యక్షసాక్షులు తెలిపారు. సంఘటనా స్థలాన్ని కొత్తపల్లి పోలీసులు పరిశీలించి కేసు దర్యాప్తు ప్రారంభించారు.



కాకినాడ బీచ్‌రోడ్డులో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన రాంబాబు. చిత్రంలో ఢీకొన్న కారు



మృతుడు దుర్గారావు, ఈశ్వర్రావు (ఫైల్ ఫొటోలు)



అగ్ని ప్రమాదంలో టీకొట్టు దగ్ధం

పి.గన్నవరం రూరల్: పి.గన్నవరం మండలం వాడ్రేవుపల్లి శివారు చాకలిపాలెం సెంటర్‌లో మంగళవారం జరిగిన అగ్నిప్రమాదంలో టీకొట్టు దగ్ధమైంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పంచాయతీ ఏర్పాటు చేసిన షాపుల్లో ఒకషాపును చెల్లుబోయిన సత్యనారాయణ టీకొట్టు పెట్టుకుని జీవనం సాగిస్తున్నాడు. మధ్యాహ్నం సమయంలో కమర్షియల్ గ్యాస్‌బండ నుంచి గ్యాస్ లీకవడంతో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో షాపులో ఉన్న షామియానాతో పలు వస్తువులు దగ్ధమయ్యాయి. రాజోలు అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపుచేయగా, వీఆర్వో బి.వెంకట్రావు సంఘటనా వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ ప్రమాదంలో రూ.80వేలు ఆస్తి నష్టం వాటిల్లినట్టు తెలిపారు.


శ్రీలక్ష్మీనరసింహస్వామి ప్రత్యేక పూజలు

అంతర్వేది: శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీకృష్ణాష్టమి సందర్భంగా స్వామివారిని ప్రత్యేక అలంకరణ చేసి అర్చకస్వాములు పూజలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో సింహాసనంపై కొలువుదీరిన స్వామివారికి మంత్రోచ్ఛారణ జరిపి అనంతరం ఆలయం ఎదురుగా శ్రీకృష్ణాష్టమి ఉట్టి వేడుకను వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలో ఆలయ సిబ్బంది, భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. స్వామివారి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఉపాలయాల్లో భక్తులు పూజలు జరిపి, నిత్యాన్న దానంలో స్వామివారి ప్రసాదం స్వీకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం తలెత్తకుండా ఆలయ అధికారులు, సిబ్బంది అన్ని చర్యలు తీసుకున్నారు.



శ్రీకృష్ణాష్టమి సందర్భంగా ప్రత్యేక అలంకరణ స్వామివారు

కాకినాడ పెరేడ్ గ్రౌండ్‌లో..





యానాంలో.. చిన్నారి నృత్యం

పాడవోయి.. భారతీయుడా!

ఘనంగా పంద్రాగస్టు వేడుకలు



యానాంలో భారతమాత



కాకినాడ పరేడ్ గ్రౌండ్‌లో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



చిన్నారి దేశభక్తి



గౌరవ వందనం స్వీకరిస్తున్న జిల్లా ఇంఛార్జిమంత్రి కిమిడి కళా వెంకట్రావు



స్వాతంత్ర్య సమరయోధునికి సన్మానం







ఆకట్టుకున్న ప్రభుత్వ అభివృద్ధి శకటాలు.. ఈసారి వినూత్నంగా అన్నవరం సత్యదేవుని దివ్య రథం విచ్చేయడం..

అంగరంగ వైభవంగా స్వాతంత్ర్య దినోత్సవం!

కాకినాడ, ఆంధ్రజ్యోతి: 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను కాకినాడ ఏపీఎస్పీ పోలీస్‌పెరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం జిల్లా యంత్రాంగం వైభవంగా నిర్వహించింది. ముఖ్యఅతిథి మంత్రి కిమిడి కళా వెంకటరావు జాతీయజెండా ఎగురవేశారు. అనంతరం ఆయన ప్రసంగంలో ప్రస్తుత జిల్లా ప్రగతి, మున్ముందు జరగబోయే అభివృద్ధి వివరించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆయా ప్రభుత్వ శాఖలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శన జిల్లా ప్రగతి స్ఫురింపజేసింది. ఆర్మ్‌డ్ రిజర్వ్, ఎన్‌సీసీ క్యాడెట్స్, ఆయా పాఠశాలల విద్యార్థులు మంత్రికి గౌరవ సూచకంగా చేసిన కవాతు దేశభక్తిని చాటి చెప్పింది.

సాంస్కృతిక ప్రదర్శనలు.. ఈఏడాది కాకినాడ పరిధిలోని మూడు పాఠశాలలకు చెందిన విద్యార్థులకే స్వాతంత్ర్య వేడుకల్లో అవకాశం దక్కింది. వీరు తమ ప్రతిభాపాటవాలను అద్భుతంగా ప్రదర్శించారు. ప్రగతి, ఆదిత్య, జగన్నాథపురం సెంటాన్స్ ఎయిడెడ్ బాలికల పాఠశాల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

శకటాల ప్రదర్శనలో...అన్నవరం సత్యదేవా ఆలయ నమూనా శకటం, వ్యవసాయం, పౌరసరఫరాలు, విద్య, ఎస్సీ కార్పొరేషన్, అటవీ శాఖ, పర్యాటకం, మత్స్యశాఖ,డీఆర్‌డీఏ, డ్వామా, 108,104 అంబులెన్స్, శాఖలకు చెందిన శకటాలు జిల్లా అభివృద్ధిని చాటి చెప్పాయి.



గోదారమ్మకు.. వందనం



పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం

ఘనంగా ప్రారంభించిన ముఖ్యమంత్రి








ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న సీఎం

పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి.. శాస్త్రోక్తంగా పూజలు





చిన్నారులతో కాసేపు..




జగ్గంపేటలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బహిరంగ సభకు హాజరైన అశేష ప్రజానీకం

ప్రతి క్షణం.. మీ సేవలో..

జగ్గంపేటలో భారీ బహిరంగసభలో ముఖ్యమంత్రి







అభివృద్ధికి కిరీటం

అనుక్షణం..పనిలో నిమగ్నం..
క్షణం ఖాళీ దొరికితే చాలు..ప్రజాభివృద్ధి పనుల పరిశీలన



జగ్గంపేట సభ కార్యక్రమంలో జ్యోతి వెలిగిస్తున్న ముఖ్యమంత్రి, పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నేతలు



అభివృద్ధి పనులకు శంకుస్థాపన



సామాన్య కార్యకర్తకు ప్రోత్సాహం..



సీఎంకు జ్ఞాపిక



తిరుపతిలో త్రివర్ణ శోభ







స్వతంత్ర స్ఫూర్తితో మువ్వన్నెల పతాకం రెపరెపలాడింది. తిరుపతి వేదికగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 71వ స్వాతంత్ర్య దిన వేడుకలు అంబరాన్నంటాయి. పోలీసు, ఎక్సైజ్, సైనిక్ స్కూలు, ఎన్‌సీసీ, స్కౌట్స్ అండ్ గైడ్స్, సాంఘిక సంక్షేమ పాఠశాల విద్యార్థులు, రెడ్‌క్రాస్, మాజీ సైనిక బృందాల కవాతుతో ఎస్వీయూనివర్శిటీ స్టేడియం కొత్త శోభను సంతరించుకుంది. సంప్రదాయ నృత్యాలు, వాహన విన్యాసాలు ప్రేక్షకులను అలరించాయి.



ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?

ప్రాథమిక హక్కులు

1. మానవుడు సంపూర్ణంగా, పరిపూర్ణంగా సర్వతోముఖాభివృద్ధి చెందడానికి ఏవి ఉపయోగపడతాయి?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు

2. ఒక రాజ్యం లక్షణం, స్వభావం అది ప్రజలకు అందించే హక్కుల ఆధారంగా తెలుస్తుందని ఎవరు పేర్కొన్నారు?
ఎ) మహాత్మాగాంధీ బి) నెహ్రూ
సి) హెచ్.జెలాస్కీ డి) జె.డబ్ల్యూ.గార్నర్

3. ప్రాథమిక హక్కులు సాధారణ చట్టాల కంటే అత్యున్నతమైనవి అని పేర్కొన్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి?
ఎ) హెచ్.జె.కానియా బి) కెజి.బాలకృష్ణన్
సి) పతంజలిశాస్త్రి డి) ఎవరూ కాదు

4. జాతీయ ఉద్యమ కాలంలో 'స్వరాజ్' అనే బిల్లును (1895) ప్రతిపాదించి అందులో భారతీయులకు 'వాక్, భావ ప్రకటన' స్వేచ్ఛలను అందించాలని తొలిసారి డిమాండ్ చేసిందెవరు?
ఎ) అనిబిసెంట్ బి) మహాత్మాగాంధీ
సి) సర్దార్ వల్లభాయ్ పటేల్ డి) తిలక్

5. 1925లో 'Common wealth of India' అనే బిల్లును ప్రతిపాదించి అందులో ఐరిష్ రిపబ్లికన్లకు అందించిన హక్కులను భారతీయులకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేసింది ఎవరు?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) గాంధీ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

6. భారతీయులకు ప్రాథమిక హక్కులు కల్పించాలని ఏ సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్ (1931) తొలిసారిగా డిమాండ్ చేసింది?
ఎ) మద్రాస్ సమావేశం బి) కరాచీ సమావేశం
సి) కలకత్తా సమావేశం డి) ఏదీకాదు

7. 1935 భారత ప్రభుత్వ చట్టంలో కొన్ని ప్రాథమిక హక్కులను బ్రిటీషర్లు భారతీయులకు అందిస్తుండగా అడ్డుకొన్నవారు?
ఎ) మింటో - మార్లే బి) మాంటెగ్ - చెమ్స్‌ఫర్డ్
సి) లార్డ్ రీడింగ్ - సర్జాన్ సైమన్
డి) గాంధీ - అంబేద్కర్

8. 1944-45లో ప్రాథమిక హక్కుల పరిశీలనపై జాతీయ కాంగ్రెస్ ఎవరి అధ్యక్షతన ఒక సమన్వయ సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) సర్ తేజ్‌బహదూర్ సప్రూ బి) పటేల్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్

9. రాజ్యాంగ పరిషత్తు ఎవరి అధ్యక్షతన ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) జె.బి.కృపలాని బి) బి.ఎన్.రావ్
సి) నెహ్రూ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

10. ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని రాజ్యాంగ పరిషత్తు ఎప్పుడు ఏర్పాటు చేసింది?
ఎ) 1946 బి) 1947 సి) 1948 డి) 1949

11. ప్రాథమిక హక్కుల సలహా సంఘంలో సభ్యుల సంఖ్య?
ఎ) 54 బి) 64 సి) 55 డి) 65


12. ప్రాథమిక హక్కుల ఉపసలహా సంఘం అధ్యక్షుడు?
ఎ) బి.ఎన్.రావ్ బి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
సి) కె.ఎం.మున్షీ డి) జె.బి.కృపలాని

13. ప్రాథమిక హక్కులను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) అమెరికా బి) రష్యా సి) ఫ్రాన్స్ డి) ఐర్లాండ్

14. ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) 1వ భాగం 1-4 ఆర్టికల్స్
బి) 2వ భాగం 5-11 ఆర్టికల్స్
సి) 3వ భాగం 12-35 ఆర్టికల్స్
డి) 4వ భాగం 36-51 ఆర్టికల్స్

15. జాతీయ అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక హక్కులను తాత్కాలికంగా రద్దు చేసే అధికారం ఎవరికి ఉంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) సుప్రీంకోర్టు డి) కేంద్ర ప్రభుత్వం

16. ఏ ప్రాథమిక హక్కు ఐదు అధికరణలను కలిగి ఉంది?
ఎ) సమానత్వపు హక్కు
బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు


కొమ్ము సుందర్‌రాజు

17. రాజ్యాంగం పౌరుడికి కల్పించిన ప్రాథమిక హక్కులు ఎన్ని?
ఎ) 5 బి) 6 సి) 7 డి) 8

18. ఆస్తి హక్కును ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ చట్టం
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ చట్టం
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ చట్టం
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ చట్టం

19. ప్రస్తుతం ఆస్తిహక్కును చట్టబద్ధమైన హక్కుగా మారుస్తూ ఏ అధికరణంలో పొందుపరిచారు?
ఎ) 31వ అధికరణం బి) 31(ఎ)వ అధికరణం
సి) 300వ అధికరణం డి) 300(ఎ)వ అధికరణం

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. ఏ అధికరణం భారత పౌరులకు ఆరు రకాల ప్రాథమిక స్వేచ్ఛలను ప్రసాదిస్తుంది?
ఎ) 14వ అధికరణం బి) 17వ అధికరణం
సి) 19వ అధికరణం డి) 21వ అధికరణం

21. వాక్, భావప్రకటన స్వేచ్ఛలను ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)

22. చలనచిత్రాలు, వార్తాపత్రికలు, నవలలు ఏ అధికరణం ద్వారా భావప్రకటన వ్యక్త పరచవచ్చు?
ఎ) 18వ బి) 19(1-ఎ) సి) 21వ డి) 21(ఎ)

23. జీవించే హక్కు గురించి తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

24. ఏ ఒక్క పౌరుడిని 'చట్టం పేర్కొన్న పద్ధతి మినహా' మరోవిధంగా అతడి జీవనానికి, స్వేచ్ఛకు భంగం కల్పించరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 21వ బి) 22వ సి) 23వ డి) 24వ

25. 6-14 ఏళ్లలోపు బాలబాలికలకు ఉచిత, నిర్బంధ విద్యను అందించాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 20(ఎ) సి) 21వ డి) 21(ఎ)

26. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 21(ఎ) ఆర్టికల్‌ని రాజ్యాంగంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

27. నిర్బంధంలోకి తీసుకొన్న వ్యక్తిని 24 గంటల లోపు సమీప న్యాయస్థానం, న్యాయమూర్తి ముందు హాజరుపరచాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 21వ సి) 22వ డి) 23వ

28. మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరి వంటి అమానుష చర్యలు నిషేధమని తెలిపే ప్రాథమిక హక్కు?
ఎ) సమానత్వపు హక్కు బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు

29. అస్పృశ్యత నివారణను తెలిపే అధికరణం?
ఎ) 17వ బి) 18వ సి) 19వ డి) 20వ

30. అమల్లో ఉన్న చట్టాన్ని అతిక్రమించనిదే ఏ ఒక్క వ్యక్తిని దోషిగా పరిగణించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

31. అత్యవసర పరిస్థితి కాలంలో సైతం రద్దుకాని అధికరణం?
ఎ) 17, 18 బి) 19వ సి) 20, 21 డి) 23, 24

32. స్త్రీలు, బాలబాలికల అక్రమ రవాణా నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1956 బి) 1975 సి) 1986 డి) 2002

33. ప్రభుత్వం నిషేధించిన సంస్థలు, సంఘాలను ఏర్పాటు చేసుకోరాదని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)

34. భారతదేశంలో ప్రధాని మొదలుకొని సామాన్య పౌరుడి వరకు చట్టం దృష్టిలో అందరూ సమానులే అని తెలిపే అధికరణం?
ఎ) 14వ బి) 15వ సి) 16వ డి) 17వ

35. 'అస్పృశ్యత' పదాన్ని ఉపయోగించరాదని ఏ హైకోర్టు తీర్పు ఇచ్చింది?
ఎ) మద్రాస్ బి) మైసూరు
సి) బొంబాయి డి) ఢిల్లీ

36. ఆయుధాలు ధరించకుండా, శాంతియుతంగా సమావేశాలను ఏర్పాటు చేసుకొనే స్వేచ్ఛను ఏ అధికరణం ద్వారా కల్పించారు?
ఎ) 19(1-ఎ) బి) 19వ సి) 19(1-బి) డి) 19(1-డి)

37. ప్రతి పౌరుడు భారతదేశంలోని ఏ ప్రాంతంలోనైనా స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవచ్చు. కానీ జమ్మూకశ్మీర్, గిరిజన ప్రాంతాల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకోరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-సి) సి) 19(1-డి) డి) 19(1-ఇ)

38. మతవ్యాప్తి, మత అభివృద్ధికి ఖర్చు చేసిన వ్యయంపై పన్నులు చెల్లించనక్కరలేదు అని తెలిపే అధికరణం?
ఎ) 27వ బి) 28వ సి) 29వ డి) 30వ

39. మైనార్టీలు విద్యా సంస్థలను ఏర్పాటు చేసుకోవచ్చు అని తెలిపే అధికరణం?
ఎ) 30వ బి) 31వ సి) 31(ఎ) డి) 31(బి)

40. ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినప్పుడు పౌరుడు ఏ అధికరణం ప్రకారం సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చు?
ఎ) 30వ బి) 31వ సి) 32వ డి) 33వ

41. ప్రాణరక్షణ గురించి తెలిపే ఆర్టికల్?
ఎ) 17వ బి) 19వ సి) 20వ డి) 21వ

42. ఆస్తి హక్కు(31వ అధికరణం)పై సవరణ, పరిమితులను విధించే అధికారం 368 అధికరణం ప్రకారం పార్లమెంట్‌కు లేదు అని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు ఇచ్చింది?
ఎ) గోలక్‌నాథ్ Vs పంజాబ్ (1967)
బి) కేశవానందభారతి Vs కేరళ(1973)
సి) మినర్వామిల్స్ Vs ఢిల్లీ(1980)
డి) ఎకెగోపాలన్ Vs మైసూర్(1950)

43. నిర్బంధించిన వ్యక్తిని 24 గంటల్లోపు కోర్టుకు హాజరుపరిచే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) సెర్షియోరరీ

44. మత స్వేచ్ఛ గురించి తెలిపే అధికరణం?
ఎ) 23వ బి) 24వ సి) 25వ డి) 29వ

45. ఏ అధికరణం ప్రకారం బలహీన వర్గాలు తమ భాష, సంస్కృతులను పరిరక్షించుకోవచ్చు?
ఎ) 29వ బి) 30వ సి) 31వ డి) 32వ

46. పార్లమెంట్, శాసనసభ్యులు రూపొందించే చట్టాలు ప్రాథమిక హక్కులకు విరుద్ధంగా ఉంటే అవి చెల్లవని తెలిపే అధికరణం?
ఎ) 12వ బి) 13వ సి) 14వ డి) 15వ

47. నేరం రుజువు కానిదే శిక్ష విధించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

48. సాయుధ దళాల ప్రాథమిక హక్కులపై ఎవరు పరతులు విధిస్తారు?
ఎ) రాష్ట్రపతి బి) రక్షణశాఖ
సి) సుప్రీంకోర్టు డి) పార్లమెంట్

49. అర్హత లేకుండా పదవిలో కొనసాగడాన్ని నివారించే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) కో-వారెంట్

50. భారత రాజ్యాంగ చరిత్రలో స్వేచ్ఛ హక్కుకు సంబంధించి తొలి కేసు?
ఎ) ఎకెగోపాలన్ Vs మైసూరు(1950)
బి) మేనకాగాంధీ కేసు(1978)
సి) గోలక్‌నాథ్ Vs పంజాబ్(1967)
డి) కేశవానందభారతి Vs కేరళ(1973)

సమాధానాలు

1) ఎ	9) డి	17) బి	25) డి	34) ఎ	43) ఎ	
2) సి	10) బి	18) బి	26) డి	35) బి	44) సి	
3) సి	11) సి	19) డి	27) సి	36) సి	45) ఎ	
4) డి	12) డి	20) సి	28) డి	37) డి	46) బి	
5) ఎ	13) ఎ	21) ఎ	29) ఎ	38) ఎ	47) బి	
6) బి	14) సి	22) బి	30) బి	39) ఎ	48) డి	
7) సి	15) బి	23) సి	31) సి	40) సి	49) డి	
8) ఎ	16) ఎ	24) ఎ	32) ఎ	41) డి	50) ఎ	
			33) సి	42) ఎ		

ఉద్యోగాలు

ఐఐఎస్ఇఆర్‌బి

భోపాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఇఆర్‌బి)- నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: డిప్యూటీ రిజిస్ట్రార్ 1, సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ 1, సైంటిఫిక్ ఆఫీసర్ (ఫిజిక్స్) 1, మెడికల్ ఆఫీసర్ 1, టెక్నికల్ సూపరింటెండెంట్ (కంప్యూటర్ సైన్స్) 1, సైంటిఫిక్ సూపరింటెండెంట్ (బయాలజీ) 1, అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) 1, టెక్నికల్ అసిస్టెంట్ 1, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ 1, ఆఫీస్ అసిస్టెంట్ (లీగల్) 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 8
వెబ్‌సైట్: http://recruitment.iiserb.ac.in/IIS-ERB

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు: 54**
పోస్టులు - ఖాళీలు: అసిస్టెంట్ డైరెక్టర్ - కెమిస్ట్రీ 1, అసిస్టెంట్ ఇంజనీర్ 3, స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ 37, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 6, డ్రిల్లర్ ఇన్ ఛార్జ్ 5, లెక్చరర్ 2
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంబీబీఎస్/ ఎండీ/ ఎమ్మెస్/ డీఎం/ ఎంసిహెచ్ ఉత్తీర్ణతతోపాటు సంబంధిత రంగంలో కనీసానుభవం ఉండాలి. ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.upsconline.nic.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 173**
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, డిప్యూటీ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబీబీఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

ఏలేశ్వరం: సాయినగర్‌కాలనీ మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం సత్యగ్రాఫిక్స్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పేకేటి సత్యనారాయణ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం గొడుగు నాగభూషణం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దివంగత పేకేటి అప్పలరాజు జ్ఞాపకార్థం ఆమె సోదరుడు, సత్యగ్రాఫిక్స్ ఎండీ సత్యనారాయణ పాఠశాలలోని మొత్తం 300 మంది విద్యార్థులకు తన ఆర్థిక సహకారంతో పలకలు, పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శేషగిరి పట్నాయక్, డి.శ్రీనుబాబు, వై.లక్ష్మణరావు, ఎ.సత్య గౌరి, జె.సత్యవతి, లక్ష్మి, రాము తదితర, ఎస్‌ఎంసీ కమిటీ ఛైర్మన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఏలేశ్వరంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్మన్. పక్క చిత్రంలో లింగంపర్తిలో ప్రజాప్రతినిధులు, అధికారుల పతాకావిష్కరణ



ఏలేశ్వరంలో 71 అడుగుల జాతీయ జెండాతో ప్రదర్శన నిర్వహిస్తున్న కాపు సంఘం నేతలు

ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

ఏలేశ్వరం: మండలంలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యా సంస్థలతో పాటు పలుచోట్ల జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపీడీవో ఎం.అనుపమ అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించిన వేడుకల్లో జడ్పీటీసీ జ్యోతుల పెదబాబు, ఎంఈవో అబ్బాయి తదితర అధికారులతో కలిసి ఎంపీపీ అయిల సత్యవతి జాతీయ జెండాను ఎగురవేశారు. కమిషనర్ ఎం.ఏసుబాబు అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగిన వేడుకల్లో మున్సిపల్ ఛైర్‌పర్సన్ కొప్పాడ పార్వతి, వైస్ ఛైర్మన్ పైలా సత్యనారాయణ, కౌన్సిలర్లు, అధికారులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. లింగంపర్తి పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ కీలు విజయలక్ష్మి, ఉపసర్పంచ్ ఎస్‌జీవీ సుబ్బరాజు, కార్యదర్శి శ్రీరామచంద్రమూర్తి, ప్రభుత్వ పాఠశాలల వద్ద ఏలేరు నీటి సంఘం అధ్యక్షుడు వరుపుల అప్పలరాజు, ఎంపీపీ సత్యవతి, మండల పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయం వద్ద ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఉద్దగిరి సోమరాజు, ఎల్‌ఐసీ శాటిలైట్ బ్రాంచ్ కార్యాలయం వద్ద మేనేజర్ శ్రీనివాసరావు, చిలుకూరి చిట్స్ బ్యాంకు వద్ద మేనేజర్ ఉమ్మిడి వెంట్రావు జాతీయ జెండాను ఎగురవేశారు. ఏలేశ్వరం పబ్లిక్ స్కూల్, మెయిన్ ఎలిమెంటరీ స్కూల్ తదితర పలు పాఠశాలలు, కార్యాలయాల వద్ద మున్సిపల్ ఛైర్‌పర్సన్ పార్వతి, వైస్ ఛైర్మన్ పైలా సత్యనారాయణ అధికారులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో దాసరి నాగేశ్వరరావు, బల్లా శ్రీరాములు, సుంకర రాంబాబు, పాండ్రంకి సత్యనారాయణ, కొప్పాడ రమేష్, సతివాడ రాజేశ్వరరావు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.



ప్రత్తిపాడు ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ జెండా ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న దృశ్యం



ప్రత్తిపాడు జడ్పీ హైస్కూల్‌లో బహుమతులు పంపిణీ చేస్తున్న జడ్జి శ్రావణ్‌కుమార్

71 అడుగుల జాతీయ జెండాతో కాపు సంఘం నేతల ప్రదర్శన: కాపు సంక్షేమ సంఘం మండల నాయకులు గోపు వెంకట్రావు ఆధ్వర్యంలో మంగళవారం ఏలేశ్వరంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. లింగవరం కాలనీ వద్ద వివిధ గ్రామాల నుంచి వచ్చిన కాపు నేతలతో కలిసి గోపు వెంకట్రావు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం 71 అడుగుల జాతీయ జెండాను చేతపట్టుకుని బాలాజీ చౌక్ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం పలువురు స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో దాడిశెట్టి వీరబాబు, అడపా దుర్గారావు, రాయి చంటి, వేల్పుల సూరిబాబు, కాశెపు నూకాపతిరావు, బందిల అంకాలు, కోటిపల్లి సత్యనారాయణ, వీరంరెడ్డి దొరబాబు, దాసరి సత్యనారాయణ, కంబాల విష్ణు, గుమ్మలూరి కృష్ణ, కటకం కిరీటి, పల్లెల బ్రహ్మాజీరావు తదితర కాపు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడులో: మండలంలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ కె.నాగమల్లేశ్వరరావు జెండా ఆవిష్కరణ జరిపి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ బత్తుల లోవకుమారి జెండా ఆవిష్కరణ చేయగా ఎంపీడీవో వి.రామకృష్ణ, ఎంఈవో రాజబాబు, టీడీపీ నాయకులు బత్తుల నాగార్జున చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ఇన్‌చార్జి సబ్‌రిజిస్ట్రార్ ప్రసాద్, పోలీస్‌స్టేషన్ వద్ద సీఐ అద్దంకి శ్రీనివాసరావు పతాకావిష్కరణ చేయగా ఎస్‌ఐ ఎం.అశోక్ వివరించారు. హైస్కూల్‌లో జడ్జి శ్రావణ్‌కుమార్, సర్పంచ్ యాళ్ల విశ్వేశ్వరరావు పతాకావిష్కరణ చేసి బహుమతులు పంపిణీ చేశారు. హైస్కూల్ క్రీడాకారుల కోసం మాజీ జడ్పీటీసీ రెడ్నం వెంకటేశ్వరరావు క్రీడా దుస్తులు అందజేశారు. ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ ముదునూరి లోవలక్ష్మి జెండా ఆవిష్కరణ జరిపారు. ధర్మవరం వర్తక సంఘం ఆధ్వర్యంలో 320మంది విద్యార్థులకు పలకలు పంపిణీ చేశారు.



ఏలేశ్వరం మండలంలో ఉట్టి కొడుతున్న చిన్నారులు

భక్తిశ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకలు

ఏలేశ్వరం: మండలంలో మంగళవారం కృష్ణాష్టమి వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. లింగంపర్తి గ్రామం సత్రం పంపు కాలనీలో సిద్ధివినాయక గోపాలకృష్ణ ఆలయం వద్ద శ్రీకృష్ణయాదవ సంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు జరిగాయి. పలువురు కళాకారులు తప్పెటగుళ్ళు, కోలాటం, భజనలు, గోపూజ వంటి కార్యక్రమాలతో పాటు ఉట్టి కొట్టే వేడుకను నిర్వహించారు. మరోవైపు కొత్త యర్రవరం గ్రామంలోని మురళీకృష్ణ ఆలయం వద్ద మట్టే శ్రీరంగారావు, లక్ష్మీనర్సరాజు దంపతుల ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు జరిగాయి. ఆర్యవైశ్య మహిళా మండలిచే విష్ణుసహస్రనామ పారాయణం, భజనలు, విశేషార్చనలు, అభిషేకాలతో పాటు గ్రామస్తులంతా ఉట్టికొట్టే వేడుకను ఆనందోత్సాహాలతో నిర్వహించారు. ఏలేశ్వరం భాష్యం హైస్కూల్, కొత్త యర్రవరం శ్రీసూర్య విద్యా సంస్థల ప్రాంగణంలో విద్యార్థులతో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి.



సమావేశంలో మాట్లాడుతున్న సతీష్‌కుమార్

రాజీనామా చేసిన వారికి టీడీపీలో సభ్యత్వమే లేదు

రౌతులపూడి: ములగపూడిలో టీడీపీకి రాజీనామా చేసినట్టు తెలిపిన చింతకాయల వెంకట సత్యనారాయణ, కాపారపు వీరితో పాటు రాజీనామా చేసిన ఎవ్వరికి టీడీపీ సభ్యత్వం లేదని మండల అధ్యక్షులు అంకంరెడ్డి సతీష్‌కుమార్ అన్నారు. ములగపూడి మంగళవారం సర్పంచ్ గుమ్మడి అశోక్‌కుమార్‌తో కలసి విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. వరుపుల సుబ్బారావు ములగపూడికి చేస్తున్న అభివృద్ధిని చూడలేక వైసీపీతో కుమ్మక్కై అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో కిరంపూడి మార్కెట్ డైరెక్టర్ తమరాల సత్యనారాయణ, టీడీపీ గ్రామ అధ్యక్షుడు గాడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



ఏలేశ్వరంలో వంటావార్పుతో ఆందోళన చేస్తున్న కాపు సంఘం నేతలు

ముద్రగడకు మద్దతుగా కాపు నేతల ఆందోళన

ఏలేశ్వరం: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభానికి మద్దతుగా మంగళవారం ఏలేశ్వరంలో కాపు సంఘాలు ఆందోళన చేపట్టాయి. కాపు సంక్షేమ సంఘం మండల నాయకుడు గోపు వెంకట్రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన కాపు సంఘం నేతలు ముందుగా పట్టణంలో కంచాలను వాయిస్తూ నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం లింగవరం కాలనీ వద్ద ఏలేశ్వరం-యర్రవరం రహదారిపై వంటావార్పు, రాస్తారోకో నిర్వహించారు. అనంతరం వారంతా సామూహిక భోజనాలు చేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో రాయి చంటి, కంపరపు సూరిబాబు, దాడిశెట్టి వీరబాబు, పల్లెల బ్రహ్మాజీరావు, దాసరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

• సినిమా గైడ్

ఏలేశ్వరం:

వెంకటసూర్య	లై
జయశ్రీ	నేనే రాజు నేనే మంత్రి

కత్తిపూడి:

సత్యనారాయణ	లై

రౌతులపూడి:

శ్రీమహాలక్ష్మి	గురు



← ధర్మవరంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

ధర్మవరంలో ముగ్గుల పోటీలు

ప్రత్తిపాడు: మండలంలోని ధర్మవరం సీతంపేట రామాయలం వద్ద మంగళవారం కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సీనియర్స్ విభాగంలో కిల్లాడి విజయ, మడబాల సూర్యచక్ర, గొనగాని కృష్ణవేణి విజేతలుగా నిలిచారు. జూనియర్స్ విభాగంలో నానిపల్లి రమ, మడబాల గౌరి, సత్యపార్వతి విజేతలుగా నిలిచారు. వీరికి గ్రామస్థులు చెరుకూరి రామకృష్ణరాజు, గొనగాని రామ్మూర్తి, బర్ల నాగరాజు, గోవిందు, కృష్ణ, శ్రీనునాయుడు బహుమతులు అందించారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలు స్వప్న, ధనలక్ష్మి వ్యవహరించగా కార్యక్రమంలో ప్రతిభ స్కూల్ కరస్పాండెంట్ జ్యోతుల నాగబాబు, గందాల శివ, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాతలకు రూ.2 లక్షల పంపిణీ

కిర్లంపూడి: మండలంలోని వీరవరంలో అమ్మా వలంటీర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పది మంది రక్తదాతలకు రూ.2లక్షల చొప్పున బీమా చెక్కులను కాకినాడ ఎంపీ తోట నరసింహం అందించారు. అమ్మావలంటీర్ ఆర్గనైజేషన్ శిబిరంలో రక్తదానం చేసిన జనార్దన్, వీరబాబు, రాంబాబు, నరేంద్ర, లింగరాజు, సుబ్బారావు, బాలకృష్ణ, లక్ష్మణ్, తేజ, కుమార్, రెడ్డి, రాంబాబుకు ఆర్గనైజేషన్ సభ్యులు సుబ్బారావు నేదూరి జనార్దన్ సమక్షంలో ఎంపీ తోట చెక్కులు అందించి రక్తదాతలను అభినందించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ తోట వెంకటాచలం, వీరవరం డీసీ చైర్మన్ తోట వేణుగోపాలరావు, పీహెచ్‌సీ చైర్మన్ తోట బాలు, తోట దొరబాబు తదితరులు ఉన్నారు.

జలప్రదాత సీఎం చంద్రబాబు: ఎమ్మెల్యే నెహ్రూ





బహిరంగ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నెహ్రూ, లబ్ధిదారులకు అందించేందుకు సిద్ధంగా ఉన్న ట్రాక్టర్లు

జగ్గంపేట: అపరభ భగీరథుడికి చేయూతనిస్తున్న జలప్రదాత సీఎం చంద్రబాబు అని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. మంగళవారం జగ్గంపేటలో జరిగిన రైతు బహిరంగ సభలో ఎమ్మెల్యే నెహ్రూ ప్రారంభోపన్యాసం చేశారు. కాపుకళ్యాణ మండపానికి రూ.2కోట్లు, క్రీడా మైదానానికి రూ.2కోట్లు, క్షత్రియ కళా పరిషత్ కు రూ.కోటి, జగ్గంపేట, గండేపల్లి మండల రెవెన్యూ కార్యాలయాల అభివృద్ధికి రూ.1.80 కోట్లు సీఎంను అడిగిన వెంటనే మంజూరు చేయడం సంతోషకరమన్నారు. గతంలో చంద్రబాబు సీఎంగా పనిచేసినప్పుడు చాగల్నాడు ఎత్తిపోతల పథకం పూర్తి చేశారని, పుష్కరను గండేపల్లి మండలం తాళ్ళూరులో ఏర్పాటుచేశారని, ముసురుమిల్లి, సూరంపాలెం, చంద్రబాబుసాగర్, సుబ్బారెడ్డి సాగర్ వంటి ప్రాజెక్టులు చంద్రబాబు చేపట్టారన్నారు. ప్రతీ నీటి బొట్టును ఒడిసి పట్టాలనే ఉద్దేశ్యంతోనే గోదావరి జలాలను తమ ప్రాంతానికి తరలించి జిల్లాలో రైతులకు అందేలా చేయడంలో చంద్రబాబుకు రుణపడి ఉన్నామన్నారు. ఏలేరు కుడికాలువకు రూ.27కోట్లు మంజూరు చేయాలని, దీని వల్ల పదివేల ఎకరాలకు నీరందుతుందని, తాళ్ళూరు పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా 37వేల ఎకరాలకు నీరందించాల్సి ఉండగా అందులో మోటార్ల లోటుపాట్లు ఉండడంతో దానికి రూ.55 కోట్లు ఖర్చవుతుందని, జగ్గంపేటలో రూ.5కోట్లు సిమెంట్ రోడ్లు, కిర్లంపూడిలో డిగ్రీ కాలేజీ, జగ్గంపేట మసీదుకు రూ.50లక్షలు, ఇళ్లులేని పేదలకు ఇళ్ల స్థలాలిచ్చే ప్రక్రియలో తాము ఇప్పటికే స్థలాన్ని అధికారులకు చూపించడం జరిగిందని వెంటనే పట్టాలు వచ్చేలా చేయాలని ఎమ్మెల్యే నెహ్రూ చంద్రబాబును కోరారు. సీఎం చంద్రబాబు స్పందించి పోలవరం గట్టుపై ఉన్న ఖాళీ స్థలాన్ని సంబంధిత మంత్రితో మాట్లాడి (నావిగేషన్ కెనాల్)కు ఇబ్బంది లేకుండా ఉంటే సంబంధిత అధికారులతో మాట్లాడి ఇళ్ల స్థలాలు పంపిణీకి కృషిచేస్తానని హామీ ఇచ్చారు.

సీఎం బహిరంగ సభ విజయవంతం

జగ్గంపేట గ్రామ శివారున గోకవరం రోడ్డులో జరిగిన సీఎం బహిరంగ సభ విజయవంతమైంది. సీఎం చంద్రబాబు మధ్యాహ్నం 3.30 నిమిషాలకు హెలికాప్టర్‌లో హెలిప్యాడ్‌లో దిగారు. హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, కాకినాడ ఎంపీ తోట నరసింహం, జగ్గంపేట, ప్రత్తిపాడు, పిఠాపురం ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, వరుపుల సుబ్బారావు, వర్మ, జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ సీఎం చంద్రబాబుకు పుష్పగుచ్ఛమిచ్చి ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో సభా ప్రాంగణం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనుల శిలాఫలకాలను సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. సర్పంచ్ కొలిపె ప్రసన్నరాణి సమక్షంలో సీఎం చంద్రబాబు జ్యోతి ప్రజ్వలన చేసి సభ ప్రారంభించారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అధ్యక్షతన జరిగిన సభకు మంత్రులు కిమిడి కళా వెంకట్రావు, దేవినేని ఉమా, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, వరుపుల సుబ్బారావు, వేగుల జోగేశ్వరరావు, దాట్ల బుచ్చిరాజు, శాసనసభ డిప్యూటీచైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్‌కుమార్ ఎమ్మెల్సీలు చిక్కాల రామచంద్రరావు, శివకుమారి, వీవీఎస్ చౌదరి, గ్రంథాలయ చైర్మన్ వీరెడ్డి, బండారు సత్యానందరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎమ్మెల్యే నెహ్రూ ప్రారంభోపన్యాసం చేశారు. సీఎం చంద్రబాబు అరగంటపైన రైతులనుద్దేశించి మాట్లాడారు. అనంతరం జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్‌కుమార్ బుద్ధ విగ్రహాన్ని సీఎం కు బహూకరించారు. చంద్రబాబు అరగంట ఆలస్యంగా సభా ప్రాంగణానికి చేరుకున్నప్పటికీ కార్యకర్తలు, ప్రజలు, రైతులు విసుగు చెందకుండా వేచిచూశారు. సభ జరుగుతున్నంత సేపు కేరింతలతో రైతులు ఉల్లాసంగా ఉన్నారు.
● సభను కలెక్టర్ కార్తికేయమిశ్రా, ఎస్పీ విశాల్‌గున్ని, జేసీ మల్లికార్జున, బీసీ కార్పొరేషన్ ఈడీ జ్యోతి, ఆర్డీవో విశ్వేశ్వర రావు, డీపీఆర్వో, డీఎంఅండ్‌హెచ్‌వో, ఫైర్, విద్యుత్, ఇరిగేషన్, రెవెన్యూ, స్పోర్ట్స్, అటవీ, అగ్రికల్చర్ తదితర శాఖాధికారులు పర్యవేక్షించారు.

సీఎం సభకు తరలి వెళ్లిన టీడీపీ శ్రేణులు

గోకవరం: జగ్గంపేటలో జరిగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బహిరంగ సభకు గోకవరం మండలం నుంచి అధిక సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులను తరలించేందుకు ఏర్పాటు చేసిన బస్సులకు గోకవరంలో నాయకులు పోసిన ప్రసాద్, దాసరి సతీష్, కణితి శ్రీనివాస్, మేడిద రవి, భావన పోసియ్య, గుడ్డెడి సన్యాసిరావు తదితరులు జెండా ఊపి తరలించారు.




పురస్కారం అందుకుంటున్న కానిస్టేబుల్ అప్పారావు

పలువురికి ఉత్తమ సేవా పురస్కారాలు

గోకవరం: విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించినందుకు మండలంలోని పలువురు అధికారులకు ఉత్తమ సేవా పురస్కారాలు లభించాయి. కాకినాడలో మంగళవారం జరిగిన 71 స్వాతంత్ర్య వేడుకల్లో అధికారులు ఈ పురస్కారాలను అందుకున్నారు. కానిస్టేబుల్ ఎం.అప్పారావు, ఉపాధి ఏపీవో కృష్ణంరాజు పురస్కారాలను జిల్లా ఇన్‌చార్జి మంత్రి కళా వెంకట్రావు, కలెక్టర్ కార్తికేయ మిశ్రా, ఎస్పీ విశాల్ గున్ని నుంచి అందుకున్నారు. వీరిని పలువురు అభినందించారు.

జెండా రెపరెపలు



గోకవరం: మండలంలో 71వ స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థల వద్ద జాతీయ జెండా రెపరెపలాడింది. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ ఈది రత్నజ్యోతి అశోక్, తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దారు పీవీవీ గోపాలకృష్ణ, ఆర్టీసీ డిపో వద్ద మేనేజర్ వైఎస్ఎన్ మూర్తి, పోలీస్ స్టేషన్ వద్ద ఏఎస్ఐ సత్యనారాయణ, గోకవరం, రంపయర్రంపాలెం, కామరాజుపేట, తంటికొండ జడ్పీ ఉన్నత పాఠశాలల వద్ద జడ్పీటీసీలు పాలూరి బోస్, పోలీస్ స్టేషన్ సమీపంలో వైసీపీ నాయకుడు వరసాల ప్రసాద్, విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఏఈ సుబ్రహ్మణ్యం, బాబూ జగ్జీవన్‌రామ్ కమ్యూనిటీ హాల్ వద్ద, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గరబ రప్ప శ్రీను, గోకవరం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అభివృద్ధి కమిటీ చైర్మన్ పెనుగొండ సత్యానందం, గుమ్మళ్ళదొడ్డి హైస్కూల్ వద్ద ఆ పాఠశాల ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ పెంటిమేని చిన్ని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను కొనియాడారు. రంప యర్రంపాలెం హైస్కూల్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు పెదిరెడ్ల రాజు రూ.10 వేలు, పూర్వ విద్యార్థులు చిక్కం దొరబాబు, రూ.10 వేలు కాకర విష్ణు రూ.5 వేలు విరాళంగా పాఠశాలకు అందజేశారు. గుమ్మళ్ళదొడ్డి హైస్కూల్ విద్యార్థులకు ఆ పాఠశాల ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ పెంటిమేని చిన్ని పుస్తకాలు అందజేశారు.

సీఎం పర్యటన సైడ్‌లైట్స్

జగ్గంపేట/ప్రత్తిపాడు: ముఖ్యమంత్రి చంద్రబాబు జగ్గంపేట పర్యటన గంటన్నరలో ముగిసింది. 3.40 నిమిషాలకు సభాస్థలికి విచ్చేసిన సీఎం చంద్రబాబును ఎమ్మెల్యే జ్యోతులనెహ్రూ, పిఠాపురం ఎమ్మెల్యే వర్మ, కాకినాడ ఎంపీ తోట నరసింహం స్వాగతం పలికారు. సీఎం చంద్రబాబు అరగంట సేపు మాట్లాడారు.

● చంద్రబాబు ప్రసంగంలో కాపులు, ఇరిగేషన్ ప్రాజెక్టులు, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రస్తావనకు వచ్చాయి. రాష్ట్ర వ్యాప్తంగా మూడు నెలల్లో 28 ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తిచేయనున్నట్టు చెప్పారు.

● ఏలేరు రిజర్వాయర్ నీటి నిల్వ సామర్థ్యం 24 టీఎంలకు పెంచడం ద్వారా ఐదు నియోజకవర్గాలకు ప్రయోజనం చేకూరుతుంది.

● సభాస్థలికి మధ్యాహ్నం 2 గంటల నుంచే భారీగా మహిళలు, ప్రజలు తరలివచ్చారు. ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో మహిళలు తమ చీరకొంగులను కప్పుకున్నారు.

● సభాస్థలి సమీపంలోని పోలవరం వంతెన జనసందోహంతో కిక్కిరిసిపోయింది. చంద్రబాబు సభ ముగిసిన అనంతరం గంటకుపైగా గోకవరం రోడ్డు వాహనాలతో రద్దీగా మారి ట్రాఫిక్ నిలిచిపోయింది.

● సీఎం బహిరంగ సభ సమీపంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓ కళాకారుడు గాంధీ వేషంలో నిలుచుని అందరి దృష్టిని ఆకర్షించాడు.



శిలాఫలకాలను ఆవిష్కరిస్తున్న సీఎం



జగ్గంపేటలో కాపుల ఆందోళన

జగ్గంపేట: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభానికి మద్దతుగా మంగళవారం జగ్గంపేటలో కాపు జేఏసీ నేత తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో కాపులు ఆందోళన చేయదలిచారు. నల్లజెండాలు చేతబూని సీఎం సభకు పయనమవుతుండగా జగ్గంపేట పోలీసులు వారిని అడ్డుకుని చెదరగొట్టారు. కార్యక్రమంలో పేపకాయల రాజారాం, కొండబాబు, కర్రి బాబ్జి, తోట నాగేంద్ర, కురుమళ్ల నాగేశ్వరరావు, నీలం వీరబాబు, పెద్దకాపు, గంధం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు బహుమతులు

కిర్లంపూడి: మండలంలోని బూరుగుపూడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో క్రీడలకు సంబంధించి మంగళ వారం బహుమతుల పంపిణీ చేశారు. రిలయన్స్ ఫౌండేషన్ ఏపీఎం బర్రె నాగేశ్వరరావు అధ్యక్షతన సర్పంచ్ పాటంశెట్టి సూర్యచంద్ర, ఎంపీటీసీ రవి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి జడ్పీటీసీ వీరంరెడ్డి కాశీబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జడ్పీటీసీ కాశీబాబు విజేతలకు మెమెంటోలు, పతకాలు అందించి అభినందించారు. కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ పెద్దిరాజు, పాటంశెట్టి కొండరాజులు, ధనుంజయ్ తదితరులున్నారు.

● సినిమా గైడ్

జగ్గంపేట	
శ్రీ్నివాస -1	లై
శ్రీ్నివాస -2	జయ జానకి నాయక
రాజవేణి	ఫిదా
కృష్ణవేణి	నక్షత్రం
వెంకటరత్నం	పెద్దలకు మాత్రమే
శ్రీ నాగేశ్వరా	నేనే రాజు నేనే మంత్రి

పేదలకు ఆపన్నహస్తం

కిర్లంపూడి: నిరుపేద కుటుంబాలకు ఆసరగా నిలవాలని, విద్యలో రాణించినవారికి చేయూతనివ్వాలనే ఉద్దేశ్యంతో పేపకాయల చల్లాయ్యమ్మ మెమోరియల్ ట్రస్టు స్థాపించినట్టు ఫౌండర్ రామిశెట్టి నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని సోమవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, పేదలను ఆదుకునే కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ కడారి లక్ష్మి అధ్యక్షతన హెచ్ఎం ఎస్‌వి జగన్నాథరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి జడ్పీటీసీ వీరంరెడ్డి కాశీబాబు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ట్రస్టు స్థాపించి పదేళ్లైన సందర్భంగా ఇద్దరు పేద విద్యార్థులు, రెండు కుటుంబాలకు సంబంధించి ఒక్కొక్కరికి రూ.5వేలు చొప్పున రూ.20వేలు అందించారు. పదో తరగతిలో పోలిశెట్టి దివ్య 9.7, కూండ్రపు వీరదుర్గాపార్వతి 9.5 పాయింట్లు సాధించడంతో మెమొంటోలు, రూ.వెయ్యి అందించారు. గ్రామానికి చెందిన జ్యోతుల కోటి, పేపకాయల కోటి, వడ్డి సురేష్ ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచినవారికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వడ్డి శ్రీనమ్మ, పేపకాయల కాశీవిశ్వనాథం, కొప్పుల కృష్ణమూర్తి, పేపకాయల నారాయణరావు, రామిశెట్టి రామ కృష్ణ, పేపకాయల బుజ్జి, నాతి శ్రీను, ఏనుగు పల్లి శ్రీను తదితరులున్నారు.



ఆర్థిక సహాయం చేస్తున్న జడ్పీటీసీ కాశీబాబు





భలే బబుల్స్

హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్... సాయంత్రం సమయం. సందర్శకులతో ఆ ప్రాంతమంతా సందడిగా ఉంది. కార్యక్రమం ఎప్పుడు మొదలవుతుందా అని అందరి ముఖాల్లో ఒకటే టెన్షన్. ఆ సమయం రానే వచ్చింది. ఒక్కసారిగా కొన్ని లక్షల గాలి బుడగలతో హార్బర్ మొత్తం నిండిపోయింది. సందర్శకుల ఆనందాలకు అవధులు లేవు. పిల్లలైతే గాలి బుడగలను పట్టుకుంటూ కేరింతలు కొట్టారు. పెద్దలు ఆ సుందరదృశ్యాన్ని తమ మొబైల్‌లో బంధించారు.

గాలి బుడగలను చూస్తే బాల్యం గుర్తొస్తుంది. సరిగ్గా ఆ బాల్యస్మృతులు గుర్తు చేయాలనే ఆలోచనతోనే ఈ బబుల్స్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. కొన్ని వేల గాలి (నీటి) బుడగలను గాలిలోకి వదిలే ఈ ప్రాజెక్టుకు 'మెమోరియల్ రీబర్త్' అని పేరు పెట్టారు. హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్ కేంద్రంగా దీన్ని చేపట్టారు. మూడు మీటర్ల పొడవుండే ఒక ప్రత్యేక యంత్రంపై 50 బబుల్స్‌ను వదిలే పరికరాలను అమర్చారు. వాటిని రకరకాల డైరెక్షన్లలో అమర్చారు. ఈ యంత్రాన్ని హార్బర్ సమీపంలోని సెంటర్‌లో అమర్చారు. ఈ యంత్రంతో ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్‌ను గాలిలోకి వదిలారు. కొన్ని నిమిషాల్లోనే కొన్ని లక్షల బబుల్స్‌తో హార్బర్ మొత్తం నిండిపోయింది. అంతే.... ఆ ప్రాంతమంతా సందర్శకుల కేరింతలతో హడావిడిగా మారింది. ఒక్కసారిగా సందర్శకులు తమ ఫోన్‌లకు పనిచెప్పారు. సెల్ఫీలు దిగుతూ, ఫొటోలు తీస్తూ ఆనందంగా గడిపారు. హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్‌ను చూస్తూ సందర్శకులు తమ బాల్యస్మృతులను గుర్తుచేసుకున్నారు.

- ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్ గాలిలోకి వదిలారు. అంటే 20 నిమిషాల్లో లక్షల గాలి బుడగలు గాలిలో చేరాయి.
- హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్ కనిపించేలా ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతం కనువిందుగా మారింది.
- కొన్ని లక్షల బబుల్స్ వదలడంతో హార్బర్ సిటీ మాల్ మొత్తం బబుల్స్‌తో నిండిపోయింది.
- ప్రతి 15-20 నిమిషాలకొకసారి 35 లీటర్ల నీటిని కలిపి బబుల్స్ వదిలారు.

ఎవరిదీ ఆలోచన?

జపాన్‌కు చెందిన 47 ఏళ్ల ఒహమాకీ ఆలోచన ఇది. "నా ఎగ్జిబిషన్‌లోని స్పేస్ మొత్తం బబుల్స్‌తో నింపాలనుకున్నాను. సందర్శకులకు కొత్తగా ఏదైనా అందించాలని అనుకున్నాను. ఆ ఆలోచన రూపమే ఈ బబుల్స్. ఒకవేళ బబుల్ మాదిరిగా ప్రపంచం అదృశ్యమైపోతే ఎలా ఉంటుంది? అన్న ఆలోచన రేకెత్తించాలన్నది కూడా కారణమే. పబ్లిక్ ఆర్ట్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఈ బబుల్స్‌ను వదిలే ప్రాజెక్ట్‌ను ప్రారంభించాం" అన్నారాయన..



'మెమోరియల్ రీబర్త్' ప్రాజెక్ట్ ఒక్కరోజు మాత్రమే చేస్తున్నారనుకుంటే పొరపాటే. ఆగస్టు 2న ప్రారంభించిన ఈ కార్యక్రమం 20వ తేదీ వరకు కొనసాగుతుంది. అందరు సందర్శకులకూ అవకాశం కల్పించాలని బబుల్స్ ప్రోగ్రామ్‌ను కొనసాగిస్తున్నారు. ఇక్కడ వదిలే బబుల్స్ అన్నీ ఒకేలా ఉండవు. దాదాపు 20 రకాల బబుల్స్ వదులుతుంటారు. రంగు రంగుల బబుల్స్‌తో పిల్లా పెద్దా తేడా లేకుండా అందరూ ఎంజాయ్ చేస్తున్నారట. ఇలా లక్షల కొద్దీ బబుల్స్‌ను గాలిలోకి వదలడం ఇదే మొదటిసారి. ప్రపంచంలో ఎక్కడా కూడా ఇలాంటి ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించలేదట. రోజూ బబుల్స్ వదిలే సమయానికి హార్బర్ ప్రాంతమంతా సందర్శకులతో కిటకిటలాడుతోందట!

చకచకా చెప్పండి

బిరబిర పారే నీటిలో గిరగిరా తిరిగే సుళ్లు సురసుర కాగే నూనెలో కరకరలాడే మురుకులు

జంతర్‌మంతర్

1. గసంతి ▸ ....
2. విషంశే ▸ ....
3. ఊలయ ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. USOP ▸ ....
2. OULD ▸ ....
3. OKBO ▸ ....

పదాలు కనుక్కోండి

E	D	E	P	T	I	G	D	L	O
T	N	R	E	Q	P	N	D	L	S
A	A	O	O	U	I	G	L	S	B
C	E	T	S	F	H	B	F	B	S
S	D	M	C	T	O	O	R	O	R
L	O	R	A	N	U	F	P	T	V
H	W	M	N	C	Q	T	E	S	O
N	W	H	X	O	V	R	P	L	S
D	O	I	A	Z	A	G	U	T	I
L	B	S	T	T	Z	M	A	K	C

FIND CAME AND WHAT
FOR CAN ARE
FUN CAR TOO

జతపరచండి



- Fire Truck
- Crane
- Ambulance
- Car
- Glider
- Airplane

చుక్కలు కలపండి



టంగ్ ట్విస్టర్స్

1. Whoever slit the sheets is a good sheet slitter.
2. Crush grapes, grapes crush, crush grapes.
3. There was a minimum of cinnamon in the aluminum pan

చెప్పగలరా?

వరుడులో ఉన్నా కానీ గురుడులో లేను
మధులో ఉన్నా కానీ మత్తులో లేను
ఆవులో ఉన్నా కానీ ఆవలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?

మనం ప్రతి ఏటా 19.4 బిలియన్ పౌండ్ల ప్లాస్టిక్ చెత్తను సముద్రంలోకి వదులుతున్నాం.

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : స్వెటర్‌ను అలా విసిరి పారేస్తున్నావు. దాని విలువ తెలుసా రా నీకు?

చింటూ : నాకు తెలియదు టీచర్!

టీచర్ : ఒక స్వెటర్ అల్లాలంటే మూడు గొర్రెలు కావాలి తెలుసా?

చింటూ : అవునా టీచర్! గొర్రెలు స్వెటర్లు అల్లుతాయని నాకిప్పటి వరకూ తెలియదు.

టీచర్ : !!!!!!!!

మిస్టర్ మేధావి : రాంబాబూ! నీ పిల్లలు బాగా ఎదిగిపోయారు! ఏరా రాము, సోము మీరు ఏం చేస్తున్నారు ఇప్పుడు?

రాము : నేను ఎస్ఎమ్ఎస్ చేస్తున్నా.

సోము : నేను ఎమ్ఎమ్ఎస్ చేస్తున్నాను.


మిస్టర్ మేధావి : ఎంత ఇబ్బందైనా పిల్లల్ని బాగా చదివిస్తున్నావు రా!

రాంబాబు : !!!!!!!!

రంగులు వేయండి



దారి కనుక్కోండి



జవాబులు

చెప్పగలరా? : వధువు
జంతర్‌మంతర్ : 1. సంగతి 2. విశేషం 3. ఊయల
జంబ్లింగ్ వర్డ్స్ : 1. SOUP 2. LOUD 3. BOOK

అసమానతల్లేని నవ్యాంధ్రలో భాగస్వామ్యమవుదాం!

స్వాతంత్ర్య వేడుకల్లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి కిమిడి కళావెంకట్రావు

కాకినాడ(ఆంధ్రజ్యోతి): అసమానతలు లేని నవ్యాంధ్రలో ప్రతి ఒక్కరు భాగస్వామవుదామని జిల్లా ఇన్‌చార్జి, విద్యుత్‌శాఖా మంత్రి కిమిడి కళావెంకట్రావు పిలుపునిచ్చారు. కాకినాడ ఏపీఎస్పీ పరేడ్ గ్రౌండ్‌లో జిల్లా యంత్రాంగం మంగళవారం నిర్వహించిన 71వ స్వాత్రంత్య్ర దినోత్సవంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని కీలకోపాన్యాసం చేశారు. సమాజ స్థాపనకు సమిష్టి కృషితో ముందడుగు వేద్దాం. తద్వారా జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుదామని మంత్రి చెప్పారు. తొలుత పోలీసు, ఎన్‌సీసీ, ఆర్మ్ రిజర్వ్‌డ్ దళాల గార్డ్ ఆఫ్ ఆనర్‌ను స్వీకరించారు. అనంతరం కలెక్టర్ కార్తికేయమిశ్రా, ఎస్పీ విశాల్ గున్ని, జేసీ మల్లిఖార్జునతో కలిసి ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజానీకానికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లాలో శాఖలవారీ అమలవుతోన్న సంక్షేమ పథకాల పురోగతిని మంత్రి వివరించారు.

వ్యవసాయం, అనుబంధ శాఖలు :

గత రబీ సీజన్‌లో 1,62,977 హెక్టార్లలో రైతులు వరి సాగు చేయగా, ఎకరాకు 40 బస్తాల గరిష్ఠ దిగుబడితో 11లక్షల86వేల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాధించి రాష్ట్రంలో జిల్లామొదటి స్థానంలో నిలిచిందని మంత్రి చెప్పారు.. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటకు నష్టం రాకుండా నివారించడానికి పంటకాలాన్ని రీషెడ్యూల్ చేస్తూ జూన్ ఒకటవ తేదీకి డెల్టా ఆయకట్టుకు నీరు విడుదల చేశాం. ఈఏడాది రూ.4,250కోట్ల పంట రుణాలు కల్పించే లక్ష్యంతో ఇప్పటివరకు రూ.3,884 కోట్లు రుణాలిప్పించాం. ఉద్యాన పంటల్లో మేలైన అధిక దిగుబడులు సాధించేందుకు రూ.34 లక్షలతో 677 హెక్టార్లలో సమగ్ర సస్యరక్షణ ప్రణాళిక అమలు చేస్తున్నాం. మైక్రోఇరిగేషన్, మత్స్య, పశు సంవర్ధక శాఖల ద్వారా సంక్షే మ పథకాల్లో రాయితీ పొందుతున్న రైతులను ప్రోత్సహిస్తూ వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతున్నామని కళావెంకట్రావు పేర్కొన్నారు.

మహిళాభివృద్ధి, సంక్షేమం

మహిళా స్వయం సంఘాలకు ఈ ఏడాది రూ.1,2734కోట్లు బ్యాంకురుణాలుగా అందించే లక్ష్యంలో ఇప్పటివరకు 4,828సంఘాలకు రూ.177కోట్లు రుణాలు పంపిణీ చేశామని మంత్రి తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పథకం కింద 4లక్షల98వేల 166 మందికి పింఛన్లు ఇస్తున్నాం. ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంలో రూ.358 కోట్లతో 23,897 గృహ నిర్మాణాలకుగాను 8వేల గృహాలు పూర్తయ్యాయి. ఈ ఏడాది రూ.580 కోట్ల వ్యయంతో 39వేల గృహాలకు లక్ష్యం చేపట్టాం. అలాగే ఉపాధి హామీ కింద రూ.272 కోట్లతో 36,238 పనులు చేపట్టాం. తద్వారా 3లక్షల46వేల కుటుంబాలకు చెందిన 5లక్షలమందికి ఉపాధి చూపాం. పౌరసరఫరాలశాఖ ద్వారా జిల్లాలో 16లక్షల 12వేల 259 బీపీఎల్ కుటుంబాలకు 24వేల మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేసి ఆహార భద్రత కల్పించాం. ఈఏడాది మేలో రికార్డుస్థాయిలో 1,65,401గ్యాస్ కనెక్షన్‌లను దీపం పథకంలో పేదలకు ఇచ్చి పొగ రహితజిల్లాకు శ్రీకారం చుట్టామని మంత్రి స్పష్టంచేశారు.

ఇతర రంగాల్లోనూ..

ఎన్టీఆర్ ఆరోగ్య, వైద్య సేవ కింద ఈ ఏడాది 17,261 మందికి రూ.45.25 కోట్ల విలువైన శస్త్ర చికిత్సలు చేయించామని మంత్రి చెప్పారు. అలాగే మాతృ, శిశు మరణాల శాతాన్ని తగ్గించడానికి మహిళా శిశు సంజీవని ద్వారా మెరుగైన కార్యక్రమాలు చేపడుతున్నాం. 97.97 శాతం వృద్ధి రేటు సాధించిన జిల్లా పదో తరగతి విద్యార్థులు రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచారు. 119 పాఠశాలల్లో డిజిటల్ క్లాసులు నిర్వహిస్తున్నాం. ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ, కాపు కులాల్లో పేదల సంక్షేమం కోసం పెద్ద సంఖ్యలో రుణాలిచ్చి నిరుద్యోగ నిర్మూలనకు కృషి చేస్తున్నామని తెలిపారు.

మౌలిక వసతులకు పెద్దపీట

సుమారు 3,500 క్యూసెక్కుల గోదావరి వరద జలాలతో పోలవరం ఎడమ కాల్వ, ఏలేరు జలాశయం, పీబీసీ కెనాల్ పరిధిలో 2 లక్షల 15 వేల ఎకరాలను సస్యశ్యామలం చేసేందుకు చేపట్టిన పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం మొదలైందని మంత్రి చెప్పారు. నీరు చెట్టు, ఆర్అండ్‌బీ, ఎన్టీఆర్ సుజల పథకం, స్వచ్ఛ భారత్ మిషన్ తదితర అభివృద్ధి పనులను ఆయా శాఖల ద్వారా సకాలంలో చేపట్టడానికి ప్రభుత్వం ఎప్పటికప్పుడు జిల్లాకు నిధుల కొరత లేకుండా చూస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, ఎమ్మెల్సీ పిల్లి సుభాష్‌చంద్రబోస్, జిల్లా అధికారులు పాల్గొన్నారు

పురుషోత్తపట్నం ప్రారంభం

పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాన్ని మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. ముందుగా పైలాన్‌ను ఆవిష్కరించి గోదావరి మాతకు హారతి ఇచ్చి పూజలు చేశారు. తర్వాత స్విచ్ఛాన్ చేసి పురుషోత్తపట్నం రెండు పంపులను ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు, అనధికారులు ప్రాజెక్టు వర్కర్ల సందడితో పవిత్ర గోదావరి తీరం ఓ తీర్థంలా మారింది. మధ్యాహ్నం సుమారు రెండున్నర గంటలకు సీతానగరం నుంచి ప్రత్యేక బస్సులో నాయకులతో కలసి వచ్చిన సీఎం సుమారు గంటసేపు అక్కడ గడిపారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. 40 ఏళ్ల నాటి తన కల సాకారం కానుందని, ఇక నుంచి ఏలేరు రిజర్వాయర్‌కు నీరిచ్చి అక్కడి నుంచి విశాఖకు నీళ్లిస్తామన్నారు. 2018లో గ్రావిటీ ద్వారా నీరిచ్చిపోలవరాన్ని ప్రారంభించి 2019లో పూర్తిచేస్తామని ఆయన స్పష్టంచేశారు.

ఆ ఇద్దరూ లేకుంటే సమాజం ఓ స్వర్గం

సమాజంలో ఎక్కడైనా ఒకరిద్దరు ఉంటారు. ఆ ఇద్దరూ లేకుంటే సమాజం ఓ స్వర్గమవుతుంది.నేను వాళ్లను హ్యాండిల్ చేస్తానని ఆయన నవ్వుతూ మాట్లాడారు. మీడియాలోనూ ఉంటారు. రేపు పేపర్లో యంత్రాలు రిపేరని, ఇతర ఇబ్బందులని వార్తల్లో రాస్తారు. అలాగే సమాజంలో కూడా ఉంటారు అని ఆయన ఎద్దేవా చేశారు. పురుషోత్తపట్నం మాదిరిగా అన్ని శాఖలను వేగవంతంచేయవచ్చుకదా అని ప్రశ్నించగా చేస్తున్నాను, అలాగే చేస్తున్నాను. సీసీ రోడ్లు ఎంత వేగంగా జరిగాయి, ఓడీఎఫ్ ఎంత త్వరగా రూపొందుతున్నాయి. విద్యుత్ కూడా బాగా వర్కవుట్ జరిగింది. ఇవాళ మిగులు విద్యుత్ కూడా ఉందని స్పష్టం చేశారు. మరో విలేకరి పోలవరం ప్రాజెక్టును కూడా త్వరగా పూర్తిచేయవచ్చుకదా, డబ్బుంటే త్వరగా పూర్తిచేయొచ్చు. మీ దగ్గర ఏమైనా ఉంటే తీసుకుంటాను. అని అన్నారు. ఇప్పటికే రూ.669 కోట్లు వరకూ ఖర్చు చేశాం. ఆ డబ్బు రావాలి. అన్ని పనులు సకాలంలో పూర్తవుతాయి అని ఆయన అన్నారు.

భారీ బందోబస్తు

సీఎం రాక సందర్భంగా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అణువణువునా తనిఖీ చేశారు.మీడియాకు ఏర్పాటు చేసిన టెంట్‌లో కూడా మొదట మీడియాను కూర్చోవద్దని చెప్పారు. తర్వాత అంగీకరించారు. సీతానగరం నుంచి పురుషోత్తపట్నం వరకూ దారిపొడవునా పోలీసులను నియమించారు. అర్బన్ జిల్లా ఎస్పీ రాజకుమారి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

ఇక ఏలేరు సస్యశ్యామలం

సీఎం చంద్రబాబు

(ఒకటవ పేజీ తరువాయి)

మాతకు హారతి ఇచ్చి పూజలు చేశారు. మహిళలు, ప్రజాప్రతినిధులు, అధికారుల సమక్షంలో గోదావరి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తర్వాత స్విచ్ఛాన్ చేసి పురుషోత్తపట్నం రెండు పంపులను ప్రారంభించారు. ఇక్కడ నుంచి నేరుగా జగ్గంపేట రతై మహాసభకు వెళ్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగానే ఆయన మాట్లాడుతూ జనవరిలో మొదలుపెట్టిన పురుషోత్తపట్నం పనులు అనుకున్న ప్రకారం వేగంగా చేశారని ఇరిగేషన్ మంత్రి, ఈఎన్‌సీ, ఎస్ఈ, ఇరిగేషన్ అధికారులను చంద్రబాబు అభినందించారు. రాజానగరం, జగ్గంపేట, పెద్దాపురం, ప్రత్తిపాడు, పిఠాపురం నియోజకవర్గాలకు ఉపయోగపడే పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం రైతులకు జలసిరులు అందిస్తుందన్నారు. పుష్కర, పురుషోత్తపట్నం, పోలవరం ప్రాజెక్టుల ద్వారా జిల్లాలో ప్రతి ఎకరాకు నీళ్లివ్వడమే తన లక్ష్యమన్నారు. పురుషోత్తపట్నం ద్వారా 2 లక్షల 15 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, మరింత గ్యాప్ ఆయకట్టుకు నీరందించాలని నిర్దేశించామన్నారు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు 400 టీఎంసీల నీళ్లు గోదావరి నుంచి సముద్రంలోకి వృథాగా పోయాయన్నారు. 24 టీఎంసీల నీటిని ఏలేరుకు వరదల సమయంలో మళ్లించి.. ఆయకట్టు రైతాంగానికి, అదనపు జలాలను అక్కడ నుంచి విశాఖ తాగునీటి అవసరాలకు తరలిస్తామని చెప్పారు. కాకినాడ ఎంపీ తోట నరసింహం మాట్లాడుతూ రాష్ట్రం లోటుబడ్జెట్‌లో ఉన్నప్పటికీ ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతీ సంక్షేమ పథకాన్ని పేదవాడికి అందించడంతోపాటు జగ్గంపేట నియోజకవర్గంలో అనేక సంక్షేమ పథకాలు అమలుచేయడంలో సీఎం చంద్రబాబు చొరవ చూపడం ఆనందకరమన్నారు. చంద్రబాబు జలప్రధాతగా నిలిచారని ఎంపీ చెప్పారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చిందని, అదేరోజు ఇప్పుడు మెట్ట ప్రాంత రైతులకు పూర్తి స్థాయిలో స్వాతంత్ర్యం వచ్చిందని గర్వంగా చెప్పుకోవచ్చని అన్నారు. తాను పురుషోత్తపట్నం పథకం రెండో దశ ద్వారా ఏలేరుకు 12టీఎంసీల నీరందించి మెట్టప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలని సీఎం చంద్రబాబును కోరగా వెంటనే అంగీకరించి జలవనరుల శాఖమంత్రి దేవినేని ఉమాతో చర్చించి జనవరిలో పనులు మొదలుపెట్టడం జరిగిందని, అది ఇప్పుడు ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. మెట్టప్రాంతంలో ఉన్న ఏలేరుకు గోదావరి జలాలు మళ్లించి జగ్గంపేట, ప్రత్తిపాడు, పిఠాపురం, పెద్దాపురం నియోజకవర్గాల్లోని దాదాపు 65వేల ఎకరాలకు సాగునీరందించడంతో పాటు విశాఖ నగరానికి తాగునీరందించడమే కాకుండా చుట్టుప్రక్కల 500 గ్రామాలకు నీరందేలా చర్యలు తీసుకోవడం సంతోషకరమన్నారు. పిఠాపురం ఎమ్మెల్యే ఎస్‌వీఎస్ఎన్ వర్మ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నిరీక్షణ నేటికి నెరవేరిందని, ఏలేరు మీదే ఆధారపడి తమ ప్రాంతం ఎదురుచూస్తుందన్నారు. పాదయాత్ర చేపట్టిన చంద్రబాబు ఇచ్చిన మాటకు కట్టుబడి పురుషోత్తపట్నం పనులు ప్రారంభించి ఏలేరుకు అదనపు జలాలు తీసుకురావడంతో తమ పిఠాపురం నియోజకవర్గమంతా రెండు పంటలు పండించుకోగలుతున్నామన్నారు. ప్రతీ రైతు చంద్రబాబు పేరు చెప్పుకుంటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం మేయర్ పంతం రజనీశేషసాయి, ఏఎంసీ చైర్మన్ ఎస్వీఎస్ అప్పలరాజు, హౌసింగ్‌బోర్డు రాష్ట్ర డైరెక్టర్ కందుల కొండయ్యదొర, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, అత్తులూరి సాయిబాబా, కుంచే రాజా, బండారు రాజా, ఎంపీపీలు గుడేల రాణి, కంచుమర్తి రామలక్ష్మి రాఘవ, దారా సుశీల, జడ్పీటీసీలు పాలూరి బోసుబాబు, వీరంరెడ్డి కాశీబాబు, యర్రంశెట్టి వెంకటలక్ష్మిబాబ్జి, ఆత్మ చైర్మన్ కందుల చిట్టిబాబు, జీను మణిబాబు, గఫూర్, ఏడీఏ తిరుపతయ్య, ఏవో రాంబాబు, జిల్లా అధికారులు, జగ్గంపేట, పిఠాపురం, ప్రత్తిపాడు, రాజానగరం, రంపచోడవరం తదితర నియోజకవర్గాల నుంచి రైతులు, మహిళలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యార్థులకు అడ్మిషన్లు లభిస్తాయి. ఫలితాలు ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీ, సోదరుల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది. ప్రేమలు ఫలిస్తాయి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఇల్లు, స్థల సేకరణ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆనుకున్న డబ్బు సకాలంలో చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

మిథునరాశి: (మే21-జూన్21): విద్యా సంస్థల్లో ప్రవేశంపై ఒక నిర్ణయానికి వస్తారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం. వాహనాల కొనుగోలుకు అనుకూల సమయం. కీలకమైన మెయిల్స్, పత్రాలు అందుకుంటారు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన ఒత్తిడి తగ్గుతుంది. వేడుకలు, శుభకార్యాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఫొటోగ్రఫీ, గ్రానైట్, గ్రాఫిక్స్, రచనా రంగాల వారికి ప్రోత్సాహకరం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పొదుపు పథకాలు, పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. శుభకార్యాలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సహకార సంఘాలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. బృంద కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రముఖులను కలుసుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. సినీ, రాజకీయ, ప్రభుత్వ రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వివాహాది శుభకార్యాలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. ఆర్థికపరమైన వ్యూహాలు, ప్రణాళికలు అమలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): రుణాలు, పెట్టుబడుల విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. రుణాలు మంజూరవుతాయి. ఇంక్రిమెంట్లు లభిస్తాయి. సంస్మరణల్లో పాల్గొంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వివాహాది శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల నుంచి శుభ సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ రంగాల వారికి శుభప్రదం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వ్యవసాయం, వ్యాపార రంగంలోని వారికి నిధులు సర్దుబాటవుతాయి. సహోద్యోగుల ఆంతరంగిక విషయాలు చర్చకు వస్తాయి. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగుల నియామకాలకు అనుకూలం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రేమానుబంధాలు బలపడతాయి. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. పెట్టుబడులు లాభిస్తాయి. వివాహాది, శుభకార్యాల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): గృహారంభ, ప్రవేశాలకు అనుకూలం. వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. సీట్లు, స్థలం మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తిచేస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ



విశాఖపట్టణంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప ముఖ్యఅతిథిగా పాల్గొని గౌరవ వందనం స్వీకరించారు.



యానాంలో స్థానిక జీఎంసీ బాలయోగి క్రీడా మైదానంలో జరిగిన వేడుకలకు మంత్రి మల్లాడి కృష్ణారావు, యానాం ప్రాంతీయ పరిపాలనాధికారి, ఎస్పీ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.



పిఠాపురంలోని నారాయణ టెక్నో విద్యార్థులు 75 అడుగుల భారీ త్రివర్ణ పతాకంతో పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు.



రాజమహేంద్రవరం అర్బన్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎస్పీ రాజకుమారి జెండా ఆవిష్కరించి వందనం చేశారు.

అంబరాన్నంటిన స్వాతంత్ర్య సంబరాలు

ఉప్పొంగిన దేశభక్తి



అమలాపురంలో 300 మీటర్ల పొడవైన జాతీయ జెండా ప్రదర్శన నిర్వహించారు. కాపు ఉద్యమనేత కల్వకొలను తాతాజీ ఆధ్వర్యంలో జరిగింది.



సీతానగరం: వైసీపీ మండల కన్వీనర్ డాక్టరు బాబు ఆధ్వర్యంలో సీతానగరంలో సుమారు 3 కిలో మీటర్ల పొడవైన మువ్వన్నెల జెండాను ప్రదర్శించారు. ఈ ప్రదర్శన ముగ్గుళ్ల వరకు సాగింది.



ఆత్రేయపురం: చారిత్రక ప్రసిద్ధిగాంచిన వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయం ఎదురుగా స్వాతంత్ర్య పోరాటంలో అశువులు బాసిన అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఆలయ చైర్మన్ కరుటూరి నరసింహారావు, ఈవో ముదునూరి సత్యనారాయణరాజు అమరవీరులకు ఘన నివాళులర్పించారు.





విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

అమలాపురం టౌన్: 2017మార్చిలో జరిగిన పదోతరగతి పరీక్షల్లో ప్రతిభకనబర్చిన 20మంది విద్యార్థులకు సవేరా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మంగళవారం నగదు ప్రోత్సాహకాలను ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అందజేశారు. కోనసీమలోని అయిదు గురుకుల పాఠశాలలు, ఆరు సాంఘిక సంక్షేమశాఖ వసతిగృహాలు, తొమ్మిది జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన 20మంది ఎస్సీ విద్యార్థులకు ఒక్కొక్కరికీ రూ.వెయ్యి చొప్పున నగదు, గౌతమబుద్ధుడు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితచరిత్రల పుస్తకాలను అందజేశారు. ఎంఈవో కె.కిరణ్‌బాబు, విశ్రాంత పీఎఫ్ అధికారి ఎన్.జగన్నాధం, బత్తుల నకులరాజు, పి.బాలకృష్ణ పాల్గొని ట్రస్టు అధ్యక్షుడు సరెళ్ల వెంకటరత్నంను అభినందించారు. ఢిల్లీలోని ఆంధ్రా భవన్‌నుంచి డాక్టర్ అంబే ద్కర్ సేవారత్న అవార్డును అందుకున్న సవేరాను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు.

'ప్రతిభను ప్రోత్సహించాలి'



మెరిట్ విద్యార్థులకు నగదు పురస్కారాలు అందిస్తున్న జడ్పీటీసీ దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ

ఉప్పలగుప్తం: విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే సమాజానికి మేలు జరుగుతుందని జడ్పీటీసీ దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం గొల్లవిల్లిలో జరిగిన ఒక కార్యక్రమంలో పదో తరగతి పరీక్షల్లో పదికి పది పాయింట్లు సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారాలు పంపిణీ చేశారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు మధుర శ్రీకృష్ణమూర్తి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు దొరబాబు రూ.25వేలు నగదు పురస్కారం సమకూర్చారు. నగదు పురస్కారాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ అరిగెల నానాజీ, ఎస్ఎంసీ చైర్మన్ పిల్లా నాగమణి, గొలకోటి సత్తిరాజు, మధుర సిద్ధార్థకుమార్, యడ్ల అంబేద్కర్, యాళ్ల సత్యశ్రీ, సలాది కృష్ణారావు, పిల్లాబుజ్జి, చినబాబు పాల్గొన్నారు.

ఉత్తమ పాఠశాలగా చల్లపల్లి హైస్కూల్

ఉప్పలగుప్తం: రాష్ట్రస్థాయిలో ఉత్తమ అవార్డుకు చల్లపల్లి దంగేటి నాగభూషణం జిల్లాప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల ఎంపికైంది. మంగళవారం తిరుపతిలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉత్తమ పాఠశాల అవార్డును ప్రధానోపాధ్యాయుడు ఎస్.బాబులు స్వీకరించారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో నూరుశాతం ఫలితాలు సాధించడంతోపాటు 26మంది విద్యార్థులు పదికి పది పాయింట్లు సాధించారు. 95మంది విద్యార్థులు ఏ-గ్రేడ్ సాధించారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ పాఠశాలగా ఎంపికైనందుకు ప్రధానోపాధ్యాయుడు ఎస్.బాబులు, ఉపాధ్యాయులు విద్యార్థులను ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు, జడ్పీటీసీ దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ, ఎంపీపీ శిరంగు రాజా, ఎంఈవో ఆకుల మంగపతిరావు అభినందించారు.



సీఎం నుంచి ఉత్తమ పాఠశాల అవార్డును స్వీకరిస్తున్న ప్రధానోపాధ్యాయుడు ఎస్.బాబు

● సినిమా గైడ్

అమలాపురం

శ్రీవెంకటపద్మావతి	
స్క్రీన్-1	గౌతమ్‌నంద
స్క్రీన్-2	బాహుబలి
గణపతి	వైశాఖం
రమా	నిన్నుకోరి
శేఖర్ స్క్రీన్-1	నక్షత్రం
స్క్రీన్-2	దర్శకుడు
శ్రీలలిత	ఇదేం దెయ్యం
వెంకటరామ	జబ్ హేరి మెట్ సీజల్
వెంకటరమణ	ఫిదా



అమలాపురం పట్టణ పోలీస్‌స్టేషన్ వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న డీఎస్పీ ప్రసన్నకుమార్



అమలాపురంలో హోంమంత్రి చినరాజప్ప క్యాంపు కార్యాలయంవద్ద జాతీయ పతాకావిష్కరణ చేస్తున్న రంగనాథ్



అమలాపురం మున్సిపల్ కార్యాలయంవద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న చైర్మన్ చిక్కాల గణేష్

రెపరెపలాడిన మువ్వన్నెల జెండాలు

అమలాపురం(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని అమలాపురం పట్టణ పరిసర ప్రాంతాల్లో వాడవాడలా మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. అమలాపురంలోని హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప క్యాంపు కార్యాలయం వద్ద ఆయన తనయుడు రంగనాథ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. 6వ బెటాలియన్‌కు చెందిన ఎస్‌కే మస్తాన్‌తోపాటు డీఎస్పీ ఏవీఎల్ ప్రసన్నకుమార్, పట్టణ సీఐ వైఆర్‌కే శ్రీనివాస్‌ల ఆధ్వర్యం లో జరిగిన వేడుకల్లో నిమ్మకాయల జగ్గయ్యనాయు డు, చంటి, రామబ్రహ్మం, వీరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంవద్ద ఆర్డీవో జి.గణేష్‌కుమార్, డీఎస్పీ కార్యాలయంవద్ద డీఎస్పీ ఏవీఎల్ ప్రసన్నకుమార్‌లు జాతీయపతాకాలను ఆవిష్కరించారు. పట్టణ పోలీస్‌స్టేషన్‌వద్ద పోలీసుల గౌరవ వందనాన్ని డీఎస్పీ ప్రసన్న కుమార్ స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో పట్టణ సీఐ వైఆర్‌కే శ్రీనివాస్, తాలూకా సీఐ జి.దేవకుమార్, తహసీల్దార్ బండి బేబీజ్ఞానాంబ, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కేశవదాసు రాంబాబు, రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వాసా ఎస్ దివాకర్, బండి వెంకట్ పాల్గొన్నారు.

వాడవాడలా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

అమలాపురంటౌన్: అమలాపురం మున్సిపల్ కార్యాలయంవద్ద జాతీయ పతాకాన్ని చైర్మన్ చిక్కాల గణేష్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డైరెక్టర్ మెట్ల రమణబాబు, ప్రతిపక్ష నేత చెల్లుబోయిన శ్రీనివాసరావు, కమిషనర్ సీహెచ్‌వీవీ ఎస్ బాపిరాజు, జంగా అబ్బాయివెంకన్న, నెల్లి రిప్పన్, ఎండీ నవాజ్‌బేగం, బి.శ్రీధర్ పాల్గొన్నారు. కిమ్స్ వైద్యకళాశాలతోపాటు డెంటల్ కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ పవిత్రా రవికిరణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వైస్‌ప్రెసిడెంట్ మోహనరాజు, వైద్యులు,విద్యార్థులు పాల్గొన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి ముషిణి రామకృష్ణారావు ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు కడలి సత్యనారాయణ, కుడుపూడి సత్యనారాయణ, ములపర్తి సత్యనారాయణ, పఠాన్ ఇబ్రహీంఖాన్ పాల్గొన్నారు.

● పట్టణ బీజేపీ కార్యాలయం వద్ద గుమ్మళ్ల రెడ్డినాయుడు అధ్యక్షతన జరిగిన వేడుకల్లో రాష్ట్ర ఎస్సీ మోర్చా కోశాధికారి డాక్టర్ పెయ్యల శ్యాంప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. బసవా శివరామప్రసాద్ భరతమాత చిత్రపటానికి పూజలుచేసి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో నాయకులు ఆర్‌వీ నాయుడు, చిట్టూరి రాజేశ్వరి, మోకా వెంకటసుబ్బారావు, సంసాని వెంకటరత్నకుమార్ పాల్గొన్నారు. బీజేపీ మజ్దూర్‌మోర్చా జిల్లా జనరల్ సెక్రటరీ కొండేటి ఈశ్వరగౌడ్ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య ప్రాథమిక పాఠశాలలో జరిగిన వేడుకల్లో కౌన్సిలర్ గంపల నాగలక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లా పవన్‌కుమార్ విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు పంపిణీచేశారు. దేశినీడి కిరణ్, గనిశెట్టి అరవింద్, ఈతకోట బాలాస్వామి, నల్లా కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

పలు పాఠశాలల్లో..

కొంకాపల్లి మున్సిపల్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఎ.సుశీల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పలు పోటీల్లో విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. రవణం మల్లయ్యవీధిలోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం బొక్కా రామకృష్ణ అధ్యక్షతన కౌన్సిలర్ యాళ్ల నాగసతీష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మదర్‌థెరిసా ఉన్నత పాఠశాలలో మంగళంపల్లి అంజిబాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, ప్రిన్సిపాల్ సూర్యప్రభ, హెచ్‌ఎం కేవీ రమణారావు పాల్గొన్నారు. రవీంద్రభారతి పాఠశాలలో ఎస్‌ఐ జి.సురేంద్ర జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ నందకుమార్ తదితరులు పాల్గొన్నారు. గొల్లగూడెం ఆదిత్య పాఠశాలలో ప్రిన్సిపాల్ కె.లక్ష్మీదేవి అధ్యక్షతన జరిగిన వేడుకల్లో చైర్మన్ చిక్కాల గణేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

వివిధ సంఘాల ఆధ్వర్యంలో..

శ్రీకోనసీమ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బోనం కనకయ్య ఈదరపల్లి కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. యర్రా సతీష్, ఆర్‌వీ నాయుడు, మానేపల్లి బుచ్చిబాబు పాల్గొన్నారు. ది అమలాపురం చాంబర్ ఆఫ్‌కామర్స్ అధ్యక్షుడు గోకరకొండ హరిబాబు ఆధ్వర్యంలో గడియార స్తంభం సెంటర్‌లో జాతీయ పతాకాన్ని అల్లాడ స్వామినాయుడు ఆవిష్కరించారు. వంకాయల కాశి, కర్రి బుద్దేశ్వరరావు, నూలు రమేష్, దొమ్మేటి సాయిబాబు, శేర్ అనీల్, నల్లా మల్లిబాబు పాల్గొన్నారు. స్థానిక త్రిరత్న బుద్ధవిహార్‌లో సెక్రటరీ జనరల్ డీబీ లోక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. చైర్మన్ నాగాబత్తుల ప్రసాదరావు, డైరెక్టర్‌లు ఎంఏకే భీమారావు,గోసంగి ఆనందరావు, రేవు ఈశ్వరరావు పాల్గొన్నారు. శ్రీసుబ్బాలమ్మతల్లి మినీగూడ్స్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో కొప్పుల భాస్కరరావు అధ్యక్షతనజరిగిన కార్యక్రమంలో పట్టణ సీఐ వైఆర్‌కే శ్రీని వాస్, ఎస్‌ఐ సలీమ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కామాడి రామకృష్ణ, కొలిశెట్టి త్రిమూర్తులు, లక్కింశెట్టి నిత్యానందం, కడలి సత్యనారాయణ పాల్గొన్నారు.

అమలాపురం రూరల్‌లో..

అమలాపురం మండల పరిషత్ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు ఆవిష్కరించారు. ఎంపీడీవో ఎ.శారారాణి, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు. తాండవపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు కేకేవీ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు మాజీ మంత్రి పరమట వీరరాఘవులు ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సర్పంచ్ పరమట శరత్‌బాబు, ఎంపీటీసీ గూడాల ధనలక్ష్మి, ఎస్ఎంసీ చైర్మన్ మట్టా శాంతరత్నం పాల్గొన్నారు. సాకుర్రు దివ్యతేజ విద్యానికేతన్‌లో కరస్పాండెంట్ ముమ్మిడి ప్రతాప్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో సర్పంచ్ చొల్లంగి సత్యసాయిబాబా, గ్రామపెద్దలు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ పి.సూర్యభాస్కరరావు, డైరెక్టర్ శారా కమల, హెచ్‌ఎం గీతాదేవి, పొలమూరి ధర్మపాల్, ములపర్తి సత్యనారాయణ, ఆకుల సత్యనారాయణ పాల్గొన్నారు.



గొల్లవిల్లిలో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు

బండారులంక బాపూజీ ఉన్నత పాఠశాలలో జరిగిన వేడుకలకు కోనసీమ బ్లడ్‌బ్యాంకు చైర్మన్ యర్రా నాగబాబు ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. చైర్మన్ కాలెపు భీమేశ్వరరావు సిద్ధాంతి, గీతాప్రచారకులు బళ్ల మల్లేశ్వరరావు, ఉప్పుగంటి భాస్కరరావు, డైరెక్టర్లు కుమారస్వామి, మోహిని, హెచ్‌ఎం జేఎస్ స్వామియాజులు, ప్రిన్సిపాల్ వై.రామకృష్ణ పాల్గొన్నారు. కామనగరువు ఆదిత్య పాఠశాలలో ప్రిన్సిపాల్ కె.జయలక్ష్మి అధ్యక్షతన జరిగిన వేడుకలకు ఎంఈవో దడాల విమల కుమారి, డాక్టర్ వి.నాగరాజు హాజరై జాతీయ పతాకాలను ఆవిష్కరించా రు. విద్యాసంస్థల చైర్మన్ ఎన్.శేషారెడ్డి, డైరెక్టర్ ఎన్.శృతిరెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్ పి.విజయగౌరిలు పాల్గొన్నారు.

'స్వాతంత్ర్య భారతం కులమతాలకు అతీతం'

ఉప్పలగుప్తం: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జాతీయజెండా రెపరెపలాడింది. గొల్లవిల్లి ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్య భారతం కులమతాలకు అతీతమన్నారు. ప్రతిఒక్కరూ ప్రజాస్వామ్య పరిరక్షణకు నడుంబిగించాలన్నారు. భీమనపల్లి, మునిపల్లి ఉన్నత పాఠశాలల్లో జడ్పీటీసీ దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ పతాకావిష్కరణ చేశారు. ఎంపీడీవో, వెలుగు కార్యాలయాలవద్ద ఎంపీపీ శిరంగు రాజా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పద్మజ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థినులు భారతమాత, తెలుగుతల్లి వేషధారణలతో ఆకట్టుకున్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ సలాది సుబ్బారావు, పోలీస్‌స్టేషన్‌వద్ద ఎస్‌ఐ డి.రమేష్‌బాబు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. గొల్లవిల్లి సీఎస్ ఎం జూనియర్ కళాశాల, ఎంఎస్ఎస్ డిగ్రీ కళాశాలల వద్ద కమిటీ అధ్యక్షుడు చిక్కం శ్రీరామమూర్తి పతాకావిష్కరణ చేశారు. వివిధ విభాగాల్లో విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు కళాశాల ప్రిన్సిపాల్ కేబీవీ మోహనరావు బహుమతి ప్రదానం చేశారు. గ్రామపంచాయతీలవద్ద సర్పంచ్‌లు, ప్రాథమిక పాఠశాలలవద్ద సర్పంచ్‌లు, ఎంపీటీసీలు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు అరిగెల నానాజీ, సర్పంచ్‌లు పెయ్యల రమాదేవి, లంకె రామకృష్ణవర్మ, అయితాబత్తుల జయ, గెద్దం స్వరూపరాణి, పినిశెట్టి నరసింహారావు, ఆకేటి అనంతలక్ష్మి, గుంటు అనంతలక్ష్మీసత్యవతి, సొసైటీ చైర్మన్లు గొలకోటి సత్తిరాజు, శిరంగు సత్తిరాజు, నిమ్మకాయల జగ్గయ్యానాయుడు, ఎంపీడీవో కార్యాలయ పర్యవేక్షకుడు జేఎల్ఎన్ దీక్షితులు, వెలుగు ఏపీఎం ఇ.సత్యనారాయణ పాల్గొన్నారు.



అమలాపురం బీజేపీ కార్యాలయం వద్ద..



అమలాపురం మండల పరిషత్ కార్యాలయం వద్ద ..



అమలాపురం కిమ్స్‌లో..

గాంధీ చూపిన బాటలోనే బీసీ రిజర్వేషన్ల సాధనకు కృషి

300 మీటర్ల జాతీయ పతాకంతో కాపుల ప్రదర్శన
రాట్నం ఒడుకుతూ రిజర్వేషన్ల కోసం మహాత్మునికి వినతి



అమలాపురంలో మహాత్ముని విగ్రహం ఎదుట రాట్నం ఒడుకుతూ నిరసన తెలుపుతున్న కాపు నాయకులు



కంచాలు,గరిటెలతో నిరసన తెలుపుతున్న నాయకులు

అమలాపురంటౌన్: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని కాపుఉద్యమనేత కల్వకొలను తాతాజీ ఆధ్వర్యంలో మంగళవారం శాంతియుతంగా అతి పొడవైన 300 మీటర్ల జాతీయ పతాకంతో ప్రదర్శన నిర్వహించారు. స్థానిక మోబర్లీపేట నుంచి ప్రారంభించి ఎన్టీఆర్ మార్గ్, నల్లవంతెన, ముమ్మిడివరం గేట్ సెంటర్‌మీదుగా వందలాది మంది కాపులు గడియారస్తంభం సెంటర్‌కు జాతీయ పతాకంతో ప్రదర్శనగా చేరుకున్నారు. అనంతరం గడియారస్తంభం సెంటర్‌లో జాతీయ పతాకంతో మానవహారం నిర్వహించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు గడిచినా రాష్ట్రంలో కాపులకు మాత్రం స్వాతంత్ర్యం రాలేదని మహాత్ముని విగ్రహం ముందు నాయకులు ఆవేదన వ్యక్తంచేశారు. జాతీయ పతాకంతో ప్రదర్శనలో భాగంగా దేశభక్తి గీతాలను ఆలపించారు. కార్యక్రమంలో నాయకులు వాకపల్లి శ్రీను, గండు రాజు, సుంకర పెదకాపు, పోలిశెట్టి గణేష్ డేగల రమణ, పినిశెట్టి భాను, కల్వకొలను బాబి, అరళ్లపల్లి ముత్యం, చిక్కం కిట్టు తదితరులు పాల్గొన్నారు. కాపులకు బీసీ రిజర్వేషన్లు కల్పించేలా ముఖ్యమంత్రి చంద్రబాబుకు జ్ఞానోదయం కల్పించాలని మహాత్ముడిని వేడుకున్నారు. దారిపొడవునా భారత్ మాతాకీ జై అంటూ నినాదాలతో హోరెత్తించారు.

రాట్నం ఒడుకుతూ నిరసన

కాపుల స్వాతంత్ర్యాన్ని హరిస్తున్నారంటూ రాష్ట్ర కాపు జేఏసీ జాయింట్ కన్వీనర్ నల్లా పవన్‌కుమార్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీనగర్ సెంటర్‌లో మహాత్మా గాంధీ విగ్రహం ఎదుట వినూత్నరీతిలో నిరసన తెలిపారు. కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం తలపెట్టిన పాదయాత్రను ప్రభుత్వం అడ్డుకోవడాన్ని నిరసిస్తూ నినాదాలతో హోరెత్తించారు. అనంతరం శాంతియుతంగా పాదయాత్ర చేపడతామంటే అడ్డుకుంటున్నారంటూ పాలకుల తీరును విమర్శిస్తూ మహాత్ముని విగ్రహానికి వినతిపత్రం అందించారు. మహాత్ముని విగ్రహం ఎదుట రాట్నంపై నూలు ఒడుకుతూ నిరసన తెలిపారు. కార్యక్రమాల్లో రాష్ట్ర జేఏసీనాయకులు మిండగుదిటి మోహన్, సూదాగణపతి, కొల్లాటి దుర్గాభాయి, గోకరకొండ గంగన్న స్వామినాయుడు, మండేల బుజ్జి, కర్రిరాఘవ, దేశినీడి కిరణ్, కురసా ఆంజనేయులు, వాండ్రపు లక్ష్మణ్, మామిడిపల్లి రాము, తిక్కిరెడ్డి విష్ణు, అరిగెల పుల్లయ్య నాయుడు, సలాది నాగేశ్వరరావు, మామిడిపల్లి శ్రీను, కాపు యువత పాల్గొన్నారు.

కంచాలపై గరిటెలతో నిరసన

కాపుల ఆకలి కేకలు ప్రభుత్వానికి వినిపించేవరకు ఉద్యమాన్ని విడిచేదిలేదని కాపు ఉద్యమనేత కల్వకొలను తా తాజీ పేర్కొన్నారు. మోబర్లీపేటలో ముద్రగడ పద్మనాభంకు సంఘీభావంగా ప్రభుత్వతీరును నిరసిస్తూ కంచాలపై గరిటెలు కొడుతూ నిరసన తెలిపారు. కార్యక్రమంలో మద్దింశెట్టి ప్రసాద్, వలవల రామకృష్ణ, కర్రి లక్ష్మణ్, గంధం సత్తిబాబు, ముద్రగడ దొరబాబు, వాకపల్లి శ్రీను, గండు రాజు, సుంకర పెదకాపు, పోలిశెట్టి గణేష్, దంగేటి శ్రీహరి, డేగల రమణ, పినిశెట్టి భాను, వంగా నాయుడు, మేడిచర్ల కృష్ణ పాల్గొన్నారు.

వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



అమలాపురంలో శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో అలరించిన చిన్నారులు

అమలాపురంటౌన్: అంతర్జాతీయ కృష్ణమందిర్ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. డాక్టర్ రాయుడు శ్రీరామచంద్రమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సుందర శ్రీనివాస్‌దాసు బృందం ఆధ్వర్యంలో శ్రీకృష్ణుని భక్తి గీతాలు ఆలపించారు. అనంతరం యేడిద సత్యనారాయణమూర్తి కల్యాణమండపంలో శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణల పోటీలు నిర్వహించారు. వేషధారణలలో హాజరైన చిన్నారులు ఉట్టికొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో డాక్టర్ గోదశి గంగరాజు, గొవ్వాల అచ్యుతరామయ్య, కుమార్‌శంకర్‌గౌడ్, కట్టా సత్యబాబ్, బోనం శ్రీరామ్‌విజయ్ కుమార్, సప్పా నాగేశ్వరరావు, వీరి నాగేశ్వరరావు, కొప్పినీడి రమణకుమార్, కుడుపూడి వేణుగోపాల్, ఇళ్ల సూర్యనారాయణ, మాదాటి గణేష్, దాసరి సూరిబాబు, దొమ్మేటి శంకరం, వి.మల్లేశ్వరరావు పాల్గొన్నారు. ఆయా పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. స్థానిక బ్రిలియంట్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ పి.జీవన్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. చైర్మన్ కల్వకొలను నారాయణ ఆధ్వర్యంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

శ్రీకృష్ణునికి పూజలు

అల్లవరం: దేవగుప్తంలో యాదవ యూత్ ఆధ్వర్యంలో రెండురోజులపాటు శ్రీకృష్ణాష్టమి పూజలు జరిగాయి. సోమవారం రాత్రి ఉట్టి సంబరం నిర్వహించారు. మంగళవారం శ్రీకృష్ణపూజలు అనంతరం యాదవయూత్ ఆధ్వర్యంలో అన్నసమారాధన నిర్వహించారు. చిట్టిమేను శ్రీనివాసరావు, నూనె శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జాతీయ నాయకుల త్యాగం మరువరానిది: ఎమ్మెల్యే ఆనందరావు

అల్లవరం: భారతదేశ స్వాతంత్ర్య సిద్ధికి జాతీయ నాయకుల త్యాగం మరువరానిదని, వారు భావితరాలకు మార్గదర్శకులుగా నిలిచారని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా అల్లవరం, దేవగుప్తం, బోడసకుర్రు జడ్పీ హైస్కూల్స్‌లో మంగళవారం ఎమ్మెల్యే జాతీయ పతాకాలను ఎగురవేశారు. మండల పరిషత్‌కార్యాలయంవద్ద, పల్లిపాలెం పలు పాఠశాలల వద్ద ఎంపీపీ చింతా ఝాన్సీలక్ష్మీగౌరి, గోడిలంక హైస్కూల్ వద్ద జడ్పీటీసీ వేగిరాజు వెంకటసత్యప్రవీణ, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ వడ్డి సత్యవతి, డీసీసీబీ బ్రాంచి వద్ద బీఎం పి.శ్రీనివాస్, ఎస్‌బీఐ వద్ద బీఎం మంతెన రవివర్మ, ఎంఆర్‌సీ భవనం వద్ద ఎంఈవో కె.కిరణ్‌బాబులు జాతీయ పతాకాలను ఎగురవేశారు. గోడిలంక రుద్రరాజు సీతాపతిరాజు మెమోరియల్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అల్లవరం స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల్లో 5,8,10 తరగతుల్లో ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు, ప్రశంసాపత్రాలు అందించారు. మొగళ్లమూరిలో 50 అడుగుల పొడవైన జెండాను గ్రామంలో వర్తకసంఘం ఆధ్వర్యం లో ఊరేగించారు. ఓడలరేవు బీవీసీవద్ద విద్యాసంస్థల అధినేత బోనం కనకయ్య, ఉపాధ్యాయుడు మెట్ల సుబ్రహ్మణ్యేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలతో ఆకట్టుకున్నారు. ఎంపీడీవో వి.శాంతామణి, చింతా శ్రీను, కంకిపాటి వీరబాబు, ఆకుల లక్ష్మణరావు, గుంటూరి బాలరాజు, సాధనాల వెంకట్రావు, సాధనాల మాణిక్యం, సర్పంచ్‌లు తోలేటి నానాజీ, బళ్ల అబ్బాయి, గుబ్బల సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు.

కోర్టు ప్రాంగణంలో జాతీయ పతాకావిష్కరణ

అమలాపురం టౌన్: అమలాపురం కోర్టు భవన సముదాయ ప్రాంగణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రెండవ అదనపు జిల్లా జడ్జి బి.హిమబిందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం బార్ అసోసియేషన్ ప్రాంగణంలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా అడపా వెంకటశ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రెండవ అదనపు జిల్లా జడ్జి హిమబిందుతోపాటు సీనియర్ సివిల్ జడ్జి వై.నాగరాజు, బార్‌అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పెయ్యల సత్యనారాయణ, కోశాధికారి దాకారపు చిరంజీవిరావు, నముడూరి వెంకటకృష్ణమూర్తి, నల్లా ప్రభాకరరావు, ఎండీ ఆజామ్, డీబీ లోక్, పీవీపీ కృష్ణారావు, చింతపల్లి అజయ్‌కుమార్, వాడ్రేవు రాజబాబు, కటికిదల సత్యనారాయణ, పెయ్యల శ్రీనివాసరావు, పినిపే రాధాకృష్ణ పాల్గొన్నారు.



అల్లవరం మండలం దేవగుప్తంలో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు



అమలాపురం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న అడపా వెంకటశ్రీనివాసరావు

ప్రెస్‌క్లబ్ భవన ఆధునికీకరణకు రూ.10లక్షలు

● జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఆనందరావు



అమలాపురం ప్రెస్‌క్లబ్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు

అమలాపురంటౌన్: అమలాపురం ప్రెస్‌క్లబ్ భవన ఆధునికీకరణకు రూ.10లక్షలు మంజూరుచేస్తున్నట్టు ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ప్రకటించారు. నెలరోజుల్లోనే భవనాన్ని ఆధునికీకరించి హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప చేతులమీదుగా ప్రారంభించేందుకు ఆయన హామీనిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మంగళవారం అమలాపురం ప్రెస్‌క్లబ్ కార్యాలయంవద్ద జాతీయ పతాకాన్ని ఎమ్మెల్యే ఆనందరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల ఫలితంగా లభించిన స్వాతంత్ర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆనందరావును సత్కరించారు. కార్యక్రమంలో కార్యదర్శి పులిమే సురేష్, సీనియర్ పాత్రికేయులు ఆచంట వెంకట్, ఎంఎన్‌వీ ప్రసాద్, కొర్లపాటి ప్రదీప్‌కుమార్, పరసా సుబ్బారావు, నక్కా రోనాల్డ్, ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షుడు ఎస్‌ఏ హుస్సేన్, కోశాధికారి అరిగెల రుద్రాశ్రీనివాస్ పాల్గొన్నారు.

కొబ్బరి మార్కెట్

కొబ్బరి రకం	ధర (రూ.ల్లో)
కొత్తకొబ్బరి(క్వింటాల్)	7000-7500
కొత్తకొబ్బరి (రెండవరకం)	6500
కురిడీ కొబ్బరి(పాతవి)	
గండేరా (వెయ్యి)	7800
గటుగట (వెయ్యి)	5500
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	6500
గటుగట (వెయ్యి)	5,000
నీటికాయ	
పాత(ముక్కుడు)(వెయ్యి)	6000-6800
కొత్త(పచ్చి) (వెయ్యి)	6000-6800
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,500
ఒక కిలో	170

\- అంబాజీపేట

సమాచారం...

అరటి మార్కెట్

(గెల రేటు)

రకం	కనిష్ఠ రూ.	గరిష్ఠ రూ.
కర్పూర	100	200
చక్రకేళి (తెలుపు)	150	350
ఎర్రచక్కర కేళి	200	400
అమృతపాణి	100	300
బుషావళి	100	200
అరటి (బొంత)	100	200

\- రావులపాలెం



గాంధీ చూపిన బాటలోనే బీసీ రిజర్వేషన్ల సాధనకు కృషి

300 మీటర్ల జాతీయ పతాకంతో కాపుల ప్రదర్శన
రాట్నం ఒడుకుతూ రిజర్వేషన్ల కోసం మహాత్మునికి వినతి



అమలాపురంలో మహాత్ముని విగ్రహం ఎదుట రాట్నం ఒడుకుతూ నిరసన తెలుపుతున్న కాపు నాయకులు



కంచాలు,గరిటెలతో నిరసన తెలుపుతున్న నాయకులు

అమలాపురంటౌన్: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని కాపుఉద్యమనేత కల్వకొలను తాతాజీ ఆధ్వర్యంలో మంగళవారం శాంతియుతంగా అతి పొడవైన 300 మీటర్ల జాతీయ పతాకంతో ప్రదర్శన నిర్వహించారు. స్థానిక మోబర్లీపేట నుంచి ప్రారంభించి ఎన్టీఆర్ మార్గ్, నల్లవంతెన, ముమ్మిడివరం గేట్ సెంటర్‌మీదుగా వందలాది మంది కాపులు గడియారస్తంభం సెంటర్‌కు జాతీయ పతాకంతో ప్రదర్శనగా చేరుకున్నారు. అనంతరం గడియారస్తంభం సెంటర్‌లో జాతీయ పతాకంతో మానవహారం నిర్వహించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్ల గడిచినా రాష్ట్రంలో కాపులకు మాత్రం స్వాతంత్ర్యం రాలేదని మహాత్ముని విగ్రహం ముందు నాయకులు ఆవేదన వ్యక్తంచేశారు. జాతీయ పతాకంతో ప్రదర్శనలో భాగంగా దేశభక్తి గీతాలను ఆలపించారు. కార్యక్రమంలో నాయకులు వాకపల్లి శ్రీను, గండు రాజు, సుంకర పెదకాపు, పోలిశెట్టి గణేష్ దేగల రమణ, పినిశెట్టి భాను, కల్వకొలను బాబి, అరళ్లపల్లి ముత్యం, చిక్కం కిట్టు తదితరులు పాల్గొన్నారు. కాపులకు బీసీ రిజర్వేషన్లు కల్పించేలా ముఖ్యమంత్రి చంద్రబాబుకు జ్ఞానోదయం కల్పించాలని మహాత్ముడిని వేడుకున్నారు. దారిపొడవునా భారత్ మాతాకీ జై అంటూ నినాదాలతో హోరెత్తించారు.

రాట్నం ఒడుకుతూ నిరసన

కాపుల స్వాతంత్ర్యాన్ని హరిస్తున్నారంటూ రాష్ట్ర కాపు జేఏసీ జాయింట్ కన్వీనర్ నల్లా పవన్‌కుమార్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీనగర్ సెంటర్‌లో మహాత్మాగాంధీ విగ్రహం ఎదుట వినూత్నరీతిలో నిరసన తెలిపారు. కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం తలపెట్టిన పాదయాత్రను ప్రభుత్వం అడ్డుకోవడాన్ని నిరసిస్తూ నినాదాలతో హోరెత్తించారు. అనంతరం శాంతియుతంగా పాదయాత్ర చేపడతామంటే అడ్డుకుంటున్నారంటూ పాలకుల తీరును విమర్శిస్తూ మహాత్ముని విగ్రహానికి వినతిపత్రం అందించారు. మహాత్ముని విగ్రహం ఎదుట రాట్నంపై నూలు ఒడుకుతూ నిరసన తెలిపారు. కార్యక్రమంల్లో రాష్ట్ర జేఏసీనాయకులు మిండగుదిటి మోహన్, సూదాగణపతి, కొల్లాటి దుర్గాబాయి, గోకరకొండ గంగన్న స్వామినాయుడు, మండేల బుజ్జి, కర్రిరాఘవ, దేశినీడి కిరణ్, కురసా అంజనేయులు, వాండ్రపు లక్ష్మణ్, మామిడిపల్లి రాము, తిక్కిరెడ్డి విష్ణు, అరిగెల పుల్లయ్య నాయుడు, సలాది నాగేశ్వరరావు, మామిడిపల్లి శ్రీను, కాపు యువత పాల్గొన్నారు.

కంచాలపై గరిటెలతో నిరసన

కాపుల ఆకలి కేకలు ప్రభుత్వానికి వినిపించేవరకు ఉద్యమాన్ని విడిచేదిలేదని కాపు ఉద్యమనేత కల్వకొలను తాతాజీ పేర్కొన్నారు. మోబర్లీపేటలో ముద్రగడ పద్మనాభంకు సంఘీభావంగా ప్రభుత్వతీరును నిరసిస్తూ కంచాలపై గరిటెలు కొడుతూ నిరసన తెలిపారు. కార్యక్రమంలో మద్దిశెట్టి ప్రసాద్, వలవల రామకృష్ణ, కర్రి లక్ష్మణ్, గంధం సత్తిబాబు, ముద్రగడ దొరబాబు, వాకపల్లి శ్రీను, గండు రాజు, సుంకర పెదకాపు, పోలిశెట్టి గణేష్, దంగేటి శ్రీహరి, దేగల రమణ, పినిశెట్టి భాను, వంగా నాయుడు, మేడిచర్ల కృష్ణ పాల్గొన్నారు.

వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



అమలాపురంలో శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో అలరించిన చిన్నారులు

అమలాపురంటౌన్: అంతర్జాతీయ కృష్ణమందిర్ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. డాక్టర్ రాయుడు శ్రీరామచంద్రమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సుందర శ్రీనివాస్‌దాసు బృందం ఆధ్వర్యంలో శ్రీకృష్ణుని భక్తి గీతాలు ఆలపించారు. అనంతరం యేడిద సత్యనారాయణమూర్తి కల్యాణమండపంలో శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణల పోటీలు నిర్వహించారు. వేషధారణలలో హాజరైన చిన్నారులు ఉట్టికొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో డాక్టర్ గోదశి గంగరాజు, గొవ్వాల అచ్యుతరామయ్య, కుమార్‌శంకర్‌గౌడ్, కట్టా సత్యబాబ్, బొనం శ్రీరామ్‌విజయ్ కుమార్, సప్పా నాగేశ్వరరావు, వీరి నాగేశ్వరరావు, కొప్పినీడి రమణకుమార్, కుడుపూడి వేణుగోపాల్, ఇళ్ల సూర్యనారాయణ, మాదాటి గణేష్, దాసరి సూరిబాబు, దొమ్మేటి శంకరం, వి.మల్లేశ్వరరావు పాల్గొన్నారు. ఆయా పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. స్థానిక బ్రిలియంట్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ పి.జీవన్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. చైర్మన్ కల్వకొలను నారాయణ ఆధ్వర్యంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

శ్రీకృష్ణునికి పూజలు

అల్లవరం: దేవగుప్తంలో యాదవ యూత్ ఆధ్వర్యంలో రెండురోజులపాటు శ్రీకృష్ణాష్టమి పూజలు జరిగాయి. సోమవారం రాత్రి ఉట్టి సంబరం నిర్వహించారు. మంగళవారం శ్రీకృష్ణపూజలు అనంతరం యాదవయూత్ ఆధ్వర్యంలో అన్నసమారాధన నిర్వహించారు. చిట్టిమేను శ్రీనివాసరావు, నూనె శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జాతీయ నాయకుల త్యాగం మరువరానిది: ఎమ్మెల్యే ఆనందరావు

అల్లవరం: భారతదేశ స్వాతంత్ర్య సిద్ధికి జాతీయ నాయకుల త్యాగం మరువరానిదని, వారు భావితరాలకు మార్గదర్శకులుగా నిలిచారని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా అల్లవరం, దేవగుప్తం, బోడసకుర్రు జడ్పీ హైస్కూల్లో మంగళవారం ఎమ్మెల్యే జాతీయ పతాకాలను ఎగురవేశారు. మండల పరిషత్‌కార్యాలయంవద్ద, పల్లిపాలెం పలు పాఠశాలల వద్ద ఎంపీపీ చింతా రూప్నీలక్ష్మీగౌరి, గోడిలంక హైస్కూల్ వద్ద జడ్పీటీసీ వేగిరాజు వెంకటసత్యప్రవీణ, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ వడ్డి సత్యవతి, డీసీసీబీ బ్రాంచి వద్ద బీఎం పి.శ్రీనివాస్, ఎస్‌బీఐ వద్ద బీఎం మంతెన రవివర్మ, ఎంఆర్‌సీ భవనం వద్ద ఎంఈవో కె.కిరణ్‌బాబులు జాతీయ పతాకాలను ఎగురవేశారు. గోడిలంక రుద్రరాజు సీతాపతిరాజు మెమోరియల్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అల్లవరం స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల్లో 5,8,10 తరగతుల్లో ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు, ప్రశంసాపత్రాలు అందించారు. మొగళ్లమూరిలో 50 అడుగుల పొడవైన జెండాను గ్రామంలో వర్తకసంఘం ఆధ్వర్యం లో ఊరేగించారు. ఓడలరేవు బీసీసీవద్ద విద్యాసంస్థల అధినేత బోనం కనకయ్య, ఉపాధ్యాయుడు మెట్ల సుబ్రహ్మణ్యేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలతో ఆకట్టుకున్నారు. ఎంపీడీవో వి.శాంతామణి, చింతా శ్రీను, కంకిపాటి వీరబాబు, ఆకుల లక్ష్మణరావు, గుంటూరి బాలరాజు, సాధనాల వెంకట్రావు, సాధనాల మాణిక్యం, సర్పంచ్‌లు తోలేటి నానాజీ, బళ్ల అబ్బాయి, గుబ్బల సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు.

కోర్టు ప్రాంగణంలో జాతీయ పతాకావిష్కరణ

అమలాపురం టౌన్: అమలాపురం కోర్టు భవన సముదాయ ప్రాంగణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రెండవ అదనపు జిల్లా జడ్జి బి.హిమబిందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం బార్ అసోసియేషన్ ప్రాంగణంలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా అడపా వెంకటశ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రెండవ అదనపు జిల్లా జడ్జి హిమబిందుతోపాటు సీనియర్ సివిల్ జడ్జి వై.నాగరాజు, బార్‌అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పెయ్యల సత్యనారాయణ, కోశాధికారి దాకారపు చిరంజీవిరావు, నముడూరి వెంకటకృష్ణమూర్తి, నల్లా ప్రభాకరరావు, ఎండీ ఆజామ్, డీవీ లోక్, పీవీపీ కృష్ణారావు, చింతపల్లి అజయ్‌కుమార్, వాడ్రేవు రాజబాబు, కటికిదల సత్యనారాయణ, పెయ్యల శ్రీనివాసరావు, పినిపే రాధాకృష్ణ పాల్గొన్నారు.



అల్లవరం మండలం దేవగుప్తంలో
జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు



అమలాపురం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ
పతాకాన్ని ఆవిష్కరిస్తున్న అడపా వెంకటశ్రీనివాసరావు

ప్రెస్‌క్లబ్ భవన ఆధునికీకరణకు రూ.10లక్షలు

● జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఆనందరావు



అమలాపురం ప్రెస్‌క్లబ్‌లో జాతీయ పతాకాన్ని
ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు

అమలాపురంటౌన్: అమలాపురం ప్రెస్‌క్లబ్ భవన ఆధునికీకరణకు రూ.10లక్షలు మంజూరుచేస్తున్నట్టు ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ప్రకటించారు. నెలరోజుల్లోనే భవనాన్ని ఆధునికీకరించి హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప చేతులమీదుగా ప్రారంభించేందుకు ఆయన హామీనిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మంగళవారం అమలాపురం ప్రెస్‌క్లబ్ కార్యాలయంవద్ద జాతీయ పతాకాన్ని ఎమ్మెల్యే ఆనందరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల ఫలితంగా లభించిన స్వాతంత్ర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆనందరావును సత్కరించారు. కార్యక్రమంలో కార్యదర్శి పులిమే సురేష్, సీనియర్ పాత్రికేయులు ఆచంట వెంకట్, ఎంఎస్‌వీ ప్రసాద్, కొర్లపాటి ప్రదీప్‌కుమార్, పరసా సుబ్బారావు, నక్కా రోనాల్డ్, ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షుడు ఎస్‌ఏ హుస్సేన్, కోశాధికారి అరిగెల రుద్రశ్రీనివాస్ పాల్గొన్నారు.

కొబ్బరి మార్కెట్

కొబ్బరి రకం	ధర (రూ.ల్లో)
కొత్తకొబ్బరి(క్వింటాల్)	7000-7500
కొత్తకొబ్బరి (రెండవరకం)	6500
కురిడీ కొబ్బరి(పాతవి)	
గండేరా (వెయ్యి)	7800
గటగట (వెయ్యి)	5500
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	6500
గటగట (వెయ్యి)	5,000
నీటికాయ	
పాత(ముక్కుడు)(వెయ్యి)	6000-6800
కొత్త(పచ్చి) (వెయ్యి)	6000-6800
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,500
ఒక కిలో	170

- అంబాజీపేట

సమాచారం...

అరటి మార్కెట్

(గెల రేటు)

రకం	కనిష్ఠ రూ.	గరిష్ఠ రూ.
కర్పూర	100	200
చక్రకేళి (తెలుపు)	150	350
ఎర్రచక్కర కేళి	200	400
అమృతపాణి	100	300
బుషావళి	100	200
అరటి (బొంత)	100	200

- రావులపాలెం

కృష్ణాష్టమి వేడుకలు

రంగంపేట: అచ్యుతాపురం గ్రామంలో కృష్ణాష్టమి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా పందిళ్లు వేసి పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రంగంపేట పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఎన్ .త్రిమూర్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



రెపరెపలాడిన మువ్వన్నెల జెండా







కొమరిపాలెంలో స్వాతంత్ర్యదినోత్సవంలో పాల్గొన్న కేపీఆర్ సంస్థల ఛైర్మన్ పాపారెడ్డి, ఎంపీపీ కార్యాలయం వద్ద జెండాఆవిష్కరిస్తున్న ఎంపీపీ వీరవేణి. అనపర్తి పంచాయతీ కార్యాలయం వద్ద జెండా ఎగువేసిన ఎంపీపీ ఉమామహేశ్వరి



విదార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న న్యాయమూర్తి శ్రీనివాసరావు

అనపర్తి :ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితమే నేటి భారత దేశ స్వాతంత్ర్యమని మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి మూలారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సం సందర్భంగా గాంధీనగర్‌లోని గాంధీ బొమ్మ వద్ద జరిగిన వేడుకలలో ఆయన జెండాను ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తేతలి ఉమామహేశ్వరి నారాయణరెడ్డి జెండా ఎగురవేశారు. జీబీఆర్ కళాశాలలో కరస్పాండెంట్ తేతలి ఆదిరెడ్డి, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఆదినారాయణ, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ రజనీకుమార్, సీఐ కార్యాలయం వద్ద సిఐ రాంబాబు జెండాలను ఎగురవేశారు. జగజ్జీవన్ నగర్‌లో నిర్వహించిన వేడుకలలో వైఎస్ ఎంపీపీ మల్లిడి శ్రీనివాసరెడ్డి జెండాను ఎగురవేశారు.

●బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

అనపర్తి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం వేడుకలు ఘనంగా జరిగాయి. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్‌వీజీ పట్నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఇన్‌చార్జి న్యాయమూర్తి వై.శ్రీనివాసరావు జెండా ఎగువవేశారు. అంబేద్కర్ ఆలోచనా కమిటీ ఛైర్మన్ పినిపే వెంకటరామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విశ్వజ్ఞానం, సమాచార హక్కు చట్టం పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

●జాతీయనాయకులను ఆదర్శంగా తీసుకోండి

బిక్కవోలు: కొంకుదురు ఉన్నత పాఠశాలలో జరిగిన వేడుకలలో మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి మూలారెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో మండలపరిషత్ ఉపాధ్యక్షుడు చింతా శ్రీనివాసరెడ్డి, సర్పంచ్, ఉపసర్పంచ్‌లు చంద్ర మళ్ల చిన్నారావు, కొవ్వూరి వేణుగోపాలరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు నేకూరి అబ్రహం, ఎస్‌ఎంసీ ఛైర్మన్‌లు డిఎస్‌ఎన్ రెడ్డి, నల్లమిల్లి పార్వతి, సొసైటీ అధ్యక్షుడు కర్రి సూరారెడ్డి, కొవ్వూరి సాయిరామారెడ్డి, కొవ్వూరి అమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. పందలపాక జెండా సెంటర్‌లోను, సొసైటీలోను జాతీయపతాకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ వసంత అరుణకుమారి, ఉపసర్పంచ్ పడాల చినబుజ్జి, పడాల సూర్యనారాయణరెడ్డి, పడాల ఆదినారాయణరెడ్డి, గుణ్ణం శ్రీనివాసచౌదరి తదితరులు పాల్గొన్నారు.

●రెపరెపలాడిన జెండా.

బిక్కవోలు: స్వాతంత్ర్య దినోత్సవాన్ని మండలంలో ఘనంగా నిర్వహించారు. బిక్కవోలు ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ సభ్యురాలు కరుపోతు రాణి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా పీఈటీ ద్వారంపూడి యువరాజారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు నిర్వహించిన మార్చ్‌పాస్ట్ ఆకట్టుకుంది. ఎంపీపీ బేరా వేణమ్మ, ఎంపీటీసీ సభ్యులు గొర్రెల త్రిమూర్తులు, కొప్పిశెట్టి పద్మావతి, హెచ్‌ఎండి వీర్రాఘవరెడ్డి పాల్గొన్నారు. బిక్కవోలు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బేరా వేణమ్మ జాతీయజెండాను ఎగుర వేశారు. ఆర్‌ఎస్ పేట ఏఏ ప్రాథమిక పాఠశాల, వీర్రాజుపేటలోను జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఎంపీటీసీ సభ్యులు గొర్రెల త్రిమూర్తులు, కొప్పిశెట్టి పద్మావతి తదితరులు పాల్గొన్నారు. బిక్కవోలు పంచాయతీలో సర్పంచ్ మందపల్లి జ్యోతి జెండా ఎగురవేశారు. ఉపసర్పంచ్ కొప్పిశెట్టి నాగప్రసాద్, పంచాయతీ కార్యదర్శి కె.సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు. గ్రాంధీ విగ్రహం వద్ద ఉపసర్పంచ్ కొప్పిశెట్టి నాగప్రసాద్ జెండాను ఎగుర వేశారు. బిక్కవోలు మిషన్ పాఠశాలలో ఎంపీటీసీ సభ్యురాలు ఎరకారెడ్డి సత్య, మదుగులమ్మ గుడి వద్ద, రాజీవ్‌గాంధీ సెంటర్‌లోను డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి, నంబూరి గుడివద్ద డాక్టర్ జంగా మురళీ మిఠాయిలు అందజేశారు. ఆర్‌ఎస్ పేటలో సర్పంచ్ యామన దుర్గారావు జెండా ఎగుర వేశారు. బిక్కవోలు ఎంఆర్‌సీలో ఎంఈవో వై.శివరామకృష్ణయ్య జెండా ఎగురవేశారు.

●అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

బిక్కవోలు: కొమరిపాలెం అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. క్లబ్ చార్టర్ అధ్యక్షులు, కేపీఆర్ సంస్థల ఛైర్మన్ కొవ్వూరి పాపారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా గవర్నర్ అలై టిఎస్‌ఎన్ రెడ్డి, క్లబ్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఆర్‌కె శ్రీను, సుబ్బిరామారెడ్డి, మెర్లోడీసీ సత్తి గంగిరెడ్డి, జిల్లా కోశాధికారి వెంకటరెడ్డి, మల్లిడి సూరారెడ్డి తదితరులు పాల్గొన్నారు. తొస్సిపూడి పంచాయతీ, ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ ద్వారంపూడి సూరారెడ్డి జాతీయజెండాను ఎగురవేశారు. హెచ్‌ఎం బి. శ్రీనివాసరావు పాల్గొన్నారు. తొస్సిపూడిలో కొమరిపాలెం వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో డీసీ ఛైర్మన్ చిన్నం రామారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఈ వివిఎస్ఆర్ ప్రభు, ఐసీఏ సునీల్‌కుమార్, లాక్ సూపరింటెండెంట్ సాయిబాబా పాల్గొన్నారు. ఆరికరేవుల యూపీ పాఠశాలలో హెచ్‌ఎం కుక్కల రాఘవమ్మ, మెళ్లూరు పంచాయితీలో సర్పంచ్ పెదిరెడ్డి వీరన్న జాతీయ జెండాను ఎగురవేశారు. కొంకుదురు మెయిన్ పాఠశాలలో మండలపరిషత్ ఉపాధ్యక్షుడు చింతా శ్రీనివాసరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు.

●దేశానికి దిశానిర్దేశం చేయాలి

రంగంపేట: నేటి యువత దేశానికి దిశా నిర్దేశం చేయాలని జడ్పీ వైస్ ఛైర్మన్ పెండ్యాల నళినీకాంత్ సూచించారు. మండలంలోని సింగంపల్లి, దొంతమూరు, వడిశలేరు ఉన్నత పాఠశాలలో జెండా ఆవిష్కరించారు. కార్యక్రమాలలో టీడీపీ మండల అధ్యక్షుడు వి.సత్తిబాబు, జటప్రోలు వెంకటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు, స్థానిక సర్పంచ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

●ఎంపీపీ కార్యాలయం వద్ద

రంగంపేట: మండల పరిషత్ కార్యాలయం వద్ద జెండాను ఎంపీపీ ఎన్.నాగసత్య వీరవేణి ఆవిష్కరించారు. ఈసందర్భంగా పీహెచ్‌సీ ఛైర్మన్ ఎన్.త్రిమూర్తులు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరంలో ఎందరో మహానుబావుల త్యాగాల ఉన్నాయన్నారు. ఎంపీడీవో కిషోర్‌కుమార్ , ఎంపీటీసీ సభ్యులు విజయకుమారి, ఎం గోపాలకృష్ణ, డి.వరప్రసాద్, సర్పంచ్‌లు బి. వీరవేణి దొరరాజు, ఉపాధి ఏపీవో రమణకుమార్, ఈసీ నరేష్, టీఏలు సుధీర్, వాసు, వీరన్న పాల్గొన్నారు.మండల విద్యుత్ కార్యాలయం వద్ద ఏఈ భరత్‌రావు, స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఎం.కృష్ణమూర్తి, పోలీస్ స్టేషన్ వద్ద ఎఎస్ఐ రామకృష్ణ, వెలుగు కార్యాలయం వద్ద ఎంపీపీ వీరవేణి, పీహెచ్‌సీ వద్ద ఆస్పత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ ఎన్.త్రిమూర్తులు, వడిశలేరు దళితవాడలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వైసీపీ నాయకుడు కె.ఇశ్రాయిల్, పలు పాఠశాలల వద్ద జెండాలను ఆవిష్కరించారు.



దొంతమూరులో జెండా ఆవిష్కరిస్తున్న జడ్పీవైస్‌చైర్మన్ నళినీకాంత్.



అనపర్తిలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మూలారెడ్డి



జిల్లా ఇన్‌చార్జి మంత్రి కళా వెంకట్రావు చేతుల మీదుగా పురస్కారం అందుకుంటున్న అనపర్తి ఏఎస్ఐ కుమార్

జెండా ఎగరేయని ఎంఈవో కార్యాలయం

రంగంపేట: ఆగస్టు 15 వచ్చిందంటే ప్రతీ గ్రామం, కార్యాలయాలలో సందడి నెలకొంటుంది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతీ ప్రభుత్వ కార్యాలయంలో జెండా ఆవిష్కరించాలి. కానీ రంగంపేట మండల విద్యావనరుల కేంద్రం (ఎంఆర్‌సీ) వద్ద జెండా ఎగరవేయలేదు. కనీసం కార్యాలయం తాళం తీసిన దాఖలాలు లేవు. ప్రభుత్వ పాఠశాలల వద్ద జెండా ఎగరేయకపోతే చర్యలు తీసుకునే పర్యవేక్షణాధికారి(ఎంఈవో) కార్యాలయం వద్ద జెండా ఎగరేయకపోవటంపై ఎంపీపీ వీరవేణి, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ ఎన్.త్రిమూర్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జెండా పండుగ రోజు గైర్‌హాజరయ్యే అధికారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

నంద్యాలలో అనపర్తి ఎమ్మెల్యే ముమ్మర ప్రచారం

అనపర్తి : నంద్యాలలో జరుగుతున్న ఉప ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. నంద్యాలకు ఇన్‌చార్జిగా వెళ్లిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఇంటింటా ప్రచారం ముమ్మరం చేశారు. అయ్యలూరులో నంద్యాల టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు.

ట్రిపుల్ ఐటీ విద్యార్థికి ఆర్థిక సాయం

బిక్కవోలు: ఇళ్లపల్లి ఉన్నత పాఠశాల నుంచి ఈ యేడాది ఇడుపులపాయలోని ట్రిపుల్‌ఐటీకి ఎంపికైన కుడుపూడి భవాణికి మంగళవారం పాఠశాలలో జరిగిన స్వాతంత్ర్యదినోత్సవ కార్యక్రమంలో రూ. 10వేలు ఆర్థిక సాయం అందజేశారు. తొలుత ఎంపీటీసీ సభ్యురాలు నక్కా రాఘవమ్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.



అంగన్‌వాడీ కేంద్రానికి వంట సామగ్రి అందజేత

రంగంపేట: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భగా వెంకటాపురం అంగన్‌వాడీ కేంద్రానికి వంట సామగ్రిని సర్పంచ్ వి.సత్యవతి, వార్డు సభ్యులు అందజేశారు. ప్రతీ పంచాయతీ నుంచి రూ 5 వేల విలువైన వంట సామగ్రిని కొనుగోలు చేసి అందజేయాలని పంచాయతీ ఉత్తర్వుల మేరకు ఈ సామగ్రిని అందజేశారు. అంతకు ముందు పంచాయతీ కార్యాలయం వద్ద, అంగన్‌వాడీ కేంద్రం వద్ద సర్పంచ్ సత్యవతి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి అంగన్‌వాడీ వర్కర్ శ్రీదేవి , గ్రామస్థులు పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరణ

రంగంపేట: దాతల సహకారంతో పాఠశాల అబివృద్ధి చెందుతుందని రంగంపేట ఎంపీటీసీ సభ్యురాలు సీహెచ్ విజయకుమారి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రంగంపేట ఉన్నతపాఠశాలలో జెండా ఆవిష్కరించి ఆమె ప్రసంగించారు. పాఠశాల ప్రదానోపాధ్యాయుడు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రంగంపేట పాఠశాలకు ప్రత్యేకత ఉందని తెలిపారు. విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు టీడీపీ మండల ఉపాధ్యక్షుడు వి.గిరిబాబు, మాజీ సర్పంచ్ ఎం.రవిశంకర్, వి.శ్రీనివాస్, ఎస్.శ్రీనివాస్, జి.కృష్ణార్జున, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

అనపర్తి:

సూర్యశ్రీ	లై
సత్యగౌరి	గౌతమ్‌నందా



అభివృద్ధిలో...

పెద్దఎత్తున పాలుపంచుకోవాలి

ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి తుకారాంజీ

దేవీచౌక్(రాజమహేంద్రవరం): ఉన్నతమైన న్యాయవ్యవస్థలో ఉన్నందున అభివృద్ధిలో పెద్దఎత్తున పాలు పంచుకుని దేశాభివృద్ధికి పాటుపడాలని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి ఎం.తుకారామ్‌జీ అన్నారు. 71వ స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకుని జిల్లా న్యాయస్థానం ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా తుకారామ్‌జీ మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా రాజ్యాంగం స్ఫూర్తిగా తీసుకుని మరింత బాధ్యతగా సేవ చేయాలన్నారు. అత్యున్నతమైన న్యాయ వ్యవస్థకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

జ్యూడీషియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ కార్యాలయం వద్ద ప్రిన్సిపల్ జిల్లా జడ్జి ఎం.తుకారామ్‌జీ జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో జనార్ధన్, రామారావు, ఇజాజ్, శేఖర్, రాజకుమార్, వరదరాజులు, ఏవీవీఎస్ సత్యనారాయణ పాల్గొన్నారు.

న్యాయవాదుల గుమస్తాల సంఘం ఆధ్వర్యంలో సంఘ కార్యాలయంవద్ద అధ్యక్షుడు వెంకటేశ్వరరావు జాతీయ జెండా ఎగురవేసి వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో గుమస్తాలు, సిబ్బంది పాల్గొన్నారు.

● **రైల్వే హైస్కూల్‌లో...**

స్వాతంత్ర్య వేడుకలు రైల్వే హైస్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు అనంతరాము జాతీయజెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు స్ఫూర్తిదాయకమైన ప్రసంగాలు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులు తయారుచేసిన పెద్దజాతీయ పతాకం ముందు 200మంది విద్యార్థులు దేశ పటం ఆకారంలో కూర్చోగా మధ్యలో 'జగతి సిగలో జాబిలమ్మకు వందనం' అంటూ ఆరో తరగతి విద్యార్థిని ప్రజ్ఞ కూచిపూడి నృత్యం చేసిన తీరు అందరినీ ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసి, మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో పీడీ బి.రజనీకుమారి, అరుణరాణి, డి.శంకర్, జి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని చాత్రాతి రామచంద్రుడు మహాలక్ష్మమ్మ చారిటబుల్ ట్రస్ట్‌తరపున సీహెచ్ రామచంద్రరావు రైల్వేహైస్కూల్‌కు రూ.53వేలు విలువ చేసే కంప్యూటర్ స్ర్కీన్, స్పీకర్లు వితరణ చేశారు. రైల్వేపాఠశాల స్వాతంత్ర్య వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

● **రైల్వేస్టేషన్‌లో...** ప్రధాన రైల్వేస్టేషన్‌లో మేనేజర్ ప్రభాకరరావు జాతీయ జెండా ఎగుర వేసి వందన సమర్పణ చేశారు. రైల్వే విభాగాల్లోని ఆయా శాఖా కార్యాలయాల్లో గోదావరి రైల్వేస్టేషన్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరిపారు.

● **కేశవభట్ల చారిటబుల్ ట్రస్ట్...**

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాన రైల్వే స్టేషన్లో జరిగిన వేడుకల్లో భాగంగా 15ఏళ్లుగా వితరణ చేస్తున్న మాదిరిగా కేశవభట్ల చారిటబుల్ ట్రస్ట్ కేశవభట్ల ఆదినారాయణ, వెంకటరమణ పేరున రైల్వే పోర్టర్స్, సఫాయ్‌వాలాలకు 200 దుప్పట్లు పంపిణీ చేశారు. త్వరలో వివిధ రైల్వేస్టేషన్లకు 15వీల్‌చైర్లు అందించనున్నట్టు చైర్మన్ కేశవభట్ల శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎస్ ప్రభాకరరావు, సీపీఐ కళ్యాణ్, ఆర్పీఎఫ్ ఏఎస్పీ నగేష్ నోటియాల్, టీటీఐలు పాల్గొన్నారు.

● **ఆర్పీఎఫ్ ఆధ్వర్యంలో..** ప్రధాన రైల్వేస్టేషన్‌లోని రైల్వే రక్షక దళం పోలీస్ స్టేషన్లో అసిస్టెంట్ సెక్యూరిటీ కమిషనర్ నగేష్ నోటియాల్ జాతీయ పతాకం ఎగురవేసి వందన సమర్పణ చేశారు. గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇన్‌స్పెక్టర్ టీఎస్ఆర్ కృష్ణ సిబ్బందిని ఉద్దేశించి స్ఫూర్తిదాయకమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన ఏర్పాటు చేసిన పండ్లను ఏఎస్పీ సైమన్ మేరీ వృద్ధాశ్రమంలో వితరణ చేశారు. కార్యక్రమంలో ఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

● **జీఆర్పీ...** ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్X లో డీఎస్పీ బి.లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందన సమర్పణ చేశారు. తొలుతగా గాంధీజీ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. సీఐ టి.శ్రీనివాసరెడ్డి, ఎస్ఐ మావుళ్లు పాల్గొన్నారు. ఈ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ ఎస్.సోమేశ్వరరావు రాష్ట్ర పోలీస్ సేవా పతకం అందుకున్నారు.

● **విద్యుత్ ఎస్ఈ కార్యాలయంలో..** ట్రాన్స్‌కో ఎస్ఈ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరిపారు. ఎస్ఈ వైఎస్ఎన్ ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వందన సమర్పణ చేశా రు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డీఈలు ఉషారాణి, శ్యామ్‌బాబు, ఎన్.రమేష్, ఎస్ఏవో రమణమూర్తి, ఏడీఈ లక్ష్మణమూర్తి పాల్గొన్నారు.

● **అర్బన్ ఎంఈవో కార్యాలయంలో..**

అర్బన్ ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో బి.దిలీప్‌కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో విక్టోరియా ఎయిడెడ్ స్కూల్ కరస్పాండెంట్ బాబులు, ఎంఈవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

● **సీఆర్పీఎఫ్ బెటాలియన్లో..** సీఆర్పీఎఫ్ 42వ బెటాలియన్లో కమాండెంట్ రామ్ కిషన్ జాతీయపతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా జవానులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విపత్కర పరిస్థితిల్లో సైతం ధైర్య సాహసాలతో భరతమాత బిడ్డలైన జాతిని కాపాడడానికి వెనుకాడరాదన్నారు. డిప్యూటీ కమాండెంట్ సమీర్‌కుమార్‌రావు పాల్గొన్నారు.

● **ఆర్టీవో కార్యాలయంలో..** ప్రాంతీయ రవాణా కార్యాలయంలో ఎంవీఐ ఐ.సాయినాథ్ జాతీయజెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. కార్యక్రమంలో కె.ప్రసాద్, సబిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

● **పోస్టాఫీసులో..** రాజమహేంద్రవరం ప్రధాన తపాలా కార్యాలయంలో పోస్టల్ సూపరింటెండెంట్ మహ్మద్ అజ్మతుల్లా జాతీయ జెండా ఆవిష్కరించారు. నిర్దేశిత లక్ష్యాలు పూర్తి చేసిన డివిజన్‌లోని సిబ్బందికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెడ్ పోస్ట్ మాస్టర్ ఎంబీ సుబ్బారెడ్డి, అసిస్టెంట్ పోస్టల్ సూపరింటెండెంట్లు సీహెచ్ శ్రీనివాస్, దొరైస్వామి, కె.శ్రీధర్, ఇన్‌స్పెక్టర్లు రమణారావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

● **అర్బన్ జిల్లా పోలీస్ కార్యాలయంలో...** అర్బన్ జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎస్పీ రాజకుమారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీస్‌లు పెరేడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారి నుంచి ఎస్పీ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ మహనీయుల త్యాగాలవల్ల స్వాతంత్ర్యం ఏర్పడిందన్నా రు. అడిషనల్ ఎస్పీలు రెడ్డి గంగాధర్, రజనీకాంతరెడ్డి, డీఎస్పీలు రామకృష్ణ, నారాయణ, వైవీ రమణకుమార్, కులశేఖర్, రమేష్ బాబు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

● **ఆదాయపన్నులశాఖకార్యాలయంలో..** ఆదాయపన్నులశాఖ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. దీనికి ఆదాయపన్ను లశాఖ ప్రిన్సిపల్ కమిషనర్ ఎం.తిరుమలకుమార్, అడిషనల్ కమిషనర్ పి.అప్పలరాజు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ సందేశాన్ని ఇచ్చారు. అనంతరం మొక్కలను నాటారు. రామావతారం, శాండిల్య పాల్గొన్నారు.

రైతుబజార్‌లో... ఆర్ట్స్ కళాశాల రైతు బజార్‌లో రైతు బజార్ల జిల్లా ప్రత్యేకాధికారి బి.రామచంద్రరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. వినియోగదారుల సేవామండలి ఉపాధ్యక్షులు డి.రాజేశ్వరరావు, ఎస్టేట్ అధికారి కె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఓఎన్‌జీసీ ఆధ్వర్యంలో.. స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా ఓఎన్‌జీసీ బేస్ కాంప్లెక్స్ లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్- ఎస్టేట్ మేనేజర్ డీఎం ఆర్ శేఖర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్వచ్ఛ గోదావరిలో పాల్గొన్న ఎస్పీఎఫ్, ఎన్‌సీఆర్‌టీ, ఓఎన్‌జీసీ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.



రైల్వేస్టేషన్X లో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం



ఆర్‌పీఎఫ్ పోలీస్‌స్టేషన్‌లో...



జాతీయ జెండాకు వందనం చేస్తున్న జిల్లా న్యాయమూర్తి తుకారామ్‌జీ



సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగిస్తున్న కమాండర్

ఇస్కాన్‌లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి


గోదావరి సిటీ: రాజమహేంద్రవరం పవిత్ర గోదావరి నదీ సమీపంలో అంతర్జాతీయ శ్రీకృష్ణ చైతన్య సంఘం(ఇస్కాన్ మందిరము) హరేకృష్ణ హరేకృష్ణ, కృష్ణకృష్ణ హరేహరే, హరే రామ హరేరామ, రామరామ హరేహరే అనే అఖండ హరినామ సంకీర్తనతో మార్మోగింది. మంగళవారం తెల్లవారుజామున 4.30 నిమిషాలకు మహామంగళ హారతితో శ్రీకృష్ణజన్మాష్టమి మహోత్సవాలు ప్రారంభమై రాత్రి వరకు కనుల పండువగా జరిగాయి. గోదావరి నదిపై మిరుమిట్లు గొలిపే విద్యుత్ దీపాలంకరణతో దివ్యమనోహర ముగ్ధలైన రాధాగోపీనాథ్‌లు హంస వాహనంపై విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం పదిగంటలకు మందిరంలో విశ్వ శాంతి హోమం, పూర్ణాహుతి అనంతరం పవిత్రగోదావరిలో స్వామికి అపబృద స్నానం జరిగింది. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా పాఠశాల, కళాశాల విద్యార్థులకు జరిగిన పోటీల్లో 250 మంది విజేతలకు బహుమతి ప్రదానోత్సవం జరిగింది. మందిర అధ్యక్షుడు సత్యగోపినాథ్‌దాస్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ముఖ్యఅతిథులుగా విచ్చేసిన నగర మేయర్ పంతం రజనీశేష సాయి జ్ఞాన సరస్వతి పీఠం అధ్యక్షుడు తోటసుబ్బారావు విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. మధ్యాహ్నం 3గంటలకు భక్తుల సమక్షంలో ఉట్టి వహోత్సవం ఉత్సాహభరితంగా జరిగింది. ఈ ఉత్సవంలో 9టీమ్‌లు పాల్గొన్నాయి. అనంతశేషవాహన సేవలో భాగంగా హంసవాహనంపై రాధాకృష్ణుల తెప్పోత్సవం జరిగింది. మందిరంలో దుబాయ్ టి.శ్రీవాణి బృందం, కూచిపూడి నృత్యం, హంసవాహనంపై గాయత్రి పట్నాయక్ బృందంవారి కూచిపూడి నృత్యం అందరినీ అలరించింది. సత్యగోపినాద్‌దాస్ భక్తులను ఉద్దేశించి శ్రీకృష్ణలీలామృల ప్రవచనాలు చేశారు. శ్రీరాదాగోపినాథ్‌ల మహాకుంభాభిషేకం, పుష్పాభిషేకం వైభవోపేతంగా జరిగింది. ఈ సందర్భంగా భక్తులు వేలసంఖ్యలో వచ్చి రాధాకృష్ణులను దర్శించుకున్నారు.



గోదావరినదిపై తెప్పోత్సవం దృశ్యం

రాధాకృష్ణ మందిరంలో..

గోదావరి సిటీ: ఆర్యాపురం శ్రీగౌరంగ రాధాకృష్ణమందిరంలో శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు ఘనంగా నిరహించారు. తెల్లవారుజామున 4.30 నిమిషాలకు మంగళహారతి, తులసీ ప్రదక్షణ, నగర సంకీర్తనలతో వేడుకలు ప్రారంభమయ్యాయి. ఆశ్రమ ఇన్‌చార్జి శ్రీపాదహరిదాస్ బ్రహ్మచారి విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. సాయంత్రం ఉట్టి కార్యక్రమం, అనంతరం బాలల కృష్ణవేషధారణ పోటీలు ఉత్సాహంగా జరిగాయి. 8.30గంటలకు వేదపఠనం అనంతరం శ్రీమద్భాగవత ప్రవచనం, పంచామృతాభిషేకం, మహారాజబోగనివేదన ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్ని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



సత్యగోపీనాథ్‌దాస్ ఆధ్యాత్మిక ప్రవచనం

పేకాట శిబిరంపై దాడి

రాజమహేంద్రవరం సిటీ: లక్ష్మీవారపుపేటలో ఒక ఇంట్లో పేకాటాడుతున్న ఆరుగురిని ఏజీఎస్ పోలీసులు అరెస్టు చేశారు. ఎస్పీ రాజకుమారి ఆదేశాల మేరకు ఎస్‌బీ డీఎస్పీ రామకృష్ణ ఆధ్వర్యంలో ఏజీఎస్ ఎస్ఐ రాంబాబు మంగళవారం రాత్రి ఆకస్మిక దాడి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరుగురిని అరెస్టు చేశారు. వారినుంచి రూ.70వేల180 నగదు, మూడు బైకులు, 8సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితుల్ని త్రీటౌన్X పోలీసులకు అప్పగించారు.

సూపర్‌బజార్‌లో స్వాతంత్ర్య వేడుకలు

నాగమల్లితోట జంక్షన్: 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కాకినాడ మెయిన్‌రోడ్‌లోని సూపర్‌బజార్ కాంప్లెక్స్‌లో మంగళవారం జాతీయ పతాకావిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఈఏ నాయుడు, డైరెక్టర్లు కొల్లాబత్తుల అప్పారావు, యు.ఉదయభానోజీరావు, వి.లక్ష్మి, సీఈవో ఆర్ఎస్ సుధాకర్, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.





గుడా కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న చైర్మన్ గన్ని కృష్ణ



డీసీసీబీ కార్యాలయంలో చైర్మన్ రాజా పతాకావిష్కరణ



ఆర్డీవో రఘుబాబు జెండా వందనం



కార్పొరేషన్‌లో పతాకావిష్కరణ చేస్తున్న కమిషనర్ అలీంబాషా

ఎందరో మహనీయుల త్యాగఫలం...

నగరపాలకసంస్థలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో కమిషనర్ అలీంబాషా

పలు కార్యాలయాల్లో జాతీయ పతాకావిష్కరణలు

కార్పొరేషన్: ఎందరో మహనీయుల త్యాగఫలంతోనే స్వాతంత్ర్యం సిద్ధించిందని, వారి స్ఫూర్తితో ప్రజలకు మెరుగైన సేవలందించాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్.అలీంబాషా సూచించారు. 71వ స్వాతంత్ర్య వేడుకలు నగరపాలకసంస్థ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యాలయ ఆవరణలోని పార్కులో గల మహాత్మాగాంధీ విగ్రహానికి అధికారులు నూలు దండలు వేసినివాళులర్పించారు. కమిషనర్ అలీంబాషా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ వై.శ్రీనివాసరావు డిప్యూటీ కమిషనర్ కె.రమేష్‌కుమార్, సూపరింటెండెంట్ ఇంజనీర్ సి.విజయ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పీవీవీ సత్యనారాయణరాజు, అసిస్టెంట్ సిటీ ప్లానర్‌లు ఎస్.కాలేషా, వై.శివనాగేశ్వరరావు, మేనేజర్ కె.సత్యనారాయణ, రెవిన్యూ అధికారులు ఆకుమర్తి శామ్యూల్, డీవీఎస్ఎన్ మురళి, శానిటరీ సూపర్‌వైజర్ డీవీవీ సుబ్రహ్మణ్యం సిబ్బంది పాల్గొన్నారు.

గుడా కార్యాలయంలో..

71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఎన్ఎఫ్‌సీల్ రోడ్‌లోని ఆర్‌ఆర్ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన గోదావరి అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ (గుడా) కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. గుడా చైర్మన్ గన్ని కృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గుడా అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్ ఎ.సత్యమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో

కాకినాడ క్రైం: 71వ స్వాతంత్ర్య వేడుకలను జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎస్పీ విశాల్ గున్ని జాతీయపతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. అనంతరం విద్యార్థులకు చాక్లెట్లు పంచారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎందరో మహానుభావులు పోరాటం చేసి దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చారన్నారు. కార్యక్రమంలో డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, వివిధ పాఠశాలల విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

డీసీసీబీ చైర్మన్ వరుపుల రాజా ఆధ్వర్యంలో..

కార్పొరేషన్: ఎందరో మహనీయుల త్యాగఫలంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, ఆ మహనీయులను గుర్తుంచుకోవాలని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ వరుపుల రాజా అన్నారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం స్థానిక డీసీసీబీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు పాలకవర్గ సభ్యులు ఎస్‌వీవీ సుబ్రహ్మణ్యం, టీవీ ఫణేంద్ర రాజు, జి.రామకృష్ణ, ముఖ్యకార్యనిర్వహణాధికారి మంచాల ధర్మారావు, బ్యాంకు జనరల్ మేనేజర్ ఎన్.సీతారామరాజు, డిప్యూటీ జనరల్ మేనేజర్లు, అధికారులు, కార్యాలయ, సిబ్బంది, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



గౌరవ వందనం చేస్తున్న ఎస్పీ విశాల్ గున్ని

జేఎన్టీయూకెలో..

లౌకికవాదంతో దేశం ప్రపంచానికి ధీటుగా అన్నిరంగాల్లో దూసుకువెళుతోందని జేఎన్టీయూకే ఉపకులపతి ప్రొఫెసర్ వీఎస్ఎస్ కుమార్ తెలిపారు. 71వ స్వాతంత్ర్య వేడుకలను జేఎన్టీయూకెలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. వీసీ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం పోరాడి తమజీవితాలను బలిదానం చేసిన ప్రతీనాయకునికి నివాళులర్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతనం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో రెక్టార్ ప్రభాకరరావు, ఓఎస్‌డి ప్రొఫెసర్ కేవీ రమణ, డైరెక్టర్లు, ప్రొగ్రామ్ డైరెక్టర్లు, యూసీఈకె ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ప్రసాదరాజు, అధ్యాపక, అధ్యాపకేతర సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కలెక్టర్ శుభాకాంక్షలు

కలెక్టరేట్: 71వ స్వాతంత్ర్యవేడుకలు సందర్భంగా ప్రజలకు కలెక్టర్ కార్తికేయ మిశ్రా శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టరేట్‌లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేశారు. ఎందరో త్యాగధనులు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి స్వాతంత్ర్య ఉద్యమాన్ని చేపట్టారన్నారు. పిల్లలకు స్వీట్లు పంచారు. కార్యక్రమంలో జేసీ2 జె.రాధాకృష్ణ, డీఆర్వో ఎం.జితేంద్ర, డీఎస్‌వో రవికిరణ్, డీఎం సివిల్ సప్లయిస్ కృష్ణారావు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

జడ్పీ కార్యాలయంలో..

జిల్లా పరిషత్ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్‌కుమార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో పద్మ, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆర్డీవో కార్యాలయంలో...

71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఆర్డీవో కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆర్డీవో రఘుబాబు కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన జెండాను ఆవిష్కరించి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్యాలయ ఉద్యోగులు రమేష్, సుబ్బారావు, స్వర



కార్యక్రమంలో మాట్లాడుతున్న వీసీ ప్రొఫెసర్ కుమార్

జన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సమాచార శాఖ కార్యాలయంలో...

స్వాతంత్ర్య వేడుకలు సమాచారశాఖ ఉప సంచాకుల శాఖ కార్యాలయంలో ఘనంగా జరిగాయి ఉప సంచాలకుడు ఫ్రాన్సిస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏపీఆర్వో పి.రవి, కె.సరస్వతి, సిబ్బంది ధర్మరాజు, మురళీకృష్ణ, డేవిడ్‌రాజు, బషీర్, కుమారి, సత్యనారాయణ, గోపీకృష్ణ, చిట్టిరాజు, మాధవకృష్ణ లక్ష్మి, విఘ్నేశ్వరి, నరేష్, విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందిస్తున్న సమాచార శాఖ ఉపసంచాలకుల కార్యాలయంలో పని చేస్తున్న ఏపీఆర్వో రవి, టైపిస్ట్ స్వరాజ్యలక్ష్మి కుమారిలకు సేవా పురస్కారాలు లభించాయి. ఏపీఎస్పీ మైదానంలో మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్ని జిల్లా ఇన్‌చార్జ్‌మంత్రికిమిడి కళావెంకట్రావు చేతులమీదుగా వారు అందుకున్నారు.



వాకలపూడి జడ్పీహెచ్ఎస్‌లో నగదు ప్రోత్సాహాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే అనంతలక్ష్మి

రమణయ్యపేట(ప్రతాప్‌నగర్)లో..

కాకినాడ రూరల్ మండలంలోని గ్రామాల్లోగల విద్యాసంస్థలలోను, పంచాయతీ, ప్రభుత్వ కార్యాలయాల్లోను 71వస్వాతంత్ర్య వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. రూరల్ మండలం ఎంపీడీవో కార్యాలయం, రమణయ్యపేట పంచాయతీ కార్యాలయం, వాకలపూడి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల, పి.వెంకటాపురం గురుకుల పాఠశాలలోనూ నిర్వహించిన వేడుకల్లో రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్తిబాబు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ పతాకానికి వందనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగ ఫలితమే నేడు మనము అనుభవిస్తున్న స్వాతంత్ర్య భారతదేశమని వారి త్యాగాన్ని మరిచిపోకూడదని చెప్పారు. అదేవిదంగా తిమ్మాపురం అక్కూ ఎంఎస్ఎన్ పీజీ సెంటర్, కొవ్వూరులోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మద్దా కృష్ణమూర్తి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. వాకలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో పదోతరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే చేతులమీదుగా నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. అదేవిదంగా రూరల్ మండలంలోని తిమ్మాపురం, తమ్మవరం, సర్పవరం, నేమం గ్రామాల్లో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకలలో జడ్పీటీసీ సత్యవతి చలపతి, వైస్ ఎంపీపీ కర్రి గోపాలకృష్ణ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చాక్లెట్లు, బిస్కెట్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ పుల్లసుధాచందు, జడ్పీకోఆప్షన్ సభ్యుడు ప్రకాష్ గౌడ్, ఎంపీడీవో విశ్వనాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

త్యాగాలను మరువరాదు

స్వాతంత్ర్యం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను మరువరాదని విద్యాంజలి పాఠశాల అకడమిక్ డైరెక్టర్ ఎం.జయబాబు పేర్కొన్నారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కాకినాడలోని ఆదిత్య పాఠశాలలు, డిగ్రీ, పీజీ, బీఈడీ కళాశాలలు, ప్రగతి విద్యాసంస్థలు, భాష్యం పాఠశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ పతాకానికి వందనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు జాతీయ గీతాలను ఆలాపన చేస్తూ వాటికి అనుగుణంగా నృత్యాలు చేశారు. మహానుభావుల త్యాగాలను గుర్తు చేయడం ద్వారా విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించవచ్చని విద్యాంజలి పాఠశాల కార్యదర్శి సంధ్య తెలిపారు. అదే విధంగా ఆదిత్య పాఠశాలలో నిర్వహించిన జాతీయ పతాక ఆవిష్కరణలో ఆదిత్య విద్యాసంస్థల కార్యదర్శి ఎన్.కృష్ణదీపక్ రెడ్డి, ప్రగతి విద్యాసంస్థల్లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రగతి చైర్మన్ ఎం.పూర్ణచంద్రరావు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పతాక వందనం చేశారు. ఈ సందర్భంగా కృష్ణదీపక్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు నిరంతర కృషి, పట్టుదలతో వారు ఎంచుకున్న గమ్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం సంబంధిత విద్యాసంస్థల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు చాక్లెట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు.

ప్రగతి విద్యార్థులకు ప్రతిభా అవార్డులు

ప్రతాప్‌నగర్(కాకినాడ): 2016 పదో తరగతి పరీక్షల్లో ప్రగతి విద్యాసంస్థలకు చెందిన 5గురు విద్యార్థులు ఏసుదాసు, మమత, శివ, శివకుమార్, సాయి ఉత్తమ గ్రేడులు సాధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రతిభా అవార్డులకు ఎంపికైనట్లు ప్రగతి విద్యాసంస్థల చైర్మన్ ఎన్. పూర్ణచంద్రరావు తెలిపారు. ఏపీఎస్పీ మైదానంలో మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్స వేడుకల్లో విద్యుత్ శాఖ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కిమిడి కళావెంకట్రావు చేతులమీదుగా రాష్ట్ర ప్రభుత్వం తరుపున ట్యాబ్‌లు బహుకరింపబడ్డాయన్నారు. అంతేకాకుండా జిల్లా విద్యాశాఖ ఏపీఎస్పీలో నిర్వహించిన స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాల్లో 100మంది ప్రగతి విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని వారంతా మంత్రి చేతులమీదుగా బహుమతి అందుకున్నారన్నారు. ఈ సందర్భంగా బహుమతులు సాధించిన విద్యార్థులను చైర్మన్ పూర్ణచంద్రరావు, డైరెక్టర్లు హిమబిందు, శ్వేతబిందు అభినందించారు.



ఆదిత్య పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం



ప్రగతి విద్యార్థులకు ప్రతిభా అవార్డులు అందజేస్తున్న మంత్రి కళా వెంకటరావు

మిలీనియంలో స్వాతంత్ర్య వేడుకలు

కాకినాడ, ఆంధ్రజ్యోతి: స్థానిక టౌన్ రైల్వేస్టేషన్ సమీపంలో ఉన్న మిలీనియం పబ్లిక్ స్కూల్‌లో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలు ఘనం గా జరిగాయి. ఛైర్మన్ దుర్గాప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ పి.మహారాణి, ప్రిన్సిపాల్ కె.అరుణకుమారి, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.



మిలీనియం పబ్లిక్ స్కూల్‌లో విద్యార్థుల ప్రదర్శన



గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఈడీ అలోక్‌నందన్



జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న సీబీసీఎన్‌సీ చైర్మన్ రత్నకుమార్

అమరవీరుల త్యాగం మరువలేనిది

టీడీపీ జిల్లా అధ్యక్షుడు నామన రాంబాబు

కాకినాడ సిటీ: మహనీయుల త్యాగఫలాలు మరువలేనివని టీడీపీ జిల్లా అధ్యక్షుడు నామన రాంబాబు అన్నారు. మంగళవారం ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో 71వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన జెండాను ఆవిష్కరించారు. అనంతరం గాంధీమహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మందాల గంగసూర్యనారాయణ, సుంకర తిరుమల కుమార్, నృసింహదేవర వెంకట విశ్వనాథం, ఈపే నాయుడు, జిలానీ, మాకినీడు శేషుకుమారి, శ్రీనువాసబాబా, కొండా వినాయక్, బాబూరావు, కృష్ణ, సయీద్, పసుపులేటి వెంకటేశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయంలో సంక్షేమ పథకాల అమలు

●కేంద్ర మాజీ మంత్రి పళ్లంరాజు

కార్పొరేషన్: దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన డెబ్బై ఏళ్లలో జనాభా ఎంతో పెరిగిందని, దీనిని దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ హయంలో సంక్షేమ పథకాలు అమలు చేశారని కేంద్ర మాజీ మంత్రి మల్లిపూడి మంగపతి పళ్లంరాజు పేర్కొన్నారు. 71వ స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం స్థానిక జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పళ్లంరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు పంతం నానాజీ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ బీసీ సెల్ ఛైర్మన్ నులుకుర్తి వెంకటేశ్వరరావు, పీసీసీ కార్యదర్శి తూము బన్ను, జిల్లా కాంగ్రెస్ ఎస్‌సీ సెల్ ఛైర్మన్ కాశి లక్ష్మణస్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు మచ్చా అప్పాజీ, కాంగ్రెస్ నాయకులు బోనం భాస్కర్, మట్టా ప్రసాద్, పంతం ఇందిర, ఆకుల వెంకటరమణ, కంభం రాజబాబు, శిరంగు శ్రీనివాసు, రమణ అల్లాడి ప్రసాద్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

నాగమల్లితోట జంక్షన్‌లో..

దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగం మరువలేనిదని వన్‌టౌన్ సీఐ ఈశ్వరుడు తెలిపారు. జగన్నాథపురం రవీంద్రభారతి ఐఐటీ పాఠశాలలో 71వ స్వాతంత్ర్య వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐ ఈశ్వరుడు హాజరై జెండా వందనం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల జోనల్ ఇన్‌చార్జ్ శ్రీనివాస్, డీన్ ఊర్వశీ, హెచ్X ఎం వి.మాధవి, డీఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో కేంద్ర మాజీ మంత్రి పళ్లంరాజు, డీసీసీ అధ్యక్షుడు పంతం నానాజీ తదితరులు

త్యాగాలు మరువరాదు

●టీడీపీ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు రమేష్

కార్పొరేషన్: స్వాతంత్ర్యం కోసం అసువులు బాసిన మహానుభావుల త్యాగాలు మరువరాదని కాకినాడ సిటీ టీడీపీ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు తుమ్మల రమేష్ అన్నారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక పర్లోవపేట హనుమాన్‌నగర్ కూడలిలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తుమ్మల కొండల రావు, దిబ్బాడ పోలరాజు, రాంబాబు, చంద్రశేఖర్, ఆకాష్, తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగఫలమే...

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాలకొండయ్య

భానుగుడి: అమరవీరుల త్యాగఫలమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు యెనిమిరెడ్డి మాలకొండయ్య అన్నారు. శాంతినగర్‌లోని పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు పెద్దిరెడ్డి రవికిరణ్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీబీసీఎన్‌సీ విద్యాసంస్థలో..

కాకినాడ, ఆంధ్రజ్యోతి: విద్యార్థి దశ నుంచే యువత స్వాతంత్ర్య సమరయోధుల మార్గంలో పయనించాలని సీబీసీఎన్‌సీ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ ముత్తాబత్తుల రత్నకుమార్ పిలుపునిచ్చారు. స్థానిక సీబీఎమ్ జూబ్లీ బాలికల జూనియర్ కళాశాలలో మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవంల ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో విద్యాసంస్థల కార్యదర్శి మాసా అగస్టీన్, హెచ్‌ఎం శాంతిగ్రేస్, ప్రిన్సిపాల్ సలోమి, సిబ్బంది పాల్గొన్నారు.

ఓఎన్జీసీ బేస్ ఆఫీస్‌లో..

కాకినాడ, ఆంధ్రజ్యోతి: కాకినాడ రూరల్ మండలం వాకలపూడి బేస్ ఆఫీస్‌లో మంగళవారం స్వాతంత్ర్య వేడుకల్లో ఓఎన్జీసీ ఈడీ అలోక్‌నందన్ పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈస్ట్రన్ ఆఫ్‌షోర్ అసెట్ అతి త్వరలో పెద్దఎత్తున ఆయిల్, గ్యాస్ ఉత్పత్తి చేస్తుందన్నారు.

యువత జీవితంలో గెలవాలి..

కాకినాడ, ఆంద్రజ్యోతి: యువత జీవితంలో గెలవాలని విద్యుత్‌నగర్‌లో ఉన్న శ్యామ్ పోలీస్ శిక్షణ ఇనిస్టిట్యూట్ గౌరవ డైరెక్టర్ శ్యామ్ విద్యార్థులకు సందేశమిచ్చారు. స్వాతంత్ర్య వేడుకల్లో జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ శైలజాశ్యామ్, చీఫ్ మేనేజర్ సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

శివసేన ఆధ్వర్యంలో ..

కాకినాడ, ఆంద్రజ్యోతి: స్థానిక గాంధీనగర్‌లోని శివసేన నగర పార్టీ కార్యాలయంలో మంగళవారం స్వాతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నగర అధ్యక్షుడు ముమ్మిడి కోటేశ్వరరావు జాతీయ జెండా ఆవిష్కరించి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ముగ్గుల పోటీల్లో విజేతలకు ఆయన బహుమతులు అందజేశారు.



జెండా ఎగురవేస్తున్న వన్‌టౌన్ సీఐ ఈశ్వరుడు

కేజీబీవీ విద్యార్థినికి మంత్రి ప్రశంస

కాకినాడ, ఆంధ్రజ్యోతి: సర్వశిక్షాభియాన్ ఆధ్వర్యంలో నడుస్తున్న కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం విద్యార్థిని పది ఫలితాలలో జీపీఏ ర్యాంకు సాధించింది. ఈ మేరకు మంగళవారం ఏపీఎస్పీ పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి కళా వెంకటరావు ప్రశంసా పురస్కారాన్ని, మెమొంటోను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో సర్వశిక్షాభియాన్ పీవో ఎం.శేషగిరి, సీఎంవో ఇంటి వెంకటరావు, ఏఎంవో చామంతి నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



శివసేన ధ్వర్యంలో జెండా ఆవిష్కరిస్తున్న కోటేశ్వరరావు →

• సినిమా గైడ్

ఆనంద్	లై
అంజని	నక్షత్రం
గీత్	టాయ్‌లెట్ (హిందీ)
సంగీత్	నేనే రాజు నేనే మంత్రి
దేవీస్ర్కీన్1	ఫిదా
దేవీస్ర్కీన్2	నేనే రాజు నేనే మంత్రి
దేవీస్ర్కీన్ 3	జబ్ హేరీ మెట్ సీజల్ (హిందీ)
శ్రీప్రియ	జయ జానకి నాయక
పద్మప్రియ	నేనే రాజు నేనే మంత్రి
సీ1	జయ జానకి నాయక
సీ2	జయ జానకి నాయక
మయూరి	లై
సత్యగౌరి	నిన్ను కోరి
తిరుమల	నేనే రాజు నేనే మంత్రి
వీర్‌కమల్	లై
లక్ష్మి	లై

ఘల్లు ఘల్లు గజ్జెల సింగారమా..!



శ్రీసూర్యనికేతన్‌లో బిందెలపై నృత్యం చేస్తున్న చిన్నారులు

నాగమల్లితోట జంక్షన్: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక రాజాట్యాంకు ఆవరణలో శ్రీసూర్యనికేతన్ నిర్వాహకురాలు ఎం.మహాలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం ప్రత్యేక నృత్య ప్రదర్శన జరిగింది. సుమారు 200మంది కళాకారులు బిందెలపై చేసిన సామూహిక నృత్య ప్రదర్శన ఆహూతులను అలరించింది. ఘల్లు ఘల్లు గజ్జెల సింగారమా.. జానపద గేయానికి చిన్నారులు చేసిన నృత్యాలకు కళాభిమానులు మంత్ర ముగ్ధులయ్యారు.

రవీంద్రభారతిలో..

స్థానిక రవీంద్రభారతి వెంకట్‌నగర్ విద్యాసంస్థలో 71వ స్వాతంత్ర్య వేడుకలు అంబరాన్ని తాకాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఎస్పీ వెంకటేశ్వరరావు హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ దేశంకోసం సేవ చేయాలని సూచించారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనతంరం ప్రిన్సిపాల్ శిరీష విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఈస్ట్, వెస్ట్ జోనల్ ఇన్‌ఛార్జ్ శ్రీనివాస్, డీన్ శ్రీమతి ఊర్వశి, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



రవీంద్రభారతిలో విద్యార్థుల విన్యాసం

బాడీ ఫిట్‌నెస్ పోటీల్లో యానాం బాడీబిల్డర్ల ప్రతిభ

యానాం: ఈ నెల 13న మను బాడీకేర్ ఆధ్వర్యంలో విశాఖలో జరిగిన రాష్ట్రస్థాయి బాడీబిల్డింగ్, బాడీ ఫిట్‌నెస్ పోటీల్లో యానాం, తాళ్లరేవుకు చెందిన 8మంది బాడీబిల్డర్స్ పాల్గొన్నారని బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యాళ్ల జీవన్‌ప్రభాకర్, తాళ్లరేవు జిమ్ కోచ్ తెలిపారు. సావిత్రినగర్‌కు చెందిన సంగాడి వీరబాబు రాష్ట్రంలో నాలుగో స్థానం దక్కించుకున్నారన్నారు. ఈ సందర్భంగా వారిని వాసంశెట్టి శ్రీనివాసరావు, కుడిపూడి శివనారాయణ, యానాం స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ జగన్నాథరావు(జగ్గు), యానాం, తాళ్లరేవు పెద్దలు అభినందించారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే అనంతలక్ష్మి



అరట్లకట్ట బ్రిడ్జిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనంతలక్ష్మి

అరట్లకట్ట(కరప): రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి పేర్కొన్నారు. కరపమండలం అరట్లకట్టలో రూ.25లక్షల వ్యయంతో నిర్మించిన బ్రిడ్జిని మంగళవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరాయంగా పనిచేస్తున్నారన్నారు. రాష్ట్ర నీటిపారుదలశాఖామంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు నియోజకవర్గంలోని రైతులకు ఉపయోగపడే ఎన్నో పనులను కోట్లాది రూపాయల నిధులను మంజూరుచేశారన్నారు. రూ.12కోట్లతో గంగనాపల్లి, కొంగోడు గ్రామాల్లో ఎత్తిపోతల పథకాలను ఏర్పాటుచేస్తున్నామన్నారు. అలాగే రూ.10.34కోట్లతో నడకుదురు, వలసపాకల, కైకవోలు, అరట్లకట్ట గ్రామాల్లో నాలుగు బ్రిడ్జిలను నిర్మించడం జరిగిందన్నారు. రూ.9కోట్లతో గొర్రిపూడి, కొరుపల్లి కాలువల మీద బ్రిడ్జిలను మంజూరుచేశామన్నారు. పాతర్లగడ్డ బ్రిడ్జిని పూర్తిచేయడానికి రూ.68లక్షల నిధులను కేటాయించామన్నారు. 50శాతం సబ్సిడీపై యంత్రపరికరాలను అందిస్తున్నామన్నారు. అనంతరం రిబ్బన్ కట్‌చేసి బ్రిడ్జిని ప్రారంభించారు. టీడీపీ జిల్లా ప్రధానకార్యదర్శి పిల్లి సత్తిబాబు, ఎంపీపీ గుల్లిపల్లి శ్రీనివాస్, కరప డీసీ చైర్మన్ కోటగిరి మహేంద్రబాబు, టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు దేవు వెంకటేశ్వరరావు, వైస్‌ఎంపీపీ గొల్లపల్లి ధనలక్ష్మిబుజ్జి, మండలపరిషత్ కో-ఆప్షన్ గండి వెంకటేశ్వరరావు, సర్పంచ్ కంటే సావిత్రిసత్తిబాబు, మాజీ సర్పంచ్ పసల భాస్కరసత్యం, ఇన్‌చార్జ్ ఎంపీడీవో గుత్తుల భీమశంకరరావు, పార్టీ నాయకులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.



కరప విజ్ఞానజ్యోతి స్కూల్ విద్యార్థుల ర్యాలీ



గాంధీజీ విగ్రహానికి నివాళ్లర్పిస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు

తివ్రర్ణ పతాక రెపరెపలు

కరప: మండల గ్రామాల్లో మంగళవారం 71వ స్వాతంత్ర్యవేడుకలు ఘనంగా జరిగాయి.

మండలపరిషత్ కార్యాలయంలో ..

ఎంపీపీ గుల్లిపల్లి శ్రీనివాసరావు జెండా వందనం చేశారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించారు. గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. ఇన్‌చార్జ్ ఎంపీడీవో గుత్తుల భీమశంకరరావు, మండలవిద్యాశాఖాధికారి కొప్పుల బులికృష్ణవేణి, వెలుగు ఏపీఎం సామ్యూల్, టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు దేవు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో ..

ఇన్‌చార్జ్ తహసీల్దార్ సీహెచ్.విజయశ్రీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యాలయం సిబ్బందికి, విద్యార్థులకు మిఠాయిలు పంపిణీచేశారు. సర్వేయర్ రామకృష్ణ, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో ..

స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐ ఆచార్యులు మువ్వన్నెల జెండాను ఎగురవేసి గాంధీజీకి నివాళ్లర్పించారు. రైటర్ వెంకటరమణ, జగదీష్, శివకృష్ణ ఇతర సిబ్బంది పాల్గొన్నారు. కరప, వేళంగి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో వైద్యులు డాక్టర్ కె.శివలీల, డాక్టర్ ఎం.వీరయ్యలు జెండాలను ఆవిష్కరించారు.

జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలల్లో..

మండలంలోని ఆయా జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల్లో జడ్పీటీసీ బుంగా సింహాద్రి జెండా వందనంచేశారు. నేతల త్యాగాలు, స్వతంత్ర్య ఫలాలను విద్యార్థులకు వివరించారు. కరప, అరట్లకట్ట, గొర్రిపూడి, వేళంగి, వేములవాడ, కూరాడ, గురజనాపల్లి, నడకుదురు, పెద్దాపురప్పాడు హైస్కూళ్ళల్లో జడ్పీటీసీ జెండా ఎగురవేసి విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. హెచ్ఎంలు, ఉపాధ్యాయులు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో ..

బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో స్వతంత్ర్య వేడుకలు అట్టహాసంగా జరిగాయి. వేములవాడ, నడకుదురు, పెనుగుదురు గ్రామాల్లో పార్టీ మండలశాఖ అధ్యక్షుడు పుట్టా వీరప్రసాద్‌గాంధీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జరిగింది. బీజేపీ నాయకులు బుద్దాల వీరవెంకట సత్యనారాయణ, పడాల రఘు, ముమ్మిడి పెద కాపు, కాదా సత్యనారాయణ, చుక్కా శ్రీనివాస్, నందికోళ్ళ మౌళి తదితరులు పాల్గొన్నారు.

ఆయా గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో జరిగిన వేడుకల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొని జెండా ఆవిష్కరణలు చేశారు. కరప, పెద్దాపురప్పాడు, జడ్.బావారం, వేములవాడ, పెనుగుదురు, కూరాడ, యండమూరు సొసైటీల్లో పీఏసీఎస్ అధ్యక్షులు నక్కా భద్రం, గంటా వీరన్న చౌదరి, బొండా చంటిబాబు, అప్పనపల్లి నారయ్య, చీకాల అప్పలరాజు, వెలుగుబంట్ల సూరిబాబు, దాట్ల రామకృష్ణవర్మలు జెండావందనం చేశారు. వేళంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎస్‌వీవీ సత్యనారాయణరెడ్డి నేతృత్వంలో స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి.

విద్యార్థులకు పురస్కారాలు..

కరప, నడకుదురు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల్లో పదోతరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పూర్వ విద్యార్థుల సంఘం నగదు పురస్కారాలను అందజేసింది. వారికి 1984-85 టెన్త్ బ్యాచ్ రూ.10వేలు నగదు అందజేసింది. పూర్వ విద్యార్థులు ఆకుల వెంకట శ్రీనివాస్, చింతపల్లి సత్యనారాయణ, వత్సవాయి వెంకటపతిరాజు, బొల్లంరెడ్డి రామకృష్ణ చంద్రశేఖర్, సర్పంచ్ పోలిశెట్టి తాతీలు పాల్గొన్నారు. నడకుదురు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో వీఆర్‌వో ముమ్మిడి వెంకటేశ్వరరావు, న్యాయవాది బీఎస్ఆర్ కృష్ణ, స్మైల్ ఫౌండేషన్ ప్రతినిధులు ప్రోత్సహకాలను అందజేశారు. సర్పంచ్‌ల సమాఖ్య మండల అధ్యక్షుడు యాసలపు దుర్గాప్రసాద్, హెచ్‌ఎం వి.సుజాత, ఏజెంట్ రమణ పాల్గొన్నారు. గొడ్డటిపాలెం గ్రామంలో స్వతంత్ర్యం సదర్భంగా విశ్వేశ్వర హైటెక్ నర్శరీ అధినేత రామ్మూర్తి స్కూల్ విద్యార్థులు పుస్తకాలు పంపిణీచేశారు.

● సినిమా గైడ్

యానాం

శ్రీపద్మ	లై
శ్రీవీరేశ్వర	నేనే రాజు నేనే మంత్రి
సత్య (నీలపల్లి)	జయ జానకి నాయక
దేవీమహల్(తాళ్లరేవు)	నేనే రాజు నేనే మంత్రి

250 మందికి వైద్య పరీక్షలు

కరప: నడకుదురు బిలీవర్స్ ఈస్ట్రన్ చర్చ్‌లో మంగళవారం ఉచిత వైద్యశిబిరం జరిగింది. పాస్టర్ మేడపాటి రాజ్‌కుమార్ నేతృత్వంలో జరిగిన ఈ శిబిరంలో సుమారు 250మంది వైద్యపరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి రూ.30వేలు విలువకలిగిన మందులను అన్నమ్మగాటీ సెంటర్ విజయ హాస్పిటల్స్ యాజమాన్యం ఉచితంగా అందజేసింది. ముందుగా నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో విశ్వేశ్వర హైటెక్ నర్శరీ అధినేత నక్కా రామ్మూర్తి పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ నాయకుడు సవిలే రాజేష్, చర్చ్ పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

యానాం సమాచారం





స్వాతంత్ర్య వేడుకలల్లో సందేశాన్ని చదువుతున్నమంత్రి మల్లాడి

ప్రజాప్రభుత్వంగా మరింత ముందుకు

● స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి మల్లాడి

యానాం: పుదుచ్చేరిలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందరి సహాయ సహకారాలతో మరింత ముందుంజలో ఉందని పుదుచ్చేరి ఆరోగ్యశాఖా మంత్రి మల్లాడి కృష్ణారావు అన్నారు. స్థానిక జీఎంసీ బాలయోగి క్రీడా మైదానంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ పథకాలను వివరించారు. మహిళలకు సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు రూ.2లక్షల నుంచి రూ.5లక్షల పావలా వడ్డీ రుణాల పెంపు, గోపాల్‌నగర్‌లో 50పడకల ఆయుర్వేద ఆసుపత్రి నిర్మాణం, ఆసియా ఖండంలోనే ఐదో అతిపెద్ద వైద్య వ్యవస్థ అయిన జిప్‌మేర్ ఆసుపత్రి బ్రాంచ్‌ను యానాంలో ఏర్పాటు చేసి యానాం, పరిసర ప్రాంత ప్రజలకు అన్నిరకాల వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఒక పౌరుడిగా ఎంతో సంతోషిస్తానన్నారు.

గీతా మందిరంలో ఘనంగా కృష్ణాష్టమి

యానాం: కామిశెట్టి వారి వీధిలోని గీతా మందిరంలో ఆర్యవైశ్య, వాసవీ వేవ్స్ తదితరుల సహకారంతో కృష్ణాష్టమి వేడుకలను సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. కృష్ణుడు, గోపికల వేషదారణలతో చిన్నారులతో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు.



వివిధ వేషధారణల్లో చిన్నారులు

నేడు ఉట్ల సంబరం

యానాం వెంకటేశ్వరస్వామి ఆలయసముదాయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కృష్ణాష్టమి పురస్కరించుకుని ఉట్ల సంబరం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు అధ్యక్షుడు కాపగంట ఉమాశంకర్ తెలిపారు. సాయంత్రం 7గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొనాలని ఆయన కోరారు.

ముగిసిన ఆనందోబ్రహ్మ వార్షికోత్సవాలు

యానాం: శ్వాస మీద ద్యాస పెడితే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని బ్రహ్మర్షి పత్రీజీ అన్నారు. యానాం అగ్నికుల క్షత్రియ కల్యాణ మండపంలో నిర్వహిస్తున్న నాలుగో ఆనందోబ్రహ్మ వార్షికోత్సవాలు మంగళవారంతో ముగిశాయి. ఈ ముగింపు కార్యక్రమంలో పుదుచ్చేరి ఆరోగ్యశాఖా మంత్రి మల్లాడి కృష్ణారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మంత్రి మల్లాడిని నిర్వాహకులు సత్కరించారు. అనంతభట్ల రమాదేవి, శ్వేతప్రియ భక్తి సంగీత విభావరి, లేఖ్యభరణి బృందం కథక్, కూచిపూడి నృత్యాల ప్రదర్శన, ప్రజానాట్య మండలి బుర్ర కథ, జబర్దస్త్ టీం మిమిక్రీ, పాశ్చాత్య నృత్యప్రదర్శనలు అలరించాయి.

'ఆధార్ అనుసంధానం చేసుకోవాలి'

యానాం: ఖాతాదారులు ఆధార్‌కు తప్పనిసరిగా అనుసంధానం చేసుకోవాలని లేకుంటే వారి ఖాతాలు డిసెంబర్ తర్వాత స్తంభించిపోతాయని పుదుచ్చేరి లీడ్ బ్యాంక్ అధికారి చంద్రశేఖరన్ ప్రకటించారు. ప్రాంతీయ పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు అధ్యక్షతన పరిపాలనాధికారి కార్యాలయంలో యానాంలోని 11 బ్యాంక్‌ల అధికారులతో సమావేశం నిర్వహించారు. రూ.20లక్షలు గృహ నిర్మాణరుణాలను సరళంగా ఇవ్వడానికి బ్యాంకుల చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఇండియన్ బ్యాంక్ మేనేజర్ మాధవరావు, అసిస్టెంట్ మేనేజర్ రవి, ఐఓబీ నాయక్, ఎస్‌బీఐ ప్రతినిధి మనోజ్‌కుమార్, యానాం మున్సిపల్ ఉద్యోగి ఐతాబత్తుల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి పుదుచ్చేరి-హైదరాబాద్ విమాన సర్వీసులు

యానాం: పుదుచ్చేరి రాష్ట్రంలో ఇటీవల ప్రారంభించిన విమానాశ్రయం నుంచి విమాన సర్వీసులను బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. 16వ తేదీ ఉదయం 11.30 గంటలకు పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఈ సర్వీసులను ప్రారంభిస్తారు. పుదుచ్చేరి నుంచి గంట 10 నిమిషాల వ్యవధిలో హైదరాబాద్ చేరుకునేలా స్పైస్‌జెట్ విమాన సర్వీసు ప్రారంభం కానుంది. గంటకు రూ.2500 టిక్కెట్ ధరగా నిర్ణయించగా పుదుచ్చేరి హైదరాబాద్ మధ్య సుమారు 3వేల రూపాయలు టిక్కెట్ ధర నిర్ణయించారు.

అమరవీరుల స్థూపం వద్ద నివాళులు

ఆత్రేయపురం: చారిత్రక ప్రసిద్ధిగాంచిన వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయం ఎదురుగా స్వాతంత్ర్య పోరాటంలో అశువులు బాసిన అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఆలయ చైర్మన్ కరుటూరి నరసింహారావు, ఈవో ముదునూరి సత్యనారాయణరాజు అమరవీరులకు ఘన నివాళులర్పించారు. గాంధీజీ చిత్రపటానికి పూల మాలలు వేసి జాతీయజెండాను ఆవిష్కరించారు. ధర్మకర్తలమండలి సభ్యులు వేగేశ్న లక్ష్మీపతిరాజు, పీపీ రాజగోపాల్, ఏపుగంటి వెంకన్న, పడాల పద్మావతి, తూము వెంకట్రావు, అల్లు వెంకటరమణ, యెరుబండి రాజు పాల్గొన్నారు.







వాడపల్లి అమరవీరుల స్థూపంవద్ద నివాళులర్పిస్తున్న అధికారులు, అంకంపాలెం మెయిన్ పాఠశాలలో జెండావందనం, కట్టుంగలో జెండా ఎగురవేస్తున్న కొబ్బరిదింపు కార్మికులు

ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

ఆలమూరు: ఆలమూరు మండలంలో స్వాతంత్ర్య దినోత్స వాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయమూర్తులు ఎం.సుబ్బారావు, వి.దివ్య, భరతలక్ష్మి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కె.పద్మావతి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొత్తపల్లి ధనలక్ష్మి, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏడీఏ సిహెచ్‌కెవి.చౌదరి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ పి.దొరరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆలమూరులో సర్పంచ్ గందం బంగారుబాబు, పినపళ్లలలో మండల సర్పంచ్‌ల సమఖ్య అధ్యక్షుడు కొత్తూరి వీరన్ననాయుడు, సర్పంచ్‌లు గానుగుల అర్జునరావు, కొండేపూడి సత్యవతి, బి.గురుచంద్రస్వరూప్, డెక్కపాటి పాప, బి.వనమయ్య, కురుపూడి మంగాయమ్మ, ఉల్లూరి లక్ష్మి, ఎలుగుబండి నాగమణి, గెద్దాడ నారాయణమూర్తి, కాలా రాజవేణి, చాపల రూతియ్య, యరంశెట్టి వెంకయమ్మ, మెర్ల సత్యవతి, బుడిగ వీరవెంకట్రావు, ఉమాదేవి, గుత్తుల సీతామహాలక్ష్మి పంచాయతీ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆలమూరు ప్రభుత్వ ఆసుపత్రిలో అభివృద్ధి కమిటీ చైర్మన్ జొన్నాడ అబ్బు, ఆలమూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ సభ్యులు దండంగి మమత, శ్రీసిద్దార్థ స్కూల్‌లో స్కూల్ డైరెక్టర్ కె.ముల్లారావు జెండాను ఆవిష్కరించారు.

●120 అడుగుల జెండా ప్రదర్శన

ఆలమూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు 120 అడుగుల జాతీయ జెండాను ప్రదర్శించారు. కలవచర్ల గ్రామానికి చెందిన టేకి వీరబాబు ఏర్పాటు చేసి ఈ భారీ జెండాను విద్యార్థులు జాతీయ గీతాలను ఆలపిస్తూ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కరాటే విన్యాసాలను విద్యార్థులు ప్రదర్శించారు.

● కాపులు గాంధీ విగ్రహానికి వినతిపత్రం

ఆలమూరు: స్వాతంత్ర్యదినోవత్స వేడుకల సందర్భంగా ఆలమూరు మెయిన్‌రోడ్డులో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి కాపులు వినతి పత్రం అందించారు. కాపు సంఘం అధ్యక్షుడు చల్లా ప్రభాకరరావు ఆధ్వర్యంలో కాపులను బీసీలలో చేర్చాలని కోరుతూ గాంధీకి వినతి పత్రం అందజేశారు. అనంతరం రిక్షా కార్మికులకు, వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

●71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఆత్రేయపురం: 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వాడవాడలా ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు వేడుకల్లో పాల్గొన్నారు. విద్యార్థులు వేషధారణలతో ఆకట్టుకున్నారు. వాడవాడలా జాతీయజెండాలు రెపరెపలాడాయి. ఆత్రేయపురం మండలపరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ వాకలపూడి వెంకటకృష్ణారావు, ఎంపీడీవో జేఏ ఝాన్సీ, సొసైటీ భవనం వద్ద డీసీసీబీ డైరెక్టర్ చిలువూరి రామకృష్ణంరాజు, అంకంపాలెం పంచాయతీ, ప్రభుత్వ పాఠశాలల వద్ద సర్పంచ్ కరుటూరి నరసింహారావు, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీ ల్దార్ వరదా సుబ్బారావు, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్‌ఐ జేమ్స్ రత్నప్రసాద్, ఎంజీ కాలేజీ వద్ద సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ పీఎస్ రాజు, ఆత్రేయపురం పంచాయతీ వద్ద సర్పంచ్ చిలువూరి ధనలక్ష్మి, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద అంబటి సత్యనారాయణ, మెర్లపాలెం పంచాయతీ వద్ద సర్పంచ్ పులిదిండి జ్యోతి, ఎంపీటీసీ సభ్యుడుఆకుల శివ, ర్యాలి జడ్పీహైస్కూలు వద్ద జడ్పీటీసీ సభ్యురాలు మద్దూరి సుబ్బలక్ష్మి, ఇరిగేషన్ కార్యాలయం వద్ద డీసీ చైర్మన్ కుదప కృష్ణమూర్తి, పేరవరం పంచాయతీ వద్ద సర్పంచ్ బెజవాడ హిమబిందు, జడ్పీహైస్కూలు వద్ద ముళ్లపూడి సత్యనారాయణ, వద్దిపర్రు సొసైటీ వద్ద ముళ్లపూడి భాస్కరరావు, ప్రభుత్వ పాఠశాలల వద్ద విద్యాకమిటీ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు జాతీయజెండాను ఎగురవేసి విద్యార్థులనుంచి గౌరవవందనం స్వీకరించారు. ఆత్రేయపురం విద్యావిద్యా నికేతన్‌లో చైర్మన్ ముదునూరి రామరాజు జెండాను ఎగురవేశారు. కట్టుంగలో కొబ్బరిదింపు కార్మికులు జాతీయజెండాను ఎగురవేసి గౌరవవందనం నిర్వహించారు.



అంకంపాలెంలో స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్న దృశ్యం

మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు

ఆత్రేయపురం: బాపనమ్మ చారిటబుల్ ట్రస్టు ద్వారా పేద విద్యార్థులకు చేయూతనందిస్తున్నారు. ఆత్రేయపురం మండలం అంకంపాలెం జడ్పీ హైస్కూలులో పదో తరగతి పరీక్షల్లో మెరిట్ సాధించిన విద్యార్థులకు ట్రస్టు ద్వారా స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్నారు. అంకంపాలెం సర్పంచ్ కరుటూరి నరసింహారావు ఆధ్వర్యంలో సోమవారం ట్రస్టు ద్వారా పదోతరగతిలో ప్రథమస్థానం సాధించిన విద్యార్థికి రూ.10వేలు, ద్వితీయస్థానం రూ.5వేలు, తృతీయస్థానం సాధించిన విద్యార్థికి రూ.5వేలుచొప్పున సుమారు రూ.20వేలు ఆర్థికసహాయాన్ని విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో డీసీ చైర్మన్ కుదప కృష్ణమూర్తి, ఉపసర్పంచ్ కరుటూరి వరప్రసాద్, హెచ్‌ఎం వంశీకృష్ణ పాల్గొన్నారు. ర్యాలీ జడ్పీ హైస్కూలులో సొసైటీ అధ్యక్షుడు పి.పుల్లంరాజు వర్మ మెరిట్ విద్యార్థులు ముగ్గురికి ఒక్కొక్కరికీ రూ.2వేలు చొప్పున ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ప్రసాద్ పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

ఆత్రేయపురం: రాజమహేంద్రవరం రోటరీక్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. మంగళవారం ఆత్రేయపురం మండలం మెర్లపాలెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు రోటరీక్లబ్ ప్రెసిడెంట్ ఎన్‌జీఎస్ ప్రసాదరెడ్డి దుస్తులు, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు యార్లగడ్డ సత్యవాణి, స్కూలుకమిటీ చైర్మన్ కె.మాధురి, హెచ్‌ఎం కె.ప్రసాద్‌పాల్గొన్నారు. ఆత్రేయపురం మండలం నార్కెడుమిల్లి ప్రాథమిక పాఠశాలలో సత్యసాయి సేవాసంస్థల ప్రతినిధి కరుటూరి చక్రధరరావు విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. పడాల శ్రీరామరెడ్డి విద్యా సామగ్రిని విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో మద్దింశెట్టి వీరవెంకట సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ర్యాలి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఎంపీ టీసీ సభ్యురాలు బోనం రత్నకుమారి పెన్నులు, పెన్సిళ్లు, బాక్సులు విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో కప్పల శ్రీధర్, బోనం సాయిబాబు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయాల్లో పూజలు

ఆత్రేయపురం: హనుమాన్ ఆలయాల్లో మంగళవారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆత్రేయపురం, ర్యాలి, లొల్ల, బొబ్బర్లంక తదితర గ్రామాల్లోని హనుమాన్ ఆలయాలు భక్తజనంతో కిటకిటలాడాయి. ఆలయాల్లో హనుమాన్‌కు గంధసింధూరం, తమలపాకులతో అభిషేకాలు నిర్వహించారు. వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయం, ర్యాలి జగన్మోహినీ కేశవస్వామి ఆలయాల్లో వివిధ ప్రాంతాలనుంచి అధికసంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

గంటిలో పేదలకు చీరలు పంపిణీ

కొత్త పేట: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని గంటి సర్పంచ్ నక్కా భారతి 25మంది పేద వృద్ధమహిళలకు చీరలు పంపిణీ చేపట్టారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించిన అనంతరం ఈ సామాజిక కార్యక్రమం నిర్వహించడం పట్ల సర్పంచ్‌ను అందరూ అభినందించారు. కార్యక్రమంలో నక్కా సత్యనారాయణమూర్తి, కార్యదర్శి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





బెస్ట్‌సర్వీస్ అవార్డు అందుకుంటున్న ఆత్రేయపురం డిప్యూటీ తహసీల్దార్ రాజు

డిప్యూటీ తహసీల్దార్‌కు బెస్ట్‌సర్వీస్ అవార్డు

ఆత్రేయపురం: ఆత్రేయపురం డిప్యూటీ తహసిల్దార్ టి.రాజు బెస్ట్‌సర్వీస్ అవార్డును అందుకున్నారు. అమలాపురం రెవెన్యూ డివిజన్‌పరిధిలో బెస్ట్ సర్వీస్ అవార్డుకు ఆయన ఎంపికయ్యారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా కాకినాడలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి కిమిడి కళావెంకట్రావు చేతులమీదుగా బెస్ట్ సర్వీస్ అవార్డును అందుకున్నారు. ఈ అవార్డును అందుకున్న రాజును పలువురు అభినందించారు.



కుంగుతున్న ఏటిగట్లు

గోపాలపురం నుంచి లక్ష్మీపోలవరం వరకు ఉన్న ఏటిగట్టు ఛిద్రమైన దృశ్యం

రావులపాలెం రూరల్: గోదావరికి వరదలు వచ్చిన సమ యంలో ఉధృతంగా ప్రవహించే వరదనీరు పంటపొలాలు, గ్రామాల్లోకి ప్రవేశించకుండా గోదావరి పరివాహక ప్రాంతంలో వేలకోట్ల వ్యయంతో ఏటిగట్లు నిర్మించారు. అయితే వాటి పర్యవేక్షణపై స్థానిక అధికారులు శ్రద్ధ చూపడంతో ఏటిగట్లు పలు ప్రాంతాల్లో కుంగిపోతున్నాయి. రావులపాలెం మండలంలో గౌతమీ, వశిష్ఠ పాయలను ఆనుకుని రావులపాలెం, కొమరాజులంక, ఊబలంక, లక్ష్మీపోలవరం, పొడగట్లపల్లి, గోపాలపురం, ముమ్మిడివరప్పాడు గ్రామాలను ఆనుకుని గోదావరి పరివాహక ప్రాంతంలో ఏటిగట్లు ఉన్నాయి. అయితే గతంలో వీటిని మరలా తిరిగి లక్షలాది రూపాయల వ్యయంతో మరింత అభివృద్ధి చేశారు. కానీ ఏటిగట్లను పర్యవేక్షించాల్సిన హెడ్‌వర్క్స్ అధికారులు పత్తాలేకుండా పోవడంతో పలుచోట్ల ఏటిగట్లు మధ్యలో చీలిపోయి గోతులు ఏర్పడి అండలుగా జారిపోతున్నాయి. అయితే ఇలాంటి పరిస్థితుల్లో గోదావరికి వరద ఉధృతి పెరిగి ప్రవహిస్తే ఏటిగట్టు కుంగిన ప్రాంతంలో గండిపడి గ్రామాలకు వరదనీరు ముం చెత్తే ప్రమాదం ఉంది. ఏటిగట్ల పరిస్థితిపై సమాచారం అందించడానికి ఏటిగట్ల పర్యవేక్షణాధికారులు కూడా ఎక్కడ ఉంటారో కూడా మండల ప్రజలకు తెలియని పరిస్థితి. కిందిస్థాయి సిబ్బంది పర్యవేక్షణలో ఏటిగట్ల పర్యవేక్షణ సాధ్యమేనా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఏటిగట్లను ఛిద్రంచేస్తూ బాటలు వేస్తున్న సమయంలో హెడ్‌వర్క్స్ అధికారులకు ఫిర్యాదు చేద్దామంటే ఎక్కడ ఉంటారో నన్న పరిస్థితి తలెత్తుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఉపాధి పనుల నాణ్యతలపై రాజీ పడవద్దు

బిక్కవోలు: మండలంలో జరిగిన ఉపాధి పనుల తనిఖీలలో నాణ్యతలపై రాజీ పడకుండా వ్యవహరించాలని సోషల్‌ఆడిట్ స్టేట్ రీసోర్స్ పర్సన్ మాధవరావు విలేజి సోషల్ ఆడిటర్లకు సూచించారు. మండలంలో జరిగిన ఉపాధిపనులపై గురువారం నుండి సోషల్ ఆడిట్ నిర్వహించనున్న దృష్ట్యా మంగళవార వీఎస్‌ఏలకు ఆయన శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.

భక్తాంజనేయుడికి ప్రత్యేక పూజలు

కపిలేశ్వరపురం: మండలంలోని అంగర ఇనుప వంతెన వద్ద ఉన్న భక్తాంజనేయ, నూకాలమ్మ ఆలయం వద్ద భక్తాంజనేయస్వామి ఆలయాల్లో మంగళవారం స్వామికి ప్రత్యేకపూజలు చేశారు. అర్చకులు కొంపెల్ల రాంబాబుశర్మ, ఎస్ఎల్ఎన్‌బీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వామికి అభిషేకాలు, తమలపాకులు, గంగసింధూరంతో విశేష పూజలు జరిపారు. కార్యక్రమంలో గ్రామస్థులతోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



మువ్వనెల జెండా ఎగిరింది.. ఆనందం వెల్లివిరిసింది..







మండపేటలోని వివిధ ప్రాంతాల్లో జెండా ఎగురవేసిన చిత్రాలు

మండ పేట/కపిలేశ్వరపురం/రాయవరం: స్వాతంత్ర్య ఫలాలు అందుకుని అభివృద్ధిలో ముందుకు సాగాలని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. మండపేటలో జాతీయ పతాకాలను ఎగుర వేసి గౌరవ వందనాన్ని స్వీకరించారు. పట్టణంలోని పార్టీ కార్యాలయం, 9,10,12 వార్డులతోపాటు కార్మిక, యువజన సంఘాల ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ఛైర్మన్ చుండ్రు శ్రీ వరప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగుళ్ల, వైస్ ఛైర్మన్ గడి సత్యవతి పాల్గొన్నారు. మూడేళ్లలో పట్టణంలో రూ.36కోట్ల మేర అభివృద్ధి పనులు చేశామని ప్రకాష్ తెలిపారు. 29 వార్డుల్లో కౌన్సిలర్లు, మున్సిపల్ పాఠశాలల్లో జాతీయ పతాకాలను ఎగుర వేశారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ మేకా వెంకటేశ్వర్లు, పశు సంవర్ధక శాఖ శిక్షణా కేంద్రం వద్ద జేడీ శివాజీ జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌ఛార్జి కామన ప్రభాకరరావు నేత్రుత్వంలో ఆలమూరు రోడ్డులోని పార్టీ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. వైసీపీ నియోజక వర్గ కన్వీనర్లు వేగుళ్ల లీలా కృష్ణ, వేగుళ్ల పట్టాభిరామయ్య వారి కార్యాలయాల వద్ద జెండాలను ఎగుర వేశారు. బీజేపీ జిల్లా కార్యదర్శి కోన సత్యనారాయణ, మండపేట సహకార సంఘం వద్ద సొసైటీ అధ్యక్షుడు మల్లిపూడి గణేష్ జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. అర్తమూరు సత్యభాస్కరా జడ్పీ పాఠశాలలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా నెక్ ఛైర్మన్ పడాల సుబ్బారెడ్డి , సొసైటీ అధ్యక్షుడు పడాల రామకృష్ణా రెడ్డి, కర్రి సత్యనారాయణ రెడ్డి (జంబయ్య), పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. మండపేట మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ గోశాల సుజాత జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. అంతకు ముందు గాంధీ విగ్రహానికి మాజీ వైస్ ఎంపీపీ అడబాల బాబ్జీ ఎంపీటీసీలు తదితరులు నివాళులర్పించారు. ద్వారపూడి పంచాయతీ కార్యలయం వద్ద సర్పంచ్ కొర్లపాటి ఉషశ్రీ లాజర్, జెడ్ మేడపాడు పంచాయతీ వద్ద సర్పంచ్ కొచర్ల కోట నరసింహరావు, కేశవరం పంచాయతీ వద్ద సర్పంచ్ మంతిన శ్రీను, పాలతోడు పంచాయతీ వద్ద సర్పంచ్ పిల్లా పద్మా వెంకట్రాజు, వెలగతోడు పంచాయతీ వద్ద సర్పంచ్ గజరపు రామకృష్ణ చౌదరి, వైసీతానగరం పంచాయతీ వద్ద వేగిరాజు పద్మావతి తదితరులు జాతీయ పతాకాలను ఎగుర వేశారు. ద్వారపూడిలో మాజీ సర్పంచ్ మర్రెడ్డి శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. కపిలేశ్వరపురం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ కాద వెంకటరాంబాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. గాంధీజీ అడుగుజాడల్లో నడవాలని విద్యార్థులకు సూచించారు. కాలేరు ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ జుత్తుగ సూర్యావతి మల్లికార్జునుడు, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ కేపీ నరసింహులు, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ ఎంఎస్‌వీ ముని ప్రసాద్ జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. జాతీయనాయకుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. సహకార సొసైటీ వద్ద డైరెక్టర్లు మేడిశెట్టి శ్రీరామమూర్తి, నడిపల్లి నాగేశ్వర్రావు, ఐసీడీఎస్ కార్యాలయం వద్ద సీడీపీవో బి. విజయశ్రీ, అంగర పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ బి. రాజేష్‌కుమార్, కేదార్లంక, తాతపూడి, టేకి, కోరుమిల్లి, కాలేరు, అచ్యుతాపురం పంచాయతీ కార్యాలయం వద్ద, పాఠశాలల వద్ద, ఆయా గ్రామాల సర్పంచ్‌లు రంకిరెడ్డి సత్యవతి వెంకటేశ్వర్రావు, వెన్నేటి సత్యనారాయణమూర్తి, గంటి వీరవేణి, సలాది వీరబాబు, ఆర్. విజయిందిర బులిరాజ్యలక్ష్మి, నందం సూర్యనారాయణ, తదితరులు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంత రం జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. అంగరలో బీజేపీ నాయకులు బండారు సూరిబాబు, ప్రగతి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. పలు గ్రామాల్లో విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల కు స్వీట్స్ పంపిణీ చేశారు. రోటరీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కూడా వేడుకలు జరిగాయి. రాయవరం మండలంలోని కూర్మాపురం ఉన్నతపాఠశాలలో ఎమ్మెల్సీ వీవీవీ చౌదరి (కూర్మాపురం అబ్బు) జాతీయ జెండాను ఎగురవేసి గౌరవవందనం చేశారు. రాయవరం మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపీడీవో ఎన్.వీఎస్ఎన్‌మూర్తి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ మాకనమీనాక్షి జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీస్‌స్టేషన్ ఎదుట ఎస్ఐ వెలుగుల సురేష్, పసలపూడి, వెంటూరు, వెదురుపాక పాఠశాలల్లో జడ్పీటీసీ చిన్నం అపర్ణాదేవి జాతీయజెండాను ఎగురవేశారు. వెదురుపాకలో సర్పంచ్ కొండిపూడి సత్యప్రభ జెండాను ఆవిష్కరించారు. కూర్మాపురంలో ఎమ్మెల్సీ వీవీవీచౌదరి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం అమరవీరులుచేసిన త్యాగాలు మరవలేనివని కొనియాడారు. సోమేశ్వరంలో సర్పంచ్ వై.రాజ్యలక్ష్మి, వి.సావరంలో సర్పంచ్ కేతా నాగేశ్వరరావు, రాయవరం పంచాయతీ వద్ద సర్పంచ్ పాలింగి చిన్నబాబు జెండాను ఎగురవేశారు. పసలపూడి సహకార సంఘం వద్ద సీఈవోవై.ఏసుదాసు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షుడు నల్లమిల్లి వెంకటరెడ్డి (చిన్నకాపు) జెండాను ఎగురువేశారు. తహసీల్దారు కార్యాలయం వద్ద డిప్యూటీ తహసీల్దారు టి.దుర్గాప్రసాద్ జెండాను ఎగురవేశారు. మండలంలోని 12 గ్రామాల్లోను ఆయా పంచాయతీల వద్ద సర్పంచ్‌లు, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నతపాఠశాల వద్ద హెచ్ఎంలు, సహకార సంఘాలు, బ్యాంక్‌లు ప్రభుత్వకార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమాల్లో మాజీ జడ్పీటీసీ తులా రంగారావు, వర్మ, సత్తి సత్తిబాబు, ఎంఈవో కె. తాతారావు, మండలపరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ ప్రతాప్, డీటీ వరప్రసాద్, సర్వేయరు గంగాదేవి, త్యాగరాజు, ప్రసాద్, ఆయా గ్రామాల కార్యదర్శులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, వీఆర్వోలు, వీఆర్ఏలు, రేషన్ డీలర్లు, కార్యాలయాల సిబ్బంది, విద్యార్థులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.





← మండపేటలో



కపిలేశ్వరపురంలో

● సినిమా గైడ్

మండపేట

సత్యశ్రీ	లై
రాజారత్న	జయ జానకి నాయక
రాజారత్న మినీ	లై
అంబికా	జయ జానకి నాయక
సప్తగిరి	నేనే రాజు నేనే మంత్రి
సప్తగిరి మినీ	నేనే రాజు నేనే మంత్రి
కృష్ణ	...
విజయమహల్	ఫిదా

కపిలేశ్వరపురం

అంగర:శ్రీభీమేశ్వర	నేనే రాజు నేనే మంత్రి
శ్రీవెంకట మాణిక్యాంబ	లై

18 నుంచి రుణాల కోసం ఇంటర్వ్యూలు

కపిలేశ్వరపురం: ఎస్టీ, ఎస్సీ, బీసీ, కాపు, మైనార్టీ, క్రిస్టియర్ మైనార్టీ కార్పొరేషన్X రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఈనెల 18 నుంచి 24 వరకు ఆయా దత్తత బ్యాంకులందు ఇంటర్వ్యూలు జరుగుతాయని మండలపరిషత్ సూపరింటెండెంట్ ప్రతాప్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్ దరఖాస్తుతోపాటు ఆధార్, రేషన్, కుల, తదితర ధ్రువీకరణ పత్రాలతో ఆయా దత్తతు బ్యాంకులకు హాజరుకావాలన్నారు. 18న ఆంధ్రాబ్యాంకు కొత్తపేట, పంజాబ్ నేషనల్ బ్యాంకు కోరుమిల్లి, 19న ఆంధ్రాబ్యాంకు పామర్రు, 21న ఆంధ్రాబ్యాంకు టేకి, ఇండియన్ బ్యాంకు ఆలమూరు, 22న ఆంధ్రాబ్యాంకు కపిలేశ్వరపురం, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంగర, 23న సెంట్రల్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా మండపేట, 24న చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు వల్లూరు లలో ఈ ఇంటర్వ్యూలు జరగనునన్నట్టు ఆయన తెలిపారు.



రాయవరంలో

నేడు బ్యాంకు రుణాలకు ఇంటర్వ్యూలు

తాళ్లరేవు: తాళ్లరేవు స్టేట్ బ్యాంకు పరిధిలో 2017-18కి ఎస్సీ, బీసీ, ఓసీ, మైనార్టీస్, క్రిష్టియన్, మైనార్టీస్ కార్పొరేషన్ల ద్వారా రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్న నిరుద్యోగులకు బుధవారం మధ్యాహ్నం నుంచి స్టేట్‌బ్యాంకులో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్టు ఎంపీడీవో సీహెచ్. చినబాబు తెలిపారు. పటవల, జి.వేమవరం, కోరింగి, పి.మల్లవరం గ్రామాల లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు జరుగనున్నట్టు తెలిపారు. ప్రస్తుతం దరఖాస్తుదారులు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన అప్లికేషన్ సెట్, ఒరిజనల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలన్నారు. గతంలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసి సబ్సిడీ పొందని వారు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన దరఖాస్తులు మూడుసెట్లు వెంటతీసుకురావాలన్నారు. నిరుద్యోగ యువతీ, యువకులు మరిన్ని వివరాలకు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

పాఠశాల విద్యార్థులకు దాతల వితరణ

తాళ్లరేవు: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సామాజిక స్పృహను కల్గిన స్వచ్ఛంద దాతలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వితరణ అందించారు. రాంజీ నగర్ స్కూల్ విద్యార్థులకు ధూళిపూడి వెంకటరమణ షూలను అందించారు. తాళ్లరేవు అంగన్‌వాడీ సెంటర్ విద్యార్థులకు వివేకానంద యూత్ సభ్యులు విత్తనాల మణికంఠస్వామి యూనీఫారాలను అందించారు. రాఘవేంద్రపురం పాఠశాలలో బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయురాలు వరసాల సీతారత్నం, కె. వెంకటేశ్వరరావు దంపతులను ఉపాధ్యాయులు, గ్రామస్థులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పొన్నమండ రామలక్ష్మి, ఎంఈవో ఎ.మంగాయమ్మ, ఎంపీటీసీ దంగేటి శ్రీనివాసరావు, టీడీపీ నాయకుడు కొత్తూరి కాశీశ్వరుడు, ప్రధానోపాధ్యాయురాలు సంగాడి కనకదుర్గ పాల్గొన్నారు.



ఉత్తమ ఉపాధ్యాయ దంపతులను సత్కరిస్తున్న దృశ్యం







వాడపల్లి అమరవీరుల స్థూపంవద్ద నివాళులర్పిస్తున్న అధికారులు, అంకంపాలెం మెయిన్ పాఠశాలలో జెండావందనం, కట్టుంగలో జెండా ఎగురవేస్తున్న కొబ్బరిదింపు కార్మికులు

ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

ఆలమూరు: ఆలమూరు మండలంలో స్వాతంత్ర్య దినోత్స వాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయమూర్తులు ఎం.సుబ్బారావు, వి.దివ్య, భరతలక్ష్మి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కె.పద్మావతి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొత్తపల్లి ధనలక్ష్మి, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏడీఏ సిహెచ్‌కెవి.చౌదరి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ పి.దొరరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆలమూరులో సర్పంచ్ గందం బంగారుబాబు, పినపళ్లలో మండల సర్పంచ్‌ల సమఖ్య అధ్యక్షుడు కొత్తూరి వీరన్ననాయుడు, సర్పంచ్‌లు గానుగుల అర్జునరావు, కొండేపూడి సత్యవతి, బి.గురుచంద్రస్వరూప్, డెక్కపాటి పాప, బి.వనమయ్య, కురుపూడి మంగాయమ్మ, ఉల్లూరి లక్ష్మి, ఎలుగుబండి నాగమణి, గెద్దాడ నారాయణమూర్తి, కాలా రాజవేణి, చాపల రూతియ్య, యరంశెట్టి వెంకయమ్మ, మెర్ల సత్యవతి, బుడిగ వీరవెంకట్రావు, ఉమాదేవి, గుత్తుల సీతామహాలక్ష్మి పంచాయతీ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆలమూరు ప్రభుత్వ ఆసుపత్రిలో అభివృద్ధి కమిటీ చైర్మన్ జొన్నాడ అబ్బు, ఆలమూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ సభ్యులు దండంగి మమత, శ్రీసిద్దార్థ స్కూల్‌లో స్కూల్ డైరెక్టర్ కె.ముల్లారావు జెండాను ఆవిష్కరించారు.

●120 అడుగుల జెండా ప్రదర్శన

ఆలమూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు 120 అడుగుల జాతీయ జెండాను ప్రదర్శించారు. కలవచర్ల గ్రామానికి చెందిన టేకి వీరబాబు ఏర్పాటు చేసి ఈ భారీ జెండాను విద్యార్థులు జాతీయ గీతాలను ఆలపిస్తూ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కరాటే విన్యాసాలను విద్యార్థులు ప్రదర్శించారు.

● కాపులు గాంధీ విగ్రహానికి వినతిపత్రం

ఆలమూరు: స్వాతంత్ర్యదినోవత్స వేడుకల సందర్భంగా ఆలమూరు మెయిన్‌రోడ్డులో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి కాపులు వినతి పత్రం అందించారు. కాపు సంఘం అధ్యక్షుడు చల్లా ప్రభాకరరావు ఆధ్వర్యంలో కాపులను బీసీలలో చేర్చాలని కోరుతూ గాంధీకి వినతి పత్రం అందజేశారు. అనంతరం రిక్షా కార్మికులకు, వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

●71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఆత్రేయపురం: 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వాడవాడలా ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు వేడుకల్లో పాల్గొన్నారు. విద్యార్థులు వేషధారణలతో ఆకట్టుకున్నారు. వాడవాడలా జాతీయజెండాలు రెపరెపలాడాయి. ఆత్రేయపురం మండలపరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ వాకలపూడి వెంకటకృష్ణారావు, ఎంపీడీవో జేఏ ఝాన్సీ, సొసైటీ భవనం వద్ద డీసీసీబీ డైరెక్టర్ చిలువూరి రామకృష్ణంరాజు, అంకంపాలెం పంచాయతీ, ప్రభుత్వ పాఠశాలల వద్ద సర్పంచ్ కరుటూరి నరసింహారావు, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీ ల్దార్ వరదా సుబ్బారావు, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్‌ఐ జేమ్స్ రత్నప్రసాద్, ఎంజీ కాలేజీ వద్ద సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ పీఎస్ రాజు, ఆత్రేయపురం పంచాయతీ వద్ద సర్పంచ్ చిలువూరి ధనలక్ష్మి, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద అంబటి సత్యనారాయణ, మెర్లపాలెం పంచాయతీ వద్ద సర్పంచ్ పులిదిండి జ్యోతి, ఎంపీటీసీ సభ్యుడుఆకుల శివ, ర్యాలి జడ్పీహైస్కూలు వద్ద జడ్పీటీసీ సభ్యురాలు మద్దూరి సుబ్బలక్ష్మి, ఇరిగేషన్ కార్యాలయం వద్ద డీసీ చైర్మన్ కుదప కృష్ణమూర్తి, పేరవరం పంచాయతీ వద్ద సర్పంచ్ బెజవాడ హిమబిందు, జడ్పీహైస్కూలు వద్ద ముళ్లపూడి సత్యనారాయణ, వద్దిపర్రు సొసైటీ వద్ద ముళ్లపూడి భాస్కరరావు, ప్రభుత్వ పాఠశాలల వద్ద విద్యాకమిటీ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు జాతీయజెండాను ఎగురవేసి విద్యార్థులనుంచి గౌరవవందనం స్వీకరించారు. ఆత్రేయపురం విద్యావిద్యా నికేతన్‌లో చైర్మన్ ముదునూరి రామరాజు జెండాను ఎగురవేశారు. కట్టుంగలో కొబ్బరిదింపు కార్మికులు జాతీయజెండాను ఎగురవేసి గౌరవవందనం నిర్వహించారు.

అమరవీరుల స్థూపం వద్ద నివాళులు

ఆత్రేయపురం: చారిత్రక ప్రసిద్ధిగాంచిన వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయం ఎదురుగా స్వాతంత్ర్య పోరాటంలో అశువులు బాసిన అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఆలయ చైర్మన్ కరుటూరి నరసింహారావు, ఈవో ముదునూరి సత్యనారాయణరాజు అమరవీరులకు ఘన నివాళులర్పించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి జాతీయజెండాను ఆవిష్కరించారు. ధర్మకర్తలమండలి సభ్యులు వేగేశ్న లక్ష్మీపతిరాజు, పీపీ రాజగోపాల్, ఏపుగంటి వెంకన్న, పడాల పద్మావతి, తూము వెంకట్రావు, అల్లు వెంకటరమణ, యెరుబండి రాజు పాల్గొన్నారు.



అంకంపాలెంలో స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్న దృశ్యం

మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు

ఆత్రేయపురం: బాపనమ్మ చారిటబుల్ ట్రస్టు ద్వారా పేద విద్యార్థులకు చేయూతనందిస్తున్నారు. ఆత్రేయపురం మండలం అంకంపాలెం జడ్పీ హైస్కూలులో పదో తరగతి పరీక్షల్లో మెరిట్ సాధించిన విద్యార్థులకు ట్రస్టు ద్వారా స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్నారు. అంకంపాలెం సర్పంచ్ కరుటూరి నరసింహారావు ఆధ్వర్యంలో సోమవారం ట్రస్టు ద్వారా పదోతరగతిలో ప్రథమస్థానం సాధించిన విద్యార్థికి రూ.10వేలు, ద్వితీయస్థానం రూ.5వేలు, తృతీయస్థానం సాధించిన విద్యార్థికి రూ.5వేలుచొప్పున సుమారు రూ.20వేలు ఆర్థికసహాయాన్ని విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో డీసీ చైర్మన్ కుదప కృష్ణమూర్తి, ఉపసర్పంచ్ కరుటూరి వరప్రసాద్, హెచ్‌ఎం వంశీకృష్ణ పాల్గొన్నారు. ర్యాలీ జడ్పీ హైస్కూలులో సొసైటీ అధ్యక్షుడు పి.పుల్లంరాజు వర్మ మెరిట్ విద్యార్థులు ముగ్గురికి ఒక్కొక్కరికీ రూ.2వేలు చొప్పున ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ప్రసాద్ పాల్గొన్నారు.



గోపాలపురం నుంచి లక్ష్మీపోలవరం వరకు ఉన్న ఏటిగట్టు ఛిద్రమైన దృశ్యం

పట్టించుకోని అధికారులు

రావులపాలెం రూరల్: గోదావరికి వరదలు వచ్చిన సమ యంలో ఉధృతంగా ప్రవహించే వరదనీరు పంటపొలాలు, గ్రామాల్లోకి ప్రవేశించకుండా గోదావరి పరివాహక ప్రాంతంలో వేలకోట్ల వ్యయంతో ఏటిగట్లు నిర్మించారు. అయితే వాటి పర్యవేక్షణపై స్థానిక అధికారులు శ్రద్ధ చూపడంతో ఏటిగట్లు పలుప్రాంతాల్లో కుంగిపోతున్నాయి. రావులపాలెం మండలంలో గౌతమీ, వశిష్ఠ పాయలను ఆనుకుని రావులపాలెం, కొమరాజులంక, ఊబలంక, లక్ష్మీపోలవరం, పొడగట్లపల్లి, గోపాలపురం, ముమ్మిడివరప్పాడు గ్రామాలను ఆనుకుని గోదావరి పరివాహక ప్రాంతంలో ఏటిగట్లు ఉన్నాయి. అయితే గతంలో వీటిని మరలా తిరిగి లక్షలాది రూపాయల వ్యయంతో మరింత అభివృద్ధి చేశారు. కానీ ఏటిగట్లను పర్యవేక్షించాల్సిన హెడ్‌వర్క్స్ అధికారులు పత్తాలేకుండా పోవడంతో పలుచోట్ల ఏటిగట్లు మధ్యలో చీలిపోయి గోతులు ఏర్పడి అండలుగా జారిపోతున్నాయి.

అయితే ఇలాంటి పరిస్థితుల్లో గోదావరికి వరద ఉధృతి పెరిగి ప్రవహిస్తే ఏటిగట్టు కుంగిన ప్రాంతంలో గండిపడి గ్రామాలకు వరదనీరు ముం చెత్తే ప్రమాదం ఉంది. ఏటిగట్ల పరిస్థితిపై సమాచారం అందించడానికి ఏటిగట్ల పర్యవేక్షణాధికారులు కూడా ఎక్కడ ఉంటారో కూడా మండల ప్రజలకు తెలియని పరిస్థితి. కిందిస్థాయి సిబ్బంది పర్యవేక్షణలో ఏటిగట్ల పర్యవేక్షణ సాధ్యమేనా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అక్రమంగా ఇసుక, మట్టి తవ్వేందుకు ఏటిగట్లను ఛిద్రం చేస్తూ బాటలు వేస్తున్న సమయంలో హెడ్‌వర్క్స్ అధికారులకు ఫిర్యాదు చేద్దామంటే ఎక్కడ ఉంటారోనన్న పరిస్థితి తలెత్తుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో అక్రమార్కులు ఏటిగట్లను ఇష్టానుసారంగా ఛిద్రం చేస్తున్నారు. వరదనీటి ప్రవాహానికి గౌతమి, వశిష్ఠ బ్రిడ్జిలకు ఎటువంటి ముప్పు కలగకుండా ఉండేందుకు బ్రిడ్జిలను ఆనుకుని రింగ్‌బండ్‌లను నిర్మించి వాటికి రాతి కట్టడం కట్టి ఇనుపమెస్‌లతో పటిష్టపరిచారు. అయితే వాటికేసి సదరు అధికారులు కన్నెత్తి చూడకపోవడంతో ఇనుపమెస్‌లు చోరులు అపహరించుకుపోయారు. దీంతో రాతికట్టడాలు జారిపోతున్నాయి. కొనసాగితే వరదనీరు పోటెత్తి ప్రవహించిన సమయంలో బ్రిడ్జిలకు పెనుప్రమాదం సంభవించనుంది. రావులపాలెం మండలంలోని ఏటిగట్ల పరిస్థితిపై జిల్లా అధికారులు దృష్టిసారించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

హనుమాన్ ఆలయాల్లో పూజలు

ఆత్రేయపురం: హనుమాన్ ఆలయాల్లో మంగళవారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆత్రేయపురం, ర్యాలి, లొల్ల, బొబ్బర్లంక తదితర గ్రామాల్లోని హనుమాన్ ఆలయాలు భక్తజనంతో కిటకిటలాడాయి. ఆలయాల్లో హనుమాన్‌కు గంధసింధూరం, తమలపాకులతో అభిషేకాలు నిర్వహించారు. వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయం, ర్యాలి జగన్మోహినీ కేశవస్వామి ఆలయాల్లో వివిధ ప్రాంతాలనుంచి అధికసంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

గంటిలో పేదలకు చీరలు పంపిణీ

కొత్తపేట: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని గంటి సర్పంచ్ నక్కా భారతి 25మంది పేద వృద్ధమహిళలకు చీరలు పంపిణీ చేపట్టారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించిన అనంతరం ఈ సామాజిక కార్యక్రమం నిర్వహించడం పట్ల సర్పంచ్‌ను అందరూ అభినందించారు. కార్యక్రమంలో నక్కా సత్యనారాయణమూర్తి, కార్యదర్శి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





బెస్ట్‌సర్వీస్ అవార్డు అందుకుంటున్న ఆత్రేయపురం డిప్యూటీ తహసీల్దార్ రాజు

డిప్యూటీ తహసీల్దార్‌కు బెస్ట్‌సర్వీస్ అవార్డు

ఆత్రేయపురం: ఆత్రేయపురం డిప్యూటీ తహసిల్దార్ టి.రాజు బెస్ట్‌సర్వీస్ అవార్డును అందుకున్నారు. అమలాపురం రెవెన్యూ డివిజన్‌పరిధిలో బెస్ట్ సర్వీస్ అవార్డుకు ఆయన ఎంపికయ్యారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా కాకినాడలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి కిమిడి కళావెంకట్రావు చేతులమీదుగా బెస్ట్ సర్వీస్ అవార్డును అందుకున్నారు. ఈ అవార్డును అందుకున్న రాజును పలువురు అభినందించారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

ఆత్రేయపురం: రాజమహేంద్రవరం రోటరీక్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. మంగళవారం ఆత్రేయపురం మండలం మెర్లపాలెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు రోటరీక్లబ్ ప్రెసిడెంట్ ఎన్‌జీఎస్ ప్రసాదరెడ్డి దుస్తులు, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు యార్లగడ్డ సత్యవాణి, స్కూలుకమిటీ చైర్మన్ కె.మాధురి, హెచ్‌ఎం కె.ప్రసాద్‌పాల్గొన్నారు. ఆత్రేయపురం మండలం నార్కెడుమిల్లి ప్రాథమిక పాఠశాలలో సత్యసాయి సేవాసంస్థల ప్రతినిధి కరుటూరి చక్రధరరావు విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. పడాల శ్రీరామరెడ్డి విద్యా సామగ్రిని విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో మద్దింశెట్టి వీరవెంకట సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ర్యాలి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఎంపీ టీసీ సభ్యురాలు బోనం రత్నకుమారి పెన్నులు, పెన్సిళ్లు, బాక్సులు విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో కప్పల శ్రీధర్, బోనం సాయిబాబు పాల్గొన్నారు.

త్యాగమూర్తుల ఆశయంతో దేశాభివృద్ధి సాధిద్దాం: దాట్ల



జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు

ముమ్మిడివరం: స్వాతంత్ర్య సాధనలో త్యాగమూర్తుల ఆశయస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని యువత దేశ అభివృద్ధికి బాటలు వేయాలని ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు అన్నారు. నగర పంచాయతీ కార్యాలయం, ఎంపీపీ కార్యాలయం, ఆటోస్టాండ్‌ల వద్ద జాతీయ పతాకాలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. రాజ్యాంగ ఫలాలను ప్రజలందరికీ అందించేందుకు ప్రభుత్వాలు నిరంతరం కృషి చేస్తున్నాయన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో మండల స్థాయిలో విశిష్ట సేవలందించిన పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధిశాఖ అధికారులకు 21 మందికి ప్రశంసాపత్రాలు అందించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, చైర్‌పర్సన్ చెల్లి శాంతకుమారి, ఏఎంసీ చైర్మన్ గొలకోటి దొరబాబు, ఎంపీపీ పితాని సత్యనారాయణ, జడ్పీటీసీ శీలం సత్యనారాయణ, వైస్ చైర్మన్ దివి మహాలక్ష్మి, కమిషనర్ పి.రవివర్మ, నాయకులు చెల్లి అశోక్, తాడి నరసింహారావు, చిక్కాల అంజి, అడబాల సతీష్, జగతా జానకిరామయ్య, యాళ్ల ఉదయ్, ఎంపీడీవో డి.రాంబాబు, తహసీల్దార్ ఎం.వీర్రాజు, ఎంఈవో బొజ్జా రమణశ్రీ, ఏపీవో అడపా కృష్ణ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పోలమ్మ చెరువుగట్టున ఘనంగా నిర్వహించారు. గంగిరెడ్డి త్రినాధరావు జాతీయ పతాకాన్ని ఎగురువేయగా, పెన్మెత్స జగ్గప్పరాజు, గోదశి నాగేశ్వరరావు, కుంచే వీరాస్వామి, పత్సమట్ల ఉదయభాస్కరవర్మ, మానేపల్లి సత్యనారాయణ, కొండేపూడి లక్ష్మణస్వామి పాల్గొన్నారు. వైసీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ పితాని బాలకృష్ణ పలుచోట్ల జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. మహాత్మాగాంధీ, మాజీ సీఎం వైఎస్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాశి బాలమునికుమారి, జగతా బాబ్జి, పాలెపు ధర్మారావు, కడలి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. పెన్షనర్స్ కార్యాలయం వద్ద టి.నాగేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, రాయపురెడ్డి సుబ్బారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పెన్షనర్లు పాల్గొన్నారు. ఎయిమ్స్ హైస్కూల్‌లో చైర్మన్ పెన్మెత్స జగ్గప్పరాజు పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలు జరుపుకున్నారు. ముమ్మిడివరం మహిళా కళాశాలల్లో జరిగిన కార్యక్రమంలో తాడి నాగేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, కరస్పాండెంట్ టీఎస్‌కే చక్రవర్తి, గణేశుల బ్రహ్మానందం విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. మండల మహిళా సమాఖ్య కార్యాలయం వద్ద పంతగడ సూర్యకళ పతాకాన్ని ఆవిష్కరించగా, ఏపీఎం ఎంఎస్‌బీ దేవి పాల్గొన్నారు. సర్కిల్, పోలీస్‌స్టేషన్ల వద్ద ఎస్‌ఐ బి.ప్రభాకరరావు, ఫైర్ స్టేషన్ వద్ద ఎ.నాగేశ్వరరావు, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద కె.సత్యనారాయణ, కోర్టు వద్ద మేజిస్ట్రేట్ ఎం.పవన్‌కుమార్, ప్రభుత్వాసుపత్రి వద్ద డాక్టర్ దయానా జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో గాంధీబొమ్మ సెంటర్‌లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు. గ్రంధి బాబు, కంచర్ల నగేష్, వెత్సా సుబ్బారావు పాల్గొన్నారు. బాలాజీ కాన్వెంట్ వద్ద ఎంపీడీవో రాంబాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, పాఠశాల యాజమాన్యం టీవీఎస్ శాస్త్రి, టి.సుజాత పాల్గొన్నారు. అనాతవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద జడ్పీటీసీ శీలం సత్యనారాయణ పతాకాన్ని ఆవిష్కరించగా, పూర్వపు విద్యార్థి వడ్లమాని సత్యప్రసాద్ పాఠశాల అభివృద్ధికి రూ.10 వేలు విరాళం అందించారు. పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించినవారికి ప్రోత్సాహక బహుమతులు అందించారు. హెచ్‌ఎం జి.సూర్యప్రకాష్, ఎస్‌ఎంసీ చైర్మన్ సత్తాల నాగరాజు పాల్గొన్నారు. భాష్యం పబ్లిక్‌స్కూల్‌లో జరిగిన వేడుకల్లో చైర్‌పర్సన్ చెల్లి శాంతకుమారి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రవీంద్రా కాన్వెంట్ వద్ద రోటరీ మాజీ అధ్యక్షుడు గ్రంధి బాబు పతాకాన్ని ఆవిష్కరించగా, డాక్టర్ జంధ్యాల సాంబశివకుమార్, పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు. వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద చైర్మన్ గొలకోటి దొరబాబు జాతీయ ఎతాకాన్ని ఆవిష్కరించారు.

మద్యం షాపు ఆక్రమణపై ఫిర్యాదు



కొత్తలంక రోడ్డులో మద్యంషాపు వల్ల కలుగుతున్న ఇబ్బందిపై పరిశీలన చేస్తున్న అమలాపురం ఆర్డీవో గణేష్‌కుమార్

ముమ్మిడివరం: ముమ్మిడివరం-కొత్తలంక రోడ్డులో అగ్రహారం వద్ద రోడ్డును ఆక్రమించి మద్యంషాపును ఏర్పాటు చేశారని, నగర పంచాయతీ వారు చెత్తను రోడ్డుపక్కనే వేయడం వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని చేసిన ఫిర్యాదుపై అమలాపురం ఆర్డీవో జి.గణేష్‌కుమార్, ఆర్‌అండ్‌బీ అధికారులు మంగళవారం ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. రోడ్డుపక్కన మద్యంషాపును ఏర్పాటుచేయడం వల్ల మద్యంప్రియులురోడ్డుపైకి రావడంతో ప్రజలకు అసౌకర్యంగా ఉందని, నగర పంచాయతీ వారు కూడా చెత్తను రోడ్డుపక్కనే వేయడం వల్ల అటుగా వెళ్లడానికి ఇబ్బందిపడుతున్నామనే విషయాన్ని ప్రజలు కొత్తలంక సర్పంచ్ దాసరి సుమలతా సాయిబాబు దృష్టికి తీసుకెళ్లారు. గ్రామానికి చెందిన హైకోర్టు జీపీ బి.సత్యనారాయణ ఈ విషయాన్ని అమలాపురం ఆర్డీవో గణేష్‌కుమార్, ఆర్‌అండ్‌బీ అధికారులకు ఫిర్యాదుచేశారు. ఆ ప్రాంతాన్ని ఆర్డీవోతోపాటు అధికారులు పరిశీలించారు. మద్యంషాపును పట్టా భూమిలో ఎలా ఏర్పాటుచేశారని, రోడ్డు మార్జిన్ వరకు మద్యంషాపు నిర్వాహకులు సిమెంట్ దారి వేయడంపై ఆర్డీవో ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణం నోటీసులు జారీచేసి చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, ఆర్‌అండ్‌బీ, ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. చెత్తను రోడ్డుపక్కన, శ్మశానంలో వేయకుండా మరోప్రాంతంలో వేసేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ పి.రవివర్మకు ఫోన్‌లో ఆదేశించారు. చెత్తను వేసేందుకు వేరే స్థలాన్ని ఎంపిక చేసుకోవాల్సిందిగా ఆయన సూచించారు. ఆర్డీవో వెంట తహసీల్దార్ ఎం.వీర్రాజు, ఆర్‌అండ్‌బీ డీఈ నరసింహారావు ఉన్నారు.

స్వాతంత్ర్య స్ఫూరితో ముందుకుసాగాలి: దాట్ల

తాళ్లరేవు: దేశంలో ప్రజలందరూ స్వాతంత్ర్యస్ఫూర్తితో ముందుకు సాగాలని ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు అన్నారు. మంగళారం తాళ్లరేవుహైస్కూల్లో ఏర్పాటుచేసిన 71వ స్వాతంత్ర్య వేడుకల్లో ఎమ్మెల్యేదాట్ల జాతీయజెండాను ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు పోరాటఫలమే దేశానికి స్వాతం త్ర్యం సిద్ధించినదన్నారు. మండలంలో ప్రభుత్వకార్యాలయాలు, పాఠశాలల వద్ద ప్రజాప్రతినిధులు, ప్రభుత్వాధికారులు ఘనంగా నిర్వహించారు. తాళ్లరేవు, హైస్కూల్లో, అంగన్‌వాడీ కేంద్రంలో ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు జాతీయజెండాను ఆవిష్కరించారు. మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు టేకుమూడి అనంతలక్ష్మి, జడ్పీటీసీ పొన్నమండ రామలక్ష్మి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఆసుపత్రి కమిటీ చైర్మన్ పెన్మెత్స లక్ష్మినారాయణరాజు, తాళ్లరేవు సొసైటీలో డీసీసీబీ వైస్ చైర్మన్ దున్నా జనార్దన రావు, ఇరిగేషన్ సెక్షన్ కార్యాలయం వద్ద డీసీ వైస్ చైర్మన్ ఉంగరాల కృష్ణ, అల్లూరి రామకృష్ణంరాజు జాతీయజెండాలను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఎల్. జోసఫ్, ఎంపీడీవో సీహెచ్. చినబాబు, ఎక్సైజ్ సీఐ నాగవల్లి జాతీయజెండాను ఎగురవేశారు. శ్రీరంగావిద్యాలయం, మార్గదర్శి హైస్కూల్లో జెండావందనం చేసి విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. రాఘవేంద్రపురం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, గ్రామపంచాయతీలు, ప్రభుత్వ కార్యాలయాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు జాతీయజెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు దున్నా సత్యనారాయణ, జన్మభూమి కమిటీ సభ్యుడు టేకుమూడి లక్ష్మణరావు, జిల్లామోనటరింగ్ విజిలెన్స్ కమిటీ సభ్యుడు ధూళిపూడి వెంకటరమణ, మాజీ చైర్మన్ ఉంగరాల వెంకటేశ్వరరావు, సర్పంచ్ వాసంశెట్టి శ్రీనివాస్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోకాళ్లపై నిలిచి కాపుల నిరసన

ముమ్మిడివరం: ముమ్మిడివరంలో లంకతల్లమ్మగుడి సెంటర్‌లో గాంధీజీ విగ్రహం ఎదుట కాపునాయకులు మోకాళ్లపై నిలిచి తమకు స్వాతంత్ర్యం కల్పించాలని కోరుతూ నిరసన తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వారు నిరసన కార్యక్రమం చేపట్టారు. జాతీయ పతాకాన్ని గోదేశి నాగేశ్వరరావు ఆవిష్కరించి జాతిపిత గాంధీకి నివాళులర్పించారు. ప్రభుత్వం ప్రజల స్వేచ్ఛను హరించేవిధంగా 144 సెక్షన్, పోలీస్‌యాక్ట్ 30ను కొనసాగిస్తూ పాలన సాగిస్తోందని ఆరోపించారు. కార్యక్రమంలో గణేశుల బ్రహ్మానందం, రాయపురెడ్డి జానకిరామయ్య, ఏడిద దొరబాబు, గొలకోటి సాయిబాబు, బొర్రా విష్ణు, గొలకోటి వెంకటేశ్వరరావు, వల్లభరెడ్డి వెంకటేశ్వరరావు, పాయసం జమిందార్, మట్టా వెంకటేశ్వరరావు, అడ్డూరి నాగరాజు, తోలేటి శ్రీను, కర్రా నాని, గాలిదేవర బుల్లియ్య, సలాది శ్రీరామమూర్తి పాల్గొన్నారు.



వాడవాడలా జెండా రెపరెపలు

కాట్రేనికోన: మండలంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. కాట్రేనికోన హైస్కూల్ వద్ద జడ్పీటీసీ నాగిడి నాగేశ్వరరావు, శాక్యముని పబ్లిక్‌స్కూల్‌లో జడ్పీటీసీ నాగేశ్వరరావు, ఎస్‌ఐ దుర్గాశేఖరరెడ్డి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ ఆకాశం సత్యనారాయణమూర్తి(బాబు), తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఎన్.రమేష్, విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఉప ఇంజనీర్ కాకర మోహన్, పీహెచ్‌సీ వద్ద అభివృద్ధి కమిటీ చైర్మన్ ఈదరపల్లి నరసింహరాజు, బీసీ హాస్టల్ వద్ద వార్డెన్ రాధాకృష్ణ, మండలంలో పాఠశాలల్లో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.





కాట్రేనికోన, ముమ్మిడివరంల్లో కృష్ణాష్టమి నిర్వహిస్తున్న చిత్రం

వైభవంగా శ్రీకృష్ణాష్టమి

కాట్రేనికోన: శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని కాట్రేనికోనలో యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణుని జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. మంగళవారం యాదవుల వీధిలో నిర్మించిన చలువపందిళ్లలో ఏర్పాటుచేసిన శ్రీకృష్ణుని మండపం వద్ద జరిగిన కార్యక్రమంలో జడ్పీటీసీ నాగిడి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. యాదవులందరూ స్వామికి ప్రత్యేకపూజలు చేశారు. వేడుకల్లో చిన్నారులు శ్రీకృష్ణ వేషధారణలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రాత్రికి యాదవులందరూ కోలాహలంగా ఉట్టికొట్టారు. కార్యక్రమంలో పాశం సత్తిబాబు, గుండుమేను గంగాద్రి, గాలి రాజ్‌కుమార్, గుండుమేను త్రిమూర్తులు, పి.సత్తిబాబు, గాలి వినయ్, యడ్ల బాబు, అధికసంఖ్యలో యాదవసంఘ సభ్యులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

ముమ్మిడివరం: చిన్నారులు గోపాలుడు, గోపికల వేషాలు వేసి వేడుకలు నిర్వహించారు. వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయం వద్ద బాలయోగి ఆశ్రమం వద్ద, ముమ్మిడివరం భాష్యం పబ్లిక్‌స్కూల్‌లో చిన్నారులు ఉట్టికొట్టి వేడుకలు జరుపుకున్నారు. గోపాలుడు పాటలకు గోపికలు లయబద్ధంగా నృత్యాలుచేసి అలరించారు. కార్యక్రమంలో బీఎస్‌వీఆర్ చౌదరి, ప్రసాద్, రాజు, ప్రిన్సిపాళ్లు జె.సూరిబాబు, జి.ఝాన్సీ పాల్గొన్నారు. మండలంలో పలు గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలు ఆలయాల్లో ప్రత్యేకపూజలు చేశారు.

ఐలాండ్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

ఐ.పోలవరం: ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రైవేట్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. మురమళ్ల ఆటో స్టాండ్, ఇరిగేషన్ సెక్షన్ కార్యాలయాల వద్ద ఏర్పాటుచేసిన జాతీయ జెండాలను ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో మురమళ్ల డీసీ సాగిరాజు సూరిబాబు, కేశనకుర్రు నీటిసంఘం అధ్యక్షుడు గాదిరాజు బుచ్చికృష్ణంరాజు, దేవస్థానం చైర్మన్ జంపన బాబు, సర్పంచ్ చెయ్యేటి శ్రీనుబాబు, ఉపసర్పంచ్ ఏలూరి మూర్తి, ఆటో యూనియన్ నాయకులు వీధి నాగభూషణం, గుత్తాల అన్నవరం పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ ఇందుకూరి పద్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యాలయ ఆవరణలో జీఎంసీ బాలయోగి విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కేసీహెచ్ అప్పారావు, ఇందుకూరి కేశవరామరాజు, వైస్‌ఎంపీపీ నల్లా మోహనరావు, సూపరింటిండెంట్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. మురమళ్ల స్కూల్ వద్ద ప్రముఖ వైద్యుడు భూపతిరాజు సత్యనారాయణరాజు, బీవీ టెక్నోస్కూల్ వద్ద మురమళ్ల దేవస్థానం చైర్మన్ జంపన బాబు జెండాను ఆవిష్కరించారు. గుత్తెనదీవి సాయిరామ్ విద్యానికేతన్, మురమళ్ల శాంతినికేతన్, కేశనకుర్రు ప్రతిభాస్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ సీహెచ్ శివరామకృష్ణ, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్‌ఐ టి.క్రాంతికుమార్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. టి.కొత్తపల్లి పండువారిపేటలో వైసీపీ ఆధ్వర్యంలో మండల కన్వీనర్ పిన్నమరాజు శ్రీనురాజు జెండాను ఆవిష్కరించి విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో పెన్మెత్స వాసురాజు, సలాది శ్రీనివాసరావు, గోకవరపు వెంకట్రాజు, శీలం ప్రకాష్, ఎంఈవో వెంకటేశ్వరరావు, పంచాయతీ, రెవెన్యూ కార్యదర్శులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

ముమ్మిడివరం:

శ్రీవెంకటేశ్వర	నేనే రాజు నేనే మంత్రి
శ్రీకృష్ణ	లై

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

పెద్దాపురం రూరల్ : మండలంలోని ఆర్‌బీ కొత్తూరులో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సిద్ధి వినాయక యూత్ అసోషియేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. తెలుగు యువత మం డలాధ్యక్షుడు నూనే రామారావు, యెండ్రు రామారావు, యెండ్రు సత్తిబాబు, గోలి రామారావు, సబ్బినీడి సతీష్ గోలి రామకృష్ణ, , గోలి త్రినాథ్, వల్లూరి సాయి, గోలి పరమేశు, గోలి పట్టాభిరామారావు ముప్పిడి గంగారావు, ముండ్రు రామకృష్ణ పాల్గొన్నారు.



ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

వాడవాడలా రెపరెపలాడిన జాతీయ జెండా






సామర్లకోటమున్సిపల్ కార్యాలయంలో జాతీయపతాకావిష్కరణ, సామర్లకోట తహసీల్దారుకు పురస్కారం అందజేస్తున్న మంత్రి కళావెంకటరావు, : దివిలిలో జండా ఆవిష్కరిస్తున్న టీడీపీ మండల అధ్యక్షుడు కోటి, అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులచే పతాకావిష్కరణ



పెద్దాపురంలో జెండాను ఆష్కరిస్తున్న దృశ్యం

సామర్లకోట: 71వ స్వాతం త్ర్య దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల్లో జాతీయ పతాకాలను ఎగురవేశారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలలో తహసీల్దార్ ఎల్.శివకుమార్ కలెక్టర్ కార్తీకేయమిశ్రా చేతుల మీదుగా పురస్కరం అందుకున్నారు.

●మున్సిపల్ కార్యాలయంలో..

మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ పి.సోమేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మన్యం పద్మావతి జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. మున్సిపల్ వైస్‌ఛైర్మన్ యార్లగడ్డ రవిచంద్రప్రసాద్, మున్సిపల్ కౌన్సిలర్లు, కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయలు, విద్యార్థులు పాల్గొన్నారు. మేదర సంఘం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ మన్యం పద్మావతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వైస్‌ఛైర్మన్ యార్లగడ్డ రవిచంద్రప్రసాద్, కౌన్సిలర్లు మన్యం చంద్రరావు, కాళ్ల లక్ష్మీనారాయణ,ఆవాల లక్ష్మీనారాయణ, చుండ్రు బలరాం తదితరులు పాల్గొన్నారు. మహేంద్రయూత్ ఆధ్వర్యంలో సిరి మానసిక దివ్యాంగ విద్యార్థులకు బియ్యం పంపిణీ చేశారు. గాంధీ బొమ్మ రింగ్ సెంటర్ వద్ద కౌన్సిలర్ చుండ్రు బలరామ్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన పతాకావిష్కరణలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మన్యం పద్మావతి పతాకావిష్కరణ చేశారు. స్టేషన్ సెంటర్లో మహాత్మా గాంధీ మున్సిపల్ కాంప్లెక్స్ దుకాణ సముదాయం వద్ద బాపూజీ విగ్రహానికి కౌన్సిలర్లు, వ్యాపారులు నివాళులర్పించారు.

●ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో.

. ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్వహించిన వేడుకలలో ఎంపీపీ గొడత మార్త పతా కాన్ని ఆవిష్కరించారు. ఎంపీ డీవో బి.నాగేశ్వరరావు కార్యాలయ సూపరింటిండెంట్ శ్రీని వాస్ జగన్నాథరావు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో పతాకావిష్కరణను డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్ నిర్వహించారు. ఆర్.ఐ.విశ్వనాథన్,ఎంఈవో కె.వి.రమణమ్మ, సీఆర్పీలు సుబ్రహ్మణ్యం, తనూజ, శ్రీనివాస్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు. గిరిజన గురుకుల పాఠశాల ఆవరణలో నిర్వహించిన వేడుకలలో రాష్ట్ర కోఆర్డినేటర్ డిఎన్. మూర్తి పతాకావిష్కరణ చేశారు. హెచ్‌ఎం వనలత, ఎంఈవో కె.వి.రమణమ్మ పాల్గొన్నారు.

●సామర్లకోట మండలంలో

సామర్లకోట మండలంలో జరిగిన వేడుకలలో జడ్పీటీసీ సభ్యులు గుమ్మళ్ల విజయలక్ష్మి రామకృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వేట్లపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, సామర్లకోట జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాల, నవర జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు పులపకూర జాన్, పిల్లా భీమశంకరం, సత్యవతి, ఎన్‌సీసీ అధికారి సూర్యనారాయణ పాల్గొన్నారు. స్థానిక సంపెంగతోట ఆవరణలో చక్రవర్తి నగర్ వద్ద ఏర్పాటు చేసిన వేడుకల్లో భారతమాతా సేవా పరిషత్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గొరకపూడి చిన్నయ్యదొర జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు.

●ప్రభుత్వ కార్యాలయాల్లో పతాకావిష్కరణలు

సామర్లకోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శారద, పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్.ఐ.శ్రీనివాస్‌నాయక్, రైల్వే పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్.ఐ.సూర్య, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిష్ట్రార్ సుందరరావు, టీటీడీసీ ఆవరణలో ఇన్‌ఛార్జి రమణ విస్తరణ శిక్షణా కేంద్రం ఆవరణలో ప్రిన్సిపాల్ కైలాష్ గిరీశ్వర్, పశువైద్యశాలలో ఏడీ డాక్టర్ వై.శ్రీని వాసరావు, సామర్లకోట ప్రభుత్వాసుపత్రిలో ఆసుపత్రి అభి వృద్ధి కమిటీ ఛైర్మన్ అడబాల కుమారస్వామి పతాకావిష్కరణ చేశారు. ప్రతిభ విద్యాసంస్థలో కరస్పాండెంట్ ఎస్‌వీవీజి ప్రకాష్‌పతాకావిష్కరణ చేశారు. అయోధ్య రామపురం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో కౌన్సిలర్ లక్ష్మీ బ్రమరాంబ పతాకావిష్కరణ చేశారు. పోటీల విజేతలకు హెచ్‌ఎం తోటకూర సాయిరామకృష్ణ బహుమతులు అందజేశారు. భాష్యం విద్యాసంస్థలో ప్రిన్సిపాల్ సూర్య, చాంప్స్ ప్రిన్సిపాల్ శిరీషా పతాకాలు ఆవిష్కరించారు. సామర్లకోట అర్బన్ ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట నిర్వహించిన వేడుకల్లో అర్బన్ సీడీపీవో టిడిఆర్ పద్మావతి పతాకావిష్కరణ చేశారు. అంగన్‌వాడీ కేంద్ర చిన్నారులు, సూపర్‌వైజర్లు మంగ, సుందరి, రత్నకువరి, సత్యవతి, లతా మంగేశ్వరిలు హాజరయ్యారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

పెద్దాపురం రూరల్ : మండల పరిధిలోని గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ గుడాల రమేష్, రాయభూపాల పట్నంలో ఏఎంసీ ఛైర్మన్ ముత్యాల వీరభద్రరావు, కాండ్రకోట గ్రామంలో గుడా డైరెక్టర్ ఎలిశెట్టి నాని, దివిలిలో మండల సర్పంచ్ సమాఖ్య అధ్యక్షుడు కొత్తెం వెంకట శ్రీనివాసరావు (కోటి), కట్టమూరులో జడ్పీటీసీ సభ్యుడు సుందరపల్లి శివనాగరాజు, జె.తిమ్మాపురంలో అన్నవరం దేవస్థానం పాలక మండలి సభ్యుడు కందుల విశ్వేశ్వరరావు, తిరుపతిలో సర్పంచ్ మొయిళ్ల కృష్ణమూర్తి, గోరింటలో టీడీపీ నాయకుడు పచ్చిపాల సత్తిబాబు, వడ్లమూరులో సర్పంచర్ల పాలచర్ల ఉమామహేశ్వరరావు (బుజ్జి), జి.రాగంపేటలో మండల కోఆప్షన్ సభ్యుడు బొడ్డు వెంకన్న, శిరివాడలో సర్పంచ్ బూరాడ రాఘవమ్మ, అనూరులో సింగన అరవింద్‌కుమార్, సీబీ దేవంలో అచంట రాజన్న (రాజబాబు), ఆర్‌బీ కొత్తూరులో ఎంపీటీసీ సభ్యుడు ముప్పిడి చిలకమ్మ, మన్యం దేవబాబు, జాతీయ జండాను ఆవిష్కరించారు. దివిలి కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఛైర్మన్ బేతినీడీ శ్రీనివాసరావు, సాధనా స్కూల్‌లో కొత్తెం తేజ, లిఖితల పబ్లిక్ స్కూల్లో బండి వీరప్రసాద్, కట్టమూరు అమరావతీ పబ్లిక్ స్కూల్లో జీవీవీ వీర్రాజు, ఆర్‌బీపట్నం పీఏసీఎస్‌లో గుణ్ణం వీరభద్రరావు, కట్టమూరు పీఏసీఎస్‌లో చల్లా చినవీర్రాజు (చిన్ని), పులిమేరులో తుమ్మల రామస్వామి (బాబు), కాండ్రకోటలో సురేష్‌కుమార్, పులిమేరు పీహెచ్‌సీలో తుమ్మల వీరాస్వామి నాయుడు, కాండ్రకోట పీహెచ్‌సీలో ఛైర్మన్ గవరసాన శివరామకృష్ణలు, జి.రాగంపేటలో పరిపూర్ణా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. క్లాప్స్ అధ్యక్షుడు లంకా పురషోత్తమదాస్ ఆధ్వర్యంలో పులిమేరు శాంతివర్ధనమానసిక దివ్యాంగుల పాఠశాలలో వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పల్లాబత్తుల వసంతమాధవి,తెలుగు యువత మండలాద్యక్షుడు నూనే రామారావు, టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి గవరసాన రాజశేఖర్, యెండ్రు రామారావు, యెండ్రు సత్తిబాబు, పచ్చిపాల సతీష్, తుమ్మలరాజా, కలగాడ పాపారావు, పచ్చిపాల శ్రీను, వంగలపూడి త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దాపురంలో జాతీయ జెండా రెపరెపలు

పెద్దాపురం: స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్‌డీవో వి.విశ్వేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఛైర్మన్ సూరిబాబు రాజు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గోగుల వరహాలయ్య, పోలీస్ స్టేషన్‌లో సీఐ ప్రసన్న వీరయ్యగౌడ్, ఫైర్ ఆఫీస్ కార్యాలయంలో ఫైర్ సిబ్బంది, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏడీఏ రత్నప్రశాంతి, వరహాలయ్యపేటలోని అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద కౌన్సిలర్ కె. అరుణ, సమాచార శాఖ కార్యాలయంలో సూర్యనారాయణ, మరిడ మ్మ దేవస్థానం వద్ద సూరిబాబు రాజు, ప్రభుత్వ ఆస్పత్రి బంగారుబాబు, జాతీయ జెండాను ఆవిష్కరించారు.



విద్యార్థికి బంగారు బ్రాస్‌లెట్‌ను అందచేస్తున్న ఏఎంసీ ఛైర్మన్ రాజబ్బాయి

విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలి

పెద్దాపురం రూరల్ : విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ముత్యాల వీరభద్ర రావు (రాజబ్బాయి) అన్నారు. మండలంలోని ఆర్‌బీ పట్నం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివి అత్యధిక మార్కులు సాధించిన బత్రెడ్డి చందు అనే విద్యార్థికి ఆయన తులం బంగారు బ్రాస్‌లెట్‌ను బహుమతిగా అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతీ యేడాది పదవ తరగతి పరీక్షలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి బంగారు గొలుసును బహుమతిగా అందచేస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు కల్తూరి శ్రీనివాస్, సర్పంచ్ వల్లపు బంగారమ్మ, హెచ్‌ఎం చంద్రశేఖర్ పాల్గొన్నారు.

భగవద్గీత పోటీ విజేతలకు బహుమతి ప్రదానం

పెద్దాపురం రూరల్:మండలంలోని సీబీ దేవం గ్రామంలో స్థానిక శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద చిన్నారులకు భగవద్గీత ప్రచార సమితి ఆధ్వర్యంలో మంగళవారం భగవద్గీత పోటీలు నిర్వహించారు. సమితి వ్యవస్థాపకుడు మల్లిఖార్జున స్వామి పర్యవేక్షనలో ఈ పోటీలు జరిగాయి. సీనియర్స్ విభాగంగా పెమ్మన బోయిన చంద్రశ్రీ (ప్రథమ), పచ్చిపాల భువనేశ్వరి (ద్వితీయ), వేటుకూరి శ్రీదేవి (తృతీయ) బహుమతులు గెలుచుకున్నారు. జూనియర్స్ విభా గంలో యాళ్ల కృష్ణదేవి (ప్రథ మ), పెంటపాటి గంగశ్రీ, నల్లమిల్లి పూజ (ద్వితీయ, తృతీయ) బహుమతులు గెలుచుకున్నారు. విజేతలకు బహుమతులను ఆలయ కమిటీ ఛైర్మన్ బత్రెడ్డి వెంకన్న బాబు అందచేశారు. కార్యక్రమంలో సమితి కన్వీనర్ పచ్చిపాల ప్రసాదరావు (గోరింట ప్రసాద్), శ్రీభాష్యం రామానుజాచార్యులు, కొత్తలంక సూర్యనారాయణ, ఆర్గనైజర్ సత్యకుమార్, శ్రీకృష్ణదేవ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

గోరింట డెవలప్‌మెంట్ యూత్ సేవా కార్యక్రమాలు

పెద్దాపురం రూరల్ : మండలంలోని గోరింట గ్రామంలో గోరింట డవలప్‌మెంట్ యూత్ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటారు. పారిశుధ్య ప్రాంతాల్లో ప్రత్యేకంగా డస్ట్‌బిన్లను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ కార్యాలయాలకు మరమ్మతులు చేశారు.



● సినిమా గైడ్

సామర్లకోట:

జయలక్ష్మి1	లై
జయలక్ష్మి2	జయ జానకీనాయక
సత్యకృష్ణ	నేనే రాజు నేనే మంత్రి
విఘ్నేశ్వర	---

పెద్దాపురం:

లలిత	ఫిదా
శ్రీలలిత	జయ జానకీనాయక
అరుణ	లై
వీరభద్ర	నేనే రాజు నేనే మంత్రి

వీఆర్‌వోల జీతాలు పెంచాలి

పెద్దాపురం:

వీఆర్‌వోల జీత భత్యాలు పెంచాలని కోరుతూ మంగళవారం పెద్దాపురం మండల వీఆర్‌వోలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వినతి పత్రం సమర్పించారు. జిల్లా పర్యటనకు వచ్చిన సీఎంని వీఆర్‌ఓలు సంఘం నాయకులు కలిసి వినతిపత్రతం అందజేశారు. సంఘం నాయకులు యూవీవీ రాము, ఎంఎస్ సత్యనారాయాణ, ఎస్.రామలింగం, పి.స్వర్ణలత, జి.సతీష్, కెజాన్, తెల్ల అబ్బులు, సత్యన్నారాయణ పాల్గొన్నారు.

ప్రతిభా వంతులకు సత్కారం

పెద్దాపురం:స్థానికజవహర్‌లాల్ నెహ్రూ మున్సిపల్ హైస్కూలులో స్వాతం త్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతిభావంతులకు సత్కారం జరిగింది. సూక్ష్మ కళలో గిన్నిస్ బుక్ రికార్డు సాధించిన తాళాబత్తుల సాయి, పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు ఆనెం వీరభద్రరావును సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడు చావలి రామారావు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఉపాధ్యాయులు కె.హేమలత, విజయలక్ష్మి, ఎన్.నూకరాజు, వి.రేఖ, యు.శ్రీలక్ష్మి, జీవీవీ సత్యన్నారాయణ, టి.త్రిమూర్తులు, డి.రాజేశ్వరరావు, ఎం.వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

ఉట్టి కొట్టు ఉత్సవం

పెద్దాపురం: స్థానిక వరహాలయ్యపేటలో శ్రీకృష్ణాష్టమి సందర్భంగా మంగళవారం కృష్ణాలయంలో ఉట్టి కొట్టు ఉత్సవం వైభవంగా జరిగింది. శ్రీకృష్ణా బాలభక్త యువజన సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. సంఘ నాయకుడు దాకమూరి ఏడుకొండలు మాట్లాడుతూ గత 26 సంవత్సరాలుగా కృష్ణాలయం వద్ద కృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కొత్త పండు, ముసిడిపల్లి చిన్నోడు, కొప్ప మహేష్, ముసిడిపల్లి జయరాం, దాకమూరి అజయ్, రాజు, కర్రి ఆనంద్ పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



పి.గన్నవరం రూరల్: శ్రీకృష్ణజన్మాష్టమిని పురస్కరించుకుని సాయి తేజా విద్యాసంస్థల్లో వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉట్టికొట్టే కార్యక్రమంలో ఎమ్మెల్యే పులపర్తి పాల్గొని ఉట్టికొట్టి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఏవీఆర్ హనుమాన్, రాణి, హెచ్ఎం ఎస్వీ కృష్ణ, ప్రిన్సిపాల్ పీవీఆర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



పి.గన్నవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి



అంబాజీపేటలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ



అయినవిల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ సలాది పుల్లయ్యనాయుడు

ఎగరాలి...జాతీయ పతాకం

పి.గన్నవరం రూరల్: మండలంలో స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకుని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల వద్ద వేడుకలు ఘనంగా నిర్వహించారు. పి.గన్నవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం కె.దామోదరం, పి.గన్నవరం పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ పి.వీరబాబు, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ డి.సునీల్‌బాబు, వ్యవసాయ శాఖ సబ్‌డివిజన్ కార్యాలయంలో ఏడీ, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో ఎం.ప్రభాకరరావు, సాయితేజా విద్యాసంస్థల డైరెక్టర్ ఏవీఆర్ హనుమాన్, పలు పాఠశాలల వద్ద జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి పాల్గొని జెండా ఆవిష్కరించారు. సిద్ధివినాయక ఆటో యూనియన్ వద్ద ఎస్ఐ పి.వీరబాబు జెండా ఎగురవేశారు. మండల మహిళా సమాఖ్య కార్యాలయం వద్ద ఉపాధ్యక్షురాలు మానుకొండ వెంకటలక్ష్మి జెండా ఎగురవేశారు. వైసీపీ ఆధ్వర్యంలో అక్విడెక్టు వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. గంటి పెదపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైసీపీ నాయకులు మంతెన రవిరాజు పదోతరగతి పరీక్షా ఫలితాల్లో మొదటిస్థానం సాధించిన విద్యార్థికి రూ.5వేలు, రెండు, మూడు స్థానాలు సాధించిన విద్యార్థికి రూ.3వేలు అందజేశారు. పదిమంది విద్యార్థులకు ఏకరూపు దుస్తులు, వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా రవిరాజును పాఠశాల హెచ్ఎంతో పాటు అధ్యాపక బృందం, గ్రామస్తులు అభినందించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ సంసాని లక్ష్మీగౌరి, ఎంఈవో కె.హెలీనా, డిప్యూటీ తహసీల్దార్ డి.శ్రీనివాస్, ఏపీఎం వరహాలబాబు, హెచ్ఎం ఎస్వీ కృష్ణ, ప్రిన్సిపాల్ పీవీఆర్ నాయుడు, నారిన పద్మావతి, మట్టపర్తి రామకృష్ణ, పేరిచర్ల నాగరాజు, కొండా వెంకటేశ్వరరావు, చొల్లంగి సత్తిబాబు, సుంకర రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



మామిడికుదురు ఎంపీడీవో కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న ఎంపీపీ సావిత్రి

అంబాజీపేటలో: మండలంలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబాజీపేట మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ దాసరి వీరవెంకట సత్యనారాయణ, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ ఆర్.భీమరాజు, ఉద్యాన పరిశోధన కేంద్రంలో అధిపతి డాక్టర్ జి.రామానందం, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఎ.శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షుడు గణపతి వీరరాఘవులు, ఎంఆర్సీ భవనం వద్ద ఎంఈవో ఎం.సుభాష్‌బాబు, పీహెచ్‌సీ వద్ద అభివృద్ధి కమిటీ చైర్మన్ మేడిద చిన్న జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. మండలంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల్లో జడ్పీటీసీ సభ్యుడు బొంతు పెదబాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అంబాజీపేట హడ్కో కాలనీలోని కల్వరి క్రైస్తవ ప్రార్థన మందిరంలో బిషప్ జార్జి పాపఫ్, విక్టర్‌కుమార్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన త్రివర్ణ పతాకాన్ని ఎస్ఐ భీమరాజు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో తూతిక శ్రీనివాస్‌విశ్వనాథ్, ఎంపీటీసీలు దొమ్మేటి సాయికృష్ణ, కత్తుల నాగమణి, ఈతకోట సత్యవతి, సర్పంచ్‌లు సుంకర సత్యవేణి, మట్టపర్తి చంద్రశేఖర్, చిన్నం లక్ష్మి, తరపట్ల మోహన్‌సింగ్ బాబురావు, సరెళ్ళ వెంకటేశ్వర్లు, కాండ్రేగుల గోపాలకృష్ణ, ఆయా పాఠశాలల విద్యా కమిటీ చైర్మన్లు, పాఠశాల హెచ్.ఎంలు, నాయకులు పాల్గొన్నారు.

అయినవిల్లిలో: మండలంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ సలాది పుల్లయ్యనాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ వి.సుస్వాగతం, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ జానీభాషా, టీడీపీ మండల కార్యాలయం వద్ద చిట్టూరి శ్రీనివాస్, పాఠశాల వద్ద సర్పంచ్, ఎంపీటీసీలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎంపీపీ సలాది పుల్లయ్యనాయుడు, జడ్పీటీసీ గంగుమళ్ల కాశీ అన్నపూర్ణ శ్రీనివాస్, వేటుకూరి రమేష్‌రాజు, మద్దాల సుబ్బారావు, నక్కా సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి నేదునూరి వీర్రాజు, ఎంపీడీవో వై.లక్ష్మయ్యబాబు, ఈవోపీఆర్డీ బండారు సూరన్న, మట్టపర్తి అచ్యుత్ తదితరులు పాల్గొన్నారు.

మామిడికుదురులో: మండలంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ మద్దాల సావిత్రి, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ జి.చిన్నిబాబు, నగరం పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ జి.వెంకటేశ్వరరావు, నగరం ఏఎంసీ కార్యాలయం వద్ద మాజీ ఏఎంసీ చైర్మన్ కొమ్ముల నాగబాబు, మామిడికుదురు ఆంధ్రరాష్ట్రం వద్ద వైసీపీ నాయకులు బొంతు రాజేశ్వరరావు, వివిధ పాఠశాలల వద్ద ఎంపీటీసీలు, సర్పంచ్‌లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. నగరం శ్రీచైతన్య స్కూలు వద్ద ప్రిన్సిపాల్ ఎ.శ్రీనివాసరావు, దీప్తి స్కూలు వద్ద కరస్పాండెంట్ డీవీవీ సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పార్టీ నాయకులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉత్తమ వీఆర్వోగా రాయుడు



పి.గన్నవరం రూరల్: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజులపాలెం వీఆర్వో ఎం.సాయి వెంకటరాయుడు జిల్లాకేంద్రంలో మంగళవారం ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. వీఆర్వోగా ఉత్తమ సేవలందించినందుకుగాను ప్రభుత్వం గుర్తించి ఈ సేవాపురస్కారాన్ని అందించినట్టు తహసిల్దార్ డి.సునీల్‌బాబు తెలిపారు. ఈ ప్రశంసాపత్రాన్ని ఇన్‌చార్జి మంత్రి కళావెంకట్రావు, జేసీ మల్లిఖార్జునరావు చేతులమీదుగా అందుకున్నట్టు వీఆర్వో రాయుడు తెలిపారు. ఈసందర్భంగా రాయుడును తహసిల్దార్ డి.సునీల్‌బాబు, డిప్యూటీ తహసిల్దార్ డి.శ్రీనివాస్, ఆర్ఐ జి.ఉమాశంకర్, శ్రీనివాస్, వీఆర్వోల సంఘ అధ్యక్షుడు సాయి, కార్యదర్శి కె.నారాయణ, వీఆర్ఏల సంఘ అధ్యక్షుడు వి.ఆంజనేయులు, వీఆర్వోలు, వీఆర్ఏలు అభినందించారు.

పూర్వ విద్యార్థుల సేవలు అమూల్యమైనవి

మామిడికుదురు: మామిడికుదురు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థుల సేవలు అమూల్యమైనవని ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు పేర్కొన్నారు. స్కూలులో 1977వ సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థుల ఆర్థికసాయంతో నిర్మించిన సైకిల్‌షెడ్డు, డైనింగ్‌హాలును ఎమ్మెల్యే మంగళవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ స్కూలు విద్యార్థినీ విద్యార్థుల సౌకర్యార్థం వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించిన పూర్వ విద్యార్థుల ఔదార్యాన్ని కొనియాడారు. కార్యక్రమంలో జడ్పీటీసీ విత్తనాల మాణిక్యాలరావు, డెల్టానీటిసంఘం అధ్యక్షుడు భూపతిరాజు ఈశ్వరరాజువర్మ, నాయకులు సూదా బాబ్జీ, ఈలి శ్రీనివాస్, ముఖరం హుస్సేన్, మామిడికుదురు ఉపసర్పంచ్ నయినాల వెంకటేశ్వరరావు, పూర్వవిద్యార్థులు బాజానీ, నయినాల గోపి, ప్రధానోపాధ్యాయుడు మైలవరపు రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.



● సినిమా గైడ్

తాటిపాక:

శ్రీలక్ష్మి	జయ జానకి నాయక
పద్మప్రియ	రైల్వే ఆంటీ
వెంకటేశ్వర	లై
శ్రీనివాస	నేనే రాజు నేనే మంత్రి

అంబాజీపేట:

వీరభద్ర	దువ్వాడ జగన్నాథం



కార్పొరేషన్ ద్వారా మంజూరైన ఆటోలను అందిస్తున్న ఎమ్మెల్యే పులపర్తి

కార్పొరేషన్ ద్వారా యువతకు ఉపాధి

ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి

పి.గన్నవరం రూరల్: ప్రభుత్వం పలు వర్గాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతీ, యువకులకు బాసటగా నిలుస్తుందని ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం కార్పొరేషన్ల ద్వారా మంజూరైన ప్యాసింజర్ ఆటోలను లబ్ధిదారులకు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.ప్రభాకరరావు, ఎంపీపీ సంసాని లక్ష్మీగౌరి, చొల్లంగి సత్తిబాబు, కొండా వెంకటేశ్వరరావు, సత్యనారాయణరాజు, పేరిచర్ల నాగరాజు, వర్ధినీడి చంద్రరావు, సుంకర రాంబాబు తదితరులు పాల్గొన్నారు.


ముద్రగడ పాదయాత్రకు అనుమతివ్వాలి

అంబాజీపేట: ఎన్నికల ముందు టీడీపీ ఇచ్చిన హామీలను నేరవేర్చాలని అంబాజీపేట సెంటర్‌లో వాహనాలను శుభ్రం చేస్తూ కాపులు నిరసన తెలిపారు. కాపునేతలు మాట్లాడుతూ కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం చేపట్టే పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో కాపునేతలు పత్తి దత్తుడు, శిరిగినీడి వెంకటేశ్వరరావు, మైపాల తాతాజీ, అరిగెల సూరిబాబు, వంగా రామకృష్ణ, రవణం హరిబాబు, యర్రంశెట్టి వెంకటేశ్వరరావు, అప్పన శ్రీను, సుదాబత్తుల రాము, గాదె నెహ్రూ, మేడిద భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.



అంబాజీపేటలో వాహనాలను శుభ్రం చేస్తూ నిరసన తెలుపుతున్న కాపులు

కాపులకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లకు సీఎం హామీ



అయినవిల్లిలో: కాపు సామాజిక వర్గానికి విద్య, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హామీనిచ్చారని ఎంపీపీ సలాది పుల్లయ్యనాయుడు, మాజీ జడ్పీటీసీ మద్దాల సుబ్బారావు తెలిపారు. మంగళవారం అయినవిల్లిలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు నాయకత్వంలోనే కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేశారన్నారు. టీడీపీ హామీనిచ్చిన విధంగా కాపులకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఇవ్వడానికి ముఖ్యమంత్రి సోమవారం విజయవాడలో హామీనిచ్చారన్నారు. సమావేశంలో పీఏసీఎస్ అధ్యక్షుడు నిమ్మకాయల సత్యనారాయణ, అడపా వెంకటేశ్వరరావు, బొబ్బిలి అయ్యప్ప, మేడిశెట్టి అంజిబాబు, దామిశెట్టి చిట్టిబాబు, దామిశెట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గోకులాష్టమి పూజలు

అయినవిల్లి: శ్రీకృష్ణజన్మాష్టమి సందర్భంగా గోపూజలు నిర్వహించారు. మంగళవారం వెలువలపల్లి, చింతనలంక గ్రామాల్లో గోపూజలు చేశారు. పలువురు వక్తలు ఈసందర్భంగా గోపూజ విశిష్టతను తెలియజేశారు. ద్వాపరయుగంలోనే శ్రీకృష్ణభగవానుడు గోవుల ప్రాధాన్యతను గుర్తించారన్నారు. వెలువలపల్లి వనువులమ్మ ఆలయంవద్ద సమరసతా సేవాసమితి ఆధ్వర్యంలో గోకులాష్టమి వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో ఫౌండేషన్ మండల కన్వీనర్ కేవీవీ సత్యనారాయణ, ధర్మప్రచారక్‌లు చైతన్యరాజు, పీఎన్ఆర్ సాయిసుధ, అందే వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


9వ డివిజన్ అభ్యర్థి యెనిమిరెడ్డి మాలకొండయ్య


4వ డివిజన్ అభ్యర్థిని తోట నాగలక్ష్మి


5వ డివిజన్ అభ్యర్థిని నల్లబిల్లి సుజాత


29వ డివిజన్ అభ్యర్థి చిట్నీడి శ్రీనివాస్


35వ డివిజన్ అభ్యర్థి కొండాబత్తుల ప్రసాదరావు


36వ డివిజన్ అభ్యర్థి సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న

బరిలో..బీజేపీ అభ్యర్థులు

బలమైన పోటీదారుల కోసం.. కొనసాగుతున్న ప్రతిపక్షాల అన్వేషణ

భానుగుడి:కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో టీడీపీతో పొత్తులో భాగంగా బీజేపీకి 9 సీట్లు కేటాయించారు. ఈనేపథ్యంలో అభ్యర్థుల జాబితాను ఖరారు చేసి.. బరిలో దిగే వారి వివరాలను బీజేపీ పార్టీ నాయకులు ప్రకటించారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.. 4వ డివిజన్‌కు తోట నాగలక్ష్మి పేరు ఖరారు చేశారు. ఆమె గత ఐదేళ్లుగా బీజేపీలో కొనసాగుతున్నారు. ప్రస్తుతం బీజేపీ నగర మహిళా మోర్చా అధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 5వ డివిజన్‌కు నల్లబిల్లి సుజాతను ఖరారు చేశారు. ఈమె భర్త ఎన్‌వీ సాయి బాబా గతంలో బీజేపీ జిల్లా కార్యదర్శిగా, నగర అధ్యక్షులుగా పని చేశారు. 9వ డివిజన్ అభ్యర్థిగా బీజేపీ జిల్లా అధ్యక్షులు యెనిమిరెడ్డి మాలకొండయ్య బరిలో ఉన్నారు. 29వ డివిజన్ నుంచి చిట్నీడి శ్రీనివాస్‌ను ఖరారు చేశారు. ఈయన 2014లో ఆన్‌లైన్ ద్వారా బీజేపీ సభ్యత్వం పొంది ఇటీవలె 6 నెలల క్రితం మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్ (ఎంఎస్‌ఎంఈ) ఎంటర్‌ప్రైజెస్ బీజేపీ నగర కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 35వ డివిజన్ అభ్యర్థిగా కొండాబత్తుల ప్రసాదరావు బరిలో ఉన్నారు. ఈయన రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి. 2013 నుంచి పార్టీ సభ్యులుగా ఉంటూ ప్రస్తుతం నగర కమిటీ సభ్యులుగా కొనసాగుతున్నారు. 36వ డివిజన్ అభ్యర్థిగా సాలిగ్రామ లక్ష్మీప్రసన్న బరిలో ఉన్నారు. ఈమె బీజేపీ టౌన్ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈమె తండ్రి, పెద్దనాన్న అందరూ బీజేపీ పార్టీకి చెందిన వారే. 39వ డివిజన్ నుంచి బీర కృష్ణప్రియ బరిలో ఉన్నారు. ఈమె జనసేన పార్టీ నుంచి ఇటీవల కార్పొరేషన్ ఎన్నికల ముందే బీజేపీలో చేరారు. 41వ డివిజన్ నుంచి గోడి సత్యవతిని బరిలోకి దింపారు. ఈమె భర్త గోడివెంకట్ బీజేపీ నగర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.47వ డివిజన్ అభ్యర్థిగా జి.పద్మా కళ్యాణ్ బరిలో ఉన్నారు. ఈమె భర్త కళ్యాణ్ 2009 కాకినాడ రూరల్ ఎమ్మెల్యే బీజేపీ అభ్యర్థిగా పోటీ చేశారు. వీరంతా 16న బి.ఫారాలు ఎన్నికల అధికారికి అందజేసి అనంతరం ప్రచారంలోకి దిగుతారని నాయకులు తెలిపారు.ప్రతిపక్షం వైసీపీ నుంచి ఎవరిని ఎంపిక చేశారనేది..ఇంకా పూర్తి స్థాయిలో తేలలేదు. ప్రస్తుతం నామినేషన్ వేసినవారిని బట్టి..ఒక అంచ నాకు వచ్చి..బరిలో నిలిచిన బీజేపీ అభ్యర్థులు వ్యూహ ప్రతి వ్యూహాల్లో మునిగిపోతున్నారు. వైసీపీలో మాత్రం నేతలందరూ సిగపట్లు పడు తున్నారు. రెబల్స్ బెడద వల్ల ఇంకా అన్వేషణ సాగుతోంది. రెబల్స్ బరిలో దిగితే విజయావకాశాలు సన్నగిల్లే అవకాశాలుండటంతో వారిని బుజ్జగించే ప్రయత్నాలు తెరవెనుక సాగుతున్నాయి.


41వ డివిజన్ అభ్యర్థిని గోడి సత్యవతి


39వ డివిజన్ అభ్యర్థిని బీర కృష్ణప్రియ


47వ డివిజన్ అభ్యర్థిని జి.పద్మ

టీడీపీ..తేలని పెండింగ్

ప్రకటించినవి 34... కొనసాగుతున్న సస్పెన్షన్

కాకినాడ సిటీ: అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన అభ్యర్థులను పూర్తిస్థాయిలో ప్రకటించకపోవడంతో సస్పెన్షన్ కొనసాగుతుంది. కాకినాడ నగర పాలక సంస్థ ఎన్నికలకు సంబంధించి అధికార టీడీపీ 39 డివిజన్లకు పోటీ చేయాలని నిర్ణయించింది. బీజేపీకి 9 సీట్లను కేటాయించింది. ఇప్పటికే టీడీపీ 34 డివిజన్లను ప్రకటించింది. 5 స్థానాలను పెండింగ్‌లో ఉంచింది. మంగళవారం రాత్రికి కూడా ప్రకటించలేదు. ఆయా స్థానాల్లో ఎవరు పోటీ చేస్తారనే దానిపై టీడీపీ నేతలు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారు. ప్రతిపక్ష వైసీపీ వ్యూహాత్మక ఎత్తుగడలో భాగంగా టీడీపీ పెండింగ్ అంశాన్ని కొనసాగిస్తుందని తెలుస్తోంది. వైసీపీ ఆ పార్టీ అభ్యర్థుల జాబితాను ప్రకటించకపోవడంపై సస్పెన్స్ కొనసాగిస్తుంది. ఇటీవల నామినేషన్లను ఇరుపార్టీలకు చెందిన వారు ఆయా డివిజన్లలో ఇబ్బడిముబ్బడిగా పత్రాలను దాఖలు చేశారు. ఉప సంహరణ కార్యక్రమంలో భాగంగా చాలామంది వైదొలిగారు. టీడీపీకి చెందినవారు 30మంది వరకు ఉపసంహరించుకున్నారని పార్టీ నాయకులు చెబుతున్నారు.

50కి చేరిన నామినేషన్ల..ఉపసంహరణ సంఖ్య

ప్రస్తుతం బరిలో ఉన్న అభ్యర్థుల సంఖ్య..399

కాకినాడ కార్పొరేషన్: కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియలో భాగంగా మంగళవారం సాయంత్రానికి నామినేషన్లు ఉపసంహరించుకున్న అభ్యర్థుల సంఖ్య 50కి చేరింది. గత రెండు రోజుల్లో 11 మంది ఉపసంహరించుకోగా మూడవ రోజు 39 మంది ఉపసంహరించుకున్నారు. కార్పొరేషన్ ఎన్నికలలో పోటీకి అర్హత సాధించిన 449 మంది అభ్యర్థుల్లో 50 మంది ఉపసంహరించుకోవడంతో ఈ సంఖ్య 399 కి తగ్గింది. టీడీపీ నుంచి 40 మంది, బీజేపీ నుంచి ఒకరు వైసీపీ నుంచి ఒకరు, స్వతంత్ర్యులు 4గురు మొత్తం 50 మంది అభ్యర్థులు ఉపసంహరించుకున్నారు. టీడీపీ నుంచి 39 మంది, వైసీపీ నుంచి 48 మంది, కాంగ్రెస్ నుంచి 17 మంది, బీజేపీ నుంచి 9 మంది అభ్యర్థులు తలపడనున్నారు. వీరితో పాటు అధికంగా స్వతంత్ర్య అభ్యర్థులు, బీఎస్‌పీ, సీపీఐ, సీపీఎం నుంచి అభ్యర్థులు బరిలో ఉన్నారు. నామినేషన్ల ఉపసంహకరణ గడువు ముగిసిన తర్వాత రెబల్ అభ్యర్థుల సంఖ్య తేలనుంది. ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం నగరపాలక సంస్థ ఆవరణలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ సెల్‌ను ఏర్పాటు చేశారు. ఈ సెల్‌ను సంప్రదించేందుకు 0884 2376051 నంబర్‌ను కేటాయించారు.


కాకినాడలో జిలానీ ఇంట షరీఫ్

జిలానీకి ఎమ్మెల్సీ షరీఫ్ పరామర్శ

కాకినాడ సిటీ: టీడీపీ సీనియర్ నేత, ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ జహీరుద్దీన్ జిలానీని ఎమ్మెల్సీ షరీఫ్ మంగళవారం పరామర్శించారు. ఇటీవల జిలానీ మాతృమూర్తి మరణించడంతో పరామర్శించేందుకు కాకినాడ వచ్చారు. చాలా సేపు ఆయనతో ఉండి యోగక్షేమాలు, కుటుంబ సభ్యుల వివరాలు తెలుసుకున్నారు. అనంతరం తిరుగు ప్రయాణమయ్యారు. పలు వురు టీడీపీ నేతలు జిలానీని కలుస్తూనే ఉన్నారు.


సమావేశమైన కమ్మ సామాజిక వర్గానికి చెందిన నాయకులు

49 డివిజన్ 'కమ్మ' సామాజిక వర్గానికి కేటాయించండి

అధిష్టానంతో మాట్లాడతా.. ఒక అవకాశం ఇవ్వండి: బొడ్డు

నాగమల్లితోట జంక్షన్: కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో కమ్మ సామాజికవర్గానికి ఒక్క సీటు కేటాయించకపోవడం పట్ల ఆ వర్గ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 49వ డివిజన్ కమ్మ సామాజిక వర్గానికి కేటాయించకపోతే టీడీపీకి వ్యతిరేకంగా పనిచేయడానికి సిద్ధమని అల్టిమేటం జారీ చేశారు. ఈ సందర్భంగా నాగమల్లితోట జంక్షన్ సమీపంలోని ఈ2 సమావేశ మందిరంలో మంగళవారం సమావేశమయ్యారు. మాజీ ఎమ్మెల్సీ బొడ్డు భాస్కరరామారవు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. రూరల్ ఎమ్మెల్యే తీరు కమ్మ సామాజికవర్గానికి వ్యతిరేకంగా ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే పరిస్థితి కొనసాగితే టీడీపీ తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ సందర్భంగా బొడ్డు భాస్కరరామారావు అధిష్టానంతో మాట్లాడటానికి తనకి ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో గుణ్ణం చంద్రమౌళి, బోళ్ల కృష్ణమోహన్, అజయ్, రావిపాటి రామరాయ చౌదరి, గారపాటి రాయుడు పాల్గొన్నారు.

ప్రకటించిన అభ్యర్థుల ప్రచారం.. ప్రకటించని వారు.. అయోమయం

గాంధీనగర్ (నాగమల్లితోట జంక్షన్): ఎన్నికల్లో కొన్ని డివిజన్లలో కొన్ని పార్టీలు అభ్యర్థులను ప్రకటించగా, కొన్ని పార్టీలు ప్రకటించాల్సి ఉంది. ప్రకటించిన అభ్యర్థులు ప్రచారాన్ని ప్రారంభించారు. దీంతో ఇంకా పేర్లు ప్రకటించని వాళ్లు అయోమయంలో ఉన్నారు. ఎందుకంటే ఎన్నికల సమయం తక్కువగా ఉండటంతో ప్రత్యర్థులు దూసుకుపోతున్నారనే ఆవేదన ఒకవైపు , అసలు తమకు వస్తుందో రాదోనని ఆందోళన మరోవైపుతో తలలు పట్టుకుంటున్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

ఏలేశ్వరం: సాయినగర్‌కాలనీ మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం సత్యగ్రాఫిక్స్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పేకేటి సత్యనారాయణ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం గొడుగు నాగభూషణం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దివంగత పేకేటి అప్పలరాజు జ్ఞాపకార్థం ఆమె సోదరుడు, సత్యగ్రాఫిక్స్ ఎండీ సత్యనారాయణ పాఠశాలలోని మొత్తం 300 మంది విద్యార్థులకు తన ఆర్థిక సహకారంతో పలకలు, పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శేషగిరి పట్నాయక్, డి.శ్రీనుబాబు, వై.లక్ష్మణరావు, ఎ.సత్య గౌరి, జె.సత్యవతి, లక్ష్మి, రాము తదితర, ఎస్‌ఎంసీ కమిటీ చైర్మన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




కత్తిపూడిలో జెండా ఎగురవేస్తున్న పాఠశాల విద్యాకమిటీ చైర్మన్. పక్క చిత్రంలో రౌతులపూడిలో విద్యార్థి రాజేశ్వరికి బహుమతి ప్రధానం చేస్తున్న దృశ్యం



ఏలేశ్వరంలో 71 అడుగుల జాతీయ జెండాతో ప్రదర్శన నిర్వహిస్తున్న కాపు సంఘం నేతలు

ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

శంఖవరం: మండలంలో పంద్రాగష్టు వేడుకలు వైభవంగా నిర్వహించారు. శంఖవరం మండల పరిషత్తు, ఉన్నత పాఠశాలలో ఎంపీపీ బద్ది మణి జెండాను ఎగురవేశారు. గత సంవత్సరం పది ఫలితాల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు ఎంపీడీవో మల్లపురెడ్డి శ్రీను తన తల్లి జ్ఞాపకార్థం రూ.5వేల నగదును అందజేశారు. కార్యక్రమంలో అన్నవరం పాలకమండలి సభ్యులు పర్వత రాజబాబు, జడ్పీటీసీ బచ్చల గంగ, వైస్ ఎంపీపీ బొమ్మిడి సత్తిబాబు, ఎంఈవో ఎస్వీ రమణ, సర్పంచి నక్కా అశ్విని, ప్రధానోపాధ్యాయురాలు కె.పద్మావతి, గుద్దటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కత్తిపూడిలో: కత్తిపూడి పంచాయతీ కార్యాలయంలో సర్పంచి దువ్వాడ సాల్మన్‌రాజు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఉన్నత పాఠశాలలో విద్యా కమిటీ చైర్మన్ నాయుడు ఈశ్వరరావు జెండాను ఎగురవేశారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు దుర్గాడకు చెందిన పెనుగొండ చిట్టబ్బాయి చారిటబుల్ ట్రస్ట్ నుంచి పెనుగొండ లోవరాజు అందించిన బహుమతులను అందించారు. కార్యక్రమంలో నాయకులు వెన్నా ఈశ్వరుడు, గౌతు నాగు, కంచిబోయిన శ్రీను, సాధనాల లక్ష్మిబాబు, ప్రధానోపాధ్యాయురాలు రామకృష్ణకుమారి, ఉపాధ్యాయులు సునీత, వెంకట్రావు, రామకృష్ణ, రాము, కన్నారావు, రాంబాబు, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

రౌతులపూడిలో: మండల గ్రామాల్లో ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు, స్కూల్లో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ యిటంశెట్టి సూర్యభాస్కరరావు, తహసీల్దార్ కార్యాలయంలో ఎం.సావిత్రి, జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జడ్పీటీసీ చెన్నాడ సత్తిబాబు, చైర్మన్ కొరుప్రోలు వరహాలబాబు, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పైల సాంబశివరావు, ప్రభుత్వ ఆసుపత్రిలో చైర్మన్ కైశర్ల సత్యనారాయణ శ్రీహర్ష పాఠశాలలో చైర్మన్ కొరుప్రోలు బుచ్చిబాబు నాయుడు జెండాను ఆవిష్కరించారు. పాఠశాల కార్యాలయంలో జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్లో క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు బహుమతులు అందజేశారు. కార్యక్రమాల్లో సొసైటీ అధ్యక్షుడు పల్లి సూరిబాబు, వాసిరెడ్డి భాస్కర్‌బాబు, హెచ్‌ఎం గాడి కొండబాబు, సామిన సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.



ప్రత్తిపాడు ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ జెండా ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న దృశ్యం



ప్రత్తిపాడు జడ్పీ హైస్కూల్‌లో బహుమతులు పంపిణీ చేస్తున్న జడ్జి శ్రావణ్‌కకుమార్

ప్రత్తిపాడులో: మండలంలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ కె.నాగమల్లేశ్వరరావు జెండా ఆవిష్కరణ జరిపి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ బత్తుల లోవకుమారి జెండా ఆవిష్కరణ చేయగా ఎంపీడీవో వి.రామకృష్ణ, ఎంఈవో రాజబాబు, టీడీపీ నాయకులు బత్తుల నాగార్జున చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ఇన్‌చార్జి సబ్‌రిజిస్ట్రార్ ప్రసాద్, పోలీస్‌స్టేషన్ వద్ద సీఐ అద్దంకి శ్రీనివాసరావు పతాకావిష్కరణ చేయగా ఎస్‌ఐ ఎం.అశోక్ వివరించారు. హైస్కూల్‌లో జడ్జి శ్రావణ్‌కుమార్, సర్పంచ్ యాళ్ల విశ్వేశ్వరరావు పతాకావిష్కరణ చేసి బహుమతులు పంపిణీ చేశారు. హైస్కూల్ క్రీడాకారుల కోసం మాజీ జడ్పీటీసీ రెడ్నం వెంకటేశ్వరరావు క్రీడా దుస్తులు అందజేశారు. ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ ముదునూరి లోవలక్ష్మి జెండా ఆవిష్కరణ జరిపారు. ధర్మవరం వర్తక సంఘం ఆధ్వర్యంలో 320మంది విద్యార్థులకు పలకలు పంపిణీ చేశారు.




ఏలేశ్వరం మండలంలో ఉట్టి కొడుతున్న చిన్నారులు

భక్తిశ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకలు

ఏలేశ్వరం: మండలంలో మంగళవారం కృష్ణాష్టమి వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. లింగంపర్తి గ్రామం సత్రం పంపు కాలనీలో సిద్ధివినాయక గోపాలకృష్ణ ఆలయం వద్ద శ్రీకృష్ణయాదవ సంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు జరిగాయి. పలువురు కళాకారులు తప్పెటగుళ్లు, కోలాటం, భజనలు, గోపూజ వంటి కార్యక్రమాలతో పాటు ఉట్టి కొట్టే వేడుకను నిర్వహించారు. మరోవైపు కొత్త యర్రవరం గ్రామంలోని మురళీకృష్ణ ఆలయం వద్ద మట్టే శ్రీరంగారావు, లక్ష్మీనర్సరాజు దంపతుల ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు జరిగాయి. ఆర్యవైశ్య మహిళా మండలిచే విష్ణుసహస్రనామ పారాయణం, భజనలు, విశేషార్చనలు, అభిషేకాలతో పాటు గ్రామస్తులంతా ఉట్టికొట్టే వేడుకను ఆనందోత్సాహాలతో నిర్వహించారు. ఏలేశ్వరం భాష్యం హైస్కూల్, కొత్త యర్రవరం శ్రీసూర్య విద్యా సంస్థల ప్రాంగణంలో విద్యార్థులతో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి.



సమావేశంలో మాట్లాడుతున్న సతీష్‌కుమార్

రాజీనామా చేసిన వారికి టీడీపీలో సభ్యత్వమే లేదు

రౌతులపూడి: ములగపూడిలో టీడీపీకి రాజీనామా చేసినట్టు తెలిపిన చింతకాయల వెంకట సత్యనారాయణ, కాపారపు వీరితో పాటు రాజీనామా చేసిన ఎవ్వరికి టీడీపీ సభ్యత్వం లేదని మండల అధ్యక్షులు అంకంరెడ్డి సతీష్‌కుమార్ అన్నారు. ములగపూడి మంగళవారం సర్పంచ్ గుమ్మడి అశోక్‌కుమార్‌తో కలసి విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. వరుపుల సుబ్బారావు ములగపూడికి చేస్తున్న అభివృద్ధిని చూడలేక వైసీపీతో కుమ్మక్కై అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో కిరంపూడి మార్కెట్ డైరెక్టర్ తమరాల సత్యనారాయణ, టీడీపీ గ్రామ అధ్యక్షుడు గాడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



ఏలేశ్వరంలో వంటావార్పుతో ఆందోళన చేస్తున్న కాపు సంఘం నేతలు

ముద్రగడకు మద్దతుగా కాపు నేతల ఆందోళన

ఏలేశ్వరం: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభానికి మద్దతుగా మంగళవారం ఏలేశ్వరంలో కాపు సంఘాలు ఆందోళన చేపట్టాయి. కాపు సంక్షేమ సంఘం మండల నాయకుడు గోపు వెంకట్రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన కాపు సంఘం నేతలు ముందుగా పట్టణంలో కంచాలను వాయిస్తూ నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం లింగవరం కాలనీ వద్ద ఏలేశ్వరం-యర్రవరం రహదారిపై వంటావార్పు, రాస్తారోకో నిర్వహించారు. అనంతరం వారంతా సామూహిక భోజనాలు చేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో రాయి చంటి, కంపరపు సూరిబాబు, దాడిశెట్టి వీరబాబు, పల్లెల బ్రహ్మాజీరావు, దాసరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

• సినిమా గైడ్

ఏలేశ్వరం:	
వెంకటసూర్య	లై
జయశ్రీ	నేనే రాజు నేనే మంత్రి
కత్తిపూడి:	
సత్యనారాయణ	లై
రౌతులపూడి:	
శ్రీమహాలక్ష్మి	గురు



← ధర్మవరంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

ధర్మవరంలో ముగ్గుల పోటీలు

ప్రత్తిపాడు: మండలంలోని ధర్మవరం సీతంపేట రామాయలం వద్ద మంగళవారం కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సీనియర్స్ విభాగంలో కిల్లాడి విజయ, మడబాల సూర్యచక్ర, గొనగాని కృష్ణవేణి విజేతలుగా నిలిచారు. జూనియర్స్ విభాగంలో నానిపల్లి రమ, మడబాల గౌరి, సత్యపార్వతి విజేతలుగా నిలిచారు. వీరికి గ్రామస్థులు చెరుకూరి రామకృష్ణ రాజు, గొనగాని రామ్మూర్తి, బర్ల నాగరాజు, గోవిందు, కృష్ణ, శ్రీను, నాయుడు బహుమతులు అందించారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలు స్వప్న, ధనలక్ష్మి వ్యవహరించగా కార్యక్రమంలో ప్రతిభ స్కూల్ కరస్పాండెంట్ జ్యోతుల నాగబాబు, గందాల శివ, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

డీఎస్పీకి ఉత్తమ సేవా పురస్కారం

రామచంద్రపురం: రామచంద్రపురం డీఎస్పీ ఎన్‌బీఎం మురళీ కృష్ణ ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. మంగళవారం స్వాతంత్ర్య వేడుకలలో మంత్రులు, కలెక్టర్, ఎస్పీల సమక్షంలో ఆయన ఈ పురస్కారం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు, మున్సిపల్ చైర్మన్ ఎస్.రాజగోపాల్ ఇతర నాయకులు అధికారులు డీఎస్పీని అభినందించారు.



వైభవంగా ప్రజాహిత అవార్డుల ప్రదానోత్సవం

రామచంద్రపురం: మోడరన్ విద్యాసంస్థలలో ప్రజాహిత అవార్డుల ప్రధానోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. పట్టణంలోని అన్ని బ్యాంకుల నుంచి ఒక్కొక్కరిని ఎంపికచేసి వారికి సీనియర్ సివిల్ జడ్జి నాగారెడ్డి శ్రీనివాస్, అడిషనల్ జుడీషియల్ ఫస్టక్లాస్ మెజిస్ట్రేట్ ఉషాలక్ష్మీకుమారి ప్రజాహిత అవార్డులను బహూకరించి దుశ్శాలువా జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవార్డులు ఉద్యోగుల బాధ్యతను మరింత పెంచుతాయని అన్నారు. కార్యక్రమంలో మోడరన్ అధినేత జివి రావు, ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు, అకడమిక్ డైరెక్టర్లు ఏ.రమాదేవి, ఆర్.ఉమాదేవి, కోఆర్డినేటర్లు కే.సాయిరాంచౌదరి, సీహెచ్ రాజేష్, హెచ్‌ఎం చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ తరగతి గది ప్రారంభం

ద్రాక్షారామ: హసన్‌బాద హైస్కూల్‌లో డిజిటల్ తరగతి గదిని జడ్పీటీసీ జోగా వీరభద్రరావు మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో నీటి పంపిణీ సంస్థ చైర్మన్ చింతపల్లి వీరభద్రరావు, సర్పంచ్ గొల్లపల్లి పార్వతి, ఎస్ఎంసీ చైర్మన్ వలివేటి కుమారి స్వాతి, ఎంపీటీసీ ఉంగరాల వెంకటేశ్వరావు, హెచ్‌ఎం జి.లక్ష్మి, నాగిరెడ్డి సతీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వీఆర్వోకు సేవా పురస్కారం

కె.గంగవరం: కె.గంగవరం గ్రామ పరిపాలనాధికారి డి.కృష్ణసాయి ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపికయ్యారు. కృష్ణసాయి చేసిన సేవలకు గుర్తింపుగా పురస్కారం లభించింది. మంగళవారం కాకినాడలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో రాష్ట్ర మంత్రి సేవా పురస్కారాన్ని అందజేశారు. వీఆర్వోల సంఘం నాయకులు మద్దాల బాపూజి, మాగాపు వీరభద్రరావు కృష్ణసాయిని అభినందించారు.

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ

కె.గంగవరం: గ్రామాల్లో మొక్కలు నాటడం వల్ల పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని ఆత్మ చైర్మన్ అల్లూరి దొరబాబు, టీడీపీ నాయకుడు పప్పుల వెంకన్న(శ్రీనుబాబు) అన్నారు. మంగళవారం గంగవరంలో వారు మొక్కలు నాటారు. ఎన్ఆర్‌జిఎస్, వెలుగు వారు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ పంచాయతీ స్థలాల్లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ ఎంపీడీవో గిడ్ల భీమారావు, ఎన్ఆర్‌జిఎస్ సిబ్బంది, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

● సినిమా గైడ్

రామచంద్రపురం

అన్నపూర్ణ	లై
రాజగోపాల్	పటేల్ సర్
కిషోర్	
సూర్య స్క్రీన్-1	నేనేరాజు నేనేమంత్రి
సూర్య స్క్రీన్-2	ఫిదా

ద్రాక్షారామ

శివరంజని	వాసుకి
శ్రీలక్ష్మి	నేనేరాజు నేనే మంత్రి
సూర్య	లై

మహోన్నతుల త్యాగఫలమే స్వాతంత్ర్యం

రెపరెపలాడిన జాతీయ పతాకం

రామచంద్రపురం: ఎందరో మహోన్నతుల త్యాగఫలమే నేటి ఈ స్వాతంత్ర్య ఉత్సవాలని సివిల్ జడ్జి నాగిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం స్థానిక కోర్టుల ఆవరణలో జాతీయ పతాకాన్ని సివిల్ జడ్జి శ్రీనివాస్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మెజిస్ట్రేట్ నల్లా ఉషాలక్ష్మీకుమారి, సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ కటకం లక్ష్మణ్, న్యాయవాదులు పాల్గొన్నారు. ఆర్డీవో కార్యాలయం వద్ద ఆర్డీవో కే.సుబ్బారావు పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఏవో రాయల్, ఎంఈవో ఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ ఎస్.రాజగోపాల్ నరసరాజు పతాకాన్ని ఆవిష్కరించగా వైస్‌చైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ, ప్యానల్ చైర్మన్ గంపల మల్లికార్జునరావు, ఇన్‌ఛార్జి కమీషనర్ జి రాధాకృష్ణ కార్యాలయ సిబ్బంది, కౌన్సిలర్లు పాల్గొన్నారు. డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయం వద్ద డీఎస్పీ ఎన్.మురళీకృష్ణ పతాకాన్ని ఆవిష్కరించగా సీఐ కె.శ్రీధర్‌కుమార్, ఎస్సై నాగరాజు, పీ సత్యనారాయణ, ఫణి, రాజ్‌కుమార్ పాల్గొన్నారు. బార్‌అసోసియేషన్ కార్యాలయం వద్ద అధ్యక్షుడు మాగాపు అమ్మిరాజు జాతీయ జెండాలు ఆవిష్కరించగా న్యాయవాదులు పిల్లి మురళి, దొమ్మలపాటి సత్యనారాయణ, కేవివి సత్యనారాయణ, పోనాల పద్మజ, పెమ్మిరెడ్డి సూర్యారావు, బీవీ నర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అభివృద్ధి కమిటీ చైర్మన్ పెమ్మనబోయిన సత్యనారాయణ పతాకాన్ని ఆవిష్కరించగా సూపరింటెండెంట్ ప్రవీణ్ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ ఎస్.రాజగోపాల్ పతాకాన్ని ఆవిష్కరించగా ఏఎంసీ చైర్మన్ గరిగిపాటి సూర్యనారాయణమూర్తి, పార్టీ జిల్లా కార్యదర్శి తోట బాబులు, పట్టణ అధ్యక్షుడు నందుల రాజు, మున్సిపల్‌వైస్ చైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ, తెలుగుయువత అధ్యక్షుడు పెంటపాటి శ్రీనివాస్, పిట్టా నాని, కంచుమర్తి బాబూరావు పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు. వైఎస్సాపార్టీ కార్యాలయంలో: పార్టీ పట్టణ కన్వీనర్ గాదంశెట్టి శ్రీధర్ పతాకాన్ని ఆవిష్కరించగా కౌన్సిలర్లు కుడుపూడి గణేష్, చింతపల్లి నాగేశ్వరరావు, ఇనకోడి కొండ, చింతపల్లి వెంకట్రావు, నాయకులు చింతా రామ్మోహనరెడ్డి, సత్తి శంకరరెడ్డి, పాకలపాటి గోపి తదితరులు పాల్గొన్నారు. పబ్లిక్ ఎవైర్‌నెస్ క్లబ్ ఈ ఉత్సవాన్ని శ్రీ కృత్తివెంటి క్రీడా మైదానంలో ఘనంగా నిర్వహించింది. ఎన్‌సీసీ విద్యార్థుల గౌరవవందనం అలరించింది. మోడరన్ విద్యాసంస్థలలో జివి రావు, రామానుజన్ గణిత అకాడమీ, గణితశాస్త్ర గ్రంథాలయం, మ్యూజియంలలో అధ్యక్షుడు కేవీవీ సత్యనారాయణ పతాకాన్ని ఆవిష్కరించారు. వివిఎస్ఎమ్ కళాశాలలో జరిగిన ఈవేడుకలలో గ్రంధాలయ సంస్థ జిల్లా చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి పతాకాన్ని ఆవిష్కరించారు. పిల్లావారి ఉన్నతపాఠశాలలో కౌన్సిలర్ అల్లం శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాలలో కౌన్సిలర్ మామిడి మంగరాణిలు పతాకాలను ఆవిష్కరించారు. శ్రీరాజాకక్షట్ స్కూల్, ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతిగృహాలలో మున్సిపల్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ వాడ్రేవు సాయిప్రసాద్ పతాకాలను ఆవిష్కరించారు. రత్నంపేట ప్రాథమిక పాఠశాలలలో హెచ్‌ఎం బి శివరామకృష్ణ ఆధ్వర్యంలో కౌన్సిలర్ వయిట్ల సూర్యప్రకాశరావు పతాకాన్ని ఆవిష్కరించారు. భాష్యం పాఠశాలలో ప్రిన్సిపాల్ చక్రధర్ పతాకాన్ని ఆవిష్కరించారు. చాకలిపేట మున్సిపల్ హైస్కూల్‌లో కౌన్సిలర్ కుడుపూడి లలితగణేష్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎక్సైజ్ సీఐ వి.వర్మ, నరాల సాంబమూర్తి, కాళా త్రినాద్, చింతా తాతారెడ్డి, వాసంశెట్టి బాల, రామానుజన్ అకాడమీ, జీఅనంత సత్యవతీదేవిలు బంగారు, వెండి పతకాలను అందజేశారు. శ్రీమేథాపబ్లిక్ స్కూల్‌లో మున్సిపల్ చైర్మన్ ఎస్.రాజగోపాల్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎస్‌కేపీపీ ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎం.సత్తిరాజు పతాకాన్ని ఆవిష్కరించారు. శ్రీచైతన్య టెక్నోస్కూల్‌లో ర్యాలి శ్రీనివాస్ పతాకాన్ని ఆవిష్కరించారు. శ్రీకృత్తివెంటి విద్యాసంస్థలలో డిగ్రీ ప్రిన్సిపాల్ ఎన్ సత్యనారాయణ పతాకాన్ని ఆవిష్కరించగా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి సూర్యనారాయణ, హెచ్‌ఎం ముమ్మిడి సత్యనారాయణ పాల్గొన్నారు. హైస్కూల్‌లో కౌన్సిలర్ కుడుపూడి లలితాగణేష్ పతాకాన్ని ఆవిష్కరించగా హెచ్‌ఎం జి రాజేశ్వరి, కొండపల్లి విశ్వతేజ, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కే వంశీ మోహనరెడ్డి పాల్గొన్నారు.



రామచంద్రపురంలో పతాకావిష్కరణ చేస్తున్న రాజగోపాల్

ద్రాక్షారామ: మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ వినకోటి శ్రీనివాస్ జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్ అండ్ ఆర్డీ రామకృష్ణారెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద డిప్యూటీ తహసీల్దార్ వైద్యనాద్ శర్మ జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్ఐ పద్మనాభం సిబ్బంది పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ ఏడీఏ కార్యాలయంవద్ద ఏడీఏ పీడీవీ రత్నకుమార్ జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏవో టీవీఆర్ మణిదీప్, సిబ్బంది పాల్గొన్నారు. ద్రాక్షారామ పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ సతీష్‌బాబు, సబ్‌స్టేషన్ వద్ద ఇన్‌చార్జి ఏఈ జాతీయ జెండా ఆవిష్కరించారు.వెల్ల హైస్కూల్ వద్ద జెడ్పీటీసీ జోగా వీరభద్రరావు జాతీయజెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ వినకోటి శ్రీనివాస్, సర్పంచ్ గుండుబోగుల స్వామినాయుడు, హెచ్‌ఎం పోలిశెట్టి రాంబాబు, విద్యాకమిటీ చైర్మన్ అమర వెంకటేశ్వరావు, మాజీ ఎంపీటీసీ పాముల వెంకటేశ్వరావు, గుండుబోగుల లక్ష్మణరావు పాల్గొన్నారు. కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ మండేపూడి డేవిడ్ జాతీయ జెండా ఆవిష్కరించారు. హసన్‌బాద చేనేత సహకారం సంఘం వద్ద అధ్యక్షుడు దొంతంశెట్టి విరూపాక్షం జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాగిరెడ్డి సతీష్, సర్పంచ్ గొల్లపల్లి పార్వతి పాల్గొన్నారు. ద్రాక్షారామ బోసు బొమ్మసెంటర్‌లో ఎమ్మెల్యేతోట త్రిమూర్తులు తనయుడు పృధ్వీరాజ్ జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీకోఆప్షన్ సభ్యుడు మీర్జాఖాసిం హుస్సేన్, ఉపసర్పంచ్ పోలిశెట్టి తాతబ్బాయి, ఎంపీటీసీ పలివెల పద్మ, మాజీ ఎంపీటీసీ యలమంచిలిరాజు పాల్గొన్నారు. ద్రాక్షారామ పీహెచ్‌సీ వద్ద అభివృద్ధి కమిటీ చైర్మన్ నామావెంకన్న బాబు జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి డా.అరుణ, సిబ్బంది పాల్గొన్నారు. ద్రాక్షారామ, హసన్‌బాద హైస్కూల్స్ వద్ద జడ్పీటీసీ జోగా వీరభద్రరావు జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పి.సుందరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ద్రాక్షారామలో ఎంపీడీవో కార్యాలయంలో వేడుకలు

ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు

ద్రాక్షారామ: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగావివిధ పాఠశాలల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు స్వర్ణ, రజత పతకాలు, నగదు ప్రోత్సాహకాలు అందించారు. మండలంలో వెల్ల హైస్కూల్‌లో విద్యార్థిని ఎన్.వీరసత్యదుర్గకు పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు పాముల వీరభద్రరావు, గుండుబోగుల నాగయ్యకాపులు బంగారు పతకాన్ని అందచేశారు. దూడల నాగభూషణం ప్రతిభ చూపిన విద్యార్థులకు రూ.10వేలు విలువైన బహుమతులు అందచేశారు. హసన్‌బాద హైస్కూల్‌లో పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు మాజీ ఉపసర్పంచ్ యెరుబండి సత్యన్నారాయణ వెండి నాణేలు బహూకరించారు. ద్రాక్షారామ హైస్కూల్‌లో ట్రిపుల్ ఐటీలో స్థానం సాధించిన 8మంది విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందచేశారు.



కె.గంగవరంలో ఎంపీడీవో కార్యాలయంలో జెండా వందనం

కె.గంగవరం: స్వాతంత్ర్య వేడుకలను కె.గంగవరం మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పెట్టా శ్రీనివాసరావు, ఎంఆర్‌సిలో ఎంఈవో ఏ.నాగరాజు, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ అల్లూరి లక్ష్మిదొరబాబు స్థానిక బస్‌స్టాండ్ సెంటర్‌లో కూర్మారాజు ఆధ్వర్యంలోను, శ్యాంప్రసాద్ పాఠశాల వద్ద ఎస్.ఐ. జి.నరేష్, ప్రముఖ వైద్యుడు పితాని అన్నవరం జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను వివరించారు. వివిధ గ్రామాల్లో పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు, పాఠశాలల వద్ద ఉపాధ్యాయులు, విద్యాకమిటీ చైర్మన్‌లు జెండా వందనం చేశారు. విద్యార్థులకు మిఠాయిలు పంచారు. గంగవరంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ జంగం సుజాత, ఇన్‌ఛార్జ్ ఎంపీడీవో గిడ్ల భీమారావు, మాజీ ఎంపీపీ వట్టికూటి రాజశేఖర్, అల్లూరి దొరబాబు, దంగేరు సర్పంచ్ జనిపెల్ల సాయిశ్రీనివాసు, కోటిపల్లి ఇరిగేషన్ కార్యాలయం వద్ద కూళ్ల డీసీ యనమల గోపాలకృష్ణ జెండా వందనం చేశారు. కార్యక్రమంలో కన్జర్వేన్సీ ఏఈ ఈశ్వరమణ్యం ఇతర సిబ్బంది పాల్గొన్నారు. మండల మహిళా శక్తి భవనం వద్ద వెలుగు సిబ్బంది స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పామర్రు, కుందూరు, దంగేరు, పేకేరు ప్రభుత్వాసుపత్రుల వద్ద డాక్టర్లు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు జెండా వందనాలు చేశారు. మండలంలోని సొసైటీల వద్ద సొసైటి అధ్యక్షులు, సిబ్బంది జెండా వందనం కార్యక్రమాలు నిర్వహించారు. పలు పాఠశాలల్లో విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

మధ్యాహ్నం 12గంటలకు జెండా వందనం

ఆర్యవటంలో 12గంటల సమయంలో జెండా ఆవిష్కరణ చేయడం విమర్శలకు తావిచ్చింది. ప్రజాప్రతినిధులు, నాయకుల ఆలస్యంతో మెయిన్ పాఠశాలలో 10.30గంటలకు జెండా ఆవిష్కరణ చేయగా, తరువాత అదే పాఠశాల విద్యార్థులను స్థానిక నెంబర్ వన్ పాఠశాలకు తరలించి జెండా ఆవిష్కరణ చేశారు. దీంతో 12గంటలకు గాని ఇక్కడ వేడుకలు ప్రారంభం కాలేదు. ప్రజాప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యంతో విద్యార్థులు ఎండలో పడిగాపులు కాయాల్సి వచ్చింది.

కాజులూరు: కాజులూరు మండలంలోని పలు గ్రామాల్లో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలపరిషత్, తహసీల్దార్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్ ఇతర ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులు జెండాలను ఎగురవేశారు. ఎంపీపీ యాళ్ల కృష్ణారావు, జడ్పీటీసీ యాళ్ల సూర్యప్రకాష్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. గ్రామగ్రామాన ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలతో పాటు గ్రామకూడళ్ళలో జెండా పండుగ జరుపుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంఈవో విజయలక్ష్మి, ఎస్ఐ ఎస్కే జబ్బీర్, తహసీల్దార్ ఎస్.పోతురాజు, ఎంపీడీవో నరసరావు,పాల్గొన్నారు.



కాజులూరులో ఎండలో విద్యార్థుల అవస్థలు



జాతీయ పతాకాలతో విన్యాసం చేస్తున్న విద్యార్థులు



విజయదుర్గా స్కూల్ చినకొండేపూడిలో ఐ లవ్ ఇండియా ప్రదర్శనతో ఆకట్టుకున్న విద్యార్థి

ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

దేశభక్తితో 71 స్వాతంత్ర్య దినోత్సవం



సీతానగరం: సబ్ రిజిస్ట్రారు కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న సబ్ రిజిస్ట్రార్ సిబ్బంది



రాజానగరం : మండల పరిషత్ కార్యాలయం వద్ద గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎంపీపీ

రాజానగరం: 71వ స్వాతంత్ర్య వేడుకలను మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన రాజానగరంతోపాటుగా గ్రామగ్రామాన ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా భారతదేశ స్వాతంత్ర్య సాధన కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటూ ఘన నివాళులర్పించారు. విద్యార్థులు ఆలపించిన దేశభక్తి గేయాలతో పండగ వాతావరణం సంతరించుకుంది.

అంబరాన్నంటిన సంబరాలు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన రాజానగరం, మండలంలోని గ్రామగ్రామాన మువ్వన్నెల జాతీయ జెండాలు రెపరెపలాడాయి. ఈసందర్భంగా మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ బచ్చు శ్యామలప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే పాతతుంగపాడు హైస్కూల్, మెయిన్ స్కూల్, గ్రామ పంచాయతీ కార్యాలయాలు వద్ద ఎంపీపీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ జి.అనంతలక్ష్మీ సత్యవతిదేవి, ఐసీడీఎస్ కార్యాలయం వద్ద సీడీపీవో వై.సుశీలాకుమారి, రాజానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద అభివృద్ధి కమిటీ చైర్మన్లు తోటకూర నాగేశ్వరరావు, పాలచర్ల పీహెచ్‌సీ వద్ద బత్తుల త్రిమూర్తులు, రాజానగరం, లాలాచెరువు హౌసింగ్ బోర్డు గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు, ప్రత్యేకాధికారి డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్థానిక పశువైద్యశాలలో పశువైద్యాధికారి సత్యనారాయణమూర్తి, ఏపీఈపీడీసీఎల్ కార్యాలయం వద్ద ఏఈ సుబ్రహ్మణ్యం, రాజానగరం హైస్కూల్ ప్రాంగణంలోని ఎస్సీ బాలురు కళాశాల వసతి గృహం వద్ద వార్డెన్ సీహెచ్ వెంకట్రాజు, బీసీ బాలికల వసతి గృహం వద్ద వార్డెన్ నాగదేవి, స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద ఇన్‌చార్జ్ సీఐ ముక్తేశ్వరరావు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. మండలంలోని తూర్పుగోనగూడెం ప్రాథమిక పాఠశాల వద్ద సర్పంచ్ గంగరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో టీడీపీ మండల అధ్యక్షుడు గంగిశెట్టి చంటిబాబు, సర్పంచ్‌ల సమాఖ్య మండల అధ్యక్షుడు మద్దిరెడ్డి చినవెంకటేశ్వరరావు, నాయకులు నీలపాల అరవరాజు, చిట్టిప్రోలు పద్దరాజు, దొండపాటి లాజర్, పంచాయతీ కార్యదర్శులు కె.హనుమంతరావు, సుబ్రహ్మణ్యం, కాశీ విశ్వనాథ్, టి.ప్రసాద్, వైసీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ప్రగడ చక్రధరరావు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

హైస్కూల్స్‌లో..

మండలంలోని లాలాచెరువు హౌసింగ్ బోర్డు కాలనీతోపాటుగా, జి.యర్రంపాలెం, సంపత్‌నగరం, పుణ్యక్షేత్రం, చక్రద్వారబంధం, దివాన్‌చెరువు, నరేంద్రపురం, రాజానగరం, తోకాడ గ్రామాల్లోని హైస్కూల్స్ వద్ద జడ్పీటీసీ సభ్యులు కొల్లం రత్నం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తొలుత ఆయా పాఠశాలల్లోని సరస్వతిదేవి విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

భారతీయ విద్యాభవన్‌లో..

మండలంలోని నామవరంలోని భారతీయ విద్యాభవన్ పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఓలేటి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులుచేసిన విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. చిన్నారుల ప్రదర్శనలు, జాతీయ నాయకుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో భారతీయ విద్యాభవన్స్ సంస్థల చైర్మన్ చెరుకువాడ శ్రీరంగనాథరాజు, డైరెక్టర్ బీవీ శేషగిరిరావు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గాయత్రి విద్యా సంస్థల్లో..

రాజానగరంలోని గాయత్రి జూనియర్ కళాశాల, గాయత్రీ పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు వివిధ క్రీడాపోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. విద్యా సంస్థల చైర్మన్ వీరాతి సత్తిరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గత ఏడాది ఇంటర్మీయట్ పరీక్షా ఫలితాల్లో మెరుగైన మార్కులు సాధించిన విద్యార్థులకు రూ.15వేలు నగదు ప్రోత్సాహంతోపాటు మెమెంటోలను అందచేశారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వీవీవీఎస్ఎన్ మూర్తి, ప్రిన్సిపాల్ దేవిబంగారం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బ్రిడ్జ్ కౌంటీలో...

మండలంలో చక్రద్వారబంధం గ్రామ పంచాయతీ బ్రిడ్జ్ కౌంటీలో 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బ్రిడ్జ్‌కౌంటీ మార్కెటింగ్ హెడ్ శివకృష్ణ, ప్రాజెక్టు హెడ్ మహేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టౌన్‌షిప్‌లో నివాసం ఉంటున్న కాలనీవాసులతోపాటుగా సెక్యూరిటీ సిబ్బంది ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

మువ్వన్నెల రెపరెపలు

సీతానగరం: సీతానగరంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కోరుకొండ ఉత్తరం మండలం డీఎస్పీ శ్రీనివాస్ సీతానగరం పోలీస్‌స్టేషన్ వద్ద జెండా ఎగురవేసి జెండావందనం చేశారు. అధిక సంఖ్యలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విజయదుర్గా స్కూల్‌లో..

చినకొండేపూడి విజయదుర్గా స్కూల్‌లో జెండావందనం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రకరకాల వేషధారణలతో అలరించారు. ముఖ్యంగా ఐ లవ్ ఇండియా అంటూ విష్ణు చక్రంలా కట్టుకుని పంచెకట్టుతో ఓ చిన్నారి విశేషంగా ఆకట్టుకున్నాడు. సీతానగరం సబ్‌రిజిస్ట్రారు, తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలలోను, విద్యా సంస్థలలోను స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు.

3 కి.మీ. పొడవున మువ్వన్నెల జెండా

సీతానగరం: దేశభక్తి చాటుకోవడానికి అధికారం ఉండనవసరంలేదు. దేశంపై భక్తి ఉంటేచాలు అంటున్నారు వైసీపీ మండల కన్వీనర్ డాక్టరు బాబు. 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం సీతానగరం నుంచి ముగ్గుళ్ల వరకు మువ్వన్నెల జెండాను ప్రదర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలలో దేశభక్తిని పెంపొందించాలన్న ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈకార్యక్రమానికి జక్కంపూడి విజయలక్ష్మి హాజరయ్యారు. ఈకార్యక్రమంలో తోటలో రాజా, వలవల రాజా, ముధునూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సీతానగరం పోలీస్‌స్టేషన్ వద్ద జెండా వందనం చేస్తున్న డీఎస్పీ శ్రీనివాస్, సిబ్బంది



రాజానగరం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గాంధీజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రత్యేకాధికారి




రాజానగరం: నన్నయ అనుబంధ కళాశాలల విద్యార్థుల క్రీడా విన్యాసాలు



రాజానగరం: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు బహుమతి ప్రదానం చేస్తున్న జడ్పీటీసీ సభ్యులు

గాంధీజీ నాయకత్వం దేశానికే ఆదర్శం : అక్కు వీసీ



నన్నయ వర్సిటీలో మాట్లాడుతున్న వీసీ ముత్యాలు నాయుడు

రాజానగరం: అహింసా సిద్ధాంతంలో శాంతియుతంగా ఉద్యమాన్ని నడిపిన గాంధీజీ నాయకత్వం దేశానికే ఆదర్శమని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ముర్రు ముత్యాలు నాయుడు పేర్కొన్నారు. స్వాతంత్ర్య వేడుకలను నన్నయ వర్సిటీలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన జాతీయ పతాకాన్ని వీసీ ముత్యాలునాయుడు ఆవిష్కరించారు. నన్నయ అనుబంధ కళాశాలల విద్యార్థులు ప్రదర్శించిన పలు క్రీడా విన్యాసాలు, యోగాసనాలు అందరిని అబ్బురపరిచాయి. అనంతరం వివిధ అంశాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో వర్సిటీ ప్రిన్సిపాల్ కె.సుబ్బారావు, ఎ.మట్టారెడ్డి, వి.పెర్సిస్, రిజిష్ట్రార్ టి.మురళీధర్, డీన్స్ పి.సురేష్ వర్మ, వై.శ్రీనివాసరావు, పి.వెంకటేశ్వరరావు, పి.విజయ నిర్మల, పి.సుమన్, సత్యనారాయణ, డేవిడ్, ఫణిధర్, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

హైస్కూల్ అభివృద్ధికి విరాళం

రాజానగరం: మండలంలో చక్రద్వారబంధం గ్రామంలోని హైస్కూల్ అభివృద్ధికి స్థానిక హోమియో ఫ్యాక్టరీ యాజమాన్యం రూ.40వేలు విరాళం అందజేసినట్టు హైస్కూల్ హెచ్ఎం జి.రమణబాబు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా ఈ విరాళాన్ని ప్రకటించారన్నారు. గ్రామపెద్దల నిర్ణయం మేరకు హైస్కూల్ ప్రాంగణంలో నిర్మిస్తున్న సైకిల్ షెడ్డుకు అవసరమైన ప్రహరీ నిర్మాణానికి వినియోగించనున్నట్లు చెప్పారు. ఈసందర్భంగా విద్యాభివృద్ధికి విరాళం అందించిన ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని, ఇందుకు కృషిచేసిన గ్రామపెద్దలను పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు అభినందించారు.

జక్కంపూడి విజయలక్ష్మి

అడ్డగింత



ముగ్గుళ్ల గ్రామంలో మాట్లాడుతున్న జక్కంపూడి విజయలక్ష్మి

సీతానగరం: పురుషోత్తపట్నం పంపింగ్ స్కీం ప్రారంభోత్సవం జరుగుతున్న సందర్భంగా ఆక్కడికి వెళ్లే ప్రయత్నం చేసిన వైసీపీ రాజానగరం ఇన్ చార్జి జక్కంపూడి విజయలక్ష్మిని మంగళవారం ముగ్గుళ్ల గ్రామం వద్ద పోలీసులు నిలువరించి వెనక్కు పంపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పనులు పూర్తికాకుండా హడావుడిగా ప్రారంభోత్సవాలు చేయడం దేని కోసమని ప్రశ్నించారు. పనులు పూర్తికాకుండా ప్రారంభోత్సవం ఎలా చేస్తారంటూ పురుషోత్తపట్నం బయలుదేరిన ఆమెను ముగ్గుళ్ల గ్రామం వద్ద పోలీసులు నిలువరించి వెనక్కు పంపారు. ఈకార్యక్రమంలో డాక్టరు బాబు, వలవల రాజా, ముధునూరి రామకృష్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

పుష్కరనీరు సక్రమంగా

విడుదల చేయాలి

రైతుల ఆందోళన

కోరుకొండ: పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా సక్రమంగా నీరు విడుదల కాక కోరుకొండ మండలంలో 10వేల ఎకరాల్లో ఈనాటి వరకు వరినాట్లు వేయలేదని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. పుష్కర ఆయకట్టు గ్రామాలైన నరసాపురం, గాదరాడ, జంబుపట్నం, పశ్చిమగోనగూడెం, కోరుకొండ, దోసకాయలపల్లి, బూరుగుపూడి, గుమ్ములూరు, బుచ్చింపేట గ్రామాలలో పుష్కరనీరుకోసం 20రోజులుగా రైతులు ఎదురు చూస్తున్నారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఇప్పటికే వరినాట్లు వేయడం ఆలస్యమైందని ఇంకా ఆలస్యమైతే దిగిబడి తగ్గి రైతులకు పెట్టుబడి కూడా రాదని అందువల్ల పుష్కర పిల్ల కాలువలకు తక్షణ సాగునీటిని విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ప్రారంభం కోసం 20రోజులుగా పుష్కర ఆయకట్టు రైతులను ఇబ్బందులకు గురిచేయడం ఎంతవరకు సబబని రైతులు ప్రశ్నిస్తున్నారు.

ఇప్పటికైనా పెందుర్తి వెంకటేష్ చొరవ తీసుకుని సాగునీటిని విడుదలచేయాలని రైతులు కోరుతున్నారు.



గోదావరి మాతకు పూజలుచేసి హారతులిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు



సామాన్య కార్యకర్తకు పుట్టిన రోజు శుభాకాంక్షలు చెబుతున్న చంద్రబాబు

జలసిరితో రాష్ట్రం సస్యశ్యామలం

- **28 ప్రాజెక్టులు జాతికి అంకితం చేస్తాం**
- **పట్టిసీమ, పురుషోత్తపట్నం పథకాల ద్వారా 11జిల్లాలకు సాగునీరు**
- **ప్రగతికి చిహ్నం నీరు**

సీతానగరం: జలసిరితోనే రాష్ట్రం సస్యశ్యామలమవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. మంగళవారం ఆయన పురుషోత్తపట్నంలో పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం పంపులకు స్విచ్ ఆన్ చేసి విజయవంతంగా ప్రారంభించారు. అనంతరం ఆయన గోదావరిమాతకు పూజలుచేసి, హారతి ఇచ్చారు. ఈసందర్భంగా జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు వ్యవస్థలో లోపాలను సరిచేసుకుంటూ వచ్చామన్నారు. సమాజంలో ఒడిదుడుకులు లేకుండా అభివృది పథంలో నడవాలన్నా, కరవును సమర్థవంతంగా ఎదుర్కొనడానికి నీరు అవశ్యమన్నారు. ఇందుకుగాను 28ప్రాజెక్టులను జాతికి అంకితం చేయనున్నామన్నారు. ప్రతి సంవత్సరం ఒక ప్రాజెక్టును జాతికి అంకితమిస్తోన్నామన్నారు. వర్షపునీరు భూగర్భజలాలుగా మార్చడానికి, చెరువుల పూడికతీతలు, పంటచేలలో కుంటలు తదితర కార్యక్రమాలు నిర్వహించామన్నారు. రైతు శ్రేయస్సు కోసం, రాష్ట్రాభివృద్ధి కోసం రాజీలేని పోరాటం చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో జలవనరుల శాఖా మంత్రి దేవినేని ఉమ, ఎంపీ మాగంటి మురళీమోహన్, రాజానగరం ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్, కలెక్టర్ కార్తికేయ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

స్థానిక మహిళా నేతలకు ప్రాధాన్యం

గోదావరిహారతిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్థానిక మహిళా నేతలకు ప్రాధాన్యతనిచ్చారు. సీతానగరం మండలం ఎంపీపీ చిట్టూరి శారద, జడ్పీటీసీ కాండ్రు త్రివేణి, వంగలపూడి సర్పంచ్ గద్దే శ్రీలక్ష్మిలను పిలిపించి వారితో హారతులు ఇప్పించారు. ఆయన కార్యక్రమంలో హుషారుగా ఉండడమే కాకుండా కార్యకర్తలను ఆయనే స్వయంగా పలకరించి, వారివద్ద నుంచి పుష్పగుచ్ఛాలు అందుకున్నారు. దీంతో కార్యకర్తలలో సంబరాలు మిన్నంటాయి. సామాన్యకార్యకర్త అయిన మద్దాల కొండలరావును పలకరించడమే కాకుండా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

భారీ భద్రత నడుమ పంపులు ప్రారంభించిన చంద్రబాబునాయుడు మంగళవారం పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ప్రారంభానికి రావడంతో సీతానగరం నుంచి పురుషోత్తపట్నం వరకు భారీ భద్రత ఏర్పాటుచేశారు. ప్రతి గ్రామంలోను, ప్రతి కూడలిలోను ఏటిగట్టు వెంబడి భద్రతా సిబ్బందిని ఏర్పాటుచేశారు.



కార్యకర్తలను స్వయంగా పలకరించి పుష్పగుచ్ఛాలు అందుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు



విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు

మధురపూడి విమానాశ్రయం వద్ద సీఎంకు ఘన స్వాగతం

కోరుకొండ: తూర్పుగోదావరిజిల్లా సీతానగరం మండలం పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించేందుకు మంగళవారం మధ్యాహ్నం మధురపూడి విమానాశ్రయానికి వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు విమానాశ్రయం వద్ద జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా ఆధ్వర్యంలో ఆధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన వారిలో జిల్లా ఎస్పీ విశాల్‌గున్ని, అర్బన్‌ఎస్పీ రాజకుమారి, రాజమహేంద్రవరం సబ్‌కలెక్టర్ విజయరామరాజు, నార్త్ జోన్ డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ మధుసూదనరావు, ఎస్సై మురళీమోహన్, తహసీల్దార్ రియాజ్‌హుస్సేన్, ఎంపీడీవో ఇ.మహేశ్వరరావు, రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, ఆర్‌అండ్‌బీ శాఖలకు చెందిన పలువురు అధికారులు ఉన్నారు. మంత్రులు ఎమ్మెల్యేలు సీతానగరం వద్ద ఉండటంతో అధికారులే ముఖ్యమంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. మధ్యాహ్నం ఒంటిగంటా నలభైనిమిషాలకు మధురపూడి విమానాశ్రయానికి వచ్చిన ముఖ్యమంత్రి అక్కడి నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో సీతానగరం బయలుదేరి వెళ్లారు.

అలాగే రాజానగరం నియోజకవర్గం సీతానగరం మండలం పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాన్నిమంగళవారం ప్రారంభించిన ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అక్కడనుంచి జగ్గంపేట బహిరంగ సభలో పాల్గొని సాయంత్రం 5.20 నిమిషాల సమయంలో జగ్గంపేట నుంచి హెలికాప్టర్‌లో మధురపూడి విమానాశ్రయానికి చేరుకున్నారు. అనంతరం ఆయన విమానంలో హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లారు. ఈసందర్భంగా మధురపూడి విమానాశ్రయం వద్ద ముఖ్యమంత్రికి కలెక్టర్ ఆధ్వర్యంలో అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు.



కోరుకొండ గ్రామపంచాయతీ వద్ద జాతీయపతాకాన్ని ఆవిష్కరిస్తున్న గ్రామసర్పంచ్ అన్నపూర్ణ

వాడవాడలా జెండా పండుగ

కోరుకొండ: 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లోనూ మంగళవారం స్వాతంత్ర్య వేడుకలనలు ఘనంగా నిర్వహించారు.

నరసాపురంలో..

కోరుకొండ మండలం నరసాపురం గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ నొక్కి అప్పారావు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లాపరిషత్ హైస్కూల్ వద్ద ఎంపీటీసీ సభ్యుడు రాయిపాటి సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఉత్తమ విద్యార్థులకు పుల్లెపు రామారావు స్మారక బహుమతులను అందజేశారు. అదేవిధంగా అదర్శ ప్రాథమిక పాఠశాల వద్ద స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం సాయిబాబ్జీ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మరోప్రాథమిక పాఠశాల వద్ద సర్పంచ్ నొక్కి అప్పారావు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు.

కోరుకొండలో..

కోరుకొండ గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ కటకం అన్నపూర్ణ జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. కోరుకొండ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో సంఘ అధ్యక్షుడు నాగా రమేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కోరుకొండ షిరిడీసాయి విద్యానికేతన్ నందు ఎంపీడీవో ఇ.మహేశ్వరరావు విద్యార్థులకు బహుమతులను అందజేశారు. దాసరి అరవాలమ్మ డిగ్రీ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ మార్కండేయులు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో కరస్పాండెంట్ దాసరి సత్యానందం విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు.

బూరుగుపూడిలో..

కోరుకొండ మండలం బూరుగుపూడిలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం వద్ద ఆ సంఘం అధ్యక్షుడు కంటే నాగకేశవరావు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు.

దోసకాయలపల్లిలో..

దోసకాయలపల్లిలో గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ కర్రి సూర్యకుమారి జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు.



నరసాపురం జెడ్పీ హైస్కూల్ వద్ద స్వాతంత్ర్య వేడుకల దృశ్యం



కోరుకొండ సొసైటీ వద్ద స్వాతంత్ర్య వేడుకలలో పాల్గొన్న సొసైటీ సభ్యులు

● సినిమా గైడ్

సీతానగరం:
గీతా బాలాజీ : నక్షత్రం
రామదుర్గ : పటేల్ సార్
కోరుకొండ:
రామకృష్ణ : నేనే రాజు నేనే మంత్రి, జయ జానకీ నాయక

జాతీయ షటిల్ బ్యాడ్మింటన్ కోచ్‌గా భద్రం నియామకం

రాజమహేంద్రవరం అర్బన్: జాతీయ షటిల్ బ్యాడ్మింటన్ కోచ్‌గా రాజమహేంద్రవరానికి చెందిన నాగులకొండ భద్రం నియమితులయ్యారు. ఆలిండియా అధ్యక్షుడు బిశ్వంత్‌శర్మ ఈ మేరకు భద్రాన్ని కోచ్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జాతీయస్థాయిలో మొత్తం 15మందిని కోచ్‌లుగా ఎంపిక చేయగా వారిలో భద్రం ఒకరు. రాష్ట్ర అధ్యక్షుడు పున్నయ్యచౌదరి సహకారంతో ఈ నియామకం జరిగింది. జాతీయ కోచ్‌గా నియమితులైన భద్రాన్ని రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, జిల్లా సంఘం అధ్యక్షుడు తేతలి నారాయణరెడ్డి, ఉపాధ్యక్షురాలు కొడాలి తనూజ, చీఫ్ పేట్రన్ కేశవభట్ల శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

వ్యక్తిపై బ్లేడ్‌తో దాడి

రాజమహేంద్రవరం సిటీ: కోటగుమ్మం అండర్ గ్రౌండ్ సమీపంలో ఒకవ్యక్తిపై ఇద్దరు యువకులు బ్లేడ్‌తో దాడి చేసి గాయపరిచారు. మున్సిపల్ కాలనీకి చెందిన రతన్ ముగియ అనే వ్యక్తి కోల్ కత్తా నుంచి రాజమహేంద్రవరం వచ్చి ఇక్కడ స్థిరపడి జీవిస్తున్నాడు. మెయిన్‌రోడ్‌లో ఒక షాపులో పనిచేస్తున్నాడు.సోమవారం రాత్రి పని ముగించుకుని ఇంటికి వెళ్తుండగా అండర్ గ్రౌండ్ వద్ద దీపక్, అనిల్ అనే ఇద్దరు యువకులు బైక్‌పై వచ్చి బ్లేడ్‌తో దాడి చేసి పరారయ్యారు. బాధితుడు ప్రభత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

రెండుబైక్‌లు ఢీ - నలుగురికి గాయాలు

రాజమహేంద్రవరం సిటీ: సెంట్రల్ జైల్ రోడ్డులోని ఎస్పీ బంగ్లా సమీపంలో మంగళవారం రెండు బైక్‌లు ఢీకొన్న సంఘటనలో నలుగురు గాయపడ్డారు. లాలాచెరువు హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన రావిపాటి రవితేజ జాంపేట ఏఆర్ గ్రౌండ్స్ నుంచి బైక్‌పై లాలాచెరువు వెళ్తున్నాడు. అదే సమయంలో కొవ్వూరుకు చెందిన గిరిజాల వాసు, అతడి భార్య విజయ, కుమార్తె స్పందన ముగ్గురు ఒకేబైక్‌పై సెంట్రల్ జైల్ రోడ్డులో వస్తున్నారు. ఎస్పీ బంగ్లా ఎదురుగాఉన్న మలుపువద్ద రెండుబైక్‌లు ఢీకొన్నాయి. ఈఘటనలో నలుగురు గాయపడ్డారు. వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

వ్యక్తిపై దాడి

రాజమహేంద్రవరం సిటీ: కంభం సత్రం వీధిలో శ్రీమాల్ రతన్ జైన్ షాపులో పనిచేస్తున్న యువకుడు ఆ షాపు యజమానిపై దాడి చేసి గాయపరిచాడు. వన్ టౌన్ పోలీసుల కథనం ప్రకారం.. నరేంద్ర కుమార్ అనే యువకుడు షాపులో సామాన్లు దొంగిలిస్తుండగా యజమాని రతన్ జైన్ అడ్డుకున్నాడు. దీంతో ఆ యువకుడు అతడితో గొడవపడి దాడిచేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్‌షాక్‌తో మహిళకు గాయాలు

రాజమహేంద్రవరంసిటీ: సాయిదుర్గానగర్‌లో ఇంటి వరండాను శుభ్రం చేస్తున్న ఒక మహిళ విద్యుత్‌షాక్‌కు గురై తీవ్రంగా గాయపడింది. యాంత్ర వీర వెంకటసత్యవతి అనే మహిళ తన ఇంటి వరండాను నీళ్లతో శుభ్రం చేస్తుండగా విద్యుత్ వైర్లు తగిలి షాక్‌కు గురై గాయపడింది. దీంతో ఆమెను బంధువులు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

● సినిమా గైడ్

అశోక	నేనే రాజు నేనే మంత్రి
స్వామి	జయజానకి నాయక
గీతా అప్సర	జయజానకి నాయక
కుమారి	ఫిదా
నాగదేవి	లై
శ్రీ శివజ్యోతి	జయజానకి నాయక..
రంభ	గౌతమ్‌నంద
ఊర్వశి	లై
మేనక	నిన్ను కోరి
అనూశ్రీ(సాయికృష్ణ)	లై
సూర్యప్యాలెస్	నేనే రాజు నేనే మంత్రి
సూర్యమినీ	టాయిలెట్
శ్యామల	నేనే రాజు నేనే మంత్రి
రాజా	లై

రైతుబజార్లకు కర్నూలు ఉల్లి సరఫరా

రాజమహేంద్రవరం అర్బన్: ఉల్లిపాయల ధరలు భారీగా పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వం ధరల నియంత్రణ చర్యలకు శ్రీకారం చుట్టింది. ఇందులోభాగంగా కర్నూలు నుంచి ఉల్లిపాయలను రప్పించి ఇక్కడి రైతుబజార్లకు సరఫరా చేస్తున్నారు. మంగళవారం ఒక లారీలో 474 బస్తాల ఉల్లిపాయలు తీసుకొచ్చారు. వీటిని నగరంలోని ఏడు రైతుబజార్లకు పంపిణీ చేశారు. బుధవారం నుంచి కిలో ఉల్లి రూ.21కు విక్రయించనున్నారు. ధరల నియంత్రణలో భాగంగా జిల్లా ఉన్నతాధికారులు ఈ మేరకు చర్యలు తీసుకుంటున్నారని రైతు బజార్ల జిల్లా ప్రత్యేకాధికారి బి.రామచంద్రరావు తెలిపారు.



కర్నూలు ఉల్లిపాయల లోడులు దించుతున్న దృశ్యం

20న బ్రాహ్మణ వధూవరుల వివాహ పరిచయ వేదిక

దేవీచౌక్: నగరంలోని ఆర్యాపురం సత్యనారాయణస్వామి ఆలయంలో ఈనెల 20న ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంటనుంచి సాయంత్రం 5గంటల వరకూ రాష్ట్రస్థాయి బ్రాహ్మణ వదూవరుల వివాహ పరిచయ వేదికను నిర్వహిస్తున్నామని 'శ్రీవేదగాయత్రి బ్రాహ్మణ వివాహ సమాచార కేంద్రాల సమాఖ్య సంయుక్త కార్యద ర్శి ఈమని వెంకటహనుమంత్‌శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

గోదావరి సిటీ: స్థానిక విజయాటాకీస్ పక్కన ఉన్న ఎల్ఐసీ మెయిన్ బ్రాంచి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. బ్రాంచి మేనేజర్ ఎంఏ సుబ్రహ్మణ్యం జాతీయపతాకాన్ని ఆవిష్కరించి ఏజెంట్లను సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. ఎందరో మహనీయుల త్యాగాల ఫలమే స్వాతంత్ర్యమన్నారు. బ్రాంచి పరిధిలో ప్రతిభ కనబరిచిన 36మంది ఏజంట్లను సత్కరించారు. కార్యక్రమంలో ఏబీఎం ఆగస్టీన్, డెవలప్‌మెంట్ ఆఫీసర్స్ సత్యనారాయణ, సూర్యనారాయణ ఏజెంట్స్ పాల్గొన్నారు.

దేవిచౌక్: కందుకూరి వీరేశలింగం ఆస్తిక కళాశాలలో ప్రిన్సిపాల్ అబ్బిరెడ్డి పేరయ్యనాయుడు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు.

ముళ్లమాధవ్ ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ముళ్లమాదవ్ జాతీయ జెండా ఆవిష్కరించారు.

సీతంపేట గ్రంథాలయ ఆవరణలో జరిగిన వేడుకల్లో సీసీసీ ఛానల్ ఎండీ పంతం కొండలరావు ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు.

ఆదిత్య డిగ్రీకళాశాల, మహిళా డిగ్రీకళాశాలల సంయుక్త నిర్వహణలో విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్‌పీ గంగిరెడ్డి పతాకావిష్కరణ గావించారు. ప్రిన్సిపాల్స్ కె.సి.సాగర్, సిహెచ్.ఫణికుమార్, ఎస్ఎస్ రెహమాన్, డైరెక్టర్ ఎ.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

● రెండో డివిజన్‌లో..

రెండో డివిజన్‌లో నారాయణపురం నగర పాలక సంస్థ పాఠశాలలో కార్పోరేటర్‌పితాని లక్ష్మీకుటుంబరావు ఆధ్వర్యంలో స్వతంత్ర్య వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

నారాయణపురంలోని బ్రిలియంట్ స్కూల్‌లో ప్రిన్సిపల్ పరిమి త్యాగరాజ్ ఆధ్వర్యంలో స్వతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు. 31వ డివిజన్‌లో బీసీ సంక్షేమ సంఘం నగర ప్రధాన కార్యదర్శి మహమ్మద్‌మున్నా జాంపేట సెంటర్ వద్ద జాతీయ జెండా ఎగురవేసి వందన సమర్పణ చేసారు. 3వ వార్డు నెహ్రూనగర్ నగరపాలక సంస్థ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమానికి వైసీపీ ఫ్లోర్‌లీడర్ మేడపాటి షర్మిలారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకావిష్కరణ చేశారు. హెచ్‌ఎం కెవివి. సత్యనారాయణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కంబాలపేటలో పీసీసీ జాయింట్ సెక్రటరీ ఉసుమర్తి ఆనంద్ ఆధ్వర్యంలో జరిగిన స్వతంత్ర్య వేడుకల్లో త్రీటౌన్ సీఐ మారుతీరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ప్రతిభగల విద్యార్థికి నగదు బహుమతి

రాజమహేంద్రవరంసిటీ: రాజమహేంద్రవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకల్లో ప్రతిభగల విద్యార్థికి నగదు బహుమతిని రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి అందజేశారు. తొలుతగా ఆయన జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కొత్తపల్లి వీర్రాజు ముగ్గురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.పది వేల చొప్పున ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థినికి నగదు బహుమతి అందిస్తున్న గోరంట్ల



ఉత్సవంలో కాళికా, శక్తి ట్రూప్ వేషధారణలు

కోలాహలంగా శ్రీవిజయ పైడిమాంబ జాతర

గోదావరి సిటీ: కంబాలచెరువువద్ద ప్రసిద్ధి గాంచిన గ్రామదేవత శ్రీవిజయపైడిమాంబ అమ్మవారి జాతర మంగళవారం కోలాహలంగా జరిగింది. ఉదయం పదిగంటలకు అమ్మవారి ఆలయంనుంచి జాతర ప్రారంభమై సాయంత్రం వరకు కంబాలచెరువు, రామచంద్రరావుపేట వీధుల్లో గరగలు, తీన్‌మార్(డప్పు వాయిద్యాలు), శక్తి ట్రూప్ కాళికా వేషధారణ, 11 రకాల విచిత్ర వేషధారణలు వేశారు. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రెసిడెంట్ జాగు వెంకటరమణ, కార్యదర్శి సత్తి శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ కొప్పిశెట్టి సుధాకర్, ఉర్లంకల లోకేష్, సహాయ కార్యదర్శి చెల్లుబోయిన గంగాధర్, ట్రెజరర్ ఎం.వెంకటేశ్వరరావు, అంకం సురేష్‌కుమార్, గౌరవ అధ్యక్షుడు నమ్మి శంకర్ కుమార్, పుచ్చకాయల సుబ్రహ్మణ్యం, లంకనరసింహమూర్తి, లాయర్ హరి, హనుమాన్‌శెట్టి పాల్గొన్నారు.

కంబాలపార్కులో 70ఏళ్లు నిండిన వాకర్స్‌కి సన్మానం

గోదావరి సిటీ: కంబాలపార్కులో 70 ఏళ్లు పూర్తయిన సీనియర్ వాకర్స్‌ని సన్మానించారు. కంబాలవాకర్స్ కమిటీఆధ్వర్యంలో 70వ స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్, ఎలక్ట్ గవర్నర్, కంబాలపార్కు వాకర్స్ కమిటీ వ్యవస్థాపకులు కొవ్విడి సాయికుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. సీనియర్ వాకర్స్ కేఎస్ ప్రకాశరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా బళ్లా మల్లిఖార్జునరావు కేక్ కట్‌చేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ వాకర్స్ కె.ఎస్ప్రకాశరావు, నందివాడ నారాయణమూర్తి, సీహెచ్ వెంకటేశ్వరరావు, బీవీ మల్లిఖార్జునరావు, బీఎస్ ప్రకాశరావు, అచ్చుతం, ఎ.లక్ష్మిలను పూలమాలతో ఘనంగా సత్కరించారు. సెటిల్ టోర్నమెంట్‌లో సీనియర్స్ విభాగంలో విన్న ర్స్ ఎస్.శివశంకర్, సింహాలను రన్నర్స్ కె.గణేష్‌బాబు, సీహెచ్ వీర్రాజులను రన్నర్స్ సీహెచ్ వెంకటేశ్వరరావు, పి.పూర్ణచంద్రరావులను అతిథులు సత్కరించారు. కంబాలపార్కు కమిటీ అధ్యక్షుడు ఆముదాన ఆనంద్ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సిద్ధివినాయక్ ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుడు బండారు మధుసూదనరావు, వాకర్స్ మాజీ అధ్యక్షుడు తోట గోవిందరాజు, యోగా సభ్యులు, మహిళావాకర్స్, రమేష్, సాంబమూర్తి, లింగయ్య, అప్పారావు, శ్రీనుమూర్తి, సురేష్ పాల్గొన్నారు.



70ఏళ్లు పూర్తయిన సీనియర్ వాకర్స్‌ని సత్కరించిన దృశ్యం

రైతు బజార్లలో కూరగాయల ధరలు

15-8-2017 రేట్లు రూ.(కిలో)

ఉల్లిపాయలు	24-00
టమాట	42-00
వంకాయలు (నలుపు, గులాబి)	28-00
తెల్ల వంకాయలు	32-00
దొమ్మేరు వంకాయలు	36-00
పచ్చిమిర్చి	24-00
బెండకాయలు	18-00
కాకరకాయలు	24-00
బీరకాయలు	18-00
క్యాబేజీ	18-00
క్యారెట్	28-00
దొండకాయలు	20-00
బంగాళాదుంపలు	11-00
గోరుచిక్కుడు	24-00
దోసకాయలు	16-00
ఆనబకాయ	13-00
పొట్లకాయి	12-00
అరటికాయలు	6-00
చిక్కుళ్లు	64-00
చేమదుంపలు	28-00
చిలకడదుంపలు	32-00
పెండలం	22 --00
కంద	22-00
ములక్కాడ	5-00
బీట్‌రూట్	30-00
కీర దోస	24-00
బీన్స్ కాయలు	54-00
బీన్స్ గింజలు	42-00
బొబ్బర్లు	26-00
అల్లం	52-00
మామిడికాయ	6-00
క్యాప్సికమ్	54-00
కొత్తిమీర కట్ట (హైబ్రిడ్)	12-00
ఆకుకూరలు (3 కట్టలు)	9-00

-రాజమహేంద్రవరం అర్బన్

నవభారత నిర్మాణం కోసం ప్రజలంతా కలసిరావాలి: ఎమ్మెల్యే ఆకుల

రాజమహేంద్రవరం అర్బన్: ప్రధాని మోదీ పిలుపుమేరకు నవభారత నిర్మాణం కోసం ప్రజలంతా కలసిరావాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణ అన్నారు. మంగళవారం స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా పలుచోట్ల జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పార్టీ పిలుపుమేరకు యువకులతో భారీ ఎత్తున తిరంగ యాత్ర నిర్వహించారు. బీజేపీ నాయకులు క్షత్రియ బాలసుబ్రహ్మణ్యసింగ్, అయ్యల గోపి, లాల్‌బహదూర్‌శాస్త్రి, నీరుకొండ వీరన్నచౌదరి, ఎన్ఎస్ఎస్ చంద్రశేఖర్, క్రొవ్విడి సురేష్, నాళం పద్మశ్రీ, అడ్డాల ఆదినారాయణ, ఎస్.కృష్ణార్జునచౌదరి, ఎస్‌వి రాణి, రౌతు వాసు, ఆరిపాక లావణ్య పాల్గొన్నారు.


సిటీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే..

రాజమహేంద్రవరం సిటీ: తెల్లదొరల పాలన నుంచి పోరాడి సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకుంటూ దేశాన్ని ప్రగతిపథంలో నడిపించాలంటే యువత భాగస్వామ్యం కావాలని, వారి చేతుల్లోనే దేశ భవిష్యత్ ఉందని పలువురు ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవం రాజమహేంద్రవరంలోని మంగళవారం ఘనంగా జరిగింది.

● రాజమహేంద్రవరం నగరపాలక సంస్థలో..

నగరపాలక సంస్థ కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని నగర మేయర్ పంతం రజనీ శేషసాయి ఎగురవేశారు. దీనికి ఎంపీ మాగంటి మురళీమోహన్, ఎమ్మెల్యేలు డాక్టర్ ఆకుల సత్యనారాయణ, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, గుడా చైర్మన్ గన్నికృష్ణ, కమిషనర్ విజయరామరాజు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ దేశాన్ని గౌరవించి, ఈ దేశ భవిష్యత్‌ను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిపౌరుడిపై ఉందన్నారు. ఎంపీ మురళీమోహన్ మాట్లాడుతూ దేశాభివృద్ధికి అందరం సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమసమాజ స్థాపనకు సంపూర్ణ అక్షరాస్యతకు నగరాభివృద్ధికి అందరూ కృషి చేయాలని గోరంట్ల అన్నారు. స్వాతంత్ర్య ఫలాలను పరిరక్షించుకోవాలని గన్నికృష్ణ పిలుపునిచ్చారు. స్వచ్ఛసర్వేక్షణ్‌లో నగరాన్ని అభివృద్ధి పరిచే దిశగా అందరూ పనిచేయాలని కమిషనర్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వాసిరెడ్డి రాంబాబు, ఫ్లోర్ లీడర్లు వర్రే శ్రీనివాసరావు, షర్మిలారెడ్డి, టీడీపీ, వైసీపీ, బీజేపీ, స్వతంత్ర కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

● టీడీపీ కార్యాలయంలో...

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జాతీయ పతాకాన్ని రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఎగురవేశారు. అనంతరం మేయర్ పంతం రజనీ శేషసాయి, ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, గుడా చైర్మన్ గన్నికృష్ణలతో కలసి స్థానిక గోకవరం బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. పలు సెంటర్లలో ఆటో, ట్యాక్సీ, భవననిర్మాణ కార్మిక సంఘాలు ఏర్పాటు చేసిన జాతీయ పతాకాలను వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు రెడ్డి మణి, కురగంటి సతీష్, ఆదిరెడ్డి వాసు, మేరపురెడ్డి రామకృష్ణ, కార్పొరేటర్లు కడలి రామకృష్ణ, కోరుమిల్లి విజయశేఖర్, పాలిక శ్రీను, పెనుగొండ విజయభారతి, రెడ్డి పార్వతి, కోసూరి చండీప్రియ పాల్గొన్నారు.

● మాజీ కౌన్సిలర్ల సమాఖ్య ఆధ్వర్యంలో గౌతమా ఘాట్ అయ్యప్పస్వామి ఆలయ సమీపంలో స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించారు. జాతీయపతాకాన్ని సంఘ అధ్యక్షుడు పొలసానపల్లిహనుమంతరావు ఆవిష్కరించారు.

● బీవీఎం స్కూల్‌లో స్వాతంత్ర్య వేడుకలు జరిగాయి. జాతీయ పతాకాన్ని పాఠశాల కార్యవర్గ అధ్యక్షులు మార్నేని రామూర్తి, కరస్పాండెంట్ చింతల ఉదయ శంకర్ ఆవిష్కరించారు. కమిటీ సభ్యులు ఏఎస్ఆర్ ప్రభు దేశ నాయకుల త్యాగాలను వివరించారు. డాక్టర్ కల్నాధభట్ల సత్యనారాయణ, పూర్వపు విద్యార్థులు డాక్టర్ అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

● నేషనల్ సీనియర్ బేసిక్ స్కూల్‌లో జాతీయ పతాకాన్ని కార్పొరేటర్ మజ్జి నూకరత్నం ఆవిష్కరించారు. ఈవో సత్యవాణి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం బెన్సన్, స్కూల్ మాజీ చైర్మన్ మజ్జిఅప్పారావు పాల్గొన్నారు.

● నగరంలోని పలు ప్రాంతాల్లో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. శాటిలైట్ సిటీలో పేద విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పలకలు పంపిణీ చేశారు. హార్లిక్స్ ఫ్యాక్టరీ, వీఎల్‌పురం, ఏవీ అప్పారావు రోడ్‌లోని పలు కార్మికుల సంఘాలు ఏర్పాటు చేసిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. గొర్రెల రమణ, రెడ్డి రాజు, రుంకాని వెంకటేశ్వరరావు, బూరాడ భవానీ శంకర్, కడితి జోగారావు, బొచ్చా శ్రీను, ఉమామహేశ్వరరావు, లచ్చిరెడ్డి వాసు తదితరులు పాల్గొన్నారు.

● ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకల్లో శేషయ్యమెట్ట వద్ద ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని ఆ సంఘం జిల్లా నాయకులు దొమ్మేటి సోమశంకరరావు ఆవిష్కరించారు. మార్గాని రామకృష్ణగౌడ్, నరవ గోపాలకృష్ణ, బిల్డర్ చిన్నా, అప్పారావు, దొమ్మేటి నాగరాజు పాల్గొన్నారు.


సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగిస్తున్న అర్బన్ ఎస్పీ

● స్థానిక గోకవరం బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు జరిగాయి. ఎస్సీ హక్కుల పరిరక్షణ సొసైటీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాము బాబూరావు జాతీయ పతాకాన్ని ఎగుర వేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. తాళ్లూరు బాబూ రాజేంద్రప్రసాద్, కోరుకొండ చిరంజీవి, ఉసురుమర్తి రామారావు, గన్నెయ్య, తుపాకుల ప్రసాద్, గిరిధర్, నిర్మల, ప్రశాంతి, ఆనంద్‌కుమార్, ఛటర్జీ, కుమార్‌బాబు పాల్గొన్నారు.

● వైసీపీ కార్యాలయంలో..


జాంపేటలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని ఆ పార్టీ నగర కోఆర్డినేటర్ రౌతు సూర్యప్రకాశరావు ఆవిష్కరించారు. గ్రేటర్ అధ్యక్షుడు దుర్గేష్, ఫ్లోర్ లీడర్ షర్మిలారెడ్డి, వైసీపీ కార్పొరేటర్లు పాల్గొన్నారు. 44వ డివిజన్‌లో వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ సభ్యుడు మాసా రామ్‌జోగ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. షర్మిలారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

● ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రంలో..

గోదావరి సిటీ: ఎందరో దేశ నాయకుల త్యాగఫలమే స్వాతంత్ర్యమని 13వ వార్డు కార్పొరేటర్ పాలక శ్రీను అన్నారు. స్థానిక అంబేద్కర్‌నగర్ ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రంలో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాలిక శ్రీను జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మరోముఖ్యఅతిథిగా ఏడీఎమ్‌హెచ్‌వో డాక్టర్ కోమల విచ్చేశారు. నగరంలోని 8ఆరోగ్యకేంద్రాల మెడికల్ ఆఫీసర్స్, ఏఎన్ఎమ్‌లు, ధనుష్ ఇన్ఫోటెక్ రిజనల్ మేనేజర్ పి.నారాయణరావు, ఐటీ ఇన్‌చార్జ్ ఎండీ రఫీ ఏరియా మేనేజర్స్, ఎ.వీరబాబు, జి.రవికుమార్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హరిణి, టీఎంసీ పి.రవి పాల్గొన్నారు.

● రాయల్‌సిటీలో..

హుకుంపేట తూర్పు రైల్వేస్టేషన్ ఎదుట గల రాయల్ సిటీ టౌన్‌షిప్‌లో స్వాతంత్ర్య వేడుకలు జరిగాయి. రాయల్ సిటీ వెల్ఫేర్ అసోషియేషన్ ఉపాధ్యక్షుడు శ్రీనివాసమూర్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరిం చి కార్యక్రమం ప్రారంభించారు. అసోసియేషన్ సెక్రటరీ నరేన్ మాట్లాడారు. జాయింట్ సెక్రటరీ బాలాజీ పాల్గొన్నారు.


ప్రశంసాపత్రం అందజేస్తున్న అర్బన్ ఎస్పీ రాజకుమారి

స్వాతంత్ర్య వేడుకల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు

● రాజమహేంద్రవరం డిగ్రీ, పీజీ కళాశాలలో...

గోదావరి సిటీ: ప్రాథమిక హక్కులను ఎవ్వరూ దుర్వినియోగం చేయకూడదని హక్కుల ప్రాముఖ్యాన్ని డాక్టర్ కర్రి రామారెడ్డి తెలిపారు. రాజమహేంద్రవరం జూనియర్ డిగ్రీ, పీజీ కళాశాలలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల చైర్మన్ డాక్టర్ కర్రి రామారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సభాధ్యక్షుడు కళాశాల వ్యవస్థాపక కార్యదర్శి టీకే విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ స్త్రీలకు ఉన్న స్వేచ్ఛ అన్ని రంగాల్లో ఉద్యోగావకాశాల ప్రాముఖ్యాన్ని తెలిపారు. అనంతరం మేజర్ బల్లా సత్యవాణి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నాళం రజని, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వై.రామారావు మాట్లాడారు.

● బీజేపీ ఆధ్వర్యంలో..

రాజమహేంద్రవరం అర్బన్: 47వ డివిజన్‌లోని సిద్ధార్థనగర్‌లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యురాలు రేలంగి శ్రీదేవి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు జరిగాయి.


కార్పొరేషన్ కార్యాలయంలో మాట్లాడుతున్న కమిషనర్ విజయరామరాజు

● ప్రభుత్వ ఆర్ట్సు కళాశాలలో..

ఆర్ట్సు కళాశాలలో జరిగిన వేడుకలకు కళాశాల విద్య కమిషనర్ జీఎస్ పండాదాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎన్‌సీసీ విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.డేవిడ్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు. 2018లో నిర్వహించనున్న పునరుత్పాదక పరిశోధన,విద్య అనే అంశంపై అంతర్జాతీయ సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని కళాశాల విద్యకమిషనర్ ఆవిష్కరించారు. బ్లాకు ప్లాంటేషన్‌లో మొక్కనాటారు.

గాంధీపురం, శ్రీరామ్‌నగర్‌ల్లోని శ్రీ గౌతమి విద్యాసంస్థ స్కూల్ ప్రాంగణాల్లో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. గాంధీపురం క్యాంపస్‌కు డాక్టర్ బులుసు వెంకట సత్యనారాయణమూర్తి, శ్రీరామ్‌నగర్ క్యాంపస్‌కు డాక్టర్ ధూళిపాళ మహదేవమణి ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయపతాకాలను ఆవిష్కరించారు. శ్రీగౌతమి విద్యాసంస్థల కరస్పాండెంట్ సుంకర రవికుమార్ మాట్లాడారు. విద్యార్థులు వివిధ దేశభక్తి గేయాలను, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు.

● బీజేపీ ప్రధాన కార్యాలయంలో..

గోకవరం బస్టాండులోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో అర్బన్ జిల్లా అధ్యక్షుడు బొమ్ముల దత్తు జాతీయ జెండా ఆవిష్కరించారు. విశిష్ట అతిథిగా బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర కార్యవర్గసభ్యురాలు రేలంగి శ్రీదేవి, ప్రధాన కార్యదర్శులు అడబాల రామకృష్ణారావు, బూర రామచంద్రరావు, సీనియర్ నాయకులు ధార్వాడ రామకృష్ణ, సత్తి మూలారెడ్డి, ఎనుముల రంగబాబు పాల్గొన్నారు. 25వ డివిజన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు ముఖ్య అతిథిగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఎందరో మహానుభావుల త్యాగఫలితం

రాజమహేంద్రవరం అర్బన్: ఎందరో మహానుభావుల త్యాగఫలితంగా స్వాతంత్ర్యం వచ్చిందని, ఇది మనకు గర్వకారణమని సబ్‌కలెక్టర్ వి.విజయ్‌రామరాజు అన్నారు. నగరంలో స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం వేడుకగా జరిగాయి. సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సబ్‌కలెక్టర్ విజయ్‌రామరాజు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అసిస్టెంట్ కలెక్టర్ ఆనంద్, కార్యాలయం సిబ్బంది గిరీష్, ప్రభాకర్, వెంకట్రావు పాల్గొన్నారు. ఆనం కళాకేంద్రంలోని సమాచారశాఖ సహాయ సంచాలకుల కార్యాలయంలో ఇన్‌ఛార్జి ఏడీ జె.వెంకటేశ్వరరావు జాతీయజెండాను ఎగురవేశారు. పబ్లిసిటీ అసిస్టెంట్ ఎ.సాయిబాబా, హెచ్‌వీ రమేష్ పాల్గొన్నారు. రాజమహేంద్రవరంలోని కళాశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకుల కార్యాలయంలో జాతీయజెండాను ఎగురవేశారు. ప్రాంతీయ సంయుక్త సంచాలకులు డాక్టర్ కె.ప్రమీల పాల్గొన్నారు. 21వ డివిజన్ చించినాడ తాతాజీ ఆధ్వర్యంలో జాతిపిత గాంధీ విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించారు. ముత్యసత్తిబాబు, మయలవరపు సుబ్బారావు, గ్రంధి భాస్కరరావు, వాకచర్ల గోపి పాల్గొన్నారు. జాంపేట కోపరేటివ్ అర్బన్ బ్యాంకు వద్ద బ్యాంకు చైర్మన్ బొమ్మ రాజ్‌కుమార్ జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. బ్యాంకువైస్‌చైర్మన్ జామిశెట్టి గాంధీ, రొబ్బి విజయశేఖర్, కనకం అమరనాథ్, ద్వార పార్వతి సుందరి, శీలా రఘుబాబు, కొమ్మన వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. జెండా పంజా రోడ్డుపార్కులో మహాత్మాగాంధీ సేవా సమితి అధ్యక్షుడు లోక శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథి రామినీడి మురళి జెండా ఆవిష్కరించారు.

మెయిన్‌రోడ్డులోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఛాంబర్ అధ్యక్షులు బూర్లగడ్డ వెంకట సుబ్బరాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గౌరవ కార్యదర్శి కాలెపు రామచంద్రరావు, ఏపీ రాష్ట్ర ఫెడరేషన్ ఆఫ్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కన్వీనర్ అశోక్ కుమార్ జైన్, నందెపు శ్రీనివాస్, దొండపాటి సత్యంబాబు, వెత్సా బాబ్జీ, కొత్త బాలమురళీకృష్ణ పాల్గొన్నారు. శ్రీవెంకటేశ్వరా జనరల్ మార్కెట్‌లో ఎస్‌వీజీ మార్కెట్ అధ్యక్షుడు నందెపు శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మార్కెట్ కార్యదర్శి గ్రంధి రామకృష్ణ, అశోక్‌కుమార్ జైన్, బూర్లగడ్డ వెంకట సుబ్బరాయుడు, గ్రంధి పిచ్చయ్య, మద్దాల రవిశంకర్ పాల్గొన్నారు. పందిరి మహదేవుడు కోటిలింగాలసత్రంలో కార్పొరేటర్ మర్రి దుర్గా శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొనగా సత్రం సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి జీవీఎ్‌ఎస్ఆర్ సుబ్రహ్మణ్యం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సత్రం ప్రధాన అధ్యాపకులు పొక్కులూరి శ్రీరామచంద్రమూర్తి, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు. రాజమహేంద్రి జూనియర్ డిగ్రీ, పీజీ కళాశాలలో చైర్మన్ డాక్టర్ కర్రి రామారెడ్డి జాతీయ పతాకం ఆవిష్కరించారు. కళాశాల వ్యవస్థాపక కార్యదర్శి టీకే విశ్వేశ్వరరెడ్డి సభకు అధ్యక్షత వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నాళం రజనీ, మేజర్ చల్లా సత్యవతి పాల్గొన్నారు. కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు గోలి రవి ఆధ్వర్యంలో జరిగిన వేడుకలో సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎన్‌వీ శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అబ్దుల్ షరీఫ్, నల్లబాటి శ్యాం, బాలేపల్లి మురళి, కొల్లిమిల్లి రఘు, కిషోర్‌కుమార్ జైన్ పాల్గొన్నారు. బాబానగర్, దానవాయిపేట, లిటిల్ ఛాంప్స్ భాష్యం స్కూల్‌లో స్వాతంత్ర్య చిన్నారుల వేషధారణలు ఆకట్టుకున్నాయి.


ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావుకు స్వీట్ తినిపిస్తున్న రూరల్ ఎమ్మెల్యే

జాతీయ షటిల్ బ్యాడ్మింటన్ కోచ్‌గా భద్రం నియామకం

రాజమహేంద్రవరం అర్బన్: జాతీయ షటిల్ బ్యాడ్మింటన్ కోచ్‌గా రాజమహేంద్రవరానికి చెందిన నాగులకొండ భద్రం నియమితులయ్యారు. ఆలిండియా అధ్యక్షుడు బిశ్వంత్‌శర్మ ఈ మేరకు భద్రాన్ని కోచ్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జాతీయస్థాయిలో మొత్తం 15మందిని కోచ్‌లుగా ఎంపిక చేయగా వారిలో భద్రం ఒకరు. రాష్ట్ర అధ్యక్షుడు పున్నయ్యచౌదరి సహకారంతో ఈ నియామకం జరిగింది. జాతీయ కోచ్‌గా నియమితులైన భద్రాన్ని రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, జిల్లా సంఘం అధ్యక్షుడు తేతలి నారాయణరెడ్డి, ఉపాధ్యక్షురాలు కొడాలి తనూజ, చీఫ్ పేట్రన్ కేశవభట్ల శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

వ్యక్తిపై బ్లేడ్‌తో దాడి

రాజమహేంద్రవరం సిటీ: కోటగుమ్మం అండర్ గ్రౌండ్ సమీపంలో ఒకవ్యక్తిపై ఇద్దరు యువకులు బ్లేడ్‌తో దాడి చేసి గాయపరిచారు. మున్సిపల్ కాలనీకి చెందిన రతన్ ముగియ అనే వ్యక్తి కోల్ కత్తా నుంచి రాజమహేంద్రవరం వచ్చి ఇక్కడ స్థిరపడి జీవిస్తున్నాడు. మెయిన్‌రోడ్‌లో ఒక షాపులో పనిచేస్తున్నాడు.సోమవారం రాత్రి పని ముగించుకుని ఇంటికి వెళ్తుండగా అండర్ గ్రౌండ్ వద్ద దీపక్, అనిల్ అనే ఇద్దరు యువకులు బైక్‌పై వచ్చి బ్లేడ్‌తో దాడి చేసి పరారయ్యారు. బాధితుడు ప్రభత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

రైతుబజార్లకు కర్నూలు ఉల్లి సరఫరా

రాజమహేంద్రవరం అర్బన్: ఉల్లిపాయల ధరలు భారీగా పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వం ధరల నియంత్రణ చర్యలకు శ్రీకారం చుట్టింది. ఇందులోభాగంగా కర్నూలు నుంచి ఉల్లిపాయలను రప్పించి ఇక్కడి రైతుబజార్లకు సరఫరా చేస్తున్నారు. మంగళవారం ఒక లారీలో 474 బస్తాల ఉల్లిపాయలు తీసుకొచ్చారు. వీటిని నగరంలోని ఏడు రైతుబజార్లకు పంపిణీ చేశారు. బుధవారం నుంచి కిలో ఉల్లి రూ.21కు విక్రయించనున్నారు. ధరల నియంత్రణలో భాగంగా జిల్లా ఉన్నతాధికారులు ఈ మేరకు చర్యలు తీసుకుంటున్నారని రైతు బజార్ల జిల్లా ప్రత్యేకాధికారి బి.రామచంద్రరావు తెలిపారు.



కర్నూలు ఉల్లిపాయల లోడులు దించుతున్న దృశ్యం

20న బ్రాహ్మణ వధూవరుల వివాహ పరిచయ వేదిక

దేవీచౌక్:నగరంలోని ఆర్యాపురం సత్యనారాయణస్వామి ఆలయంలో ఈనెల 20న ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంటనుంచి సాయంత్రం 5గంటల వరకూ రాష్ట్రస్థాయి బ్రాహ్మణ వధూవరుల వివాహ పరిచయ వేదికను నిర్వహిస్తున్నామని 'శ్రీవేదగాయత్రి బ్రాహ్మణ వివాహ సమాచార కేంద్రాల సమాఖ్య సంయుక్త కార్యద ర్శి ఈమని వెంకటహనుమంత్‌శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రెండుబైక్‌లు ఢీ - నలుగురికి గాయాలు

రాజమహేంద్రవరం సిటీ: సెంట్రల్ జైల్ రోడ్డులోని ఎస్పీ బంగ్లా సమీపంలో మంగళవారం రెండు బైక్‌లు ఢీకొన్న సంఘటనలో నలుగురు గాయపడ్డారు. లాలాచెరువు హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన రావిపాటి రవితేజ జాంపేట ఏఆర్ గ్రౌండ్స్ నుంచి బైక్‌పై లాలాచెరువు వెళ్తున్నాడు. అదే సమయంలో కొవ్వూరుకు చెందిన గిరిజాల వాసు, అతడి భార్య విజయ, కుమార్తె స్పందన ముగ్గురు ఒకేబైక్‌పై సెంట్రల్ జైల్ రోడ్డులో వస్తున్నారు. ఎస్పీ బంగ్లా ఎదురుగాఉన్న మలుపువద్ద రెండుబైక్‌లు ఢీకొన్నాయి. ఈఘటనలో నలుగురు గాయపడ్డారు. వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

గోదావరి సిటీ: స్థానిక విజయాటాకీస్ పక్కన ఉన్న ఎల్‌ఐసీ మెయిన్ బ్రాంచి స్వా తంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. బ్రాంచి మేనేజర్ ఎంఎ సుబ్రహ్మణ్యం జాతీయపతాకాన్ని ఆవిష్కరించి ఏజెంట్లను సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. ఎం దరో మహనీయుల త్యాగాల ఫలమే స్వా తంత్ర్యమన్నారు. బ్రాంచి పరిధిలో ప్రతిభ కనబరిచిన 36మంది ఏజంట్లను సత్కరించారు. కార్యక్రమంలో ఏబీఎం ఆగస్టీన్, డెవలప్‌మెంట్ ఆఫీసర్స్ సత్యనారాయణ, సూర్యనారాయణ ఏజెంట్స్ పాల్గొన్నారు.

దేవిచౌక్: కందుకూరి వీరేశలింగం ఆస్తిక కళాశాలలో ప్రిన్సిపాల్ అబ్బిరెడ్డి పేరయ్యనాయుడు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు.

ముళ్లమాధవ్ ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ముళ్లమాధవ్ జాతీయ జెండా ఆవిష్కరించారు.

సీతంపేట గ్రంథాలయ ఆవరణలో జరిగిన వేడుకల్లో సీసీసీ ఛానల్ ఎండీ పంతం కొండలరావు ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు.

ఆదిత్య డిగ్రీకళాశాల, మహిళా డిగ్రీకళాశాలల సంయుక్త నిర్వహణలో విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్‌పీ గంగిరెడ్డి పతాకావిష్కరణ గావించారు. ప్రిన్సిపాల్స్ కె.సి.సాగర్, సిహెచ్.ఫణికుమార్, ఎస్ఎస్ రెహమాన్, డైరెక్టర్ ఎ.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

● రెండో డివిజన్‌లో..

రెండో డివిజన్‌లో నారాయణపురం నగరపాలక సంస్థ పాఠశాలలో కార్పోరేటర్‌పితాని లక్ష్మీకుటుంబరావు ఆధ్వర్యంలో స్వతంత్ర్య వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

నారాయణపురంలోని బ్రిలియంట్ స్కూల్‌లో ప్రిన్సిపల్ పరిమి త్యాగరాజ్ ఆధ్వర్యంలో స్వతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు. 31వ డివిజన్‌లో బీసీ సంక్షేమ సంఘం నగర ప్రధాన కార్యదర్శి మహమ్మద్‌మున్నా జాంపేట సెంటర్ వద్ద జాతీయ జెండా ఎగురవేసి వందన సమర్పణ చేసారు. 3వ వార్డు నెహ్రూనగర్ నగరపాలక సంస్థ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమానికి వైసీపీ ఫ్లోర్‌లీడర్ మేడపాటి షర్మిలారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకావిష్కరణ చేశారు. హెచ్ఎం కెవివి. సత్యనారాయణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కంబాలపేటలో పీసీసీ జాయింట్ సెక్రటరీ ఉసుమర్తి ఆనంద్ ఆధ్వర్యంలో జరిగిన స్వతంత్ర్య వేడుకల్లో త్రీటౌన్ సీఐ మారుతీరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

వ్యక్తిపై దాడి

రాజమహేంద్రవరం సిటీ: కంభం సత్రం వీధిలో శ్రీమాల్ రతన్ జైన్ షాపులో పనిచేస్తున్న యువకుడు ఆ షాపు యజమానిపై దాడి చేసి గాయపరిచాడు. వన్ టౌన్ పోలీసుల కథనం ప్రకారం.. నరేంద్ర కుమార్ అనే యువకుడు షాపులో సామాన్లు దొంగిలిస్తుండగా యజమాని రతన్ జైన్ అడ్డుకున్నాడు. దీంతో ఆ యువకుడు అతడితో గొడవపడి దాడిచేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రతిభగల విద్యార్థికి నగదు బహుమతి

రాజమహేంద్రవరంసిటీ: రాజమహేంద్రవరం ప్రభు త్వ జూనియర్ కళాశాలలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకల్లో ప్రతిభగల విద్యార్థికి నగదు బహుమతిని రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి అందజేశారు. తొలుతగా ఆయన జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కొత్తపల్లి వీర్రాజు ముగ్గురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.పది వేల చొప్పున ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థినికి నగదు బహుమతి అందిస్తున్న గోరంట్ల



ఉత్సవంలో కాళికా, శక్తి ట్రూప్ వేషధారణలు

కోలాహలంగా శ్రీవిజయ పైడిమాంబ జాతర

గోదావరి సిటీ: కంబాలచెరువువద్ద ప్రసిద్ధి గాంచిన గ్రామదేవత శ్రీవిజయపైడిమాంబ అమ్మవారి జాతర మంగళవారం కోలాహలంగా జరిగింది. ఉదయం పదిగంటలకు అమ్మవారి ఆలయంనుంచి జాతర ప్రారంభమై సాయంత్రం వరకు కంబాలచెరువు, రామచంద్రరావుపేట వీధుల్లో గరగలు, తీన్‌మార్(డప్పు వాయిద్యాలు), శక్తి ట్రూప్ కాళికా వేషధారణ, 11 రకాల విచిత్ర వేషధారణలు వేశారు. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రెసిడెంట్ జాగు వెంకటరమణ, కార్యదర్శి సత్తి శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ కొప్పిశెట్టి సుధాకర్, ఉర్లంకల లోకేష్, సహాయ కార్యదర్శి చెల్లుబోయిన గంగాధర్, ట్రెజరర్ ఎం.వెంకటేశ్వరరావు, అంకం సురేష్‌కుమార్, గౌరవ అధ్యక్షుడు నమ్మి శంకర్ కుమార్, పుచ్చకాయల సుబ్రహ్మణ్యం, లంకనరసింహమూర్తి, లాయర్ హరి, హనుమాన్‌శెట్టి పాల్గొన్నారు.

విద్యుత్‌షాక్‌తో మహిళకు గాయాలు

రాజమహేంద్రవరంసిటీ: సాయిదుర్గానగర్‌లో ఇంటి వరండాను శుభ్రం చేస్తున్న ఒక మహిళ విద్యుత్‌షాక్‌కు గురై తీవ్రంగా గాయపడింది. యాండ్ర వీర వెంకటసత్యవతి అనే మహిళ తన ఇంటి వరండాను నీళ్లతో శుభ్రం చేస్తుండగా విద్యుత్ వైర్లు తగిలి షాక్‌కు గురై గాయపడింది. దీంతో ఆమెను బంధువులు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

రైతు బజార్లలో కూరగాయల ధరలు

15-8-2017 రేట్లు రూ.(కిలో)

ఉల్లిపాయలు	24-00
టమాట	42-00
వంకాయలు (నలుపు, గులాబి)	28-00
తెల్ల వంకాయలు	32-00
దొమ్మేరు వంకాయలు	36-00
పచ్చిమిర్చి	24-00
బెండకాయలు	18-00
కాకరకాయలు	24-00
బీరకాయలు	18-00
క్యాబేజీ	18-00
క్యారెట్	28-00
దొండకాయలు	20-00
బంగాళాదుంపలు	11-00
గోరుచిక్కుడు	24-00
దోసకాయలు	16-00
ఆనబకాయ	13-00
పొట్లకాయి	12-00
అరటికాయలు	6-00
చిక్కుళ్లు	64-00
చేమదుంపలు	28-00
చిలకడదుంపలు	32-00
పెండలం	22 --00
కంద	22-00
ములక్కాడ	5-00
బీట్‌రూట్	30-00
కీర దోస	24-00
బీన్స్ కాయలు	54-00
బీన్స్ గింజలు	42-00
బొబ్బర్లు	26-00
అల్లం	52-00
మామిడికాయ	6-00
క్యాప్సికమ్	54-00
కొత్తిమీర కట్ట (హైబ్రిడ్)	12-00
ఆకుకూరలు (3 కట్టలు)	9-00

-రాజమహేంద్రవరం అర్బన్

కంబాలపార్కులో 70ఏళ్లు నిండిన వాకర్స్‌కి సన్మానం

గోదావరి సిటీ: కంబాలపార్కులో 70 ఏళ్లు పూర్తయిన సీనియర్ వాకర్స్‌ని సన్మానించారు. కంబాలవాకర్స్ కమిటీఆధ్వర్యంలో 70వ స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్, ఎలక్ట్ గవర్నర్, కంబాలపార్కు వాకర్స్ కమిటీ వ్యవస్థాపకులు కొవ్విడి సాయికుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. సీనియర్ వాకర్స్ కేఎస్ ప్రకాశరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా బళ్లా మల్లిఖార్జునరావు కేక్ కట్‌చేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ వాకర్స్ కె.ఎస్‌ప్రకాశరావు, నందివాడ నారాయణమూర్తి, సీహెచ్ వెంకటేశ్వరరావు, బీవీ మల్లిఖార్జునరావు, బీఎస్ ప్రకాశరావు, అచ్చుతం, ఎ.లక్ష్మిలను పూలమాలతో ఘనంగా సత్కరించారు. సెటిల్ టోర్నమెంట్‌లో సీనియర్స్ విభాగంలో విన్న ర్స్ ఎస్.శివశంకర్, సింహాలను రన్నర్స్ కె.గణేష్‌బాబు, సీహెచ్ వీర్రాజులను రన్నర్స్ సీహెచ్ వెంకటేశ్వరరావు, పి.పూర్ణచంద్రరావులను అతిథులు సత్కరించారు. కంబాలపార్కు కమిటీ అధ్యక్షుడు ఆముదాన ఆనంద్ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సిద్ధివినాయక్ ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుడు బండారు మధుసూదనరావు, వాకర్స్ మాజీ అధ్యక్షుడు తోట గోవిందరాజు, యోగా సభ్యులు, మహిళావాకర్స్, రమేష్, సాంబమూర్తి, లింగయ్య, అప్పారావు, శ్రీనుమూర్తి, సురేష్ పాల్గొన్నారు.



70ఏళ్లు పూర్తయిన సీనియర్ వాకర్స్‌ని సత్కరించిన దృశ్యం

● సినిమా గైడ్

అశోక	నేనే రాజు నేనే మంత్రి
స్వామి	జయజానకి నాయక
గీతా అప్సర	జయజానకి నాయక
కుమారి	ఫిదా
నాగదేవి	లై
శ్రీ శివజ్యోతి	జయజానకి నాయక..
రంభ	గౌతమ్‌నంద
ఊర్వశి	లై
మేనక	నిన్ను కోరి
అనూశ్రీ(సాయికృష్ణ)	లై
సూర్యప్యాలెస్	నేనే రాజు నేనే మంత్రి
సూర్యమినీ	టాయిలెట్
శ్యామల	నేనే రాజు నేనే మంత్రి
రాజా	లై

హైస్కూలుకు కుర్చీల బహూకరణ



అంతర్వేది: సఖినేటిపల్లి మండలం రామేశ్వరం హైస్కూలులో పూర్వ విద్యార్థులు కుర్చీలను బహూకరించారు. 2010-11 పూర్వ విద్యార్థులు సాధనాల రాజేష్, రేకపల్లి నరేష్, చింతలపల్లి రాజేష్, ఫణీంద్రమహేష్, దుర్గాప్రసాద్ పాలగోని తదితరులు కుర్చీలను స్కూలుకు బహూకరించారు. కార్యక్రమంలో బళ్ల రాము, యెనుముల సుబ్బారావు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



సఖినేటిపల్లిలో జాతీయ జెండాను ఎగుర వేస్తున్న దృశ్యం



మలికిపురం మండల పరిషత్ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ గంగాభవాని



మలికిపురంలో జెండా ఎగురవేస్తున్న ఎస్ఐ

ఘనంగా మువ్వన్నెల జెండా రెపరెపలు



కూనవరం హైస్కూలులో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న రాజోలు ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు



రాజోలులో న్యాయస్థానాల సముదాయంలో జాతీయజెండా ఆవిష్కరిస్తున్న సీనియర్ సివిల్‌జడ్జి ఐ.కరుణకుమార్

అంతర్వేది: సఖినేటిపల్లి మండలంలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. సఖినేటిపల్లి ఎంపీడీవో కార్యాలయం, తహసీల్దార్, పోలీస్‌స్టేషన్ తదితర కార్యాలయాల్లో పలువురు అధికారులు జెండా ఆవిష్కరణ చేశారు. అదేవిధంగా 16 గ్రామాల్లో ఉన్న పంచాయతీల వద్ద సర్పంచ్‌ల అధ్యక్షతన జెండా ఆవిష్కరణ చేశారు. పాఠశాలల్లో స్వాతంత్ర్య వేడుకలను నిర్వహించారు. రామేశ్వరం, సఖినేటిపల్లి, గొంది, మోరి, కేశవదాసుపాలెం, అంతర్వేది, అంతర్వేది దేవస్థానం, పల్లిపాలెం తదితర హైస్కూలులో జెండా ఆవిష్కరణలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పప్పుల లక్ష్మీసరస్వతి, జడ్పీటీసీ రావి అలేంద్రమణి, ఎంపీడీవో వరప్రసాద్‌బాబు, తహసీల్దార్ సుధాకరరాజు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

మలికిపురంలో: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మువ్వెన్నల జెండా రెపరెపలాడింది. పలు పాఠశాలల విద్యార్థులు జాతీయ పతాకం చేతబూని ప్రదర్శన నిర్వహించారు. మలికిపురం మండల పరిషత్ కార్యాలయం, భూపతివారిపాఠశాలలో ఎంపీపీ గంగాభవానీ జెండా ఎగుర వేశారు. మలికిపురం పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ కె.విజయబాబు, మలికిపురంలో రోటరీక్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు గుబ్బల బాబ్జీ, మలికిపురం పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ కాకి లక్ష్మీదేవీలతోపాటు మండలంలోని పంచాయతీల వద్ద ఆయా సర్పంచ్‌లు, పాఠశాలల వద్ద ఎంపీటీసీ సభ్యులు జాతీయ పతాకం ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీవో పీవీఎస్ఎస్ ప్రసాద్, తహసీల్దార్ జి.శేషగిరిరావు, వివిధ గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు. పాఠశాలల వద్ద విద్యార్థులకు బహుమతులతోపాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. దిండిలో సర్పంచ్ బందెల పద్మ విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. కేశనపల్లి సొసైటీ వద్ద డీసీసీబీ డైరెక్టర్ అడబాల నగేష్ జాతీయ పతాకం ఎగురవేయగా, సహకార సంఘాల వద్ద ఆయా సంఘాల అధ్యక్షులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

రాజోలులో: మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కూనవరం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాజోలు ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీపీ అనుచూరి సునీత అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కూనవరం హైస్కూలుకు ఆటస్థలం లేకపోవడంతో పంచాయతీ స్థలాన్ని కేటాయించేలా కృషి చేసిన ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు, సర్పంచ్ వెంకటేశ్వరరావు, వార్డు సభ్యులకు, గ్రామస్థులకు ప్రధానోపాధ్యాయుడు పట్టా భాస్కరరావు కృతజ్ఞతలు తెలిపారు. రాజోలులో న్యాయస్థానాల సముదాయంలో సీనియర్ సివిల్ జడ్జి ఐ.కరుణకుమార్ జాతీయ జెండా ఆవిష్కరించారు. రాజోలు సర్కిల్ పోలీస్‌స్టేషన్ కార్యాలయంలో సీఐ కె.క్రిష్టోఫర్, శివకోడు నారాయణ విద్యా సంస్థల ప్రాంగణంలో రాజోలు ఎస్ఐ ఎస్.లక్ష్మణరావు, సోంపల్లి చిల్డ్రన్స్ పబ్లిక్ స్కూలులో సర్పంచ్ పొలమూరి శ్యాంబాబు, పొన్నమండ జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ పిల్లి సత్యవతి, మెరకపాలెంలో పంచాయతీ కార్యాలయం వద్ద ఉపసర్పంచ్ అడబాల సత్యరమేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో గోదావరి డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ భూపతిరాజు ఈశ్వరరాజువర్మ, సర్పంచ్‌లు కలిగిత వెంకటేశ్వరరావు, అనుచూరి పురుషోత్తమ్, ఎంపీటీసీ కుసుమ భగవాన్‌దాసు, టీడీపీ రాజోలు మండల అధ్యక్షుడు కోళ్ల వెంకన్న, ప్రధాన కార్యదర్శి కట్టా సూరిబాబు, మాజీ ఎంపీపీ పిల్లి శ్రీరామ్మూర్తి, కాండ్రేగుల రామకృష్ణ, ఏఎంసీ డైరెక్టర్ కేసరి మునీశ్వరరావు, మట్టా రాజబాబు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యా కమిటీ సభ్యులు, సొసైటీ అధ్యక్షుడు గుబ్బల శ్రీనివాస్, సర్పంచ్ ఉండ్రు అమ్మాజీ, తాటికాయల అయ్యప్పనాయుడు, మద్దుల రాధాకృష్ణ, ఆరుమిల్లి సూర్యప్రకాశరావు, నేదునూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



చింతలమోరిలో జెండా ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే రాపాక



సివిల్స్‌కు ఎంపికైన ఫణీంద్రను సన్మానించిన గ్రామస్తులు

రాజోలు: సివిల్స్‌కు ఎంపికైన అయినవిల్లి మండలం శానపల్లిలంకకు చెందిన విశ్వప్రగడ ఫణీంద్ర దంపతులను కడలి ప్రాథమిక సహకార సంఘం కార్యాలయం వద్ద మంగళవారం కడలి గ్రామస్తులు సన్మానించారు. ఫణీంద్ర తాతయ్య కాదంబరి కనకరాజు స్వగృహానికి వచ్చిన సందర్భంగా ఫణీంద్ర దంపతులను మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరీదేవి, సీనియర్ న్యాయవాది పొన్నాడ హనుమంతరావు, సర్పంచ్ వడ్డి సత్యం, డాక్టర్ కాశీభట్ల సీతారామయ్య దుశ్శాలువా కప్పి పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ రాజోలు మండల ఉపాధ్యక్షుడు వడ్లమూడి ప్రకాష్, మాజీ సర్పంచ్ మేడిది శేషగిరిరావు, విప్పర్తి మహేష్, గుబ్బల వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సహకాలు

మామిడికుదురు: మామిడికుదురు ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థి కటికరెడ్డి గంగాధరరావు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న గంగాధరరావు స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా రూ.15వేలను 16 మంది విద్యార్థులకు అందజేశారు.

నాగేశ్వరరావుకు ఆర్థికసాయం

అంతర్వేది: గొందిలో అనారోగ్యంతో బాధపడుతున్న మేడిచర్ల నాగేశ్వరరావుకు ప్రశాంత్ యూత్ సభ్యులు మంగళవారం రూ.10,500 ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో దొండపాటి అర్జునరావు, వెంకట్, ఆకన బాబ్జీ, గుబ్బల ఏసు, గండు ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.



నాగేశ్వరరావుకు ఆర్థికసాయం అందజేస్తున్న దృశ్యం

• సినిమా గైడ్

మలికిపురం:

వెంకటనారాయణ	లై
శంకర్	నేనే రాజు నేనే మంత్రి
పద్మజ	జయ జానకి నాయక
సత్యజ్యోతి	గౌతమ్‌నంద

లక్కవరం:

వేణుగోపాల	గౌతమ్‌నంద

సినీనటుడు శ్రీహరి జయంతి వేడుకలు



అంబాజీపేట: సినీనటుడు శ్రీహరి 54వ జయంతి వేడుకలను అంబాజీపేటలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అంబాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న శ్రీహరి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు యూత్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళుర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ కూతురు పేరున సేవలందించిన ఘనత శ్రీహరికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ దొమ్మేటి సాయికృష్ణ, గంటి శ్రీరామచంద్రమూర్తి, పత్తి దత్తుడు, శిరిగినీడి వెంకటేశ్వరరావు, అరిగెల సుమన్, సుదాబత్తుల రాము, గోదాసి బాబి, రోళ్ళ కృష్ణ, పోలిశెటివ్వ ప్రసాద్, కలిగినీడి రఘు, అరిగెల బాబి, యర్రంశెట్టి జగదీష్, శిరగం జగత్, సుదాబత్తుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య వేడుకల్లో సత్యదేవుని ప్రచార రథం



అన్నవరం: కాకినాడలో జరిగిన స్వాతంత్ర్య వేడుకలలో సత్యదేవుని ప్రచారరథం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పలు శాఖల శకటాలతో జరిగిన వేడుకలకు రత్నగిరి నుంచి పీఆర్వో తులారాముడు ఆధ్వర్యంలో వేద పండితులు, దేవస్థానం సిబ్బంది హాజరయ్యారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి కళా వెంకట్రావు తులా రాముడుకు మెమెంటో అందజేశారు.

● మినీ ఇంటర్వ్యూ



మండలాభివృద్ధికి కృషి చేస్తున్నాం

ఎంపీపీ సంబారు సత్యవాణి

● **మండలాభివృద్ధికి ఏం చర్యలు చేపట్టారు?**

మండలంలో సుమారు రూ.40కోట్లతో రోడ్లు నిర్మాణం చేపడుతున్నాం. ఇప్పటికే పలు గ్రామాల్లో రోడ్లు నిర్మాణం జరుగుతుంది.

● **సంక్షేమ కార్యక్రమాలు పరిస్థితి ఏమిటి?**

అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలను అందిస్తున్నాం. రానివారికి ఈ ఏడాది అందించేందుకు చర్యలు చేపట్టాం.

● **దీపం పథకం క్రింది ఎన్ని గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు?**

మండలంలోని 16పంచాయతీలో 5వేల దీపం కనెక్షన్లను అర్హులైన వారందరికి అందించాం. రానివారికి ప్రస్తుతం ఇచ్చేందుకు చర్యలు చేపట్టాం.

● కోటనందూరు

దాతల సహకారంతో పాఠశాలల అభివృద్ధి

కోటనందూరు: పాఠశాలల అభివృద్ధిలో దాతల సహకారం అభినందనీయమని ఎంపీపీ సంబారు సత్యవాణి, వైస్ ఎంపీపీ గాడి రాజుబాబు అన్నారు. మంగళవారం బిళ్ళనందూరు పాఠశాలలో వరసిద్ధి వినాయక యువజన సంఘం ఏర్పాటు చేసిన సరస్వతీ దేవి వివేకానంద విగ్రహం షటిల్ కోర్టును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలు అభివృద్ధిలో ప్రభుత్వానికి ప్రజలు సహకరించి మరింత అభివృద్ధి పర్చాలన్నారు. అలాగే శ్రీవరసిద్ధి వినాయక యువజన సంఘం సేవలు అభినందనీయమని కొనియాడారు. సుమారు రూ.లక్షలతో పాఠశాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ లగుడు శివకుమారి నీటిసంఘం అధ్యక్షుడు బైలపూడి శ్రీరామ్మూర్తి, సుర్ల సత్తిబాబు, బొత్సా నాగేశ్వరరావు, లగు డు శ్రీనువాస్, కర్రి మురళీకృష్ణ, మారుతీ రావు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ పాల్గొన్నారు.

● సినిమా గైడ్

తుని:

శ్రీరామ	డీజే
వీరరాజు	ఫిదా
శ్రీనివాస	నక్షత్రం

పాయకరావుపేట:

గౌతమ్	దర్శకుడు
చిత్రమందిర్	రాధ
సాయిమహల్	గౌతమ్‌నంద
సూర్యమహల్	నక్షత్రం
శ్రీ శ్రీలక్ష్మి	ఫిదా

రెపరెపలాడిన మువ్వన్నెల జాతీయ పతాకం


జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాజా


జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న యనమల కృష్ణుడు


తాండవ షుగర్ ఫ్యాక్టరీలో పతాకావిష్కరిస్తున్న చైర్మన్ లోవరాజు

తుని: 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలో వాడవాడల మువ్వెన్నల జెండా రెపరెపలాడింది. స్థానిక మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య వేడుకలలో మార్కెట్ కమిటి చైర్మన్ యనమల కృష్ణుడు జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే స్థానిక రాజా హైస్కూల్, రాజా జూనియర్ కళాశాలలో, రాజీవ్ గృహకల్ప సముదాయంలో జరిగిన వేడుకల్లో పాల్గొని జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ యినుగంటి సత్యనారాయణ, వైస్ చైర్మన్ కుచ్చర్లపాటి జగన్నాధరాజు, కౌన్సిలర్లు మళ్ల గణేష్, జల్లు వాసు, సిద్ధాంతపు సత్తిబాబు, కుక్కడపు బాలాజీ, దిబ్బ అనంత లక్ష్మీ, ఆడారి పద్మ, కొండవీటి రామలింగేశ్వరరావు, శిల్పరశెట్టి జగన్మోహన్, దిబ్బ శ్రీను, కూరపాటి రఘు, గెడ్డమూరి శివ, కాంతారావు పాల్గొన్నారు. తాండవ షుగర్ ఫ్యాక్టరీలో చైర్మన్ సుర్ల లోవరాజు జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎండీ వివిఎస్ నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు. ఏరియాసుపత్రి అభివృద్ధి కమిటి చైర్మన్ పోల్నాటి శేషగిరిరావు జెండాను ఎగురవేసారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ లక్ష్మణ్‌రావు, డాక్టర్లు పి.రమేష్, బూడిద వీరభద్రరావు, మళ్ల గణేష్, గోరింట రమేష్ సిబ్బంది పాల్గొన్నారు. ఎమ్మెల్యే దాడిశెట్టి రామలింగేశ్వరరావు శ్రీవిద్యా పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో సంస్థ అధినేత దాడిశెట్టి విష్ణు చక్రం, ఆచంట నరసయ్య పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ యినుగంటి సత్యనారాయణ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏ.వెంకట్రావు, డీఈ శ్రీనివాస ప్రసాద్, కౌన్సిలర్లు షేక్ వల్లీ, షేక్ సుబానీ వల్లీ, రాపేటి సూరిబాబు, బంగారు సింహచలం, బోడపాటి నాగమణి, కొండవీటి రాధిక, మళ్ల గణేష్, జల్లు వాసు పాల్గొన్నారు. స్థానిక వీరవరపుపేటలో అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ ఉద్యానవన శాఖ డైరెక్టర్ చోడ్రాజు సత్యకృష్ణంరాజు జాతీయజెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణాధ్యక్షుడు ఈమని అనంత శేషగిరి, ఆకెళ్ల శాస్త్రీ, పుల్లం రాజు, నారాయణాచార్యులు, బి.కృష్ణంరాజు, ప్రగడ చక్రరావు, ప్రగడ ఈశ్వరరావు, బాలరాజు, గడ్డియ్య, కాశీ, దారబాబు, పులగా ఈశ్వరరావు పాల్గొన్నారు. జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఎం.నూకరత్నం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. జడ్పీటీసీ జువ్వల వెంకటలక్ష్మీ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఏఎంసీ చైర్మన్ యనమల కృష్ణుడుని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ యినుగంటి సత్యనారాయణ తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు కోరుకొండ సత్యనారాయణ, ఆంజనేయప్రసాద్ పాల్గొన్నారు. శ్రీప్రకాష్ విద్యాసంస్థల్లో పట్టణ సీఐ వి.శ్రీనివాస్ జెండాను ఎగురవేశారు. దేశప్రగతికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎం.డీ.ఇబ్రహీం, రాంకుమార్, హెచ్.ఎం.సీతారాజి మాధవి సీతారత్నం, సత్యవర్ధిని, ఎం.శ్రీనివాస్ పాల్గొన్నారు. లయోల విద్యాసంస్థల్లో కరస్పాండెంట్ దండెం రామకృష్ణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో దండెం రామచంద్రరావు, మధుసూదన్, కృష్ణ పాల్గొన్నారు. రవీంద్రభారతీలో రూరల్ ఎస్సై కె.సుధాకర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. స్వాతంత్ర్య నాయకుల స్ఫూర్తిని విద్యార్థులంతా ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జోనల్ ఇన్‌చార్జి శ్రీనువాస్, డీన్ ఊర్వశి పాల్గొన్నారు. గాయత్రి విద్యాసంస్థల్లో మున్సిపల్ కమిషనర్ వెంకట్రావు పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో ఏవో.జోగయ్యశాస్త్రి, శ్రీలత, పద్మజ పాల్గొన్నారు. స్థానిక పాతబజారు వీధిలోని వెంకటేశ్వరస్వామి ఆలయం సమీపంలో కాంగ్రెస్ పార్టీ తుని నియోజకవర్గ ఇన్‌చార్జి సీహెచ్ పాండురంగారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ఎందరో త్యాగమూర్తుల ఫలమే స్వాతంత్ర్యమన్నారు. అనంతరం అభిమానులకు, కార్యకర్తలకు స్వీట్లు పంచారు. కార్యక్రమంలో అధిక సంఖ్యాలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

తొండంగి అర్బన్: స్వాతంత్ర్య వేడుకలను ప్రజలు వాడ, వాడలా అత్యంత ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు. పలు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాలయాలు, కార్యాలయాల వద్ద మువ్వెన్నెల జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. జాతీయ, దేశభక్తి గీతాలను ఆలపించారు. దేశస్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగాలు చేసిన జాతీయ నాయకులను స్మరించుకుని, వారి త్యాగాలను కొనియాడారు. అన్నవరం దేవస్థానం పాలక మండలి సభ్యుడు యద్ల బేతాళుడు తొండంగి జడ్పీహైస్కూల్, ప్రభుత్వ పీహెచ్‌సీల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన జాతీయ నాయకులు దేశ స్వాతంత్ర్యంకోసం తమ ప్రాణాలనే త్యాగం చేయడం భారత జాతి గొప్పదనమన్నారు. ఎప్పటికీ జాతికి వారే మార్గదర్శకులన్నారు. అనంతరం పలు రంగాల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. దాలినాయుడు, మురాలశెట్టి సత్యనారాయణ, యన్నా మురళీకృష్ణ, పోసిన నందిబాబు, కోట్ని నాగేశ్వరరావు, చీకట్ల చక్రరావు, కామిరెడ్డి సింహాద్రి, దాలినాయుడు పాల్గొన్నారు. ఎంపీపీ చిట్టిమూరి సంధ్య పలుచోట్ల జాతీయ జెండాను ఎగుర వేశారు. తహశీల్దారు టీవీ సూర్యనారాయణ, ఎంపీడీవో భమిడి శివమూర్తి పలు ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు.

తొండంగి రూరల్: స్వాతంత్ర్య వేడుకల్ని మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. అన్ని పాఠశాలల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించారు. ఏవీ నగరంలో యనమల నాగేశ్వరరావు, రామారావు, సత్యనారాయణ తదితరులు పతాకావిష్కరణలో పాల్గొన్నారు. పలు విభాగాల్లో నిర్వహించిన పోటీల విజేతలకు బహుమతులు అందించారు. బెండపూడిలో జరిగిన వేడుకల్లో సర్పంచ్ సాదనాల వీర రాఘవ, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ సాదనాల నూకరాజు, ఎంపీటీసీలు కోనాల కుమారి, వెంకటరమణ, ఉప సర్పంచ్ బూసాల శ్రీనివాసరావు పతాకావిష్కరణలో పాల్గొన్నారు. గడ్డిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైస్ ఎంపీపీ కాలిబోయిన చంద్రరావు, డాక్టర్లు రవికుమార్, బాలాజీ పాల్గొన్నారు. రావికంపాడు పీహెచ్‌సీలో పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు జెండా వందన కార్యక్రమంలో పాల్గొన్నారు.

తునిరూరల్: మండలంలోని పలు గ్రామాల్లో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు ప్రజలు, విద్యార్థులు యువత స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొని జాతీ సమైక్యతను చాటుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కర్రి భీమేశ్వర్ అధ్యక్షతన జరిగిన వేడుకలకు ఎంపీపీ పల్లేటి నీరజా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రూరల్ పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ సుధాకర్ తన సిబ్బందితో కలిసి జెండా వందనం నిర్వహించారు. తేటగుంటలో స్థానిక ప్రభుత్వాసుపత్రి, పంచాయతీ కార్యాలయాల్లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవంలో సర్పంచ్ గజ్జి అప్పలరాజు జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయులు అడుగుజాడలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో పేరూరి కృష్ణ, ఆత్మ కమిటీ చైర్మన్ గొల్లపల్లి రాంబాబు, పీఏసీఎస్ అధ్యక్షుడు గొల్లపల్లి నూకరాజు తదితరులున్నారు.


మున్సిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న చైర్మన్ యినుగంటి సత్యనారాయణ


ఏరియా ఆసుపత్రిలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న చైర్మన్ పోల్నాటి శేషగిరిరావు


జెండాను ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ పార్టీ తుని నియోజకవర్గ ఇన్‌చార్జి పాండురంగారావు


జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న సత్యకృష్ణంరాజు

ఉత్తమ సేవకులకు పురస్కారాలు



సేవా పురస్కారం అందుకుంటున్న స్టాఫ్ నర్సు

కోటనందూరు: కోటనందూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న స్టాఫ్ నర్సు షేక్ రిజ్వానాకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఇన్‌చార్జి మంత్రి లిమిడి కళావెంకట్రావు, కలెక్టర్ కార్తీకేయ మిశ్రా నుంచి ఉత్తమ సేవా పురస్కారం లభించింది. పీహెచ్ సీలో అత్యధికంగా కాన్పులు చేసినందుకు ఈ అవార్డు లభించింది. రిజ్వానాను ఎంపీపీ సంబారు సత్యవాణి, వైస్ ఎంపీపీ గాడి రాజుబాబు, జడ్పీటీసీ లగుడు శివకుమారి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చింతకాయల రవికుమార్, పెంటకోట భాస్కర సత్యనారాయణ, డాక్టర్ సూర్యప్రభ, పోతల సూరిబాబు, మాతిరెడ్డి బాబులు, పెనుముచ్చు నాగేశ్వరరావు, తెలుగు యువత అధ్యక్షుడు లెక్కల భాస్కరరావు, పల్లి నాగేశ్వరరావు, సామినీడు కృష్ణార్జున అభినందించారు.



ఉద్యోగులకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

తుని: 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని స్థానిక ఆర్టీసీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని డిపో మేనేజర్ జీఎస్ రామకృష్ణ ఆవిష్కరించారు. అనంతరం ఆర్టీసీ లాభాల బాటలో నిలిపించేందుకు ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతై గతేడాది జూలైనెల వరకు 1.81 కోట్ల నష్టాల్లో ఉన్న డిపోను ఈఏడాదికి అప్పులు పోను సుమారు 30 లక్షల లాభాల బాటలో నడిపించిన సిబ్బంది ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈఆర్థిక సంవత్సరం ఏప్రియల్ నెలలో 4లక్షల నష్టం వచ్చిందన్నారు. మే నెలలో 13లక్షలు లాభం చేకూరగా, జూన్‌లో 12 లక్షలు, జూలైలో 4ల క్షలు లాభాలు చేకూరిందన్నారు. అందుకు గాను ప్రతిభ కనబర్చిన 17మంది ఉద్యోగులకు దుశ్శాలువాలు కప్పి మెమెంటోలను అందించారు. కార్యక్రమంలో చెల్లారావు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

తుని: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురష్కరించుకుని రోటరీక్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. క్లబ్ అధ్యక్షులు బుచ్చిరాజు నేతృత్వంలో ఉప్పరగూడెం పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులతో పాటు పాఠశాలకు బెంచీలు వితరణ చేశారు. స్థానిక బాలిక జూనియర్ కళాశాలలో పేద విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. తుని మండలం తేటగుంట పాఠశాలలో విద్యార్థులకు సామగ్రి పంపిణీ చేశామన్నారు. మొత్తం 1.25 లక్షలతో విద్యార్థులకు ఉపయోగపడే సేవలను అందించారు. కార్యక్రమంలో పెనుగొండ కామరాజు, శేఖర్, శ్రీనివాస్, సత్యసాయి పాల్గొన్నారు.

అమరవీరుల స్ఫూర్తితో దేశాభివృద్ధికి కృషి



అన్నవరంలో వాసవిక్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు



తునిలోని ఎస్.అన్నవరంలో స్వాతంత్ర్య వేడుకల్లో కృష్ణంరాజు

అన్నవరం: స్వాతంత్ర్య వేడుకలు ప్రముఖ పుణ్యక్షేత్రమైన సత్యదేవుని సన్నిధిలో ఘనంగా జరిగాయి. చైర్మన్ రాజా ఐవీ రోహిత్ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల ప్రతిఫలమే దేశ స్వాతంత్ర్యమని ప్రతీ ఒక్కరూ దేశ సేవకు పాటు పడాలని పిలుపు నిచ్చారు. ఈవో జగన్నాథరావు మాట్లాడుతూ సమాజంలో ప్రతీ ఒక్కరూ దేశం నీకు ఏమి ఇచ్చింది అని కాకుండా దేశానికి మనమేమి చేశామనేది మననం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఈవో ప్రసాద్, దేవస్థానం వ్రతపురోహితులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. అన్నవరంలో స్థాయి పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ రాజాల గంగాభవాని జెండాను ఆవిష్కరించారు. బ్రిటిష్ పాలకులను ముచ్చెమటలు పట్టించిన ఎందరో త్యాగమూర్తులు నిరంతర పోరాటంతో స్వాతంత్ర్యాన్ని తెచ్చి పెట్టారన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి. రాంశ్రీనివాస్, రాజాల చిట్టిబాబు, బొమ్మిడి సత్తిబాబు, దారా వెంకటరమణ, బండారు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు. వాసవీక్లబ్ ఆధ్వర్యంలో వాహనాల సత్రం వద్ద స్వాతంత్ర్య వేడుకలు జరిగాయి. బాపూజీ విగ్రహానికి క్లబ్ అధ్యక్షుడు నేతి బాబి పూలమాలలు వేసి జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో వాసవీక్లబ్ సభ్యులు దాసరి మురళి, జొన్నాడ రాజేష్, బొలిశెట్టి రమేష్, కేతవరపు గిరి, బోనగిరి శ్రీనివాస్, వనితా క్లబ్ సభ్యులు కేదారశెట్టి కుమారి, నేతి మమత, గ్రంధి జ్యోతి తదితరులు పాల్గొన్నారు. వైసీపీ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో పార్టీ పట్టణాధ్యక్షులు రాయవరపు భాస్కరరావు జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుల సేవా స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. అనంతరం జగన్ ప్రకటించిన నవరత్నాలు థకాలను ప్రచారం ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శెట్టి బత్తుల కుమార్‌రాజా, బి.ప్రసాద్, కొల్లు గణేష్ పాల్గొన్నారు.

కోటనందూరు: మండలంలో పలు గ్రామాల్లో స్వాతంత్ర్య వేడుకలు వైభవంగా నిర్వహించారు. బిళ్ళనందూరు పాఠశాలలో ఎంపీపీ సంబారు సత్యవాణి, కోటనందూరులో హై స్కూల్, ఆసుపత్రి, ఎంపీడీవో, అల్లిపూడి కేజీబీవీలో వైస్ ఎంపీపీ గాడి రాజుబాబు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రూజ్‌వెల్డ్, పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ శంకర్‌రావు, విద్యుత్ కార్యాలయంలో ఏఈ జగదీశ్వరరావు, పశువైద్య కార్యాలయంలో డాక్టర్ ప్రదీప్‌కుమార్, జగన్నాథపురం పంచాయతీలో సర్పంచ్ యర్ర జోగురత్నం, కేఏ మల్లవరంలో సర్పంచ్ గాడి శైలజ, అల్లిపూడిలో అంకంరెడ్డి సత్యమూర్తి, కె.కొట్టాంలో చిటికెల అచ్చుతాంబ, ఎస్ఆర్ పేటలో మోర్తలక్ష్మి, బొద్దవరంలో యల్లపు ఇందిరా ఝూన్సీ, తాటిపాకలో సుర్ల గజ్జలక్ష్మీ, ఇండుగపల్లిలో గాది సరోజిని, జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ లగుడు శివకుమారి, యర్ర చినసత్యనారాయణ, ఎంపీడీవో కె.మదుసూదన్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చింతకాయల రవికుమార్, డాక్టర్ సూర్యప్రభ, వాసం బెన్నెశ్వరరావు, రుత్తల శ్రీనువాస్, ఏపీఎం సూర్యకుమారి, సీసీ భవాని, ఎంపీటీసీ చింతల వెంకటరమణ పాల్గొన్నారు.

తునిరూరల్: నవభారత్ నిర్మాణమే లక్ష్యంగా ప్రధాని నరేంద్రమోది పనిచేస్తున్నారని నేషనల్ హార్టికల్చర్ బోర్డు డైరెక్టర్ చోడ్రాజుసత్యకృష్ణంరాజు అన్నారు. మండలంలో ఎస్.అన్నవరం గ్రామంలో బీజేపీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య వేడుకలకు హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవ భారత నిర్మాణానికి రాబోయే ఐదేళ్లు కీలకమని మోది భావిస్తున్నారని దీనికోసమే స్వచ్ఛభారత్, స్వచ్ఛ భారత్, కౌసల్య భారత్ ల ద్వారా అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందడం ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమన్న భావనతో గ్రామీణ అభివృద్ధికి నేరుగా నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు పోలిశెట్టి దారబాబు, ఈమని అనంతశేషగిరి, ఆకెళ్ళ వాస్త్రి, పుల్లంరాజు, నారాయణాచార్యులు, బి.కుమార్, బాలరాజు, ప్రగడ చక్రరావు, ప్రగడ ఈశ్వరుడు, వెలగా ఈశ్వరావు తదితరులున్నారు.

చెవిలో పువ్వులతో కాపుల ర్యాలీ

తునిరూరల్: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం చేపడుతున్న బీసీ రిజర్వేషన్ల సాధన పోరాటానికి ఎస్.అన్నవరంలో కాపులు జేఏసీ సభ్యులు మద్దతుగా నిలిచి శాంతియుత నిరసనలు, ర్యాలీలను చేపడుతున్నారు. మంగళవారం ఎస్.అన్నవరంలో అధిక సంఖ్యలో ఏకమైన కాపులు నల్ల బ్యాడ్జిలు ధరించి చెవిలో పువ్వులను పెట్టుకుని గ్రామంలో ర్యాలీగా ప్రభుత్వానికి వ్యతిరేఖ నినాదాలు చేస్తు కదిలారు. గ్రామ ప్రధానకూడలిలో గాంధీజీ విగ్రహం ముందు బైఠాయించిన నిరసన చే పట్టారు. కాపు జేఏసీ సభ్యులు నరిశే శివాజీ, సకురు నాగేంద్రనెహ్రూ, కంకిపాటి జమీలు, ప్రగడ బాబురావులు మాట్లాడుతూ కాపులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. చంద్రబాబు రోజుకో మాటతో కాపులను మోసగించే దోరణి అవలంస్తున్నారంటూ విమర్శించారు. కార్యక్రమంలో వంగలపూడి గం గరావు, ప్రగడ బాబురావు, కర్రి కొండబాబు, కుసనం దొరబాబు, బోడల కనకబాబు, గరగా సూర్యారావు,చోడిశెట్టి వెంకట్రావు, వంగలపూడి వెంకటరమణ, చోడిశెట్టి గణేష్ తదితరులున్నారు.



ఎస్.అన్నవరంలో నిరసన చేపడుతున్న కాపులు

ఇద్దరి వ్రత పురోహితుల సస్పెన్షన్

అన్నవరం: రత్నగిరిపై పని చేస్తున్న ఇద్దరు వ్రతపురోహితులను సస్పెండ్ చేస్తూ ఈవో జగన్నాథరావు మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. వ్రత మండపాల్లో భక్తులు వ్రత మాచరించిన అనంతరం వారి నుంచి దానాల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఫిర్యాదుతో ద్విభాష్యం సత్యనారాయణ, చిట్టెం సత్యనారాయణలను సస్పెండ్ చేశారు. వ్రత పురోహితులు డబ్బులు డిమాండ్ చేసినట్లు ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

సుభానికి పల్లాంరాజు పరామర్శ

తుని: కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ సుభానీ అనారోగ్యం కారణంగా శస్త్ర చికిత్స చేయించుకున్నాడు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ పల్లంరాజు ఆయనను పరామర్శించారు. త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. పల్లంరాజు వెంట కాంగ్రెస్ పార్టీ తుని నియోజక ఇన్‌చార్జి పాండురంగారావు, దేవరపు శ్రీను తదితరులున్నారు.

హిందూధర్మ వ్యాప్తికి చిత్తశుద్ధితో పనిచేయాలి

అన్నవరం: హిందూధర్మ ప్రచార వ్యాప్తికి భజన గురువులు చిత్తశుద్ధితో పనిచేయాలని దేవస్థానం ఈవో ఈరంకి జగన్నాథరావు పేర్కొన్నారు. 15రోజుల పాటు నాలుగో బ్యాచ్‌గా శిక్షణ పొందిన 21మంది గురువులకు ధ్రువీకరణ పత్రాలు ఆయన అందజేశారు. ధార్మిక పరిషత్ నిర్వహణలో ఎలమంచలికి చెందిన భగవత్ భక్తి ప్రచార ట్రస్టు ఆధ్వర్యంలో ఈ శిక్షణా తరగతులు జరిగాయి. భజన గురువులు వారి వారి ప్రాంతాల్లో భవజన మండళ్లు ఏర్పాటు చేసుకుని హిందూధర్మ ప్రచారం కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో మాస్టర్ భవజన గురువులు శ్రీజోగి శ్రీనివాస్, పెద్దింటి ధర్మరాజు, కర్రి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

యనమల కృష్ణుడి జన్మదిన వేడుకలు



యనమల కృష్ణుడుకు గజమాలవేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతున్న అభిమానులు

అన్నవరం: జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ల చాంబర్ కన్వీనర్ యనమల కృష్ణుడు జన్మదినోత్సవాన్ని టీడీపీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. అభిమానులు ఆయన వయస్సును తెలిపేలా 65 కేజీల కేక్‌ను ఆయన కట్ చేశారు. టీడీపీ నాయకులు వెండి కిరీటాన్ని ధరింపజేశారు. కృష్ణుడుకు అలంకారంగా ఉండే వెండి పిల్లనగ్రోవిని కానుకగా ఇచ్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈసందర్భంగా కృష్ణుడు మాట్లాడుతూ త నకు ప్రజాసేవలో ఉండే సంతృప్తి మరెందులోనూ కలగలేదన్నారు. మున్ముందు కూడా తనకు ఈవిధంగానే అభిమానుల అండదండలుండాలని కోరుకుంటున్నానన్నారు. అన్నవరం దేవస్థానం ట్రస్టుబోర్డు సభ్యుడు యడ్ల బేతాళుడు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఆయా కార్యక్రమాల్లో యనమల శివరామకృష్ణన్, రాజేష్, పోల్నాటి శేషగిరిరావు, సుర్ల లోవరాజు, ఈ.సత్యనారాయణ, చోడిశెట్టి త్రిమూర్తిస్వామి, దూలం బుజ్జి, తంగెళ్ళ శ్రీను, ఆదం బాబ్జి, కుమార్ ఎన్ హరికృష్ణ, ఎన్ విజయకుమార్, సారిపల్లి బాబూరావు, ఎన్. బాబూరావు, ఎ. రామ్‌కుమార్, జె. గంగారావు, బి. శ్రీనివాసు, ఎస్. సత్యనారాయణ పాల్గొన్నారు.

తుని: స్థానిక రాజీవ్ గృహకల్పలలో సముదాయంలో శిల్పరశెట్టి జగన్మోహన్ నేతృత్వంలో యనమల కృష్ణుడు జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణుడు హాజరై అభిమానుల మధ్య కేక్‌ను కట్ చేశారు. అనంతరం అభిమానులు సమకూర్చిన పుస్తకాలు, పెన్నులను విద్యార్థులకు అందించారు. అలాగే వీరవరపుపేటలో దిబ్బ శ్రీను ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కృష్ణుడు హాజరై కేక్‌ను కట్‌చేసి అభిమానులకు పంచారు. కార్యక్రమంలో దిబ్బ శివ, కూరపాటి రఘు, గోరింట రమేష్, సిద్దాంతపు సత్తిబాబు, జల్లు వాసు, మళ్ళ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మ అధికారికి ప్రశంసాపత్రం

రాజమహేంద్రవరంరూరల్: రాజమహేంద్రవరం వ్యవసాయశాఖ సబ్ డివిజన్‌కు సంబంధించి అగ్రి కల్చరల్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ (ఆత్మ) సాంకేతిక అధికారి కే.దుర్గాబాబు విద్యుత్ శాఖామంత్రి, కళావెంకట్రావు, కలెక్టరు కార్తికేయ మిశ్రానుంచి ప్రసంశాపత్రం అందుకున్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసినందుకు ఈ సత్కారం లభించిందని వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు ఎన్‌వీవీ రామసాయి తెలిపారు.



మంత్రి నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న దుర్గాబాబు



బొమ్మూరు స్వాతంత్య్ర దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ మురళీమోహన్



కోలమూరు మదర్సా వద్ద జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గోరంట్ల



కవలగొయ్యిలో మాట్లాడుతున్న సోము వీర్రాజు



కడియం మండల పరిషత్ కార్యాలయంవద్ద జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ లక్ష్మి

రాజమహేంద్రవరంరూరల్: రాజమహేంద్రవరం రూరల్ మండల పరిధిలో 71వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంతమంది త్యాగధనుల ప్రాణాలు అర్పించి బ్రిటీష్ పాలకుల కంబంధ హస్తాల నుంచి భారతదేశానికి స్వాతంత్య్రం తీసుకొచ్చిన మహనీయులను మర్చిపోకూడదని వక్తలు పేర్కొన్నారు. మనదేశ భద్రత దృష్ట్యా భారతమాతకు జయం కలగాలంటే ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా చైనా వస్తువులను బహిష్కరించాలన్నారు. భారతదేశానికి స్వాతంత్య్రం వచ్చి 71 సంవత్సరాలు అయితే మన ఆంధ్రప్రదేశ్‌కు స్వాతంత్య్రం వచ్చి 3 సంవత్సరాలైందని ప్రతిఒక్కరూ అంకితభావంతో పనిచేస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.

● రాజమహేంద్రవరం రూరల్ మండలం బొమ్మూరు జీపీఆర్ జిల్లా పరిషత్ పాఠశాలలో ఎంపీ మాగంటి మురళీమోహన్ త్రివర్ణ పతాకం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ కామిని ప్రసాద్ చౌదరి, ప్రధానోపాధ్యాయులు పలివెల సత్యనారాయణ, పేట వీరలక్ష్మి, కుడిపూడి రాంబాబు, అలేఖ్య, ఎం.నాగేశ్వరరావు, అమ్ములు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● కోలమూరులో మధర్సా (మసీదు)వద్ద రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భగా కుల మతాలకు అతీతంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా కృషి చేస్తున్నామన్నారు.

● కాతేరు మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో కవలగొయ్యి తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్సీ సోము వీర్రాజు త్రివర్ణ పతాకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎందరో మహానుభావులు ప్రాణ త్యాగ ఫలితమే ఈనాడు మనకు ఈ స్వేచ్ఛ స్వాతంత్య్రమన్నారు. కార్యక్రమంలో యానాపు ఏసు, ఆకుల శ్రీధర్, కందుకూరి మనోజ్, కొల్లి నరసింహారావు, కోన సతీష్, మట్టా నాగబాబు పాల్గొన్నారు.

● వైఎస్ఆర్ గ్రేటర్ రాజమహేంద్రవరం అధ్యక్షుడు కందుల దుర్గేష్ కోలమూరులో గాంధీబొమ్మవద్ద జండా ఆవిష్కరించారు.

● తొర్రేడు సహకార సంఘం అధ్యక్షుడు చిట్టూరి మోహనగాంధీ త్రివర్ణ పతాకం ఆవి ష్కరించారు. కార్యక్రమంలో సంస్థ సీఈవో కేవీవీ సత్యనారాయణ ఉపాధ్యక్షుడు ఫణికుమార్, కొత్తపల్లి శ్రీనివాసరావు, దాసరి గురుప్రసాద్, నెహ్రూ, ఆకుల రాములు పాల్గొన్నారు.

● పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో 71వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెలమాటి సత్యనారాయణ పతాక ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ స్వాతంత్య్రం వచ్చినప్పుడు తనకు 25 సంవత్సరాలను తెలుపుతూ అలనాటి జ్ఞాపకాలను వివరించారు. దేశ భక్తులతో తనకున్న అనుబంధాన్ని వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ పి.హేమలత, ఆర్ఎస్ అప్పారావు, ఎల్ బంగారయ్య, ఆర్ఎస్‌వీ శ్రీనివాసరావు, ఐఎస్ ఎన్ రాజు, విజయకుమార్, సీతాకుమారి, డి. సత్యనారాయణ, శ్యామలరావు, నాయుడు, పద్మ,బంగారం, ఏ.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

● ఆంధ్రాబ్యాంక్ గ్రామీణ స్వయంఉపాధి సంస్థలో సంస్థ డైరెక్టర్ ఎస్.సుబ్బదాసు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

● వైఎస్ఆర్‌సీపీ రూరల్ నియోజక వర్గం కో ఆర్డినేటర్ ఆకుల వీర్రాజు మండల పరిధిలో మోరంపూడి శాటిలైట్ సిటీ, లారీ యూనియన్ కార్యాలయం బొమ్మూరు తదితర ప్రాంతాల్లో జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రుంకాని రవణమ్మ, బొప్పన సుబ్బారావు, బి శ్రీను, రామకృష్ణ, దత్తసాయి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

●హుకుంపేటలో గల రవీంద్రభారతి పాఠశాలలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌పీఎఫ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ టీఎస్ఆర్ కృష్ణ జెండా ఆవి ష్కరించారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవం

కడియం: మండలంలో 71వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, వివిధ కర్మాగారాలు, ఆటో యూనియన్ల వద్ద జాతీయజెండాను ఆవిష్కరించారు. ఎందరో త్యాగమూర్తుల ఫలితంగా నేడు మనం స్వేచ్ఛాస్వాతంత్య్రాలను అనుభవిస్తున్నామని పలువురు నాయకులు, అధికారులు తెలిపారు.

● కడియం ఉన్నతపాఠశాలలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ పాలపర్తి రోజా జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గిరజాల రామకృష్ణతులసి, ఎంపీపీ మార్గాని లక్ష్మి, మండల టీడీపీ అధ్యక్షుడు మార్గాని సత్యనారాయణ, వైస్ ఎంపీపీ వెలుగుబంటి నాని, ఎంపీటీసీ సూరపురెడ్డి మంగతాయారు, నేలపూడి కింగ్, హెచ్‌ఎం విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

● ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మార్గాని లక్ష్మి, జెడ్పీటీసీ పాలపర్తి రోజా, వైస్ ఎంపీపీ వెలుగుబంటి నాని, ఎంపీటీసీలు, ఎంపీడీవో కే.సూర్యనారాయణమూర్తి, ఎంఈవో వి.లజపతిరాయ్ పాల్గొన్నారు.

● కడియం మండలంలో ఉన్న పలు ఉన్నతపాఠశాలల్లో జెడ్పీటీసీ పాలపర్తి రోజా జెండాను ఆవిష్కరించారు.

● కడియం సహకార సొసైటీ వద్ద జరిగిన గణతంత్ర వేడుకల్లో సర్పంచ్ గిరజాల రామకృష్ణతులసి, సొసైటీ అధ్యక్షుడు గిరజాల బాబు, పలువురు ప్రజాప్రతినిధులు, సహకార బ్యాంకు పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

● పోలీస్‌స్టేషన్‌లో జరిగిన గణతంత్ర వేడుకల్లో సీఐ ఎం. సురేష్, ఎస్ఐలు గౌరినాయుడు, కె.సురేష్‌బాబు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

● కడియం తహసీల్దారు కార్యాలయంలో జరిగిన గణతంత్ర దినోత్సవంలో తహసీల్దారు కె.రాజ్యలక్ష్మి, వీఆర్‌వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

● కడియం పశువైద్యకేంద్రం వద్ద జరిగిన గణతంత్ర దినోత్సవంలో అసిస్టెంట్ డైరెక్టర్ కె.సత్యనారాయణ, పశువైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

● వీరవరంలో సర్పంచ్ పడమటి పట్టాభి, ఉపసర్పంచ్ తుర్లపాటి చిట్టిపాప, మాజీ ఎంపీటీసీ పాలపర్తి ప్రకాష్‌కుమార్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

● ఎంఆర్‌పాలెంలో ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ పాలపర్తి రోజా జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అన్నందేవుల చంటి, ఎంపీటీసీ అన్నందేవుల సత్యవేణి పాల్గొన్నారు.

● కడియపుసావరంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ శీలం వీరమ్మ, ఉపసర్పంచ్ వరగోగుల వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ పంపన అనంతలక్ష్మి, వరగోగుల రుద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

●వేమగిరిలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ గు త్తుల హరిప్రసాద్, ఎంపీటీసీలు వాసంశెట్టి నాగబాబు, అప్పారి అన్నవరం, అల్లంపల్లి సురేష్, కుంచే శశిరేఖ, పంచాయతీ పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

● కడియపులంకలో సర్పంచ్ వారా పాప, వారా రాము, ఎంపీపీ మార్గాని లక్ష్మి, మార్గాని సత్యనారాయణ, ఎంపీటీసీలు బోడపాటి పుణ్యవతిగోపి, గెడ్డం శివ, ఆకుల రాజేశ్వరి, ఉండమట్ల సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

● దామిరెడ్డిపల్లిలో సర్పంచ్ షేక్ తానీషాబేగం, ఎంపీటీసీ రంపం గోపాలకృష్ణ, షేక్ సిద్దయ్య, పంచాయతీ

మహనీయుల త్యాగాలను మరువరాదు

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



కడియం సొసైటీ వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న సర్పంచ్ తులసి



ఎంఆర్‌పాలెంలో జెండాను ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ రోజా



వీరవల్లి లా కళాశాలలో గణతంత్ర వేడుకలు



కడియం షిర్డిసాయిలో విద్యార్థుల విన్యాసాలు

దొంతంశెట్టి చినవీర్రాజు, ఎంపీటీసీ తోట పాప, మాజీ జెడ్పీటీసీలు బత్తుల సుబ్బారావు, దొంతంశెట్టి చినవీరభద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

● పొట్టిలంకలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ కందుకూరి వేంకటలక్ష్మి, ఎంపీటీసీ కొత్తపల్లి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

● దుళ్ళలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ గుర్రపు సత్యనారాయణ, ఉపసర్పంచ్ బనిశెట్టి మోహనరావు, పంచాయతీ పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

● మురమండలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ ఈదర పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

● జేగురుపాడులో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ రావూరి నాగమణి, ఉపసర్పంచ్ గారపాటి అమరనాద్, జెడ్పీటీసీ పాలపర్తి రోజా, ఎంపీటీసీలు నాగిరెడ్డి వీరశివాజీ, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

● మురమండ ప్రభుత్వజూనియర్ కళాశాలలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి.వేంకటేశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● వేమగిరి, కడియపులంక, మురమండ సొసైటీ బ్యాంకుల వద్ద గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయా కార్యక్రమాల్లో ఆయా సొసైటీల అధ్యక్షులు వెలుగుబంటి అచ్యుతరామ్, పల్ల సుబ్రహ్మణ్యం, ఈదర దీనదయాళ్, పాలకమండలి సభ్యులు, సీఈవోలు పాల్గొన్నారు.

షిర్డీ సాయిలో స్వాతంత్య్ర సంబరాలు

కడియం షిర్డీసాయి విద్యానికేతన్‌లో మంగళవారం 71వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల అంతా త్రివర్ణపతాకాలతో అలంకరించారు. పాఠశాల పూర్వపు విద్యార్థి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ చైతన్య, డాక్టర్ మానసలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా షిర్డీసాయి విద్యానికేతన్ కరస్పాండెంట్ తంబాబత్తుల పాలేశ్వరరావు, సంస్థ చైర్మన్ టి.శ్రీధర్, డైరెక్టర్ టి.శ్రీవిద్యలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశం మనకేమి ఇచ్చింది అని కాకుండా దేశానికి మనం ఏం చేశాం అనే అంశాన్ని గుర్తుంచుకోవాలన్నారు. విద్యార్థులు ఆలపించిన దేశభక్తిగీతాలు, వివిధ కార్యక్రమాలు అందర్నీ అలరించాయి.

న్యాయ కళాశాలలో..

రాజమహేంద్రవరంరూరల్: ఎందరో త్యాగమూర్తుల ఫలితమే నేడు మనం స్వేచ్ఛాస్వాతంత్య్రాలను అనుభవిస్తున్నామని వీరవల్లి న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ పి.సత్యనారాయణ అన్నారు. రాజమహేంద్రవరం వీరవల్లి లా కళాశాలలో 71వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పి.సత్యనారాయణ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు వి.శ్రీనివాసరావు, ఎంవీజీ శంకరాచారి, ఆనంద్, రాజేష్, ప్రవీణ్, విద్యార్థులు విజయప్రతాప్, వీరెడ్డి, వెంకటరెడ్డి, రమ్యారెడ్డి, సౌజన్య, రమేష్, సుధా, నైలు, నాగమణి పాల్గొన్నారు.

యువత సేవాభావాన్ని కలిగి ఉండాలి

● ఎంపీపీ మార్గాని లక్ష్మి

కడియం: యువత సేవాభావాన్ని కలిగి ఉండాలని ఎంపీపీ మార్గాని లక్ష్మి తెలిపారు. డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహంవద్ద ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. అనంతరం పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్గాని సత్యనారాయణ, జెడ్పీటీసీ పాలపర్తి రోజా, వైస్ ఎంపీపీ వెలుగుబంటి నాని, నేలపూడి కింగ్, గెడ్డం శివ, ఉండమట్ల నాగేశ్వరరావు, ఎంఆర్‌పీఎస్ నాయకులు కొల్లి సాల్మన్‌మాదిగ, మందపల్లి రత్నంరాజుమాదిగ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ లక్ష్మి

పలుకు ఆశ్రమ పాఠశాలకు ఫ్రిజ్ బహూకరణ

ధవళేశ్వరం: ధవళేశ్వరంలోని పలుకు మూగా, చెవిటి అంధుల ఆశ్రమ పాఠశాలలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈవేడుకలకు సర్వారాయ బాట్లింగ్ యూనిట్ మార్కెటింగ్ మేనేజర్ ఎన్.వేణుగోపాలరావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. తమ సంస్థ తరుపున స్కూల్ విద్యార్థుల అవసరాలకోసం ఫ్రిజ్‌ను బహూకరించారు. నియోక్లబ్ తరుపున విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, స్వీట్లు,ఆర్టీసీ బస్సుపాస్‌లను పంపిణీ చేశారు.


ఫ్రిజ్‌ను అందజేస్తున్న దృశ్యం

నర్సరీల అభివృద్ధికి టీడీపీ కృషి

మంత్రి యనమల రామకృష్ణుడు


రాష్ట్ర మంత్రి యనమలకు ప్రత్యేకంగా తయారుచేయించిన మొక్కను అందజేస్తున్న పల్ల వెంకటేష్

కడియం: కడియం నర్సరీల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందని రాష్ట్ర ఆర్థికశాఖా మంత్రి యనమల రామకృష్ణుడు తెలిపారు. విజయవాడ సిద్దార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల ఆవరణలో ఆర్గానిక్ కం నర్సరీ ఎక్స్‌పో ఏర్పాటు చేశారు. ఈ ఎక్స్‌పోలో కడియం నర్సరీ రైతులు స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈ ఎక్స్‌పో ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి యనమల రామకృష్ణుడు పల్ల వెంకన్న నర్సరీ స్టాల్‌ను సందర్శించారు. నర్సరీ రైతు పల్ల వెంకటేష్ మరయ్య ఎక్జోటి కా డ్వార్ఫ్ అనే మొక్కను గాజు అద్దంతో తయారు చేసిన ప్రత్యేక ప్యాకింగ్‌లో ఏర్పాటు చేసి మంత్రి యనమల రామకృష్ణుడుకు అందజేశారు. ఈ సందర్భంగా ఎక్జోటికా డ్వార్ఫ్ మొక్కను గురించి, దాని ప్రత్యేకతల గురించి మంత్రి యనమల రామకృష్ణుడుకు నర్సరీ రైతు పల్ల వెంకటేష్ వివరించారు.

అవార్డు గ్రహీతలకు లెనోవా ట్యాబ్‌లు పంపిణీ

రాజమహేంద్రవరంరూరల్: రాజమహేంద్రవరం రూరల్ మండల పరిధిలో 10వ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన నలుగురు విద్యార్థులు ప్రతిభా అవార్డుకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులకు ప్రోత్సాహం కలిగించే ఉద్దేశంతో విద్యాశాఖ తరుపున లెనోవా ట్యాబ్‌లు బహూకరించారు. రూరల్ మండలం తొర్రేడు జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించిన పూల సంధ్య, బ్లోసమ్స్ ఇన్నోవేటివ్ పాఠశాలలో 10వ తరగతి చదివిన ఏడిద సూర్య వర్షిత జిల్లా పరిషత్ బాలికల పాఠశాల, ధవళేశ్వరంలో 10వ తరగతి చదివి అత్యుత్తమ మార్కులు సాధించిన పలివెల సుమిత్ర వెస్లి, హుకుంపేట పంచాయతీ పరిధిలోని రెయిన్‌బో ఇంగ్లీషు మీడియంలో చదివిన పుల్ల భాగ్య వెంకటలక్ష్మిలకు మంగళవారం రూరల్ మండల పరిషత్ కార్యాలయంవద్ద నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అనంతరం టీడీపీ మండల అధ్యక్షుడు మార్ని వాసుదేవరావు, ఎంపీడీవో రమణారెడ్డి, మండల ఇంజనీరింగ్ అధికారి, నరసింహారెడ్డిలు విద్యార్థులకు లెనో వా ట్యాబ్‌లు అందజేశారు. కార్యక్రమంలో సీఆర్‌పీ రామ్, ఎండీవో కార్యాలయం సూపరింటెండెంట్ సుబ్బారావు పాల్గొన్నారు.


విద్యార్థులకు లెనోవా ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న దృశ్యం

‘యువతలో స్ఫూర్తిని నింపాలి’

ధవళేశ్వరం: 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గ్రామంలోని వివిధ పాఠశాలల్లో ప్రభుత్వ కార్యాలయాలు, సేవాసంస్థల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. యువత త్రివర్ణ పతాకాలతో గ్రామంలో సందడి చేశారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌వద్ద సీఐ ఎం.కృపానందం త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. పంచాయతీ కార్యాలయంవద్ద కార్యదర్శి ఏవీవీ రమణ ఆధ్వర్యంలో మూడురంగుల బెలూన్‌లను ఆకాశంలోకి వదిలారు. అనంతరం సిబ్బందితో కలిసి పంచాయతీ ప్రాంగణంలో జాతీయజెండాను ఎగురవేశారు.

● ధవళేశ్వరం జలవనరులశాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయంలో సర్కిల్ ఎస్‌ఈ బి.రాంబాబు జాతీయజెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాలనాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

● ఏపీ ఎన్‌జీవో హోమ్‌లో యూనిట్ అధ్యక్షుడు బొబ్బిలి శ్రీనివాసరావు జాతీయజెండా ఎగురవేశారు. ఈకార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు, వివిద యూనియన్ల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

● సమీకృత గిరిజన బాలికల పాఠశాలలో నిర్వహించిన వేడుకలకు ఏఎంసీ వైస్‌చైర్మన్ శీలంశెట్టి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని త్రివర్ణపతాకాన్ని ఎగురవేశారు. విద్యార్థులుప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

● బోట్ ఆఫీస్ వీధిలోని మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన వేడుకలకు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు ఎర్రమోతు ధర్మరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా వందనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుని జి.సుబద్రా ఉపాధ్యాయులు బాషా, ప్రభాకర్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

●వాడపేట నేతాజీ స్కూల్‌లో నిర్వహించిన వేడుకల్లో రెడ్డికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సావాడ శ్రీనివాసు రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఎగురవేశారు. విద్యార్థులకు నోటుపుస్తకాలు స్వీట్లు పంపిణీ చేశారు.

●స్థానిక ఇందిరా కాలనీలో ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు బీసీ నాయకుడు కడలి వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఎగురవేశారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రంవద్ద సూర్యా యూత్ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యురాలు కొడమంచిలి బూరమ్మ జెండా ఎగురవేశారు.

● స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు యువతలో స్ఫూర్తిని నింపాలని మాజీ ఎమ్మెల్సీ కందుల దుర్గేష్ అన్నారు. మంగళవారం పోలీస్‌స్టేషన్ సెంటర్ వద్ద వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు వైసీపీ రాష్ట్రప్రధాన కార్యదర్శి నక్కా రాజబాబుతో కలిసి హాజరయ్యారు. జాతీయపతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.


స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కందుల దుర్గేష్


సమీకృత గిరిజన బాలికల పాఠశాలలో..

టెన్త్ స్కూల్‌టాపర్‌కు బంగారు పతకం బహూకరణ


బంగారు పతకాన్ని అందజేస్తున్న ఐవీ సుబ్బారావు

ధవళేశ్వరం: ధవళేశ్వరం సర్ ఆర్థర్ కాటన్ బాలుర ఉన్నత పాఠశాలలో 2016-17లో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన టి.వెంకటేష్‌కు బంగారు పతకం బహూకరించారు. మంగళవారం స్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రొఫెసర్ డాక్టర్ ఐవి.సుబ్బారావు తన తల్లితండ్రుల ఇళ్ళ సత్తయ్య, లక్ష్మీకాంతం జ్ఞాపకార్థం ఈ బంగారు పతకాన్ని బహూకరించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న కాగిత రాయప్ప సదరు విద్యార్థికి నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నేషనల్ రిమోట్‌పెన్సింగ్ సెంటర్ సీనియర్ సైంటిస్టు ఇళ్ళ జయలక్ష్మి ఇస్రో ప్రయోగాలు వాటి ఫలితాల గురించి విద్యార్థులకు పవర్‌పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు పి.మదుసూదనరావు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి చర్యలు: వీర్రాజు

కడియం: బూత్‌కమిటీల ద్వారా వైసీపీ బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆపార్టీ రాజమహేంద్రవరం రూరల్ కోఆర్డినేటర్ ఆకుల వీర్రాజు తెలిపారు. మంగళవారం వేమగిరిలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రావిపాటి రామచంద్రరావు అధ్యక్షతన వైసీపీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆకుల వీర్రాజు మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి నవరత్నాలు కార్యక్రమంతో జగనన్న వస్తున్నాడని తెలిపారు. కార్యక్రమంలో రావిపాటి రామచంద్రరావు, బడుగు ప్రశాంతకుమార్, నరాల గణపతి, విప్పర్తి ఫణి, యనమదల సత్యనారాయణ, పితాని శ్రీను, కట్టా జమీందారు, వెలుగుబంటి ముత్యాలరావు, మెల్లిమి భాస్కరావు, యనమదల వెంకటేశ్వరరావు, ఏసోబు, రమేష్, రాముడు పాల్గొన్నారు.


వేమగిరిలో రావిపాటి నివాసం వద్ద సమావేశమైన వైసీపీ నాయకులు

● సినిమా గైడ్

వీఎస్ మహల్	లై
శ్రీవిజయాటాకీస్	జయ జానకి నాయక
శ్రీవెంకటసూర్య	నేనే రాజు నేనే మంత్రి
మురళీకృష్ణ	నేనే రాజు నేనే మంత్రి

‘సర్వారాయ’ సేవలు అభినందనీయం

● సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు హరిప్రసాద్

కడియం: విద్యాభివృద్ధికి, గ్రామాభివృద్ధికి సర్వారాయ బాట్లింగ్ యూనిట్ చేస్తున్న సేవలు అభినందనీయమని సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు గుత్తుల హరిప్రసాద్ పేర్కొన్నారు.ఇటీవల వేమగిరి, వేమగిరితోట ఉన్నత పాఠశాలల్లో పదో తరగతిలో మొదటిస్థానం పొందిన విద్యార్థులకు మంగళవారం గణతంత్రదినోత్సవం పురస్కరించుకుని నగదు బహుమతి, సర్టిఫికెట్లు ప్రధానోత్సవం జరిగింది. మొదటి స్థానం పొందిని విద్యార్థిని పి.ఎన్.చాముండేశ్వరికి రూ.15వేలు, రెండోస్థానం పొందిన విద్యార్థిని పి.కళ్యాణికి రూ.7,500 చొప్పున అందజేశారు. కేశవరం పరిధిలో ఇద్దరు విద్యార్థులకు రూ. 22,500, సంపత్‌నగరం పరిధిలో ఇద్దరు విద్యార్థులకు రూ. 22, 500 అందచేసినట్లు సర్వారాయ బాట్లింగ్‌యూనిట్ పర్సనల్ ఆఫీసర్ డి.సతీష్‌బాబు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ గుత్తుల హరిప్రసాద్, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, సర్వారాయ సంస్థ క్వాలిటీ మేనేజర్ కె.ఎస్. భాస్కరరావు, హెచ్‌ఆర్ మేనేజర్ కె.కృష్ణమూర్తి, ఫ్యాక్టరీ మేనేజర్ పీవీ శేషగిరిరావు, క్వాలిటీ మేనేజర్ ఈ మోహనరావు, పర్సనల్ ఆఫీసర్ డి.సతీష్ బాబు పాల్గొన్నారు.


విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న దృశ్యం

పాఠశాల అభివృద్ధికి విశ్రాంత ఉపాధ్యాయుడి విరాళం

కడియం: మురమండ ఉన్నతపాఠశాల అభివృద్ధికి అదే పాఠశాలలో పనిచేసి పదవీ విరమణ పొందిన విశ్రాంత ఉపాధ్యాయుడు దేవరకొండ రామకృష్ణవేంకట భాస్కరశర్మ, పార్వతీదేవీ దంపతులు పాఠశాలలో వేదిక నిర్మాణానికి రూ. 50వేల విరాళాన్ని ప్రకటించారు. మంగళవారం జరిగిన గణతంత్ర వేడుకల్లో ఆ విరాళాన్ని గ్రామ సర్పంచ్ ఈదర పాపారావుకు అందజేశారు. దుళ్ళ గ్రామానికి చెందిన భాస్కరశర్మ ఇదే పాఠశాలలో చదువుకుని ఇదే పాఠశాలలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి ఇటీవల పదవీవిరమణ పొందారు.

● పాఠశాలలో వంటషెడ్డు నిర్మాణానికి గ్రామ సర్పంచ్ ఈదర పాపారావు రూ. 20వేలు సాయం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కుందుం సత్యనారాయణ, దేవరకొండ భాస్కరశర్మ-పార్వతీదేవీ దంపతులు, పాఠశాల ఎస్‌ఎంసీ చైర్మన్ బత్తుల సీతామహాలక్ష్మి, హెచ్‌ఎం బీఆర్ కమలదాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


మురమండ పాఠశాల అభివృద్ధికి సర్పంచ్ పాపారావుకు రూ.50వేలు విరాళం అందిస్తున్న విశ్రాంత ఉపాధ్యాయుడు శర్మ

దళితులపై దాడులకు నిరసనగా బ్లాక్‌డే

పిఠాపురం: స్థానిక రథాలపేట అంబేడ్కర్ సెంటర్‌లో మాలమహానాడు ఆధ్వర్యంలో దళితులపై జరుగుతున్న దాడులకు నిరసన తెలిపారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు నిరసిస్తూ బ్లాక్‌డే పాటించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి దళితులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో వేళంగి వెంకటేష్, పెదపాటి పెదనాయన, యాళ్ల సత్తిరాజు, మైనపాటి డేవిడ్, శికోటి భద్రం, పెయ్యిల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు



ఏఎంసీ కార్యాలయంలో జెండా ఎగరేస్తున్న ఎమ్మెల్యే వర్మ

పిఠాపురం: పట్టణంలో పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో 71వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుతగా పిఠాపురం శాసన సభ్యులు ఎస్‌వీఎస్ఎన్ వర్మ పిఠాపురం వ్యవసాయ మార్కెట్‌కమిటీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం, బడుగు, బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ కార్యాక్రమాలు అమలు చేస్తుందన్నారు. రానున్న రోజుల్లో నిరుద్యోగ భృతి అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల గురించి ప్రసంగించారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ మాదేపల్లి వినిల్ వర్మ, వైస్‌ఛైర్మన్ మేడిశెట్టి వీరభద్రరావు, డైరక్టర్లు జవ్వాది జోగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, చిన్నారులచే జాతీయ గీతాలు ఆలపించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే వర్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యాక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కరణం చిన్నారావు, కొరుప్రోలు శ్రీను, రెడ్డెం భాస్కర్రావు, కమిషనర్ రామ్మోహనరావు, పలు వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు. పట్టణంలో పోలీసుస్టేషన్‌లో ఎస్సై శోభన్‌కుమార్, సర్కిల్ కార్యాలయంలో సీఐ అప్పారావు, తహసీల్దారు కార్యాలయంలో ఎమ్మార్వో సుగుణ, లైఫ్ ఇన్సూరెన్సు కార్యాలయంలో బ్రాంచ్ మేనేజర్ మాలకొండయ్య, 22వార్డులో కౌన్సిలరు ఖండవల్లి సుబ్బారావు, 6వార్డులో బంగారు ద్వారకా, 11వార్డులో నామా దొరబాబు, తదితరులు జెండా వందనంలో పాల్గొన్నారు. హార్వెస్టు, భాష్యం, నారాయణ, ఆదిత్య, ఆదర్శ, శ్రీఆదర్శ, మున్సిపల్ పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. భాష్యం విద్యార్థులు రంగు రంగుల దుస్తులతో పతాకావిష్కరణలో పాల్గొన్నారు.

అంబరాన్నంటిని స్వాతంత్ర్య సంబరాలు

పిఠాపురం రూరల్: పిఠాపురం మండలంలో స్వాతంత్ర్య వేడుకలు అంబరాన్నంటాయి. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాల్లో జెండా ఎగురవేశారు. మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో సుబ్బారావు, ఎంపీపీ ముంజువరపు విజయలత, ఎంఈవో ప్రసాద్ జెండా వందనం చేశారు. పి.తిమ్మాపురం గ్రామంలో జడ్పీటీసీ బర్ల అప్పారావు జెండా ఎగురవేశారు. పిల్లలకు స్వీట్లు పంచారు. అన్ని పంచాయతీల్లో జెండా వందనం జరిగింది.

గొల్లప్రోలు త్రివర్ణ పతక రెపరెపలు

గొల్లప్రోలు: పట్టణంలో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. మున్సిపల్ కార్యాలయంలో ఛైర్మన్ శీరం మాణిక్యం, కమిషనర్ జయకర్ పతాకావిష్కరణ నిర్వహించారు. పోలీసు స్టేషన్‌లో ఎస్సై బి.శివకృష్ణ జాతీయ జెండాను ఎగురవేసి, పిల్లలకు మిఠాయిలు పంచారు. బాలికల ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే వర్మ జెండా ఎగురవేసి ప్రసంగించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు ఇచ్చారు. కార్యాక్రమంలో ఎంపీపీ బవిరిశెట్టి అనంతలక్ష్మీ రాంబాబు, జడ్పీటీసీ సభ్యుడు మడికి ప్రసాద్, వినీల్‌వర్మ, కడారి బాబ్జి, గుండ్ర సుబ్బారావు, పడాల రాంబాబు, గొల్లప్రోలు సొసైటీలో పడాల ఏసు వెంకటరమణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రశాంత్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శిస్తున్న జాతీయ జెండా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు జయ గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి, జెండా వందనం చేశారు.

ఎమ్మెల్యే ఎస్‌వీఎస్ఎన్ వర్మ
వాడవాడాల స్వాతంత్ర్య దినోత్సవం

ఘనంగా జెండా వందనం

గొల్లప్రోలు రూరల్: మండలం వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వాడవాడలా జెండా ఎగురవేశారు. మండల పరిషX కార్యాలయంలో ఎమ్మెల్యే వర్మ జెండా వందనంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయథామస్, ఎంపీపీ బవిరిశెట్టి అనంతలక్ష్మి రాంబాబు, జడ్పీటీసీ మడికి ప్రసాద్, వినీల్ వర్మ పాల్గొన్నారు. చెందుర్తి సొసైటీలో బవిరిశెట్టి గోపాలకృష్ణ, జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సైసైటీ సభ్యులు పాల్గొన్నారు. తాటిపర్తి గ్రామంలో సర్పంచి చల్లా సత్యానారాయణ మూర్తి, ప్రజాప్రతినిధులు జెండా వందనంలో పాల్గొన్నారు. మండలంలో పలుగ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో జెండా ఆవిష్కరణ జరిగింది.

భాజపా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

పిఠాపురం: పట్టణంలోని భాజపా ఆధవర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. స్వీట్లు పంచి సంబరాలు చేశారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ చింతపల్లి పద్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దాట్ల వెంటక సూర్యానారాయణరాజు జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో పసుపులేటి సత్యనారాయణ, తోట ఏడుకొండలు, అల్లుబోయిన సూరిబాబు, బుర్రి మురళీధర్‌రావు, ఈగల కొండబాబు, ఓలేటి వెంటకటేశ్వరావు, కసిరెడ్డి సుబ్బారావు, పాల్గొన్నారు.

జాతీయ జెండాతో ప్రదర్శనలు

పిఠాపురం రూరల్: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భారీ జెండాలతో ప్రదర్శనలు చేశారు. పిఠాపురంలోని నారాయణ విద్యార్థులు 75 అడుగుల జెండాతో పట్టణంలో తిరిగారు. మండంలో ఎల్ఎన్‌పురం గ్రామంలో 71 అడుగుల జెండాతో ప్రదర్శన చేశారు. గోకివాడ గ్రామంలో చిన్నారి అన్విత కూడా జెండా పట్టుకుని పరుగులెట్టడంతో అందరూ ఆసక్తిగా తిలకించారు.

కొత్తపల్లిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

కొత్తపల్లి: మండలంలో 70వ స్వాతంత్రదినోత్సవం మంగళవారం ఘనంగా జరిగాయి. కొత్తపల్లి మండల ప్రజాపరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీపీ పిర్ల సత్యవతి జాతీయ జెండా ఎగురువేశారు. ఉప్పాడ కొత్తపల్లి జిల్లాపరిషX ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ సభ్యులు బత్తుల చైతన్యరాజేష్‌కుమార్, తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కర్నీడి రత్నకుమారి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించారు. కొత్తపల్లిలో సర్పంచ్ కాపుల వెంకటలక్ష్మి, ఉప్పాడలో సర్పంచ్ బందన నందీశ్వరి, అమీనాబాద్‌లో సర్పంచ్ బండి రాజేశ్వరి, కొండెవరంలో సర్పంచ్ పెంకే ప్రభాకరరావు, పొన్నాడలో తెలగంశెట్టి భాగ్యలక్ష్మి, కుతుడుకుడుమిల్లిలో సర్పంచ్ కర్రి ఏసుబాబు, కొమరగిరిలో సర్పంచ్ కఠారి రాజబాబు, గోర్సలో కాకాడ కామరాజు, జాతీయ జెండాలను ఎగురవేశారు. విద్యార్థులకు, గ్రామస్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు.

చైనా బొమ్మల పరిశ్రమలో రెపరెపలాడిన జాతీయ జెండా:

కేఎస్ఈజెడ్‌లో నెలకొల్పిన చైనా బొమ్మల పరిశ్రమలో 70వ స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బొమ్మల పరిశ్రమ ఛైర్మన్ అజయ్‌సిన్హా ఫ్యాక్టరీ ఆవరణలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను ఎగురవేసి సెల్యూట్ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవంపై ఛైర్మన్ హిందీలో చేసిన ప్రసంగాన్ని హెచ్ఆర్ తులసీ తెలుగులో అనువదించి విద్యార్థులకు సిబ్బందికి తెలియచేశారు. భవిష్యత్‌లో ఇక్కడ నెలకొల్పబడిన బొమ్మల పరిశ్రమను మరింత అభివృద్ధి చేసి తద్వారా మరికొంతమందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చైనా బొమ్మల ఫ్యాక్టరీ ఛైర్మన్ అజయ్‌సిన్హా తెలిపారు. అనంతరం కొత్తమూలపేట ఎలిమెంటరీ విద్యార్థులకు చైనా బొమ్మలను పంపిణీ చేశారు. పండువరం గ్రామంలోని వైసీపీ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో మాజీ జడ్పీటీసీ వెంగలి సుబ్బారావు జాతీయ జెండాను ఎగురవేశారు.



మున్సిపల్ కార్యాలయంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



గొల్లప్రోలు తహసీల్దారు కార్యాలయంలో జెండా వందనం



ఎల్ఎన్‌పురంలో 71 అడుగుల జెండాతో గ్రామాల్లో తిరుగున్న యువత



స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న ఛైర్మన్ అజయ్‌సిన్హా

సందడిగా సీఎం సమావేశానికి

పిఠాపురం: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జగ్గంపేట నియోజకవర్గం పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవానికి వస్తున్న సందర్భంగా ఎమ్మెల్యే ఎస్‌వీఎస్ఎన్ వర్మ ఆధ్వర్యంలో నాయకులు సందడిగా బయలు దేరారు. సోమవారం మధ్యాహ్నం పట్టణ తెదేపా కార్యాలయం నుంచి వేలాదిగా విచ్చేసిన తెదేపా నాయకులు డబ్బు వాయిద్యాలతో నృత్య ప్రదర్శనలు చేస్తూ భారీ బాణసంచా కాల్చి సమావేశానికి బయలు దేరారు. ఎమ్మెల్యే వర్మ కూడా డబ్బులు వాయించారు. అనంతరం జెండా ఊపి బస్సుల్లో కార్యకర్తలను తరలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు సాగునీటి కష్టాలు తీరిపోనున్నాయన్నారు. రెండు పంటలకు పుష్కలంగా నీరు అందుతాదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కరణం చిన్నారావు, గూడా డైరెక్టర్ పిల్లి రవి, నీటి సంఘం అధ్యక్షుడు రెడ్డెం భాస్కర్రావు, జడ్పీటీసీ బర్ల అప్పారావు, పాదగయ ఛైర్మన్ కొండెపూడి ప్రకాష్, గ్రామాల నుంచి ప్రజాప్రతినిధులు, పట్టణ వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



సీఎం సమావేశానికి వెళ్తున్న నాయకులు

• సినిమా గైడ్

పిఠాపురం:

పూర్ణా	ఫిదా
అన్నపూర్ణ	లై
వెంకటేశ్వర	--
శివదుర్గ	లై
శ్రీసత్యా	నేనేరాజు నేనేమంత్రి

ఆవుల తరలింపును అడ్డుకున్న గ్రామస్థులు

పోలీసుల సాయంతో గోసంరక్షణ కేంద్రానికి చేరిన ఆవులు

కొత్తపల్లి: సామర్లకోట కబేళాకు ఆవులను తరలిస్తున్న రెండు మినీ వ్యాన్‌లను రమణక్కపేట గ్రామస్థులు అడ్డుకున్నారు. రెండు మినీ వ్యాX లలో 70 ఆవులను కబేళాకు అక్రమంగా తరలిస్తున్న వాహనాలను సోమవారం అర్ధరాత్రి రమణక్కపేట గ్రామస్థులు అడ్డుకున్నారు. ఆవులు ఎక్కడి నుంచి వస్తున్నాయని డ్రైవర్లను గ్రామస్థులు ప్రశ్నించారు. ఎంతకీ సమాధానం చెప్పకపోవడంతో కొత్తపల్లి పోలీసులకు సమాచారమిచ్చారు. గ్రామస్థుల సహకారంతో రమణక్కపేట నుంచి రెండు వ్యాX లను కొత్తపల్లి పోలీసుస్టేషన్‌కు తరలించారు. నిందితులను అదుపులోనికి తీసుకున్నారు. ఆవులను చెందుర్తిలోని గో సంరక్షణ కేంద్రానికి తరలించినట్టు పోలీసులు తెలియచేశారు.



పోలీసులకు అప్పగించిన ఆవులు

ప్రతిభావంతులైన విద్యార్థులకు సాయం

యండపల్లి ఉపసర్పంచ్ పోత్సాహకాలు

యండపల్లి(కొత్తపల్లి): ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు ఆర్థికంగా చేయూతినిస్తూ పంచాయతీ పాలన సజావుగా సాగిస్తున్నారు యండపల్లి గ్రామ ఉపసర్పంచ్ స్వామిరెడ్డి అప్పలరాజు. పంచాయతీకి ఉప సర్పంచ్‌గా ఎన్నికైందని మొదలుకొని గ్రామంలో ఐదేళ్ళుగా పదవ తరగతిలో ప్రతిభ కనబరిచి పదికి పది పాయింట్లు సాధిస్తున్న విద్యార్థులకు ఆయన ఒక్కొక్కరికి ఐదేసి వేలు రూపాయలు ప్రోత్సాహకాలు ఇస్తూవస్తున్నారు. ఈఏడాది యండపల్లి ఉన్నత పాఠశాల నుంచి పదవ తరగతి పరీక్షల్లో పదికి పదికి పాయింట్లు సాధించిన 12 మందికి ఆగస్టు 15న ఉన్నత పాఠశాలలో ఒక్కొక్కరికి ఐదేసి వేల రూపాయల ప్రోత్సాహకాలను అందచేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు గుండ్ర జగ్గారావు, ప్రధానోపాధ్యాయురాలు అత్తిలి కోదండ రామచార్యులు, అమదాల వెంకట్రావు,స్వామిరెడ్డి అరుణ్‌కుమార్, ముమ్మిడి అనుదీప తదితరులు పాల్గొన్నారు.



అందచేస్తున్న ఉపసర్పంచ్ అప్పలరాజు